
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

★★★★★★



20

అమరావతి కృష్ణా

శనివారం 6 జనవరి 2018

కత్తి కడితే కఠినమే



- పందెపు రాయుళ్ల ముందస్తు అరెస్టులు
- ఆంధ్రజ్యోతితో ఎస్పీ త్రిపాఠి

9 లో



ముఖాముఖి

పోర్టు భూములపై తుది కసరత్తు జరుగుతోంది. రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ కానున్నారు. ఈనెల 8న సీఎంతో రైతుల ముఖాముఖి జరగనుంది. ఈ ముఖాముఖిలో భూసమీకరణ ప్రయోజనాలు, భూసేకరణ లాభనష్టాలు రైతులకు క్షుణ్ణంగా వివరించే అవకాశం ఉంది. అనంతరం రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని వారికి అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. ఈ సమావేశం సఫలీకృతమైతే భూముల సమస్య ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.

- పోర్టు భూములపై తుది కసరత్తు
- 8న సీఎంతో రైతుల భేటీ
- కొలిక్కిరానున్న భూముల సమస్య

8

మినుములు అమ్మి పెట్టండి మహాప్రభో!

- నేతల చుట్టూ తిరుగుతున్న రైతులు
- కొనుగోళ్లు నిలిపివేసిన మార్క్‌ఫెడ్
- దారుణంగా పడిపోయిన ధర
- రైతుల ఆందోళన

19





దుర్గగుడి వ్యవహారంపై విచారణ చేయడానికి వచ్చిన తిరుపతమ్మ ఆలయ ఈవో రఘునాథ్, ఆగమ కమిటీ చైర్మన్ శ్రీరామశర్మ

క్షణ క్షణం... ఉత్కంఠ

- మీడియాతో మాట్లాడని బదరీనాథ్ బాబు
- అన్నీ కమిటీకి చెప్పానన్న పార్థసారథి అలియాస్ రాజ
- విచారణకు హాజరయిన వైదిక కమిటీ సభ్యులు

12

సొంత ఇంటివారమవుదాం ఇలా..



ప్రాపర్టీ షోను సందర్శిస్తున్న మంత్రులు నారా లోకేష్, ఉమా తదితరులు

- హైక్లాస్ నుంచి మధ్యతరగతి వరకు అందుబాటులో ప్లాట్లు
- రూ. 10 లక్షలకు సింగిల్ బెడ్‌రూం
- రూ. 45 లక్షల ప్లాటుకు రూ. 7 లక్షల ప్లాటు ఉచితం
- క్రెడాయ్ ప్రాపర్టీ షోలో ఆకర్షిస్తున్న ఆఫర్లు

7 లో

స్టాప్ లాస్.. ఒక నిశ్చింత

- నైపుణ్యవంతమైన పెట్టుబడులకు అవకాశం
- లాభాలు వస్తే సరి.. నష్టాలు వస్తే స్వల్పంగానే ప్రభావం
- డాక్టర్ శ్యామ్ ప్రసాద్, ప్రముఖ స్టాక్ ఎనలిస్ట్



షేర్ మార్కెట్‌లో ప్రవేశించాలనుకునే వారు నైపుణ్యవంతంగా అడుగులు వేయాలంటే 'స్టాప్‌లాస్' ను ఎంచుకోవాల్సిందే. 1995లో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) ఏర్పడిన తర్వాత మధుపరులకు వచ్చిన అవకాశం ఇది. ఈ ఆప్షన్‌ను షేర్ ధర పడిపోయినా స్వల్ప నష్టంతో బయటపడే అవకాశం ఉంటుంది. ఉదాహరణకు మీరు ఒక రూ. 100 విలువ చేసే షేర్ కొన్నారనుకుందాం. కొద్ది రోజుల్లో దాని విలువ రూ.150కి పెరిగింది. మరికొద్ది రోజుల్లో రూ.200కు పెరిగింది. ఇంకా పెరుగుతుందని ఆశించే క్రమంలో ఆ షేర్ విలువ రూ.50కు పడిపోవచ్చు. ఇలాంటపుడు మీరు పెట్టిన పెట్టుబడిలో సగం నష్టపోవచ్చు. ఆ షేర్ విలువ ఇంకా పతనం చెందితే మీకు మరింత నష్టం వస్తుంది. మీరు తెలివిగా ఇన్వెస్ట్‌మెంట్ చేయాలనుకుంటే మాత్రం స్టాప్‌లాస్ ఆప్షన్‌ను ఉపయోగించుకోవచ్చు. ఉదాహరణకు మీ షేర్ రూ.200కు చేరుకున్న తర్వాత అది పడిపోతుందేమోనన్న సందేహం వస్తే.. దానిని కొనేముందుగానే.. రూ.190కు స్టాప్‌లాస్ పెట్టుకోవచ్చు. అంటే షేర్ విలువ పతనం చెందే క్రమంలో రూ.190 దగ్గరకు రాగానే మీ షేర్లను ఆటోమేటిక్‌గా అమ్మేయటం జరుగుతుంది. దీనివల్ల రూ.10 మాత్రమే నష్టం సంభవిస్తుంది. ఒకవేళ మీ షేర్ విలువ రూ.300 దాటినా, రూ.1000కు చేరినపుడు మీరు అప్పటికప్పుడు అమ్ముకుని లాభాలు పొందవచ్చు. స్టాప్‌లాస్‌ను ఎంచుకోవటం భారీగా స్పెక్యులేషన్ చేసే వారికి ప్రయోజనకరంగా ఉంటుంది. డెరివేటివ్ మార్కెట్‌లో ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్ఓ)లో షార్ట్‌సెల్లింగ్ ఉంటుంది. ఇందులోని మధుపరులు షేర్లులేకుండానే కొనుగోళ్ళు, అమ్మకాలు చేస్తారు. మార్కెట్‌లో పడిపోయిన తర్వాతే షేర్లను కొంటుంటారు. అంటే వీరికి మార్కెట్ పడిపోవాలి. ఇలాంటి వారికి కూడా స్టాప్‌లాస్ ఉపయోగపడుతుంది. రూ.1000కి పెరిగితే రూ.1020కి స్టాప్‌లాస్ పెట్టుకుంటే రూ.100కు రూ.20 మాత్రమే లాస్ అవుతారు. గత ఏడాది మార్కెట్ అనూహ్యంగా పెరిగింది కాబట్టి ఈ ఏడాది అప్రమత్తంగా ఉండడం మంచిది.

- జిల్లా వ్యాప్తంగా జోరుగా అంగడి దుస్తుల బిజినెస్
- అందుబాటు ధరలు, ఆకర్షణీయమైన డిజైన్‌లు
- ప్రధాన పట్టణాలు, మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో భారీగా వ్యాపారం
- సగటు జీవుల ఓటు వీటికే !



● మార్కెట్ వాచ్

కలకత్తా.... కలర్స్! ముంబయి రెడీమేడ్స్!

(గుడివాడ, ఆంధ్రజ్యోతి)

కలకత్తా .. కలర్స్ ! ముంబాయి రెడీమేడ్స్ !! జిల్లా వ్యాప్తంగా జోరుగా అంగడి దుస్తుల బిజినెస్ జరుగుతోంది. అందుబాటు ధరలు.. ఆకర్షణీయమైన డిజైన్ల వల్ల వీటికి డిమాండ్ కూడా ఎక్కువే! జిల్లాలోని ప్రధాన పట్టణాలు, మునిసిపాలిటీలలో వీటి హవానే ఎక్కువ. విజయవాడ వంటి టూ టైర్ సిటీలో కూడా లెనిన్ సెంటర్ వేదికగా అంగడి దుస్తుల బిజినెస్ జరుగుతోంది. కోట్లాది రూపాయల బిజినెస్ జరుగుతోంది. సగటు జీవి ఓటు వీటికే ఈ వారం మార్కెట్ వాచ్‌లో అంగడి దుస్తుల బిజినెస్‌పై ప్రత్యేక కథనం..

వస్త్రాలంకరణ పట్ల ప్రతి ఒక్కరికి ఆసక్తి ఉంటుంది. ఆయా వర్గాల ఆర్థిక స్థితిగతులను బట్టి అత్యంత ఖరీదుగల వస్త్రాలు ధరించేవారుంటారు. సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం ఆకర్షణీయమైన అందమైన వస్త్రాలతోపాటు ధర విషయంలోను లెక్కచూసుకోవాల్సి ఉంటుంది. జిల్లా వ్యాప్తంగా ప్రధాన పట్టణాలతోపాటు అనేక మండల కేంద్రాల్లోను వస్త్ర అంగళ్లు జిగేల్ మనిపించే కలకత్తా కలర్స్ వస్త్రాలను అందుబాటులో ఉంచుతారు. జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో కలకత్తా, ముంబాయి, సూరత్‌ల నుంచి అన్ని వయస్సుల వారికి అలాగే సామాన్య, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజానీకానికి అందుబాటులో ఉండే ధరలతో వస్త్రాలను దిగుమతి చేసుకుని అంగళ్ల ఏర్పాటు చేసుకుంటున్నారు. మామూలు రోజుల్లో పట్టణాల్లో 15 నుంచి 20 దుకాణాలు, మండలాల్లో సుమారు ఐదు దుకాణాలు మాత్రమే ఉండే వస్త్ర అంగళ్లు డిసెంబరు, జనవరి మాసాల్లో పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేస్తారు. మూడు రెట్లు పెరిగే ఈ అంగళ్లలో స్థానికులు 60 శాతం మంది కాగా ఆయా వస్త్ర తయారీ రాష్ట్రాల నుంచి వచ్చే వారు 40 శాతం మంది రోడ్డుకు ఇరువైపులా బారులు తీరతారు.

అందుబాటు ధరల్లో...

సగటున రూ. 100 నుంచి రూ. వెయ్యి లోపు ధరలకే ఇక్కడ వస్త్రాలు లభిస్తాయి. బాల బాలికలకు కళ్లు మిరిమిట్లుగొలిపే రంగులు, డిజైన్‌లతోపాటు ఫిట్‌నెస్‌గా ఉండే రెడీమేడ్ వస్త్రాలు లభిస్తాయి. కొన్ని దుకాణాల్లో జీన్స్, చెక్ షర్ట్సులాంటివి జత ధర రూ. 600లకు లభిస్తుండగా కొన్నిచోట్ల రూ. 800లకు, మరికొన్నిచోట్ల రూ.1000లకు లభిస్తున్నాయి. డిసెంబరులో క్రిస్మస్ అమ్మకాలు జోరుగా సాగించిన వస్త్ర అంగళ్లు ప్రస్తుతం సంక్రాంతి సేల్స్ అదరగొడుతున్నాయి. జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో రోడ్డుకు ఇరువైపులా బారులు తీరిన వస్త్ర అంగళ్లు లేటెస్టు డిజైన్లతోపాటు కుర్రకారును ఆకట్టుకునే లే టెస్టు ఫ్యాషన్ డ్రెస్‌లను కూడా అందుబాటులో ఉంచుతున్నాయి.

ఎవరి వ్యాపారం వారిది...

పట్టణాల్లో పెద్దఎత్తున రెడీమేడ్ దుకాణాలు యూత్‌ను ఆకర్షిస్తున్నప్పటికీ సగటు జీవి మాత్రం వస్త్ర అంగళ్లకే ప్రాధాన్యత ఇస్తారు. దీంతో రెడీమేడ్ షాపుల వ్యాపారానికి ఎటువంటి నష్టం ఉండదు. కేవలం పండుగ సీజన్‌లో పెద్దమొత్తం వెచ్చించి వస్త్రాలు కొనుగోలు చేయలేని ప్రజానీకం ఈ తరహా అంగళ్లలోనే కొనుగోలు చేస్తారు. చిరుద్యోగులు తమ పిల్లలకు అవసరమైన వస్త్రాల కొనుగోలుకు సంక్రాంతి సీజన్‌లో అంగళ్లపైనే ఆధారపడతారు. మూడేళ్ల వయస్సు వారి నుంచి 60 ఏళ్ల వారి వరకు అంగళ్లలో ఆకర్షణీయమైన వస్త్రాలు మిలమిల మెరుస్తుంటాయి. మొత్తంమీద సగటు జీవి సంబరం కోసం వస్త్ర అంగళ్లు హల్‌చల్ చేస్తున్నాయి.







శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : జనవరి 9 నుంచి ఫిబ్రవరి 28 వరకు అందుబాటులో ఉన్నాయి. జనవరి 24వ తేదీ దర్శనం టికెట్ల జారీ చేయరు.


కాటేజీలు : ఫిబ్రవరి 15, 27, 28 తేదీల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

ఆర్జితం: మార్చి 7వ తేదీకి శనివారం జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలార్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయినీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

తిరువూరు జన్మభూమిలో ఉద్రిక్తత



ఘర్షణ పడుతున్న టీడీపీ, వైసీపీ శ్రేణులు

- టీడీపీ, వైసీపీ శ్రేణుల ఘర్షణ
- ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల వాగ్వాదం
- భయాందోళనతో సభ నుంచి వెళ్లిపోయిన జనం
- పోలీసుల జోక్యంతో ప్రశాంతంగా ముగిసిన సభ

తిరువూరు. జనవరి 5: టీడీపీ, వైసీపీ శ్రేణుల ఘర్షలు, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం, జిందాబాద్, డౌన్ డౌన్ నినాదాలతో పట్టణంలోని అయిదవ వార్డులో జరిగిన జన్మభూమి మాఊరు గ్రామ సభ రసాభాసగా మారింది. ఒకానొక సందర్భంలో ఇరువర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో సభకు వచ్చిన జనం భయాందోళనతో సభనుంచి వెళ్ళిపోయారు. శుక్రవారం స్థానిక నగరపంచాయతీ కార్యాలయంలో జన్మభూమి మాఊరు గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి పట్టణ పరిధిలో విద్యుత్ కోతలు, సిమెంట్‌రోడ్లు నాశిరకంగా నిర్మాణం, తాగునీటి ఎద్దడి, డ్రెయిన్లు తదితర సమస్యలపై గ్రామ సభలో అధికారుల్ని ప్రశ్నించారు. అధికారులు ఒకవైపు సమాధానం చెపుతుండగా టీడీపీకి చెందిన కొందరు కార్యకర్తలు అడ్డుతగిలారు. ఎప్పుడూ పట్టణంలో ఉండని ఎమ్మెల్యే తప్పుడు ఆరోపణలు చేస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ నిధుల దుర్వినియోగం, సమావేశాల నిర్వహణ లోపాలపై ఎమ్మెల్యే ప్రశ్నించారు. 'పట్టణంలో గ్రూప్ హౌస్ నిర్మాణం ఎప్పుడు ప్రారంభిస్తారు, లబ్ధిదారులు చెల్లించే డిపాజిట్ సొమ్ముకు ఎవరు బాధ్యత వహిస్తారు, అసలు నిర్మాణం చేపడతారా... కొన్ని స్థలాలకు దారిలేదు' అని ఎమ్మెల్యే ప్రశ్నలు సంధించారు. ఈ సందర్భంలో సంబంధిత అధికారులు పూర్తి సమాచారం అందించారు. సభలో మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు మాట్లాడుతూ గ్రూప్‌హౌస్ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని, టెండర్ ప్రక్రియ పూర్తి అయిన తదుపరి 15 నెలల్లో లబ్ధిదారులకు గృహాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ సందర్భంలో కొంతసేపు వాదనలు జరిగాయి. తాను మరో సభలో పాల్గొనాల్సి ఉందని ఎమ్మెల్యే సభనుంచి వెళ్ళిపోయారు. ఈ సమయంలో రాష్ట్ర ఎస్సీఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి మాట్లాడుతూ ఆరోపణలు చేసిన వారు సంబంధిత శాఖాధికారుల సమాధానం వినాలన్నారు. సభలో ప్రశ్నలు సంధించి అర్ధాంతరంగా వెళ్లిపోవటం సరికాదని వ్యాఖ్యానించగా సభనుంచి బైటకు వెళ్లిపోతున్న ఎమ్మెల్యే తిరిగి సభలోకి వచ్చారు. 'అధికారుల్ని సక్రమంగా పనిచెయ్యమనటం తప్పా?. నియోజకవర్గ ప్రతినిధినైన నన్ను అవమానపర్చేలా మాట్లాడటం సమంజసం కాదు' అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు మాట్లాడుతూ మహిళల పట్ల దురుసుగా మాట్లాడటం ప్రజాప్రతినిధి లక్షణమా అంటు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. టీడీపీ. వైసీపీ కార్యకర్తలు, నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటు వాదోపవాదాలకు దిగటంతో సభలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సీఐ సత్యనారాయణ, ఎస్సైలు లోవరాజు, మోహనరావు, పోలీసు సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి వివాదం పెద్దది కాకుండా ఇరువర్గాలకు సర్దిచెప్పారు. చివరకు సభను నిర్వహించారు.



దేవపూడి సభలో సమస్యలపై గళమెత్తిన గ్రామస్తులు, సర్దిచెబుతున్న జయమంగళ

బెల్టుషాపులు తీయించండి

- తాగునీరివ్వండి
- దేవపూడి జన్మభూమిలో మొర

ముదినేపల్లి : 'గత మూడు సంవత్సరాలుగా నాలుగు సార్లుజన్మభూమి కార్యక్రమాల్లో సమస్యలు చెబుతూనే ఉన్నాం, అయినా మా గోడు పట్టించుకున్న వారు లేరు. బెల్టుషాపుల తీయడంలేదు' అని దేవపూడి గ్రామస్తులు విరుచుకుపడ్డారు. శుక్రవారం గ్రామంలో ఎంపీడీవో మణికుమార్ జన్మభూమి ప్రతిజ్ఞ చేపట్టగానే ఆ గ్రామానికి చెందిన గుడివాడ డివిజన్ వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి ఉల్లంకి నాంచారయ్య లేచి ముందుగా తమ గ్రామ సమస్యల పరిష్కారంపై అధికార్లు సమాధానం చెప్పాలని ఆగ్రహంగా మాట్లాడడం ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ సముదాయించడం, ఎస్సై రాజేంద్రప్రసాద్ ప్రతిజ్ఞకు అడ్డుపడవద్దని చెప్పడంతో నాంచారయ్య కూర్చున్నారు. ఒక్కసారిగా నీటి సంఘం మాజీ అధ్యక్షుడు ఫణిభూషణరావుతోపాటు గ్రామస్తులు వేదిక వద్దకు దూసుకొచ్చి బిఎండి ఛానల్‌కు నీరు విడుదల చేయించి మంచీనటి చెరువు నింపాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ నందమూరి హరికృష్ణ నిధులతో నిర్మించిన ఆర్‌వోప్లాంట్‌ను బాగుచేయించి తాగునీరివ్వాలని, రొయ్యల చెరువుల వల్ల మంచినీటి చెరువు కూడా కలుషితమవుతుందని ఉల్లంకి నాంచారయ్య తెలిపారు. త్వరలో బిఎండికి నీరు విడుదల చేయించి మంచినీటి చెరువును నింపేందుకు చర్యలు తీసుకుంటామని జయమంగళ హామీ ఇచ్చారు. బెల్టుషాపులు తీయించ కపోతే గ్రామంలో ఆందోళన నిర్వహించాల్సి వస్తుందని మహిళలు హెచ్చరించారు.

పవర్ లిఫ్టింగ్ పోటీలకు నందిగామ విద్యార్థి ఎంపిక

నందిగామ, జనవరి 5: ఆలిండియా జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు నందిగామ కేవీఆర్ కళాశాలకు చెందిన షేక్ అక్బర్ ఎంపికయ్యాడు. త్వరలో తమిళనాడులోని కోయంబత్తూర్‌లో జరిగే పోటీలలో అక్బర్ పాల్గొననున్నాడు. శుక్రవారం ఆయన్ను కళాశాల సిబ్బంది, యాజమాన్యం అభినందించారు.



షేక్ అక్బర్

అపర కాటన్ చంద్రబాబు



సీతారాంపురం జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి ఉమామహేశ్వరరావు

- ఈ ఏడాదే కృష్ణానదిపై అమరావతి బ్యారేజీకి శంకుస్థాపన: మంత్రి ఉమా

నూజివీడు, జనవరి 5: 'ఈ నూతన రాష్ట్రానికి చంద్రబాబులాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా అవసరమని నాడు ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు భావించి ఆయనను అధికారంలోకి తెచ్చారు. ఆ నమ్మకాన్ని చంద్రబాబు వమ్ము చేయకుండా కట్టుబట్టలతో, రూ.16వేల కోట్లరూపాయల లోటు బడ్జెట్, లక్షకోట్ల అప్పులతో నడిబజారులో నిలిచిన ఈ రాష్ట్రాన్ని అహ ర్నిశలు శ్రమిస్తూ ముందుకు తీసుకు వెళుతున్నారు. ఒక పక్క ప్రపం చస్థాయి రాజధాని నిర్మాణంతో పాటు, మరో పక్క అనేక నీటిప్రాజెక్టులు చేపడుతూ అపరకాటన్‌గా, భగీరథుడిగా ప్రజల మనస్సుల్లో చిరస్థా యిగా చంద్రబాబు నిలబడ్డారు' అని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. శుక్రవారం నూజివీడు మండలం సీతారాంపురం గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ పట్టిసీమ కాలువద్వారా కృషాడెల్టాను కాపాడుకున్నా మన్నారు. కృష్ణాడెల్టాకు రావాల్సిన సాగర్‌నీరును శ్రీశైలంనుంచి రాయలసీమకు తరలించటం వల్ల కరువుప్రాంతమైన రాయలసీమలో ఈ ఏడాది అక్కడి రైతులు హార్టికల్చర్ పంటలు పండించుకుని లబ్ధిపొందుతున్నారన్నారు. ప్రజా సమస్యలపరిష్కారంలో నాయకులకు కావాల్సింది విజన్. ఆ విజన్ పుష్కలం గావున్న చంద్రబాబు నీటి ప్రాజెక్టుల విషయంలో చూపుతున్న శ్రద్ధను రాష్ట్రప్రజలు అర్థం చేసుకుని మద్దతు ఇవ్వాలన్నారు. పట్టిసీమకు 46 అడుగుల ఎత్తు ఎత్తి నీరు ఇస్తున్నాం. అదే రాయలసీమ ప్రాంతానికి నీరు ఇవ్వడానికి 1500 అడుగులు ఎత్తు ఎత్తి నీరు ఇస్తున్నామన్నారు. చిత్తూరు, మదనపల్లి ప్రాంతానికి సంక్రాంతి నాటికి, కుప్పం ప్రాంతానికి ఫిబ్రవరి మార్చి నాటికి నీరు అందించనున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నూజివీడు టీడీపీ ఇన్‌ఛార్జ్ ముద్ద రబోయిన వెంకటేశ్వరరావు, సర్పంచ్ లింగమనేని సత్యవాణి, ఆర్డీవో చెరుకూరి రంగయ్య, డీఎస్పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాదయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

పెడన, జనవరి 5 : పోలవరం కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మహాపాదయాత్రకు సంబంధించిన ప్రచార వాల్‌పోస్టర్‌ను ఆ పార్టీ పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్.వి. రాజు శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, మహాపాదయాత్ర ఈనెల 7న తూర్పుగోదావరిజిల్లా ధవళేశ్వరం నుంచి ప్రారంభమై 9న పశ్చిమగోదావరిజిల్లా పోలవరంలో ముగుస్తుందన్నారు. 10న పోలవరంలో సామూహిక సత్యాగ్రహం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యక్కల నాగేశ్వరరావు, ఆకురాతి జనార్దన్, షేక్ మస్తాన్, కె.వి. నాగభూషణం, కాలెపు సూరిబాబు, నందం శ్రీనివాస్, పడమట బాబి, జన్యావుల లీలాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



మహాపాదయాత్ర ప్రచార వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పోలీసుల అదుపులో పారిపోతున్న విద్యార్థినులు

తల్లిదండ్రులకు అప్పగింత

పామర్రు, జనవరి 5 : ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మందలించారనే బాధతో, ఇంటికెళితే తల్లిదండ్రులు కొడతారనే భయంతో చదువుపై ఆసక్తిలేక హాస్టల్ నుంచి పారిపోతున్న ఇద్దరు విద్యార్థినులను శుక్రవారం పామర్రు పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. ఎస్సై రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం పామర్రు మండల పరిధిలోని నిమ్మకూరు ఏపీఆర్‌జేసీ గురుకుల పాఠశాలలో వీరు 7వ తరగతి చదువుతున్నారు. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మందలించారని గురువారం రాత్రి 11 గంటల సమయంలో హాస్టల్ నుంచి నడుచుకుంటూ విజయవాడ - మచిలీపట్నం జతీయ రహదారిపైకి చేరుకున్నారు. అక్కడి నుంచి బందరు వైపు నుంచి వస్తున్న కారును ఆపి పామర్రు నాలుగు కూడలికి చేరుకున్నారు. ఇంటికెళితే తల్లిదండ్రులు కొడతారనే భయంతో నడుచుకుంటూ విజయవాడ రోడ్డు మూల మలుపు వరకు చేరుకు న్నారు. అక్కడ వాహాలను ఆపడం గమనించిన పామర్రు లారీ డ్రైవర్ యార్లగడ్డ పరుశురామ్ పామర్రు పోలీసులకు సమాచారం అందించారు. దాంతో హుటాహుటీన రాత్రి ఒంటిగంట సమయంలో ఎస్సై రాంబాబు తన సిబ్బందితో ఆ చిన్నారులను అదుపులోకి తీసుకొని వారి తల్లి దండ్రులకు సమాచారం అందించారు. శుక్రవారం సాయంత్రం తల్లిదండ్రులకు అప్పగించారు.

అవనిగడ్డ నియోజకవర్గం

సినిమాలు

చల్లపల్లి: కోమల: ఒక్క క్షణం, **కమల్:** ఎంసీఏ, **శ్రీలక్ష్మి:** రాజా ది గ్రేట్, **అవనిగడ్డ: వెంకటేశ్వర:** మళ్లీ రావా, **రామకృష్ణ:** 2 కంట్రీస్

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381-సరఫరా తేది: జనవరి 8లోపు, **చల్లపల్లి: శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911** -సరఫరా తేది: జనవరి 6లోపు

(జనవరి 5వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

సంక్షిప్తం



పెదకళ్లేపల్లిలో ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్, పాఠశాల విద్యార్థులు

మరుగుదొడ్ల వినియోగంపై ర్యాలీ

మోపిదేవి, జనవరి 5 : ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకంగా ప్రతి కుటుంబం మరుగుదొడ్డి వినియోగించాలని విద్యార్థులు, అధికారులు ర్యాలీని నిర్వహించారు. మండలంలోని పెదకళ్లేపల్లిలో గ్రామ పంచాయతీ, జడ్పీ పాఠశాల విద్యార్థులతో కలసి పురవీధుల్లో భారీ ర్యాలీని నిర్వహించారు. సర్పంచ్ అరజా వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద మహిళలతో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కె.పూర్ణచంద్రరావు, నాదెళ్ల రమాదేవి, కార్యదర్శి మాధవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహానికి ఆర్వోప్లాంట్ ఏర్పాటు

నాగాయలంక, జనవరి 5 : మండలంలోని తలగడదీవి బీసీ బాలికల వసతిగృహంలోని విద్యార్థినులకు ఉజ్వల ఫౌండేషన్ వారి ఆర్థిక సౌజన్యంతో రూ.2 లక్షలతో ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు తలగడదీవి జడ్పీ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వర్రే రాంబాబు తెలిపారు. త్వరలో ప్లాంట్‌ను ప్రారంభిస్తామన్నారు. గ్రామంలో బాలికల వసతి గృహానికి మంచినీటి సౌకర్యాన్ని కల్పించినందుకు ఉజ్వల ఫౌండేషన్ నిర్వాహకులకు సర్పంచ్ భోగాది పద్మారాణి, ఎంపీటీసీ సభ్యుడు బెజవాడ శ్రీనివాసరావు, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

భావదేవరపల్లిలో సీజనల్ హాస్టల్ ప్రారంభం

భావదేవరపల్లి (నాగాయలంక), జనవరి 5 : సీజనల్ హాస్టల్‌ను పేద వర్గాలకు చెందిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మండలి బేబీ సరోజిని కోరారు. శుక్రవారం మండలంలోని భావదేవరపల్లి ప్రాథమిక పాఠశాలలో సర్వశిక్షా అభియాన్ సహకారంతో రత్నజ్యోతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే సీజనల్ హాస్టల్‌ను సర్పంచ్, ఎంపీటీసీ సభ్యుడు బొండాడ గణపతిరావు, మాజీ సర్పంచ్ మండలి ఉదయభాస్కర్‌లో పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాసరావు, డొక్కా నిరీక్షణరావు, దివాకర్, అరుణకుమార్‌లు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో గుర్తింపు

ఉప సభాపతి మండలి

రామచంద్రపురం (అవనిగడ్డ రూరల్), జనవరి 5 : విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, పిల్లల చదువుకు ప్రతిఒక్కరూ ప్రాధాన్యతనివ్వాలని ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. జన్మభూమి 5వ విడత కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురంలో జరిగిన సభకు సర్పంచ్ జిన్నాబత్తిన అన్నమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉప సభాపతి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుందన్నారు. విద్యార్థులు చదువులో రాణించి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కృష్ణా - గోదావరి జలాలను అనుసంధానం చేయటం వల్ల కృష్ణాడెల్టాకు సమృద్ధిగా సాగునీరు విడుదల చేశారని గుర్తు చేశారు. తొలుత జన్మభూమి ప్రతిజ్ఞ కార్యక్రమంలో మండలి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి టి.మోహనరావు, ఎంపీపీ బి.కనకదుర్గ, జడ్పీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు బడే రమాదేవి, తహసీల్దార్ ఆసియా, తదితరులు పాల్గొన్నారు.

● **నాగాయలంక, జనవరి 5 :** అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని గణపేశ్వరం, సొర్లగొంది గ్రామాల్లో ఐదవ విడత జన్మభూమి - మా ఊరు జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్‌లో ఆర్థిక సమస్యలు ఎన్ని ఉన్నా....అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం అనేక పథకాలు అమలుచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు తలశిల స్వర్ణలత, మండల ప్రత్యేకాధికారి ఆర్.విజయకుమార్, తహసీల్దార్ ఎస్.నరసింహారావు, వైస్ ఎంపీపీ మోకా బుచ్చిబాబులు ప్రసంగించారు.



రామచంద్రపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్, అధికారులు



గణపేశ్వరంలో జరిగిన జన్మభూమిలో మాట్లాడుతున్న ఎంపీపీ గోపాలకృష్ణ



వెంకటాపురంలో సామూహిక సీమంతాలు

● **లింగారెడ్డిపాలెం (కోడూరు), జనవరి 5 :** నదులను అనుసంధానం చేసి కృష్ణాడెల్టా పరివాహక ప్రాంత రైతాంగానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందించిన ఘనత చంద్రబాబుదేనని ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం లింగారెడ్డిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఐదవ విడత జన్మభూమి గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగానికి పూర్తిస్థాయిలో సకాలంలో సాగునీరు అందించి అధిక దిగుబడి రావటంతో రైతులు ఆనందంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం రైతురథం పథకం పేరుతో రైతు లకు పనిముట్లు సబ్సిడీపై అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి నోడల్ అధికారి బి.ఉమామహేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి జె.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

● **వెంకటాపురం (మోపిదేవి), జనవరి 5 :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు సత్వరం పరిష్కరించేందుకే గ్రామస్థాయిలో జన్మభూమి సభలను నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేకాధికారి ఎస్.సలీమ్ చెప్పారు. శుక్రవారం మండలంలోని వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గ్రామసభ జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించటం, వారు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించటం ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈకార్యక్రమంలో మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. తహసీల్దార్ జె.విమలకుమారి, ఎండీవో స్వర్ణభారతి, తది తరులు పాల్గొన్నారు.

సర్పంచ్, ఎంపీటీసీలు వాకౌట్

జన్మభూమి కమిటీలను నియమించినట్లు కనీసం సమాచారం తెలియజేయలేదని నిరసిస్తూ వెంకటాపురం సర్పంచ్ తుమ్మా వెంకటలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యులు తుమ్మా నాగమణి, ఉపసర్పంచ్ కొమ్ము వెంకటేశ్వరరావు జన్మభూమి గ్రామసభ నుంచి వాకౌట్ చేశారు.

గ్రామాభివృద్ధికి అందరూ కలిసి రావాలి

● **ఆయూష్ హాస్పటల్స్ ఎండీ డాక్టర్ రమేష్‌బాబు**

యార్లగడ్డ(చల్లపల్లి), జనవరి 5 : గ్రామాభివృద్ధికి అందరూ కలిసిరావాలని, కలిసికట్టుగా అభివృద్ధి కోసం ముందుకు సాగితే సాధించలేనిది ఏమీ లేదని యార్లగడ్డ గ్రామాన్ని దత్తత తీసుకున్న విజయవాడ ఆయూష్ హాస్పటల్స్ ఎండీ డాక్టర్ యార్లగడ్డ రమేష్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం యార్లగడ్డలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొని సందేశమిచ్చారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఇప్పుడున్నన్ని అవకాశాలు మళ్లీరావని, గ్రామస్థులంతా కలిసికట్టుగా ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధికి బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పి.సురేష్, ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, జడ్పీటీసీ సభ్యురాలు పైడిపాముల కృష్ణకుమారి, సర్పంచ్ యార్లగడ్డ సాయిభార్గవి, ఎంపీటీసీ సభ్యుడు యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆయూష్ హాస్పటల్స్ ఎండీ డాక్టర్ రమేష్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న రఘు

రైతు పక్షాన పోరాటం చేస్తాం : సీపీఎం

కోడూరు, జనవరి 5 : రైతుల పక్షాన పోరాటాలు చేయటానికి సీపీఎం సిద్ధంగా ఉందని సీపీఎం తూర్పుకృష్ణా కార్యదర్శి ఆర్.రఘు తెలిపారు. శుక్రవారం సీపీఎం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చుక్కల భూముల పేరుతో రైతులకు సంబంధించిన పట్టా భూములను ప్రభుత్వ భూములుగా ప్రభుత్వం చిత్రీకరిస్తుందని తెలిపారు. 298 జీవోను రద్దు చేయకపోతే ప్రభుత్వంపై పోరాటాలు చేస్తామన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 11న కోడూరు గ్రామంలో కోడూరు, నాగాయలంక మండలాలకు చెందిన రైతులతో సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు వామపక్ష పార్టీల నాయకులు, రైతులు, కౌలు రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కౌలు రైతు జిల్లా కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో కౌలు రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యులు ఆవుల బసవయ్య, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి శీలం నారాయణరావు, మండల రైతు సంఘ నాయకులు మెండు వెంకట కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



నోడల్ అధికారికి వినతిపత్రం అందిస్తున్న ఉద్యోగ సంఘాల నేతలు

కోడూరు, జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని వివిధ శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు శుక్రవారం లింగారెడ్డిపాలెం గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి విచ్చేసిన నోడల్ అధికారి డి.ఉమామహేశ్వరరావు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగ సంఘాల నేతలు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు పెరవలి రాంబాబు, బి.పి.ఎల్.ప్రసాద్, యలవర్తి సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు ఉన్నారు.

లింగారెడ్డిపాలెంలో డిజిటల్ క్లాస్ రూమ్‌లు ప్రారంభం

లింగారెడ్డిపాలెం (కోడూరు), జనవరి 5 : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వంతోపాటు దాతల సహాయ సహకారాలు కూడా ఎంతో అవసరమని ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం లింగారెడ్డిపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని డిజిటల్ క్లాసులకు అవసరమైన రూ.40 వేల విలువైన సామాగ్రిని చింతా శ్రీనివాసరావు అందజేశారు. ఈ క్లాస్ రూమ్‌ను మండలి బుద్ధప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.





చందన అలంకారంలో వేంకటేశ్వరస్వామి

చల్లపల్లి, జనవరి 5 : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్థానిక గరుడ ఆంజ నేయ సహిత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవ, విశేష అర్చన, దివ్య ప్రబంధనం, అనుసంధానం, తిరుప్పావై పాసుర విన్నపం, అభిషేకాలు జరిపారు. శుక్రవారం ఈసందర్భంగా స్వామికి చందనంతో ప్రత్యేక అలంకరణలు చేశారు.

సంక్రాంతి సంబరాలా? అన్నట్లు ...

అవనిగడ్డ, జనవరి 5 : ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి, ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా శుక్రవారం మండలంలో పలు విద్యాసంస్థల్లో విద్యావికాసంతో కూడిన సంబరాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమాలు సంక్రాంతి సంబరాలా? అన్నట్లు గోచరించాయి. తొలుత డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో గాలిపటాలు ఎగురవేసిన అనంతరం హైస్కూల్ ఆవరణలో రంగవల్లులు, వాటి మధ్య గొబ్బెమ్మలు, పాటలు పాడుతూ నృత్యాలు చూస్తుంటే సంక్రాంతి వేడుకలుగా ఆత్మగౌరవ దీక్షల వేడుకల్లో కలిసిపోయాయి. సంస్కృతీ, సంప్రదాయాలతో కూడిన వస్త్రధారణతో విద్యార్థినులు పాఠశాల, కళాశాల మైదానాల్లో సంచరిస్తుంటే చూపరులకు కనువిందు కలిగింది. తెలుగుతల్లి వేషధారణలో 7వ తరగతి విద్యార్థినీ శశిదేవి విశేషంగా ఆకట్టుకోగా, తెలుగుభాష గొప్పతనం, తెలుగుభాష తియ్యదనం అనే పాటకు విద్యార్థులు చేసిన నృత్యం ఆహుతులను అలరించింది. వీటితోపాటు విద్యార్థులు సైన్స్ పరికరాలతో కూడిన వైజ్ఞానిక ప్రదర్శన సైతం అలరించింది. ఇందులో పదవ తరగతి విద్యార్థి చక్రి రూపొందించిన రాకెట్ నమూనా అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ నలుకుర్తి పృథ్వీరాజ్, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ భోగాది సుబ్ర హ్మణ్యేశ్వర రావు, సనకా నాగమునేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

• జన్మభూమిలో ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



రామచంద్రపురం జన్మభూమిలో చిన్నారుల భరత నాట్యం



పీఎస్ఎల్‌వీ సీ-37 రాకెట్ నమూనా



చల్లపల్లి మండలం రామానగరంలో చంద్రబాబు వేషంలో విద్యార్థి...

• **చల్లపల్లి, జనవరి 5 :** జన్మభూమి..మాఊరు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం విద్యా వికాసం అనే అంశంపై చల పల్లి మండలంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంత గానో ఆకట్టుకున్నాయి. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రవేటు పాఠశాలల విద్యార్థులు ర్యాలీలు, వివిధ రకాల పోటీలు, విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించినట్లు ఎంఈవో వి.మురళీకృష్ణ తెలిపారు. ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను ఎంఈవో వివరించారు.

రామానగరంలోని వాగ్దేవి చల్లపల్లి పబ్లిక్‌స్కూల్ 9వ తరగతి విద్యార్థి పి.రవికుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబు వేషధారణలో విక్టరీ సింబల్‌ను చూపిస్తూ అందరినీ అలరించాడు.

ట్రాఫిక్ సమస్యలు లేకుండా చెరకు రవాణా చేయాలి

▸▸ డీఎస్పీ పోతురాజు



మాట్లాడుతున్న డీఎస్పీ పోతురాజు

చల్లపల్లి, జనవరి 5 : చెరకు రవాణా కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసు కోవాలని అవనిగడ్డ డీఎస్పీ వి.పోతు రాజు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం చల్లపల్లి పోలీస్‌స్టేషన్ ఆవరణలో కేసీపీ అధికారులు, ఫీల్డ్‌మెన్లు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్లలో పరిమితికి మించి చెరకును, రోడ్డంతా ఆక్రమించేలా వెడల్పుగా తీసుకువస్తుండటం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. సంక్రాంతి తర్వాత చెరకు రవాణా మరింత విస్తృతంగా జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిఉందన్నారు. రోడ్డువెంబడి బండ్లు ఉంచి చెరకు లోడింగ్ చేయటం కారణంగా తెల్లవారుజామున ప్రమాదాలు జరిగే అవకాశం ఉందనీ, రేడియం స్టిక్కర్లు, సిగ్నల్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చెరకు రవాణా ఎలా చేపడితే బావుంటుందో కేసీపీ అధికారులు, రైతులు చర్చించాలని కోరారు. పోలీసు సిబ్బంది పరిమితంగా ఉండటంతో వాలంటీర్లను కేటాయిస్తే రేడియం జాకెట్లు అందించి పోలీసుకు సహకారంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఉపయోగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కేసీపీ డీజీఎం ఎం.రామ్మోహనరావు, సీఐ బి.జనార్ధన్, ఎస్సై దాడి చంద్రశేఖర్, వేమూరి రత్నగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్టు రంగంపై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి

చల్లపల్లి, జనవరి 5 : కోట్ల రూపాయలు ఆదాయం లభిస్తున్న ట్రాన్స్‌పోర్ట్ రంగంపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ కార్మికుల సంక్షేమాన్ని కాలరాస్తోందని సీఐటీయూ జిల్లా నాయకుడు పోలినాయుడు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మోటారు వాహన చట్టం సవరణను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చల్లపల్లిలో రవాణా రంగ కార్మికులు నిరసన ప్రదర్శన చేపట్టారు. పోలినాయుడు మాట్లాడుతూ ప్రమాదాలకు డ్రైవర్లను బాధ్యులను చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టంతో డ్రైవర్లు జైలుశిక్ష అనుభవించాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టం అమలైతే డ్రైవరు కనీసం అప్పీలు చేసుకునే అవకాశం సైతం ఉండదన్నారు. కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించిందని, సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తోందన్నారు. సీపీఎం మండల కార్యదర్శి యద్ధనపూడి మధు, సీఐటీయూ నేతలు వెనిగళ్ల వసంతరావు, అన్నం గగారిన్, నర్రా సురేంద్ర, ఆటో కార్మికులు పాల్గొన్నారు.



మంచినీటి విషయమై అధికారులతో గ్రామస్థుల వాగ్వాదం

సురక్షితమైన మంచినీరు అందిస్తారా? లేదా?

యండకుదురు (ఘంటసాల), జనవరి 5 : తమకు సురక్షితమైన మంచినీరు అందించాలని యండకుదురు గ్రామస్థులు అధికారులకు వివరించారు. జన్మభూమి గ్రామసభ తహసీల్దార్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగింది. ఈ గ్రామసభకు హాజరైన పలువురు గ్రామస్థులు వారి నీటి అవసరాలు తీర్చుకునేందుకు చెరువుల మీద ఆధారపడాల్సి వస్తుందన్నారు. చెరువులు పూడికతీయకపోవటంతో ప్రస్తుతం చెరువులో ఉన్న నీరు కలుషితంగా తయారయ్యాయన్నారు. ఆ నీటిని వినియోగించుకుంటుంటే దురదలు వస్తున్నాయని, ఈ విషయాన్ని గ్రామపంచాయతీకి, సంబంధిత శాఖాధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదన్నారు. ఈ విషయమై గ్రామస్థులకు, అధికారులకు మధ్య కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అందె సూర్యభవాని, సర్పంచ్ ఎలగాడి లక్ష్మణరావు, జన్మభూమి కమిటీ సభ్యులు వేమూరి సాయి వెంకటరమణ, పాల్గొన్నారు.

బహిరంగ విసర్జనకు వెళ్తే చర్యలు

ఘంటసాల, జనవరి 5 : బహిరంగ మలవిసర్జనకు వెళ్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై సత్యనారాయణ హెచ్చరించారు. ఘంటసాల ఘోటకం కాలనీలో బహిరంగ మలవిసర్జనకు వెళ్తున్న నలుగురు వ్యక్తులను ఎస్సై అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా బహిరంగ మలవిసర్జనకు వెళ్లేవారిపై కేసులు నమోదు చేయటం జరుగుతుందన్నారు. వీరిపై న్యూసెన్స్ కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తామన్నారు. అదుపులో ఉన్న నలుగురుని అవనిగడ్డ కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు.

చిట్టూర్పులో...

చిట్టూర్పులో కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. శుక్రవారం గ్రామస్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా కోడిపందేలు, జూదం నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

సంక్షిప్తం



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ లక్ష్మి

సామాజిక సేవకు ప్రాధాన్యమివ్వాలి

పులిగడ్డ (అవనిగడ్డ రూరల్), జనవరి 5 : సామాజిక సేవా కార్య క్రమాలకు విద్యార్థులు ప్రాధాన్యత నివ్వాలని సర్పంచ్ మండలి లక్ష్మీ పిలుపు నిచ్చారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబి రాన్ని శుక్రవారం పులిగడ్డలో ప్రారం భించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాటా డుతూ ప్రతి ఏడాది తమ గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహి స్తుండటం అభినందనీయమన్నారు. విద్యా ర్థులు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనివ్వాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భోగాది సుబ్ర హ్మణ్యేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు పి.రంగారావు, తదితరులు పాల్గొన్నారు.



వరి కంకులను పరిశీలిస్తున్న ఎమ్డీవో వెంకటేశ్వరరావు, చిత్రంలో ఏవో

ఆకట్టుకున్న వ్యవసాయశాఖ ప్రదర్శన

వెలివోలు(చల్లపల్లి), జనవరి 5 : జన్మభూమి..మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వెలివోలులో వ్యవ సాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. వరి కంకులు, వ్యవసాయ ఉత్పత్తులు, వివిధ రకాల పండ్లు, పూలు, పురుగుమందులు, సబ్సిడీపై అందిస్తున్న యంత్ర పరికరాలతో ఏర్పాటు చేసిన స్టాల్‌ను అధికారులు, ప్రజా ప్రతి నిధులు, ప్రజలు సందర్శించారు. ఆయా ఉత్పత్తుల గురించి, పరికరాల గురించి ఏవో ఉషారాణి వారికి తెలియ జేశారు. సర్పంచ్ తలశిల విజయకుమారి, ప్రత్యేకాధికారి పి.సురేష్, తహసీల్దార్ బి.భిక్షారావు, ఎమ్డీవో పి.వెంకటేశ్వరరావు, గ్రామ ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఏఈ బి.శ్రీనివాస్ తదితరులు స్టాల్‌ను సందర్శించారు.



శిక్షణలో పాల్గొన్న రైతులు, ఉద్యోగులు

ప్రకృతి సేద్యానికి శాస్త్రీయత

● ఇది సైన్స్‌లో భాగమే... ● మెరుగైన సమాజం కోసం కలిసి రావాలి ● శిక్షణ తరగతుల్లో సుభాష్ పాలేకర్

గుంటూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): 'ప్రకృతి సేద్యానికి శాస్త్రీయత ఉంది.. శాస్త్రవేత్తలు, అధికారులు దీనిని కొట్టివేయడం మంచిది కాదు.. జీరో బడ్జెట్, ప్రకృతి సేద్యంపై ఎక్కడైన చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం' అని సుభాష్ పాలేకర్ స్పష్టం చేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట ఆవరణలో జీరో బడ్జెట్, ప్రకృతి సేద్యంపై ఆరవ రోజు శుక్రవారం శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారుడు పెండేకంటి విజయకుమార్ అధ్యక్షత వహించారు. సుభాష్ పాలేకర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సహజ వనరులను ఉపయోగించి సేద్యం చేయడమే ప్రకృతి సాగు అని తెలిపారు. జీవామృతం, ఘన జీవామృతం తయారీ సైన్స్ ద్వారా వచ్చినట్లు చెప్పారు. రసాయనిక ఎరువులు, పురుగుమందులు విచ్చలవిడిగా ఉపయోగించి భూమి ఆరోగ్యాన్ని ఇప్పటివరకు దెబ్బతీశారు. ప్రస్తుతం భూమిలో మొక్కకు పూర్తిస్థాయిలో ఆహార పదార్థాలను అందించే శక్తి లేదన్నారు. రైతులు ఉపయోగించిన రసాయనిక ఎరువులు, పురుగు మందులు భూమిలో జీవరాసులను ధ్వంసం చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. భూమి లోపలకు వెళ్లే కొద్ది మొక్కలకు మేలుచేసే పోషక పదార్థాలు కుప్పలు తెప్పలుగా ఉంటాయన్నారు. పైన రసాయనిక ఎరువులు, పురుగు మందుల కలుషితాలు పొరలుగా ఉంటూ లోపల ఉండే జీవరాశులను దెబ్బతీస్తున్నట్లు చెప్పారు.


ఒంగోలు జాతి మేలు...

ప్రకృతి సేద్యంలో ఒంగోలు జాతి ఆవులు ఎంతో మేలు చేస్తాయని సుభాష్ పాలేకర్ స్పష్టం చేశారు. విదేశీ రకాలైన జెర్సీ ఆవే కాదన్నారు. గుజరాత్, సౌరాష్ట్ర, బుందేల్‌ఖండ్, రాజస్థాన్, ఉత్తర కర్నాటక, తెలంగాణలో ఆవుల సంతతి ఎక్కువగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఒంగోలు జాతి ఆవులు ఎంతో గుర్తింపు పొందినట్లు తెలిపారు. మన దేశానికి చెందిన ఒంగోలు జాతిని ప్రపంచంలో అందరూ గుర్తించారు. మనం మాత్రం ఒంగోలు జాతిని అభివృద్ధి చేయడం లేదని పాలేకర్ ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 35 కోట్ల ఎకరాల భూములు ఉన్నాయి. దీనికి 4 కోట్ల ఆవులు సరిపోతాయన్నారు. ప్రస్తుతం దేశంలో 8 కోట్ల అవులు ఉన్నట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో రెండెంకెల వృద్ధిరేటు, రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబులు కృషి చేస్తున్నట్లు ప్రశంసించారు.

రాష్ట్రంలో ప్రత్యేక విభాగం...

ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి సేద్యం కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరిజవహర్‌లాల్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఈ విభాగానికి సీనియర్ అధికారిని ప్రాజెక్టు డైరెక్టర్‌గా (పీడీ)ని నియమించబోతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ సలహాదారుడు పెండేకంటి విజయకుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తులు రసాయనిక పదార్థాలతో కలుషితాలుగా మారినట్లు చెప్పారు. ప్రజలకు నాణ్యమైన ఆహార ఉత్పత్తులు అందించడానికి అందరు ప్రకృతి సేద్యాన్ని చేపట్టాలన్నారు. కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, వ్యవసాయ శాఖ జేడీ విజయభారతి, డీడీలు తిరుపయ్య, రామలింగయ్య, ప్రకృతి సేద్యం డీడీ సుబ్బారావు, జిల్లా అధికారి రామ్మోహన్ తదితరులు ప్రసంగించారు. ప్రధానంగా ఆవు వలన వ్యవసాయ రంగంలో కలిగే ప్రయోజనాలు, జీవామృతం, ఘన జీవామృతం తయారీ తదితర అంశాలను సుభాష్ పాలేకర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.


శాస్త్రీయత లేదనటం అవివేకం



పెట్టుబడి లేని వ్యవసాయానికి శాస్త్రీయత లేదనటం అవివేకం. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా హైబ్రిడ్ విత్తనాలు కనిపెట్టారు. దశాబ్దకాలంగా హరిత విప్లవం ఫలితాలు అందటం లేదు. భూమి సైతం సారం కోల్పోయి కొన్ని ప్రాంతాల్లో నిస్సారంగా మారుతోంది. ఇలాంటి పరిస్థితిల్లో పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు. గో ఆధారిత వ్యవసాయంతో భూమికి ఎంతో మేలు. ప్రభుత్వ ప్రోత్సాహం బాగుంది. దీంతోపాటు ప్రకృతి సేద్యం చేసే రైతులకు కొన్ని రాయితీలు కల్పించి, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉంది.

- రెహమాన్, వ్యవసాయ శాఖ విశ్రాంత ఏడీ, పశ్చిమ గోదావరి

వ్యవసాయంలో ఆదాయం ఉంది



ఆరు సంవత్సరాలుగా ఇన్ఫోసిస్‌లో ఉద్యోగం చేస్తున్నా. కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయంలో కొత్త పద్ధతుల గురించి వివరాలు తెలుసుకుంటున్నా. వీటన్నింటిలో ప్రకృతి సేద్యమే సరైనదని అనిపించింది. వ్యవసాయంలో ఆదాయంతో ఆనందం ఉందని అర్థమవుతుంది. ప్రకృతిలో జీవిస్తూ మంచి వాతావరణంలో సంపాదించుకునే అవకాశం ఉంది. అందుకే ఉద్యోగం వదిలేసి వ్యవసాయం చేస్తూ ఆరోగ్యకరమైన జీవనం సాగిద్దామనకుంటున్నా.

- మణికంఠ, లచ్చన్నగుడిపాడు, తాడికొండ మండలం

దళారులను అదుపు చేయాలి



పెటుబడి లేని వ్యవసాయంలో నాణ్యమైన దిగుబడులు వస్తున్నాయని అంటున్నారు. అయితే ఆ దిగుబడులను మార్కెటింగ్ చేసుకునే అవకాశాలు లేవు. ఇప్పుడున్న మార్కెటింగ్ వ్యవస్థ పూర్తిగా దళారుల చేతిలోకి వెళ్లింది. ఈ పరిస్థితుల్లో ప్రకృతి సేద్యం ఉత్పత్తులకు అధిక ధర వస్తుందనటం అనుమానమే. రైతే నేరుగా పంటను వినియోగదారుడి వద్దకు తీసుకువెళ్లలేరు. ప్రభుత్వాలు ఈ విషయంపై దృష్టి సారించాలి.

- ముసునూరు రమేష్‌బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి, గుంటూరు

ఫిబ్రవరి 9 నుంచి కాకినాడలో రెవెన్యూ ఆటల పోటీలు

ఏపీఆర్ఎస్ఏ అధ్యక్షుడు బొప్పరాజు

విజయవాడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 9, 10, 11 తేదీలలో మూడు రోజుల పాటు 'రెవెన్యూ ఆటల పోటీలు - సాంస్కృతిక ఉత్సవాలు' నిర్వహించనున్నట్టు ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి తాము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం ఐదవ రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని కాకినాడ పట్టణంలో నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. ఫిబ్రవరి 9న ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర భూపరిపాలనా ప్రధాన కమిషనర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొంటారని చెప్పారు. ఫిబ్రవరి 11న ముగింపు రోజున ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు, ఉప ముఖ్యమంత్రులు నిమ్మకాయల చినరాజప్ప, కేఈ కృష్ణమూర్తి తదితరులు పాల్గొంటారని చెప్పారు. ప్రతి జిల్లా నుంచి 100 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రెవెన్యూ ఉద్యోగులంతా ఐకమత్యంతో విజయవంతం చేయాలని ఆయన కోరారు.

2వ గ్రేడ్ పురపాలక సంఘంగా తాడేపల్లి

అమరావతి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లాలోని తాడేపల్లి పురపాలక సంఘం స్థాయిని 2వ గ్రేడ్ మున్సిపాలిటీగా పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ఇప్పటి వరకూ 3వ గ్రేడ్ మున్సిపాలిటీగా ఉన్న దీనిని తక్షణమే 2వ గ్రేడ్‌కు పెంచుతున్నట్లు వాటిల్లో పేర్కొంది. దీని వార్షికాదాయం రూ.7 కోట్లు దాటినందున ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రకటించింది.

ఓపెన్ ఫోరంలో 15 దరఖాస్తులకు అనుమతులు

అమరావతి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఓపెన్‌ఫోరంలో నిబంధనలకు అనుగుణంగా ఉన్న 15 దరఖాస్తులను డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం డైరెక్టర్ కె.నాగసుందరి ఆధ్వర్యంలోని అధికారులు అప్పటికప్పుడే ఆమోదించి, ప్రాథమిక అనుమతి పత్రాలను అందజేశారు. మొత్తం 17 అప్లికేషన్లు రాగా, వాటిల్లో ఒకదానికి సంబంధించి అదనపు సమాచారం కోరిన అధికారులు మరొకదానిని మాత్రం తిరస్కరించారు. లే అవుట్ల కోసం 9 దరఖాస్తులు రాగా అన్నింటినీ ఆమోదించగా, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం వచ్చిన మూడింట్లో రెండింటికి మంజూరు చేసి, మరొక దానిని అదనపు సమాచారంతో సమర్పించాల్సిందిగా సూచించారు. మార్ట్‌గేజ్ ఏరియా రిలీజ్, ఫైనల్ లేఅవుట్‌కు అనుమతుల కోసం ఒక్కొక్క దరఖాస్తు రాగా రెండింటినీ ఆమోదించారు. లేఅవుట్ అభివృద్ధికి గడువు పొడిగింపు కోరుతూ ఒక దరఖాస్తు అందగా అనుమతించారు. పరిశ్రమల కోసం 2 రాగా, ఒకదానిని ఆమోదించి, ఇంకొకదానిని తిరస్కరించారు. కార్యక్రమంలో డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం జాయింట్ డైరెక్టర్లు కె.ధనుంజయరెడ్డి, బి.బాలాజీ, ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.

వార్తలు



మంత్రి లోకేష్‌ను కలిసిన డిప్లొమా ఇంజనీర్స్

గ్రామీణాభివృద్ధికి సహకరిస్తాం

డిప్లొమా ఇంజనీర్స్

విజయవాడ రూరల్, జనవరి 5: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌ను కృష్ణా జిల్లా డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు పీఆర్ ఇంజనీర్లు శుక్రవారం కలిశారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలోని సీఎం నివాసంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుళ్లపల్లి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో వీరు కలిశారు. ఈ సందర్భంగా శాఖాపరంగా మంత్రి తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి పనిచేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్‌ల నిర్మాణాలతోపాటు గ్రామీణ ప్రాంతాలను ప్రగతివైపు పయనించేలా పూర్తి సహాయ సహకారాలను అందజేస్తామన్నారు. అనంతరం డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు.



ప్రదర్శనలో కొలువుదీరిన బొమ్మలు

ఆకట్టుకున్న లేపాక్షి ప్రదర్శన

పటమట, జనవరి 5: గత ఏడాది డిసెంబర్ 29న స్థానిక స్టెల్లా కాలేజి ఆడిటోరియంలో ప్రారంభమైన లేపాక్షి హస్తకళల ప్రదర్శన ఆదివారంతో ముగియనున్నది.నిర్వాహకులు మాట్లాడుతూ హస్తకళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆదివారం వరకు సాగే ఈ ప్రదర్శనను ప్రజలు ఆదరించాలని అన్నారు. వివిధ రకాల వస్త్రాలు, బొమ్మలు, పెయింటింగ్స్‌తో కొలువైన లేపాక్షి హస్తకళల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంటుందన్నారు.

హైడ్రోజన్‌తో ఇంజన్లను శుభ్రపరచాలి

ఆటోనగర్, జనవరి 5: పర్యావరణ పరిరక్షణకు వాహనాల ఇంజన్లను హైడ్రోజన్ వినియోగించి శుభ్రపరచుకుంటే ఇంజన్ల నుంచి వెలువడే పొగను నియంత్రించవచ్చని అమరావతి కార్ మెకానిక్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు టిఎస్ దివాకర్ తెలిపారు. శుక్రవారం ఆటోనగర్ మహానాడు రోడ్డులోని పద్మమోటర్స్ ఆవరణలో హైడ్రోజన్ వినియోగంతో వాహనాల ఇంజన్లు శుభ్రంచేసే మోటర్ క్లీన్ మిషన్ ప్రదర్శన జరిగింది. దివాకర్ మాట్లాడుతూ హైడ్రోజన్ ఇంజన్లలో పేరుకుపోయిన కార్బన్‌ను తొలగిస్తుందని దీంతో పొగను తగ్గించి ఇంజన్ జీవితకాలన్ని పెంచుతుందన్నారు.

సొంత ఇంటివారమవుదాం ఇలా..

- హైక్లాస్ నుంచి మధ్యతరగతి వరకు అందుబాటులో ఫ్లాట్లు
- రూ. 10 లక్షలకు సింగిల్ బెడ్‌రూం
- బ్యాంకు ఋణ సదుపాయాలు కల్పిస్తున్న సంస్థలు
- రూ. 45 లక్షల ఫ్లాటుకు రూ. 7 లక్షల ప్లాటు ఉచితం
- క్రెడాయ్ ప్రాపర్టీ షోలో ఆకర్షిస్తున్న ఆఫర్లు

పెనమలూరు రూరల్, జనవరి 5: ప్రతి వ్యక్తికి ఉండే కోరిక సొంతింటి కల. ఉన్నంతలో నాణ్యమైన నివాసాన్ని ఎలా పొందాలి? నిర్మాణ రంగ సంస్థలు ఎలాంటి అవకాశాలను కల్పిస్తున్నాయి? మన జీవన శైలికి, అభిరుచులకు తగినట్టుగా ఉంటాయా? తెలుసుకునేందుకు ఏ కన్వెన్షన్ సెంటర్ వేదిక అయింది. క్రెడాయ్ రియల్ ఎస్టేట్ డెవలపర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రాపర్టీ షోను ఏర్పాటు చేశారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్ ప్రారంభించిన ఈ ప్రదర్శనకు 'ఆంధ్రజ్యోతి' ఏబీఎన్ మీడియా పార్టనర్‌గా వ్యవహరిస్తోంది. సింగిల్ బెడ్‌రూం రూ. 10 లక్షల నుంచి, డబుల్ బెడ్‌రూం రూ. 40 లక్షల వరకు, త్రిబుల్ బెడ్‌రూం రూ. 50 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు ఇలా అన్ని తరగతులకు అందుబాటులో ఉండే విధంగా ఆయా సంస్థలు అమరావతి రాజధానికి దగ్గరలో నిర్మాణాలు చేసి అందుబాటులో ఉంచారు. రియల్ ఎస్టేట్ రంగంలో ప్రఖ్యాతి గాంచిన సంస్థలను ప్రాపర్టీ షోలో భాగస్వాములను చేస్తు స్టాళ్లను ఏర్పాటు చేశారు. అందులో రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన సంస్థలు 40 స్టాళ్లు, బ్యాంకింగ్ రంగానికి చెందినవి 8, బిల్డింగ్ మెటీరియల్‌కు చెందిన 6 స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ ప్రాపర్టీ షోలో భాగంగా ఆదివారం కొన్ని సంస్థలకు చెందిన వారు పలు ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించారు.

● రూ. 10 లక్షలకు సింగిల్ బెడ్‌రూం

జాతీయ రహదారి (గూడవల్లి జంక్షన్) నుంచి 1.2 కిలోమీటర్లలో గూడవల్లి - వేల్పూరు మధ్య పవన్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ సంస్థ నిర్మించిన నూతన ప్రాజెక్టులో సింగల్ బెడ్‌రూంను రూ. 10 లక్షల ధర నుంచి విక్రయిస్తున్నారు. బెడ్ రూం, కిచెన్, చిన్నపాటి హాలు, బాత్ రూంలను ఏర్పాటు చేస్తూ నిర్మించారు. 450 స్కేర్ ఫీట్ రూ. 9.9లక్షలు, 450 స్కేర్ ఫీట్ రూ. 10.78 లక్షలు, 520 స్కేర్ ఫీట్ 11.44 లక్షలు, ఈ మొత్తానికి జీఎస్టీ 20 శాతం, రిజిస్ట్రేషన్ ఫీజు 7 శాతంతో చెల్లించవలసి ఉంటుంది. రూ. 30 లక్షల లోపు బ్యాంకు ఋణాలకు ఇన్‌కాంటాక్స్ అవసరం లేకుండా బ్యాంకు ఖాతాల ద్వారా జీతభత్యాలను పొందే ఉద్యోగులకు బ్యాంకు ఋణ సదుపాయం కల్పిస్తున్నారు. ఫిబ్రవరి 28వతేదీ వరకు బుకింగ్ సౌకర్యం ఉంటుందని సంస్థ పార్టనర్ శ్రీ కుమార్ తెలిపారు.



అధునాతన టెక్నాలజీతో తీర్చిదిద్దిన కిచెన్

రూ.45 లక్షల ఇండిపెండెంట్ హౌస్‌కు రూ. 7 లక్షల ప్లాటు ఉచితం

చలసాని టౌన్‌షిప్ వారు ఈడుపుగల్లు, గుణదల - నున్న, గుంటుపల్లి వద్ద ఉన్న తమ నిర్మాణాలకు ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించారు. ఈడుపుగల్లు ప్రాజెక్టులో ఇండిపెండెంట్ హౌస్‌ను రూ.45 లక్షలకు కొనుగోలు చేసిన వారికి కంచికచర్ల - అమరావతి మార్గంలో సీఆర్డీఏ అప్రూవల్ వెంచర్‌లోని రూ.7 లక్షల విలువ గల ప్లాట్‌ను ఉచితంగా అందించనున్నట్లు ప్రకటించారు.

మనిషిని గుర్తించే ఫ్యాన్

మనుషుల చలనాన్ని గుర్తించి ఇంటి యజమానులకు బీప్ శబ్దం ద్వారా తెలియపరిచే ఫాన్‌జార్ట్ కంపెనీకి చెందిన హ్యూమనోయిడ్ ఫ్యాన్‌లను ప్రాపర్టీషోలో ఉంచారు. దీని వెల రూ.56.4 వేలు. దీంతో పాటు నివాసం లోపల ఉండే ఇంటీరియర్ హోమ్ లైట్స్‌ను ఫ్యాన్ అమర్చి అత్యాధునికంగా తయారుచేసిన డీప్‌డ్రాప్స్ ఫ్యాన్లను అందుబాటులో ఉంచారు. వెల రూ.56 వేలు.



ప్రాపర్టీ షోను సందర్శిస్తున్న స్పీకర్ కోడెల శివప్రసాద్

జర్మనీ టెక్నాలజీ కలిగిన 'సీ కిచెన్'

అత్యంత ఆకర్షణీయమైన కిచెన్‌ను బీవీఎల్ సంస్థ ప్రదర్శనలో ఉంచింది. కిచెన్‌లో మాగ్నటిక్ స్టవ్, ఫ్రిజ్, వంట పాత్రలు పెట్టుకునేందుకు స్టాండ్‌తో కూడి ఇన్నర్ అలమారాలు వంటి సదుపా యాలను కల్పిస్తూ బీవీఎల్ సంస్థ 'సీకిచెన్'ను అందు బాటులోకి తీసుకొచ్చింది. కిచెన్ ఖరీదు రూ. 5 లక్షలు.



అద్భుతంగా తీర్చిదిద్దిన ఇంటీరియర్

మంత్రుల సందర్శన

మంత్రులు కళా వెంకట్రావు, దేవినేని ఉమామహేశ్వరరావు, మేయరు కోనేరు శ్రీధర్, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, బొండా ఉమా, గద్దె రామ్మోహన్‌లతో కలసి ప్రదర్శనను మంత్రి లోకేష్ పరిశీలించారు. కార్యక్రమంలో క్రెడాయ్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.వి. రమణారావు, ప్రధాన కార్యదర్శి కె.రాజేంద్ర, కోశాధికారి దాసరి రాంబాబు, సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల్లో చైతన్యం తెచ్చిన ఘనత చంద్రబాబుదే

మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

నూజివీడు రూరల్, జనవరి 5: అన్ని విషయాల్లో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుదేనని మంత్రి అన్నారు. డ్వాక్రా మహిళలకు ఒక్కో గ్రూపుకు రూ.7లక్షల వరకు రుణాలు ఇస్తున్నట్లు రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. శుక్రవారం నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలకు ఇప్పటివరకు రాష్ట్రంలో 4,500 కోట్లు బ్యాంకు లింకేజి రుణాలు ఇచ్చామన్నారు. చంద్రన్న బీమాలో అందరూ చేరాలని, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఆ కుటుంబాలకు బీమా ఆదరవు అవుతుందన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవల్లో ఇక అన్ని వైద్యపరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

పట్టిసీమ కాలువకు ఎత్తిపోతల ద్వారా గోదావరి నీరందించడంతో రైతులు అత్యధిక దిగుబడులు సాధించారన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలోని నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు, నూజివీడు, మైలవరం, గన్నవరం నియోజకవర్గాలు సస్యశ్యామలం కానున్నట్లు వివరించారు.

ఏపీ అంటే ఆంధ్రప్రదేశ్ అయితే మా ప్రభుత్వం దృష్టిలో ఏ అంటే అమరావతి, పీ అంటే పోలవరమని మంత్రి ఉమ అన్నారు. ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణానికి గుంటూరు జిల్లా ప్రజలు 36 వేల ఎకరాలు సుసంపన్నమైన భూమిని ఇచ్చారని, దానివల్లే రాజధాని నిర్మాణం అనుకున్నరీతిలో ప్రపంచస్థాయికి ధీటుగా నిర్మించటానికి అవకాశం ఏర్పడిందన్నారు. రాష్ట్రాన్ని వోడిఎఫ్ ప్లస్‌గా మార్చే కార్యక్రమం ప్రారంభమైందని, దీనిలో భాగంగా రాష్ట్రంలో ఇప్పటికే మూడు జిల్లాలు వోడిఎఫ్ ప్లస్‌గా మార్చటం జరిగిందన్నారు.

టీడీపీ ఇన్‌ఛార్జి ముద్దరబోయిన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అత్యంత విలువైన సేవల్లో ఒకటైన ఎన్టీఆర్ వైద్యసేవల ద్వారా ప్రజలు అనేక విధాల లబ్ధిపొందుతున్నారన్నారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమాలను గ్రామాల్లో ప్రజలు పండుగ వాతావరణంలో భాగస్వాములై పెద్దఎత్తున విజయవంతం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పల్లెర్లమూడి గ్రామ సర్పంచ్ యనమదల ఉషారాణి, ఎంపీపీ తొమ్మండ్రు శ్రీనివాసరావు, జిల్లా తెలుగురైతు అధ్యక్షులు చిట్నేని శివరామకృష్ణ, విజయ డెయిరీ డైరెక్టర్ చలసాని ఆంజనేయులు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు సాధికార సంస్థకు సీఈవోను నియమించాలి

గవర్నర్‌పేట, జనవరి 5: ప్రభుత్వం రైతు సాధికార సంస్థకు పూర్తిస్థాయి సీఈవోను నియమించి రైతు రుణమాఫీలో ఏర్పడుతున్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రామచంద్రయ్య, కేవీవీ ప్రసాద్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గత ఆరు నెలలుగా పూర్తిస్థాయి కార్యనిర్వహణాధికారి లేకపోవడం, ఇన్‌చార్జిగా ఉన్న వ్యవసాయ కమిషనర్ సంస్థ నిర్వహణ్ణి, రైతుల సమస్యల పట్ల సమయాన్ని కేటాయించలేకపోతున్నారని అన్నారు. సాధికార సంస్థకు పూర్తిస్థాయి అధికారిని నియమించడంతో పాటు మూడో విడత రుణమాఫీ నిధుల బకాయిలు విడుదల చేయాలని కోరారు. 4, 5 విడతల నిధులు రాబోయే బడ్జెట్‌లో విడుదల చేసి సకాలంలో మొత్తం రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేసి రైతు మన్ననలు పొందాలని ప్రభుత్వాన్ని కోరారు.

మచిలీపట్నం-రేపల్లె కోస్టల్ కారిడార్ కనెక్టవిటీ అవసరం

- జీఎంకు ఎంపీ కొనకళ్ల విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా వున్న లైన్లలో అదనపు బోగీలు, మచిలీపట్నం నుంచి రేపల్లె వరకు కోస్టల్ కారిడార్ కనెక్టవిటీ లైను అవసరమని ఎంపీ కొనకళ్ల నారాయణ రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రాత్రి విజయవాడ రైల్వే స్టేషన్‌ను జీఎం సందర్శించారు. అధికారులతో అభివృద్ధి పనులపై చర్చించారు. అనంతరం రైల్వే స్టేషన్‌కు అవసరమైన వసతులు, మౌలిక సౌకర్యాలపై చర్చించారు. మచిలీపట్నం నుంచి రేపల్లి వరకు కోస్టల్ కారిడార్ కనెక్టవిటీ అవసరాన్ని సమగ్రంగా వివరించారు. దీనిపై జీఎం సానుకూలంగా స్పందించి వెంటనే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మచచిలీపట్నం- యశ్వంతపూర్ మధ్య రైలు వారానికి మూడు రోజులు మాత్రమే వెళుతున్నందున దీనిని ప్రతి రోజూ నడపాలని విజ్ఞప్తి చేశారు. మచిలీపట్నం- విశాఖ మధ్య తిరుగుతున్న పాసింజర్ రైలుకు ప్రస్తుతం వున్న రెండు స్లీపర్ బోగీలు చాలడం లేదని దీనికి అదనంగా మరో రెండు బోగీలు ఏర్పాటు చేసి రద్దీని తగ్గించే చర్యలు తీసుకోవాలన్నారు. జీఎం సానుకూలంగా స్పందించి అన్ని విషయాలపై సమగ్రంగా అధ్యయనం చేసి వీలైనంత త్వరలో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

9న ఎంపీలతో సమావేశం

విజయవాడలోని రైల్వే ఫంక్షన్ హాలులో ఈ నెల 9న జీఎం వినోద్‌కుమార్ యాదవ్ రాష్ట్రంలోని ఎంపీలు, రాజ్యసభ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో ప్రధానంగా రైళ్లు ఏర్పాటు, ఉన్న రైళ్లకు అదనపు బోగీలు ఏర్పాటు, ప్రతిపాదిత రైళ్ల పరిస్థితి, ఎన్ని రైళ్లు కొత్తగా ఏపీకి అవసరం? ఇతరత్రా సౌకర్యాలపై ఎంపీల ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకుని వీలైనంత వరకు రైల్వే శాఖ పరంగా న్యాయం చేయడానికి కేంద్ర రైల్వే శాఖ ఆదేశాల మేరకు ఎంపీలతో సమావేశం నిర్వహించనున్నట్టు తెలిసింది.


పుస్తక మహోత్సవంలో నేడు


● సీవీ సాహిత్యవేదికపై..
- సా.. 3 - 5.45 గంటల మధ్య : నవ్వుల పందిరి - తెలుగు సాహిత్యంలో హాస్యం - కీలకోపన్యాసం పన్నాల సుబ్రహ్మణ్య భట్టు
- 6 - 8.30గంల. మధ్య : చాగంటి కోటేశ్వరరావు తదితరుల పుస్తకాల ఆవిష్కరణ

● అబ్దుల్ కలాం ప్రతిభ వేదికపై..
- సా. 6 - 6.30 గం: జీవీ రత్నాకర్ రచించిన పుస్తకాల ఆవిష్కరణ
- సా. 6.30 - 8.30 గంటల మధ్య : విద్యార్థుల ఆత్మహత్యలు - కారణాలు సదస్సు

'తెలుగు రాష్ట్రాల్లో భాషా సంక్షోభం'


'తెలుగు రాష్ట్రాల్లో భాషా సంక్షోభం' పేరుతో వచ్చిన పుస్తకం సంచలన చర్చకు దారి తీస్తోంది. పుస్తక మహోత్సవం (స్టాల్‌నెం. 85)లో ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు రచించిన ఈ పుస్తకం ఆసక్తిని కలిగిస్తోంది. సమైక్య ఆంధ్రప్రదేశ్, విభజన తర్వాత, ప్రస్తుతం జరుగుతున్న తెలుగు భాష విధ్వంసం గురించి రచయిత ఇందులో అనేక అంశాలను పొందు పరిచారు. ఒక బోధనా మాధ్యమంగా తెలుగుపట్ల ప్రభుత్వాలు ఎంత నిర్లక్ష్యం చేస్తున్నాయో అంకెలతో సహా సమాచారం ఇచ్చారు.





'సినిమా ఒక ఆల్కెమీ'

వర్ధమాన రచయిత వెంకట్ శిద్ధారెడ్డి రచించిన ఈ పుస్తకం.. స్టాల్ నెం. 89లో లభిస్తోంది. ఇందులో రచయిత తాను చూసిన ఆంగ్ల సినిమాలను సంక్షిప్తంగా చిన్న కథలుగా రాశారు. రెండు, మూడు పేజీలలోనే కథ ముగుస్తుంది. ఈ కథలు రాయడంలో ఒక ప్రత్యేకత ఉంది. క్లాసిక్స్‌ను మాత్రమే రచయిత ఎంచుకోలేదు. ఒక మనిషిని మరో మనిషితో కనెక్ట్ చేసే సినిమాలకు సంబంధించి కథలు రాశారు. ఇవి పాఠకులకు కనెక్ట్ అయ్యేలా చేయటానికి రచయిత చక్కటి శ్రద్ధ చూపారు.



మనసులో మాట

మంచి ఆదరణ లభిస్తోంది

» బాబ్జి, పీఆర్వో, బుక్ ఫెస్టివల్ సొసైటీ



28 సంవత్సరాలుగా విజయవాడలో పుస్తక ప్రదర్శన జరుపుతున్నాం. పాఠకులు వారి అభిరుచులకనుగుణంగా కావాల్సిన పుస్తకాలు కొంటున్నారు. పుస్తక ప్రదర్శనను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ నిర్విరామంగా కృషి చేస్తున్నారు. నాలుగు రోజులుగా విద్యార్థులు, మేధావులు, పుస్తక ప్రేమికులు అధిక సంఖ్యలో వస్తున్నారు. 11న ముగింపు సభ వుంటుంది. పిల్లల కోసం ఏర్పాటు చేసిన ప్రతిభా వేదికలో వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుంది.

పఠనాసక్తి తగ్గుతోంది

» బుగ్గ రవికుమార్, నవరత్న బుక్‌హౌస్



రెండేళ్ళుగా పాఠకులకు పుస్తక పఠనంపై ఆసక్తి తగ్గిపోతోంది. ఆంగ్లంపై మోజు పెరిగింది. అమ్మ, నాయన అనే మాటలు వినపడడం లేదు. పుట్టిన వెంటనే మమ్మీ, డాడీ అనే మాటలు నేర్పిస్తున్నాము. దీని వల్ల పరభాష వ్యామోహం పెరిగిపోయి పుస్తకాలు చదివే వారు లేకుండా పోతున్నారు. యూ-ట్యూబ్‌పై ఉన్న వ్యామోహం పుస్తకాలపై లేకపోవడం దురదృష్టకరం. మా వద్ద త్రిభాషా కథల పుస్తకాలకు విశేష ఆదరణ ఉంది.

గ్రామాలకూ సాహిత్యం చేరాలి

» తులసి లీలామనోహర్, మైత్రి బుక్‌హౌస్



సాహిత్యానికి ఆదరణ పెరగాలంటే పుస్తక మహోత్సవాలు గ్రామ స్థాయిలో నిర్వహించాలి. నగరాలతో పాటు మారుగ్రామాల్లో కూడా వీటిని నిర్వహిస్తే ఆదరణ పెరుగుతుంది. ఇప్పటికీ రామాయణం, భాగవతం అంటే తెలియని గ్రామీణ ప్రాంత ప్రజలు ఉన్నారు. సమాజం మత భావాలతో పూర్తిగా కూరుకుపోయింది. ఈ జాడ్యం నుంచి మనందరం బైట పడాలి.

సాహిత్య సేవలో తరిస్తున్నాం

» నాగరాజు, మేనేజర్, విశాలాంధ్ర బుక్‌హౌస్



29 సంవత్సరాలుగా పాఠకులు విశాలాంధ్ర పబ్లిషర్స్‌ను ఎంతగానో ఆదరిస్తున్నారు. కేజీ నుంచి పీజీ వరకు అందరికీ అవసరమైన పుస్తకాలు మా వద్ద ఉన్నాయి. పిల్లల, పెద్దల కథలు, నవలలు, బొమ్మల పుస్తకాలు.. ఇలా ఒకటేమిటి అన్ని రకాల పుస్తకాలను పాఠకులు మెచ్చే విధంగా ముద్రించి విక్రయిస్తున్నాం. ప్రతి ఏటా ప్రముఖ కథకుల పుస్తకాలు సేకరించి ప్రదరన నిర్వహిస్తున్నాం. సాహిత్య సేవలో తరిస్తున్నాం.



సాహిత్యంలోనే ఉంది మజా!

● విభిన్న పుస్తకాల సమాహారం పుస్తక మహోత్సవం

సాహిత్యం అవధులు లేని ఆనందాన్నిస్తుంది. దానిలోని కమ్మదనం చదివే వారికే తెలుస్తుంది. అది ఎలాంటి సాహిత్యం అయినా కావచ్చు. సమకాలీన, అభ్యుదయ, విప్లవ సాహిత్యం.. కథా సాహిత్యం.. అభిరుచులకు తగిన సాహిత్యం ఏదైనా సరే. సాహిత్యం జ్ఞానాన్ని పంచుతుంది. అందరి జ్ఞాన తృష్ణనూ సంతృప్తి పరిచే పుస్తకాలు 29వ పుస్తక మహోత్సవంలో ఆయా స్టాల్స్‌లో కొలువుతీరాయి. ఇప్పటికే కొన్ని స్టాల్స్ వివరాలు తెలుసుకున్నాం. మరికొన్నింటి గురించిన సమాచారం ఇది..

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

విప్లవ సాహిత్యం


అణిచివేతకు గురైనపుడు విప్లవం పుడుతుంది. ప్రజావ్యతిరేక విధానాలు అమలౌతున్నప్పుడు ఉద్యమాలు పుట్టుకు వస్తాయి. అటువంటి ఉద్యమాలకు ప్రజలను కార్యోన్ముఖులను చేసే విప్లవ సాహిత్యం మైత్రి పబ్లికేషన్స్ (83), విప్లవ రచయితల సంఘం (స్టాల్ నెంబర్ 99)లో లభ్యమవుతోంది.





శ్రీశ్రీ, చలం సాహిత్యం :





శ్రీశ్రీ, చలం... ఇద్దరూ ఇద్దరే. వారి అక్షరాల్లో అభ్యుదయ మార్గం కనిపిస్తుంది. ఉరుకు నెత్తురును ఉరకలెత్తించే వారి సాహిత్యం ప్రత్యేకంగా ఇక్కడ కొలువు తీరింది. శ్రీశ్రీ సాహిత్యాన్ని ప్రజలకు అందించడమే జీవిత లక్ష్యంగా పెట్టుకున్న సింగంపల్లి అశోక్‌కుమార్ తన సాహిత్యనిధి ప్రచురణల స్టాల్ (నెం. 188)లో శ్రీశ్రీ రాసినవి, ఆయనపై ఇతరులు రచించిన పుస్తకాలను ప్రదర్శిస్తున్నారు. మొత్తం 100 పుస్తకాలు తీసుకు రావాలన్నది నిర్వాహకుల భావన. ఈ వంద పుస్తకాల ఖరీదు రూ.5 వేలు. అయితే రూ. 1000కే అందిస్తున్నారు. అలాగే చలం సాహిత్యం కూడా (స్టాల్ నెంబర్ 89, 90ల్లో) కొలువు తీరాయి.

సమకాలీన సాహిత్యం :






సమకాలీన కథ, నవలా సాహిత్యం, విజ్ఞాన రచనలు, వ్యక్తిత్వ వికాసం, ప్రముఖుల జీవిత చరిత్రలు, ప్రాచీనాంధ్ర - ప్రబంధసాహిత్యాలు అనేకం ఎమెస్కో ప్రచురణ సంస్థ స్టాల్స్ (నెం.115 నుంచి 121), విశాలాంధ్ర బుక్ హౌస్ (స్టాల్ నెం. 140 - 143), ప్రజాశక్తి బుక్‌హౌస్ (స్టాల్ నెం. 170) లో లభ్యమవుతున్నాయి. తెలుగువారి వారసత్వం, సమగ్ర భారతదేశ చరిత్ర, దళిత సాహిత్యవాదం, నేను మలాలా, దిద్దుబాటు కథానికలు మొదలైనవి ఇక్కడ అందుబాటులోకి తీసుకు వచ్చారు. సర్వేపల్లి రాధాకృష్ణ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, పొట్టి శ్రీరాములు, లోపలి మనిషి పి.వి.నరసింహారావు, వల్లబాయ్ పటేల్ వంటి ప్రముఖుల జీవిత చరిత్రలు పల్లవి పబ్లికేషన్స్ స్టాల్ (నెం 89, 90)లో లభ్యమవుతున్నాయి.

● తెలుగు భాషా సాహిత్యం

తెలుగుభాష చరిత్ర, విమర్శ గ్రాంథాలు 'తెలుగు జాతి ట్రస్ట్' స్టాల్ (నెం. 85)లో లభ్యమవుతున్నాయి. తెలుగు భాష చరిత్ర, పరిణామక్రమం, విమర్శ గ్రంథాలు ఈ స్టాల్‌లోనే అధికంగా కొలువు తీరాయి. తెలుగు రాష్ట్రాలలో భాషా సంక్షోభం కూడా ఇక్కడ లభిస్తోంది. రెండు రాష్ట్రాలలో తెలుగు భాషా సంక్షోభానికి దారి తీస్తున్న పరిస్థితుల గురించి సునిశిత రచనలు ఈ పుస్తకంలో దాగున్నాయి. 'ఎల్లలు లేని తెలుగు' మరో పుస్తకం. రెండు తెలుగు రాష్ట్రాల వెలుపల ఉన్న తెలుగు ప్రజల గురించి విశేష సమాచారాన్ని ఈ పుస్తకంలో పొందుపరిచారు. ఈ పుస్తకంతో పాటు ద్రావిడ - మంగోలు భాషల జన్యుసంబంధం, తెలుగు ఉద్యమం, తొండనాడు కథలు, అమ్మనుడి సంపుటిలు ప్రత్యేకంగా కొలువు తీరాయి.





ఇస్లామిక్ సాహిత్యం

ఇస్లామిక్ సాహిత్యం ఇక్కడ తెలుగులో లభిస్తోంది. ఇస్లాం మత రచనలతో పాటు, ఇస్లాం కవిత్వం, కథలు, సంప్రదాయాలకు సంబంధించిన రచనలు తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్ స్టాల్ (నెం.94)లో అందుబాటులో ఉంచింది. ఖురాన్‌తో పాటు ప్రవక్త ప్రవచనం, నేను ఆరాధించే ఇస్లాం, జుమా ప్రసంగాలు, ఇస్లాం శిక్షణ, నమాజ్ పుస్తకాలు, ధర్మపథంలో జీవన రథం, ఆధునిక ఆర్థిక సిద్ధాంతాలు, వెన్నెల తెరలు, పరదా ప్రగతికి ప్రతిబంధకమా? హజ్ పరమార్థం, ఇస్లామీ వ్యవస్థలో ముస్లిమేతరుల హక్కులు, మగువల మాటలు, మతసామరస్యం - ఔరంగజేబు వంటి పుస్తకాలు ఆకట్టుకుంటున్నాయి. శాంతిమార్గం చారిటబుల్ ట్రస్ట్ స్టాల్ (నెం. 7,8) మరికొంత ఇస్లామిక్ సాహిత్యాన్ని అందుబాటులో ఉంచింది. ఇస్లాం సందేశం, మహిళలు మసీద్, ఇస్లాం మార్గం, ఇస్లాం వెలుగులో సామాజిక న్యాయం, ఈ - ఖురాన్ సాఫ్ట్‌వేర్ సీడీలు అందుబాటులో ఉన్నాయి.





తెలుగు సాహిత్యంలో 'కథ' కీలకం



ప్రసంగిస్తున్న ఆచార్య ఇనాక్

విజయవాడ కల్చరల్, జనవరి 5 : తెలుగు సాహిత్యంలో కథా ప్రక్రియ అత్యంత కీలకమైనదని ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. పుస్తకమహోత్సవ ప్రాంగణంలోని సీవీ సాహిత్య వేదికపై శుక్రవారం 'కథ' అంశంపై జరిగిన తొలి సదస్సుకు ఇనాక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇనాక్ తెలుగులో వచ్చినన్ని మంచి కథలు మరే భాషలోకి రాలేదన్నారు. తెలుగు భాషలో ఉన్నంత మంది కవులు, ప్రతిభా వంతులైన రచయితలు ప్రపంచంలో ఎక్కడా లేరన్నారు. విశ్వసాహిత్యంలోకి, తెలుగు కథలు వెళ్లాలన్నారు. కథ అంశంపై మధురాంతకం నరేంద్ర, కథ నిర్మాణంలో నూతన ధోరణులు, ప్రయోగాలు అంశంపై ఖదీర్‌బాబు ప్రసంగించగా, మరో రచయిత అట్టాడ అప్పల్నాయుడు 'సామాజికాంశాల ప్రతిఫలనం తెలుగు కథ' అనే అంశంపై మాట్లాడారు. పెనుగొండ లక్ష్మీనారాయణ కథా సంకలనాలు - తీరు తెన్నులపై, కాట్రగడ్డ దయానంద్, గ్రామీణ నేపథ్యం - కథ అంశంపై, కుప్పిలిపద్మ ఆధునిక స్త్రీ పాత్రలు అంశంపై మాట్లాడారు.

తెలుగు సాహిత్యంలో 'సైన్స్' పెరగాలి : కాకుమాని



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న కాకుమాని, కుప్పిలి పద్మ తదితరులు

నిత్యజీవితానికి పనికొచ్చే సైన్స్ అండ్ టెక్నాలజీని తెలుగు సాహిత్యంలోకి ప్రవేశపెట్టాలని ప్రముఖ రచయిత డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు అన్నారు. సీవీ సాహిత్య వేదికపై రెండో సదస్సులో రసాయన మూలకాల రహస్యాలు, కుప్పిలి పద్మ కథలు, అభయారణ్యం, ప్రేమ్‌చంద్ కథలు, పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రచయిత తాటి కృష్ణ, జి.లక్ష్మిరచించిన 'అభయారణ్యం' పుస్తకాన్ని, సమీక్షించారు. సభకు గడ్డం కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

అక్షరానికి రూపం ఇచ్చిన ఇంద్రగంటి

అక్షరానికి విస్తృత రూపం ఇచ్చిన రచయిత ఇంద్రగంటి శ్రీకాంత్‌శర్మ అని రచయిత పల్లావజ్ఝల పతాంజలి శాస్త్రి అన్నారు. మూడవ సదస్సులో 'ఇంటి పేరు ఇంద్రగంటి' పుస్తకాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ సంగీత రూపకాలు, నృత్య రూపకాలతో గాఢమైన పరిచయమున్న వ్యక్తి ఇంద్రగంటి అని కొనియాడారు. బండ్ల మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో రచయిత పొన్నాల సుబ్రమ్మణ్య భట్టు మాట్లాడారు.

మరిన్ని 'లాకర్లు' రావాలి

» 'లాకర్ నంబర్ 369' ఆవిష్కరణ సభలో సీపీ సవాంగ్

విజయవాడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి)

'ప్రభాకర్ జైనీ మంచి రచయిత. పోలీసు శాఖలో ఘటనలను తీసుకుని అనేక రచనలు చేశారు. తెలుగులో ఇలాంటి రచనలు మరిన్ని రావాలి.' అని పోలీసు కమిషనర్ గౌతమ్ సవాంగ్ అభిప్రాయపడ్డారు. వరంగల్‌కు చెందిన ప్రభాకర్ జైనీ రాసిన 'లాకర్ నంబర్ 369' పుస్తకావిష్కరణ విజయవాడ పుస్తక సంబరాల్లో శుక్రవారం రాత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సవాంగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రభాకర్ జైనీ రాబోయే రోజుల్లో మరిన్ని రచనలు చేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. సీనియర్ సంపాదకుడు డాక్టర్ తుర్లపాటి కుటుంబరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రచయిత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



లాకర్ నంబర్ 369 పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గౌతమ్ సవాంగ్, తుర్లపాటి కుటుంబరావు

ఇంటర్వ్యూ

కథా సాహిత్యానికి ప్రత్యేక సమయం ఉండాలి

» సాఫ్ట్, హార్డ్ కాపీలు అందుబాటులో ఉంచాలి
» సాహిత్య బాలోత్సవాలు నిర్వహించాలి
» రచయిత్రి మల్లీశ్వరి



పేదరాసి పెద్దమ్మ... అనగనగా ఒక రాజు.. ఆ రాజుకు ఏడుగురు కొడుకులు.... ఇవన్నీ పిల్లల కథలు. ఈ పుస్తకాలు కనిపించడం మాటెలా ఉన్నా వినిపించే పరిస్థితి కూడా లేదు. పిల్లల్లోనూ కథలు చెప్పమనే ఆసక్తి అడుగంటిపోయింది. పెద్దలకూ పట్టించుకునే తీరిక ఉండడం లేదు. పిల్లల్లో కథలపై ఆసక్తి పెంచేందుకు, కథా సాహిత్యానికి కొత్త మెరుగులు దిద్దేందుకు పాఠశాలల్లో కథా సాహిత్యానికి ప్రత్యేక సమయం కేటాయించాలంటున్నారు కథా రచయిత కె.ఎన్.మల్లీశ్వరి. విజయవాడలో జరుగుతున్న పుస్తక సంబరాలకు హాజరైన ఆమెతో 'ఆంధ్రజ్యోతి' మాటామంతీ...

? : పిల్లల్లో పుస్తక పఠనంతో పాటు కథలపై ఆసక్తి పెరగడానికి ఎటువంటి ప్రణాళికలు అమలు చేయాలి

! : డిజిటల్ యుగం ఆరంభమయ్యాక పిల్లల్లో పఠనాసక్తి తగ్గిపోయింది. కథల పుస్తకాలనే కాదు... పాఠ్యపుస్తకాలను సైతం చదవడం లేదన్నది వాస్తవం. పఠనాసక్తిని పెంచాలంటే పాఠశాలల్లో కథా సాహిత్యానికి ప్రత్యేక పిరియడ్ కేటాయించాలి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ దీనిని అమలు చేయాలి. ప్రజాస్వామ్య రచయితల వేదిక (ప్రరవే) ఇందుకు ప్రణాళికలు రూపొందించింది.

? : పిల్లలకు ఎలాంటి కథల పుస్తకాలను అందుబాటులో ఉంచాలి

! : చిన్నచిన్న కథల పుస్తకాలను వాళ్లతో చదివించాలి. ఒక పేజీ ఉన్న కథలైతే ఇంకా మంచిది. ఎందుకంటే చిన్నచిన్న కథల్నే పిల్లలు ఎక్కువగా చదువుతారు. పుస్తకం ఊహాశక్తిని, ఆలోచనా శక్తిని పెంచుతుందన్న అంశాన్ని పిల్లల్లోకి తీసుకెళ్లాలి. దానివల్ల బాహ్య ప్రపంచంతో ఎలా మెలగాలో వారు ఆకళింపు చేసుకోగలుగుతారు.

? : బాల్యంలోనే సాహిత్యాభిలాషను పెంపొందింపచేసేందుకు ఏమి చేయాలి

! : ప్రస్తుతం బాలోత్సవాలు నిర్వహిస్తున్నారు. వీటి మాదిరిగానే బాల సాహిత్యోత్సవాలూ నిర్వహించాలి. ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఈ ఉత్సవాలు జరగాలి.


? : 'ఈ' పుస్తకాలు వచ్చిన తర్వాత మామూలు పుస్తకాలకు ఆదరణ తగ్గుతుంది కదా...

! : పుస్తకం ఏదైనా దానికి సంబంధించిన హార్డ్, సాఫ్ట్ కాపీలను రెండింటిని అందుబాటులో ఉంచాలి. 'ఈ' పుస్తకాలు పెరుగుతున్నా హార్డ్ కాపీలకు ఉండే ఆదరణ ఎప్పుడూ ఉంటుంది.

-ఆంధ్రజ్యోతి - విజయవాడ సిటీలైఫ్

సాహిత్యసేవలో... పోలీస్..!

» సందర్శకులను అబ్బుర పరుస్తున్న పోలీసు పుస్తకాలు
» చమత్కారాలు, ఉద్యోగ ధర్మాలు, నిజాయితీ కథలు
» పరిశోధనాత్మక రచనల సమాహారం



(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

వృత్తిలో పైకి కాఠిన్యంగా కనిపించినా, ప్రవృత్తిలో తమ విలక్షణతతో అందరి మన్ననలనూ అందుకునే పోలీసులను మనం చాలా మందిని చూస్తుంటాం. గన్నులు పట్టే పోలీసుల చేతుల్లో పెన్నులు ఉంటే.. విధి నిర్వహణలో కాఠిన్యంగా వ్యవహరించే పోలీసులు సాహితీ వనంలో విరబూస్తుంటే.. వారికి సెల్యూట్ చేయాల్సిందే. పుస్తక మహోత్సవంలో పోలీసు రచనలు అబ్బుర పరుస్తున్నాయి. సురక్ష - ఏపీ పోలీసు మాసపత్రిక నేతృత్వంలో పుస్తక మహోత్సవంలోని స్టాల్ నెంబర్ 86లో ప్రత్యేకంగా పోలీసు రచనలు కొలువుతీరాయి. ఐపీఎస్ అధికారులు, డీజీపీలు, సీఐలు, ఎస్‌ఐలు ఇలా ఎందరో పోలీసు అధికారుల రచనలు ఆకట్టుకుంటున్నాయి. సురక్ష మాసపత్రిక పోలీసులకు సంబంధించినది. దీనికి ఎడిటర్‌గా పి.వి.సునీల్ కుమార్ వ్యవహరిస్తున్నారు. మాసపత్రికతో పాటు పోలీసు రచనలన్నింటినీ ఒకే గొడుగు కిందకు ఆయన తీసుకు వచ్చారు. ఇలా తీసుకు వచ్చిన పుస్తకాలన్నింటినీ బుక్ ఫెస్టివల్‌లో ఏర్పాటు చేశారు. సాహిత్యం మీద మక్కువ ఉన్న కానిస్టేబుల్స్ గణేష్, లింగరాజు ఇక్కడ స్టాల్ నిర్వాహకులుగా ఉండి సందర్శకులకు ఈ పుస్తకాల గురించి వివరిస్తున్నారు. పోలీసు రచనలు కూడా పెద్ద సంఖ్యలో అమ్ముడు పోతుండటం విశేషం. సురక్ష ఎడిటర్‌గా ఉన్న సునీల్ కుమార్ ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్. ఆయన రచించిన ప్రారంభం, లక్ష్మణరేఖ పుస్తకాలు కూడా ఇక్కడ కొలువుదీరాయి. రిటైర్డ్ ఐజీ రావులపాటి సీతారాంరావు రచనలు ఎక్కువ సంఖ్యలో కొలువు తీరాయి. ఖాకీ కలం, లక్షల్లో ప్రేమ, పోలీసు పాళి, ఉద్యోగ విజయం వంటి పుస్తకాలు, అడిషనల్ డీజీ ఎస్.వేణుగోపాల్ రచించిన పోలీసు ప్రస్థానం, పోలీసు వెంకటస్వామి పుస్తకాలు, మాజీ డీజీపీ పేర్వారం రాములు రచించిన పోలీసు చమత్కారాలు, ఐపీఎస్ అధికారి ఎస్.వేణుగోపాల రావు థాట్ ఆఫ్ బర్త్.. ఆంగ్ల పుస్తకం ఇక్కడ కొలువు తీరాయి. ఇంటెలిజెన్స్ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు కూడా మంచి రచయిత. ఆయన పత్రికల్లో జాహ్నవి పేరుతో అనేక వ్యాసాలు రాశారు. 'ఆంధ్రజ్యోతి'లో కూడా ఆయన వ్యాసాలు ప్రచురితమయ్యాయి. ఆయన రాసిన వ్యాసాలతో కూడిన పుస్తకాలను కూడా సేకరించి బుక్‌స్టాల్‌లో అందుబాటులో ఉంచనున్నారు.

[redacted] వార్తలు

మరో ఏడు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్

ఏఎన్‌యూ, జనవరి 5: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో మలి దఫా అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకానికి శుక్రవారం వర్సిటీ నోటిఫికేషన్ జారీచేసింది. మొదటి దఫాలో ఏఎన్‌యూలో 60 అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్ గురువారం జారీ చేసినవిషయం విదితమే. రెండో దఫాలో ఆయా విభాగాలలో ఏడు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకానికి నోటిఫికేషన్ జారీ అయ్యింది. శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయనున్న అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల నియామకానికి ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తుల ను స్వీకరించనున్నారు. రెండో దఫా నోటిఫికేషన్‌కు సంబంధించి శుక్రవారం నుంచి ఈనెల 28వ తేదీ లోగా దరఖాస్తులను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో పూర్తి చేసిన దరఖాస్తులను ఫిబ్రవరి ఒకటో తేదీలోగా అందజేయాల్సి ఉంటుంది. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ గతేడాది విడుదల చేసిన జీవో 41 ప్రకారం మొత్తం 7 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు రోస్టర్ పాయింట్లను నిర్ణయించారు.


అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల ఖాళీల వివరాలు..

ఇంగ్లీషు విభాగంలో 1(ఎస్సీ ఉమెన్), హిస్టరీ అండ్ ఆర్కియాలజీ 1 (ఓసీ), లా 1, (బీసీ- డి), ఎంబీఏ ఇంటర్నేషనల్ బిజినెస్ -1, (ఓసీ- మెన్), సోషియాలజీ అండ్ సోషల్ వర్క్-1 (ఎస్సీ), తెలుగు అండ్ ఓరియంటల్ లాంగ్వేజ్ -1, (ఓసీ), స్టాటస్టిక్ విభాగంలో -1 (ఓసీ) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు. ఖాళీలు, రోస్టర్ పాయింట్లు, ఆన్‌లైన్ దరఖాస్తులు తదితర వివరాలను వర్సిటీ వెబ్‌సైట్ www.anu.ac.in, http://www. sche.ap.gov.in నుంచి పొందాల్సి ఉంటుంది.

బైబిల్ మిషన్ ఉపవాస ప్రార్థనలు ప్రారంభం



పెదకాకాని, జనవరి 5: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట బైబిల్ మిషన్ ప్రాంగణంలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరిగే బైబిల్ మిషన్ 80వ మహోత్సవాలు విజయవంతం కావాలని శుక్రవారం బైబిల్ మిషన్ మహోత్సవాల కన్వీనర్ జె.శామ్యూల్‌కిరణ్ ఉపవాస ప్రార్థనలు ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే క్రైస్తవ ఆధ్యాత్మిక సమ్మేళనం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ భక్తుల ఉపవాస, విజ్ఞాపన ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా శామ్యూల్ కిరణ్ మాట్లాడుతూ కుల, మత,వర్గ విభేదాలు లేకుండా ప్రజలందరూ మహోత్సవాలకు హాజరు కావాలని కోరారు. మహోత్సవాలు దేశ శాంతి కోసం,ప్రజల సంక్షేమం కోరుతూ ప్రార్థనలు జరుగుతాయన్నారు. ప్రతి రోజూ ఉదయం 10నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తారని మహోత్సవాలకు హాజరయ్యే ప్రతి ఒక్కరి క్షేమం, సమాధానం, సంతోషం లభించే విధంగా ప్రార్థనలు జరుగుతాయన్నారు. స్త్రీల సభల కన్వీనర్ జె.ప్రమీలా సెల్వరాజ్, రీనా శామ్యూల్ బృందం భక్తిగీతాలను ఆలపించనున్నారు.



యజ్ఞశాలలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు, గాయత్రీ పరివార్ ప్రతినిధులు

వైభవంగా మంగళ కలశ శోభాయాత్ర

• పెద్దసంఖ్యలో తరలివచ్చిన మహిళా భక్తులు • మంగళగిరి దేవస్థానం నుంచి ఎన్‌ఆర్‌ఐ వరకు సాగిన యాత్ర

మంగళగిరి రూరల్, జనవరి 5: అఖిల విశ్వగాయత్రి పరివార్ ఆధ్వర్యంలో జరగనున్న అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞం సందర్భంగా శుక్రవారం మంగళగిరి పట్టణంలో వైభవంగా మంగళ కలశ శోభాయాత్ర నిర్వహించారు. మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహ దేవస్థానం తూర్పు రాజగోపురం నుంచి బయలుదేరిన మంగళ శోభాయాత్ర కనుల పండువగా సాగింది. వివిధ ప్రాంతాలు, దేశ విదేశాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు ఈ మంగళ శోభాయాత్రలో పాల్గొన్నారు. దేవస్థానం వద్ద నుంచి మెయిన్ రోడ్డు గుండా చినకాకానిలోని ఎన్‌ఆర్‌ఐ వైద్యశాల ప్రాంగణంలోని యజ్ఞశాల వరకు సాగింది. భక్తులు కోలాటాలు నిర్వహిస్తూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చినవారు బ్యానర్లను చేతపట్టి ప్రదర్శనగా వచ్చారు. విదేశాల నుంచి వచ్చినవారు సైతం వారి బ్యానర్లతో కలశాలను శిరస్సున ఉంచుకుని ప్రదర్శనలో పాల్గొనడం పలువురి దృష్టిని ఆకర్షించింది. యజ్ఞశాలకు చేరిన అనంతరం భక్తులు వారికి కేటాయించిన స్థానాలలో ఆశీనులై ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేదికపై నుంచి గాయత్రి మాత మంత్ర శక్తి గురించి వివరించారు.

యజ్ఞశాలలో పాల్గొన్న వేలాది మంది మహిళలు, భక్తులు భక్తిపారవశ్యంతో పులకించిపోయారు. కలశ యాత్రలో 11 వేల కలశాలు, వివిధ ధార్మిక ఇతివృత్తాలు గల ప్రదర్శనలతో పాటు మంగళ శోభాయాత్ర ఆశించిన దానికంటే అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. చిన్నారులు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యాత్రలో మునిసిపల్ చైర్మన్ గంజి చిరంజీవి దంపతులు, జడ్పీటీసీ సభ్యురాలు ఆకుల జయసత్య, శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఈవో మండేపూడి పానకాలరావు, గాయత్రీ పరివార్ దక్షిణాది రాష్ట్రాల ఇన్‌చార్జి అశ్వని సుబ్బారావు, బ్రిడ్జ్ మోహన్‌గౌడ్, అశోక్ అరిర్వాల్, కచోలియా, ఉమేష్‌శర్మ, ప్రశాంతి, రమాదేవి, భోజనపల్లి ప్రసాద్, స్థానిక ప్రతినిధులు మాజేటి సూర్యవేణుగోపాలకృష్ణ, సంకా బాలాజీ గుప్తా, మన్నెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.







మంగళగిరి పట్టణంలో నిర్వహించిన కలశ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

పోర్టు భూములపై తుది కసరత్తు

• 8న సీఎంతో రైతుల ముఖాముఖి • కొలిక్కిరానున్న భూముల సమస్య

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

పోర్టుభూములపై తుది కసరత్తు జరుగుతోంది. రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ కానున్నారు. ఈనెల 8న సీఎంతో రైతుల ముఖాముఖి జరగనుంది. ఈ సమావేశం సఫలీకృతమైతే భూముల సమస్య ఒక కొలిక్కివచ్చే అవకాశం ఉంది. పోర్టు నిర్మాణానికి అవసరమైన భూముల కోసం మూడేళ్ళ నుంచి కసరత్తు జరుగుతున్న విషయం విదితమే. దశాబ్దాలుగా మరుగున పడిన పోర్టు నిర్మాణంపై 2014 ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నా భూముల సమస్య పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో పోర్టు నిర్మాణంపై దృష్టి సారించి మార్చి లేదా ఏప్రిల్‌లో పనులు ప్రారంభించాలనే సంకల్పంతో ఉన్నారు. ఈలోగా భూసమస్యలు పరిష్కారానికి చురుగ్గా అడుగులేస్తున్నారు.

పోర్టు నిర్మాణం కోసం ప్రభుత్వం 2015 నుంచే కసరత్తు ప్రారంభించింది. నిర్మాణానికి అవసరమైన భూముల కోసం ఆ ఏడాది భూసేకరణ నోటిఫికేషన్ విడుదల చేయగా, తదనంతర పరిణామాలతో భూసమీకరణ చేపట్టారు. అయినప్పటికీ లక్ష్యం నెరవేరలేదు. పోర్టుకు అవసరమైన భూముల్లో 3014ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూములు గతేడాది మార్చిలోనే కాకినాడ పోర్టు డైరెక్టర్‌కు అప్పగించారు. పట్టా భూముల విషయంలోనే రైతులను ఒప్పించడంలో జాప్యం జరుగుతూ వస్తోంది. పోర్టు నిర్మాణానికి అవసరమైన 2282 ఎకరాల పట్టా భూముల్లో భూసమీకరణ ద్వారా ఇప్పటివరకు దాదాపు 700 ఎకరాలు సేకరించగలిగారు. ఆయా భూములకు మాత్రమే రైతుల నుంచి అంగీకారపత్రాలు రాగా, మిగిలిన భూముల సేకరణ సందిగ్ధంలోనే ఉన్నాయి. భూసమీకరణ ద్వారా పోర్టు నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు అమరావతి తరహాలో ప్యాకేజీ అమలు చేస్తున్నా భూములిచ్చేందుకు రైతులు ముందుకు రావడంలేదు. దీనిపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు, పోర్టు గ్రామాల రైతుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఈ దశలో భూ సమీకరణ కాకుండా భూ సేకరణకు రైతులు మొగ్గు చూపే అవకాశం ఉందని గ్రహించి అందుకు అవసరమైన కసరత్తు మొదలు పెట్టారు. భూ సమీకరణ రైతులకు మేలైన ప్యాకేజీ అయినప్పటికీ అందుకు ఇష్టపడని రైతులకు భూసేకరణ అమలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది.ఈ విషయాన్ని స్వయాన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో స్పష్టం చేసేందుకు మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ళ నారాయణరావులతో పాటు 'ముడా' అధికారులు పావులు కదిపారు. దానిలో భాగంగానే ఈనెల 8న పోర్టు గ్రామాల రైతులను సీఎం చంద్రబాబునాయుడుతో భేటీకి ముహూర్తం ఖరారు చేశారు. ఈ ముఖాముఖిలో భూసమీకరణ వల్ల ప్రయోజనాలు, భూసేకరణ లాభనష్టాలు రైతులకు క్షుణ్ణంగా వివరించే అవకాశం ఉంది. అనంతరం రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని వారికి అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ముఖాముఖి తరువాత పోర్టు భూముల సమస్య ఒక కొలిక్కి వస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.పోర్టు నిర్మాణానికి అవసరమైన భూములివ్వడానికి రైతులు వ్యతిరేకం కాకపోయినప్పటికీ వారిలో నెలకొన్న అనుమానాలు, అపోహలతో ముందుకు రాలేకపోతున్నారు. ముఖ్యంగా కొన్ని గ్రామాల్లో మాగాణి భూములుగా ఉన్న తమ భూములను మెట్టభూములుగా నమోదుచేశారని, తద్వారా తక్కువ లీజు పొందాల్సివస్తుందనే అభిప్రాయం రైతులలో ఉంది. భూసమీకరణ ద్వారా భూములిచ్చిన రైతులకు పదేళ్లపాటు కౌలు చెల్లిస్తారు. మాగాణికి ఏడాదికి రూ.50 వేల వంతున,మెట్ట భూమికి 30 వేల రూపాయల వంతున ప్రతి ఏడాది10 శాతం పెంపుతో ఈ కౌలు చెల్లింపు జరుగుతుంది. దీంతో మెట్ట భూమిగా గుర్తించిన తమ భూములను మాగాణి భూములుగా పరిగణించాలనే డిమాండ్ రైతులలో ఉంది. తమ భూములకు బదులుగా తమకు కేటాయించే కమర్షియల్, రెసిడెన్షియల్ భూములు ఎక్కడిస్తారో స్పష్టం చేయాలనే అభిప్రాయంతో ఉన్నారు. భూసమీకరణకు రైతులంతా వ్యతిరేకం కానప్పటికీ అవసరాల రీత్యా భూ సేకరణ కోరుతున్న రైతుల విన్నపాన్ని ప్రభుత్వం ఆలకిస్తుందేమో చూడాల్సి ఉంది.

సానుకూలత..

పోర్టు నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించాలనే అభిప్రాయంతో ప్రభుత్వం ఉంది. భూ సేకరణ ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాలు వివరించి, కానిపక్షంలో భూ సేకరణ అంశాన్ని సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళతాం. దానిలో భాగంగానే ఈనెల 8న పోర్టు గ్రామాల రైతులను సీఎంతో భేటీకి ఏర్పాటు చేశాం. ఆ రోజు సాయంత్రం 6 గంటలకు రైతులతో ముఖాముఖిలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఈ సమావేశం ఫలితాలు సానుకూలంగా ఉంటాయని ఆశిస్తున్నాం.

- మంత్రి కొల్లు రవీంద్ర


ఇ.ఎస్.ఐ ఆస్పత్రి ముఖ ద్వారం


గతుకుల దారి


చెత్త కుప్పలు, పిచ్చి మొక్కలు


శిథిలావస్థలో సిబ్బంది క్వార్టర్స్

జబ్బు ముదిరింది

- ఇ.ఎస్.ఐలో సమస్యల తిష్ఠ
- సిబ్బంది కొరత
- అత్యాధునిక పరికరాల లేమి
- చాలీచాలని నిధులు

నగరంలో ఐదు దశాబ్దాల కిందట 30 పడకలతో ఇఎస్‌ఐ (ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్) ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. ఇప్పుడు 110 పడకలకు చేరినా వసతుల కల్పనలో వెనకపడే ఉంది. పడకల సామర్థ్యం పెరిగినా తగిన సిబ్బంది మాత్రం లేరు. సౌకర్యాల పెంపుపై అధికారులు శ్రద్ధ చూపకపోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారు. వేలకు వేలు ఖర్చు పెట్టి కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లలేని వారు అరకొర వసతులున్నా ఈ ఆస్పత్రిలోనే వైద్యం చేయించుకుంటున్నారు.

ప్రభుత్వాసుపత్రి, జనవరి 5 : గుణదలలోని ఇ.ఎస్.ఐ ఆస్పత్రికి విజయవాడ నుంచే కాక, గుంటూరు, ప్రకాశం, కృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లాల కార్మికులకు వైద్యసేవ లందించడంలో ముందు స్థానంలో నిలిచింది. ప్రతి రోజు 300 నుంచి 400 మంది వరకు రోగులు ఈ ఆసుపత్రికి వస్తుంటారు. వీరికి రోగ నిర్ధారణకు సిటిస్కాన్, లేదు ఫిజియోథెరపీ కేంద్రంలేదు. ఆర్థో, గైనిక్, సర్జరీ, పిడియాట్రిక్, ఈఎన్‌టీ, నేత్ర విభాగం, రేడియాలజీ, డెర్మటాలజీ విభాగాలు మాత్రమే ఉన్నాయి. పలు విభాగాలలో పూర్తిస్థాయి విభాగాధిపతులు లేరు. సర్జరీ విభాగంలో పూర్తిస్థాయి శిక్షణ పొందిన నర్సులు నాలుగో తరగతి సిబ్బంది కొరత ఉన్నది. 25 మంది వైద్యులు, నర్సులు 25 మంది, 4వ తరగతి సిబ్బంది 15 మందితో పాటు అవుట్ సోర్సింగ్ నర్సులు 60 మంది పనిచేస్తున్నారు. 110 పడకలకు 80 శాతం రోగులు నిత్యం ఇక్కడ ఇన్‌పేషెంట్‌లుగా సేవలు పొందుతున్నారు. ఓపీ సేవలకు, ఇన్‌పేషెంట్ రోగుల సేవలకు పూర్తిస్థాయి సిబ్బంది లేకపోవడంతో ఉన్నవారిపైనే పని భారం పడుతోంది. ఆస్పత్రికి రావడానికి గతుకుల రోడ్డే గతి. గర్భిణులు ఈ రహదారిపై ఆటోల్లో రావాడానికి నానా అవస్థలు పడుతున్నారు. రోగులు బట్టలు ఉతుక్కోవడానికి వినియోగించే వాషింగ్ మెషిన్ పాడైపోవడంతో మూలపడేశారు. కొత్తది కొన్నా వినియోగంలోకి తీసుకురాలేదు. జనరేటర్‌ను ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ పిచ్చిమొక్కల మధ్య పడేశారు. దాని ఆలనాపాలనా చూసే నాథుడు లేడు. రోగుల అదృష్టం బాగుంటే సరి లేకపోతే అంతే సంగతులు. డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తం. ఎప్పుడూ డ్రెయిన్లు, మరుగుదొడ్లు నిండిపోతూనే ఉంటాయి. రోగం నయం చేసుకోవడానికి వస్తే కొతవి తెచ్చుకోవాల్సి వస్తోందని వ్యాధిపీడితులు వాపోతున్నారు. 3 1/2 లక్షల మంది కార్మికుల కుటుంబాలను సేవలనందించే ఆసుపత్రికి నిధుల కొరత అని తెలుస్తోంది. ముఖ్యంగా రోగులకు ఇవ్వాల్సిన మందులు కూడా లేక పోవడం విచారకరం. కొన్ని మందులు ఇచ్చి మళ్లీ రేపు రండి అంటూ చెప్పడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు.

శిథిలావస్థలో సిబ్బంది క్వార్టర్లు

ఆసుపత్రి ప్రాంగణంలో 90 మంది వైద్య సిబ్బందికి క్వార్టర్సు నిర్మించారు. ఇవి శిథిలావస్థకు చేరాయి. 90 మంది కుటుంబాలు నివాసం ఉండాల్సి ఉండగా కేవలం 12 మంది సిబ్బంది కుటుం బాలు ఇక్కడ ఉంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికార్లు సమస్యలపై దృష్టి సారించి ఇఎస్‌ఐ ఆసుపత్రి ప్రతిష్టను పెంచి ప్రతి కార్మికుని కుటుంబానికి వైద్య సేవలు అందించేదిశగా ఉండేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

అధికారుల దృష్టికి తీసుకువెళతాం



సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతాం. వారి సహాయంతో ఉన్న సమస్యలను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించడానికి కృషి చేస్తాం. రోగులకు మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తున్నాం.

జాన్సన్ (ఆస్పత్రి సూపరింటెండెంట్)


విద్యుత్ స్తంభానికి అల్లుకుపోయిన కొమ్మలు



అస్తవ్యస్తంగా డ్రెయినేజీ


రోగులు రాక ఖాళీగా ఉన్న మంచం


మూలపడ్డ వాషింగ్ మెషిన్

పంచాయతీ కార్యదర్శుల పోస్టుల భర్తీకి శ్రీకారం

- పీఆర్ ముఖ్య కార్యదర్శి జవహర్ రెడ్డి



పామర్రు, జనవరి 5 : రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న గ్రామ పంచాయతీ కార్యదర్శుల నియామకానికి శ్రీకారం చుట్టునున్నట్టు రాష్ట్ర పంచాయితీ, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి జవహర్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఖాళీల భర్తీకి ఏపీపీఎస్‌సీ ద్వారా వెయ్యి మందిని తీసుకున్నట్లు తెలిపారు. శిథిలావస్థలో ఉన్న పంచాయతీ భవనాలు దాదాపు 500 మంది వరకు ఉన్నట్లు గుర్తించామని, వీటన్నింటినీ వచ్చే ఏడాది నూతన భవనాలుగా మారుస్తామన్నారు.

కత్తి కడితే కఠిన చర్యలు

- పందెపు రాయుళ్ల ముందస్తు అరెస్టులు
- ఆంధ్రజ్యోతితో ఎస్పీ త్రిపాఠి



మచిలీపట్నం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) సంప్రదాయ ముసుగులో పశువులు, పక్షులపై క్రూరంగా వ్యవహరిస్తే కఠిన చట్టాలు అమలు చేస్తామని ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి హెచ్చరికలు జారీ చేశారు. సంక్రాంతి సంబరాలను సాకుగా చూపించి సంప్రదాయమంటూ పందెంకోళ్ళకు కత్తులు కట్టి వినోదించడాన్ని క్రూరమైన చర్యగా భావిస్తామని త్రిపాఠి శుక్రవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. కోడి పందెంరాయుళ్లపై క్రూయలిటి ఎగైనెస్ట్ యానిమల్ అండ్ బర్డ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు.. అలాగే జూదాలు నిర్వహించే వారిపై సెక్షన్ 3 అండ్ 4 ఏపీజీయాక్టు ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ చట్టాల కింద కేసులు నమోదు చేస్తే జరిమానాతో పాటు జైలు శిక్షలకు బాధ్యులవుతారని పేర్కొన్నారు. కోడి పందేలు పేకాటకు ప్రత్యామ్నాయంగా గ్రామీణ క్రీడలైన చెడుగుడు పోటీలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ ఆటల వల్ల యువత దేహదారుఢ్యాన్ని పెంపొందించుకోవడమే కాక వ్యసనాలకు దూరమవుతారని తెలిపారు. కోడి పందేలు, జూదాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రచారం మొదలు పెట్టామని ఆయన తెలియజేశారు. దీనిపై గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామనీ, పోస్టర్లు అంటించడం, మైక్ ద్వారా ప్రచారం చేస్తున్నామని ఆయన తెలియజేశారు. ప్రజలు అవగాహన చే సుకుని పో లీసు లకు సహ కరించాలని కోరారు.

కోడి పందెం రాయుళ్ల అరెస్టులు

కోడి పందెంరాయుళ్లపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలో ఇప్పటికే చర్యలు మొదలయ్యాయి. అరెస్టులు జరుగుతున్నాయి. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఈ తరహాలో దాదాపు 200 మందిని అరెస్టు చేసి విడుదల చేశామని ఆయన తెలిపారు.. ఈ ప్రక్రియ ప్రతి రోజు కొనసాగుతోంది. ఫలితంగా సంక్రాంతి పండుగ వచ్చేసరికి పందెపు రాయుళ్ళ మైండ్‌సెట్ మార్చాలనే యోచనతో పోలీసులున్నారని చెప్పారు. ఆ ప్రయత్నాలు ఎంత వరకు సఫలీకృతమవుతాయో చూడాల్సి ఉంది.

సంక్షిప్తం

హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ప్రాంగణ ఎంపికలు రేపు

మొగల్రాజపురం, జనవరి 5 : హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ ఫైనాన్షియల్ ఎనలిస్టు ఉద్యోగాల కోసం రేపు (ఆదివారం) పీబీ సిద్ధార్థలో ప్రాంగణ ఎంపికలు చేపట్టబోతున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, కళాశాల శిక్షణ ఉపాధి అధికారి కావూరి శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2016-17 సంవత్సరాలలో బీకాం, బీబీఏ, బీఏ (ఎకనామిక్స్), ఎంకాం, లేదా ఎంబీఏ ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు మొదలయ్యే ఎంపికలో పాల్గొనే అభ్యర్థులు తమ బయోడేటా, సర్టిఫికెట్‌లు, ప్రభుత్వం జారీ చేసిన ఎదైనా గుర్తింపు కార్డు, పాసుపోర్టు ఫొటోలు తీసుకు రావాలని వారు కోరారు. వివరాలకు 9849965036లో సంప్రదించవచ్చని తెలియజేశారు.

పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత తెలుసుకోవాలి

ఇంటర్ విద్యా మండలి డీవైఈవో

మొగల్రాజపురం, జనవరి 5 : ప్రతి విద్యార్థి బాల్య దశ నుంచే పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత తెలుసుకోవాలని ఇంటర్ విద్యా మండలి డీవైఈవో (డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్) కె .వెంకట్రామయ్య తెలిపారు. జన్మభూమి మావూరులో భాగంగా పీబీ సిద్ధార్థ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం విద్య-వికాశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రాంతాలలో బహిరంగ మల విసర్జన చేసే వారికి మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యేశ్వరరావు పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలో వివరించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు.

జడ్పీ ఉద్యోగుల సహకార ఎన్నికలు రేపే పోలింగ్

మచిలీపట్నం-టౌన్, జనవరి 5 : జడ్పీ ఉద్యోగుల సహకార సంఘ ఎన్నికలకు వాడిగా వేడిగా ప్రచారం జరుగుతోంది. ఈనెల ఏడో తేదీన జరగనున్న ఈ ఎన్నికలకు మాజీ అధ్యక్షుడు కె.వి. రామకృష్ణకు చెందిన ఆర్‌కె ప్యానల్, చలసాని అశోక్ కుమార్‌కు చెందిన ప్యానల్ మధ్య గట్టి జరుగుతోంది. ఇరువర్గాల నాయకులు జోరుగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. తొమ్మిది డెరెక్టర్ల పదవులకు 18 మంది పోటీ చేస్తున్నారు. 893 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల అధికారిగా రిటైర్డు కో ఆపరేటివ్ రిజిస్ట్రారు మూర్తిని నియమించారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ఎన్నికలు జరుగుతాయి. ఓటర్లు బ్యాలెట్ పేపరులో తొమ్మిది సార్లు స్వస్తిక్ గుర్తును తమకు నచ్చిన అభ్యర్థుల గుర్తులపై ఉంచాలి. తొమ్మిది లోపు స్వస్తిక్ గుర్తులు మార్క్ చేసినా ఓటు చెల్లుతుంది. 9 పైన 10 గుర్తులపై స్వస్తిక్ ముద్ర వేస్తే ఆ ఓటు చెల్లకుండా పోతుంది. ఎన్నికలు ముగిసిన వెంటనే రెండున్నర నుంచి లెక్కింపు కార్యక్రమం ప్రారంభిస్తారు. రాత్రి 7 గంటలలోపు ఫలితాలు వెలువడే అవకాశాలు ఉన్నాయి.

జన్మభూమి నిర్వహణలో ...

విస్సన్నపేట, మొవ్వ బెస్ట్

- రాష్ట్రస్థాయిలో టాప్ 10లో చోటు
- ప్రకటించిన ప్రభుత్వం, ధ్రువీకరించిన కలెక్టర్
- జన్మభూమి నిర్వహణలపై సీఎం సంతృప్తి
- జిల్లాలో వినూత్నంగా ఆత్మగౌరవ దీక్షలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

జన్మభూమి కార్యక్రమాల నిర్వహణలో రాష్ట్రంలోనే విస్సన్నపేట, మొవ్వలు బెస్ట్ మండలాలుగా ఎంపికయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా జరిపిన అధ్యయనంలో టాప్ - 10 మండలాలలో జిల్లాకు సంబంధించి ఈ రెండు మండలాలు చోటు దక్కించుకున్నాయి. ఈ విషయాన్ని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ధ్రువీకరించారు. జన్మభూమి సభల నిర్వహణకు సంబంధించి శుక్రవారం ఆయన జిల్లా వ్యాప్తంగా జన్మభూమి నోడల్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జన్మభూమి - మా వూరు గ్రామసభల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించాలని కలెక్టర్ చెప్పారు. చంద్రన్న బీమా, స్కాలర్‌షిప్‌ల పంపిణీని గ్రామసభలలో నిర్వహించాలని వివరించారు. పశువైద్య శిబిరాలు, వైద్యారోగ్య శిబిరాలను ప్రతి గ్రామసభలో తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ప్రతి మండలంలో అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేసే అధికారం నోడల్ అధికారికి ఇచ్చామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన యాప్ ద్వారా నోడల్ అధికారి తక్షణం మంజూరు చేయవచ్చని తెలిపారు. అభ్యున్నతి పథకం ద్వారా కుటుంబ ఆదాయం పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.



జిల్లా నోడల్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు

జిల్లా వ్యాప్తంగా ఈ నెల 2 నుంచి నిర్వహిస్తున్న జన్మభూమి - మావూరు కార్యక్రమాలను ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా ప్రణాళికంగా జిల్లా అధికార యంత్రాంగం నిర్వహిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. విజయనగరంలో నిర్వహించిన జన్మభూమి - మావూరు కార్యక్రమంలో పాల్గొన్న సీఎం జిల్లాలో జరుగుతున్న సభల నిర్వహణను ప్రత్యేకంగా ప్రస్తావించి కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 565కు పైగా గ్రామసభలు నిర్వహించామని సుమారు 2.50 లక్షల మంది ప్రజలు హాజరయ్యారని చెప్పారు.



చెంబును పాతి పెడుతున్న గూడూరు ప్రజలు

చెంబు చచ్చింది - ఆత్మగౌరవం బతికింది

ఆత్మగౌరవ దీక్షా కార్యక్రమాలలో భాగంగా 'చెంబు చచ్చింది - ఆత్మ గౌరవం బతికింది' నినాదంతో జిల్లాలో చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటున్నాయని కలెక్టర్ అన్నారు. డిసెంబర్ 19 నుంచి స్వచ్ఛ కృష్ణా 21 రోజుల ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా వినూత్న రీతిలో నిర్వహిస్తూ ప్రత్యేకతను చాటుకుంటోందన్నారు. కృష్ణాజిల్లా గూడూరులో గ్రామ ప్రజలు చెంబును అలంకరించి ఊరేగింపుతో 'చెంబు చచ్చింది.. ఆత్మగౌరవం బతికింది' నినాదాలతో ఊరు బయట చెంబును పాతిపెట్టడం రాష్ట్రవ్యాప్తంగా అందరినీ ఆకట్టుకుందన్నారు.

క్షణ క్షణం ఉత్కంఠ..

- మీడియాతో మాట్లాడని బదరీనాథ్ బాబు
- అన్నీ కమిటీకి చెప్పానన్న పార్థసారథి అలియాస్ రాజా
- విచారణకు హాజరైన వైదిక కమిటీ సభ్యులు

విజయవాడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : దుర్గగుడిలో డిసెంబరు 26వ తేదీ రాత్రి జరిగిన సంఘటనపై ప్రభుత్వం నియమించిన ద్విసభ్య కమిటీ సభ్యులు శ్రీరామశర్మ, రఘునాథ్‌లు కొండపైకి చేరుకున్నప్పటి నుంచి క్షణం క్షణం ఉత్కంఠగా మారింది. ఎవరు ఏమి చెబుతారో అన్నదానిపై కూడా ఆలయ అధికారులు నిఘా పెట్టడం విశేషం. అక్కడున్న సీసీ కెమెరాల ద్వారా అందరి రాకపోకలను అధికారులు గమనించారు. మీడియాను విచారణ జరుగుతున్న గదుల్లోకి అనుమతించలేదు.

మీడియాతో మాట్లాడని బదరీనాథ్ బాబు

దుర్గగుడిలో డిసెంబరు 26వ తేదీ రాత్రి ప్రత్యేకంగా ఆలయాన్ని శుద్ధికరణ పేరుతో తంతు నడిపించడానికి ముఖ్య కారకుడైన ఆలయ ముఖ్య అర్చకుడు బదరీనాథ్‌బాబు ప్రభుత్వం నియమించిన ద్విసభ్య కమిటీ ఎదుట హాజరయ్యారు. ఆయనను సుమారు 40 నిమిషాలకు పైగా విచారించారు. చాలా సేపటి తరువాత బయటకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడడానికి నిరాకరించారు. లోపల ఏమి జరిగింది. మీ వివరణ ఏమిటీ చెప్పండి అని మీడియా కోరగా, 'బాబూ నన్ను వదిలేయండి' అంటూ వెళ్లిపోయారు. మీడియా మొత్తం ఆయనను చుట్టుముట్టినప్పటికీ ఆయన నోరు మెదపలేదు. ఆయన వెంటే ఉన్న పార్థసారథి అలియాస్ రాజాను కూడా మీడియా చుట్టుముట్టింది, రోజు రోజుకు ఉత్కంఠ రేపుతున్న దుర్గగుడిలో 26వ తేదీ రాత్రి జరిగిన ఘటనపై ఆయన వివరణ ఇవ్వడానికి నిరాకరించారు. అసలు లోపల పూజలు జరిగాయా? ఏం జరిగింది? అనే విషయాలపై గుచ్చి గుచ్చి అడిగినా ఆయన నోరు మెదపలేదు. చివరికి 'తాను అంతా కమిటీ ముందు చెప్పా'నంటూ ఆటో ఎక్కి వెళ్లిపోయారు. అంతకుముందు శంకర శాండిల్య, రంగావఝ్జల శ్రీనివాస శాస్త్రి, బుజ్జి తదితరులు ద్విసభ్య కమిటీ ఎదుట హాజరై తాము చెప్పాల్సింది చెప్పారు. శంకర శాండిల్య మీడియాతో మాట్లాడుతూ ఉన్నదే చెప్పామని, 26 వ తేదీ రాత్రి గుడిలో పూజలు జరగలేదని, అదే తాము వివరించామని చెప్పారు. కాగా లోపలికి వెళ్లిన వారంతా ఉన్నతాధికారుల ఒత్తిడి మేరకు ఒకే మాట చెప్పినట్లుగా తెలుస్తోంది. కొందరు మాత్రం నియమావళికి విరుద్ధంగా ఆలయాన్ని మూసివేసిన తరువాత మరలా తెరవడం తప్పిదమేనని చెప్పినట్లుగా తెలుస్తోంది.

బదరీనాథ్ బాబుదే...

ఆలయంలో శుద్ధి చేయడానికి డిసెంబరు 23వ తేదీనే బదరీనాథ్‌బాబు ఈవోను అనుమతి కోరినట్లుగా, ఆమె అనుమతి ఇచ్చినట్లుగా కొందరు చెప్పారు. అయితే ఈ విషయాన్ని వైదిక కమిటీ సభ్యులతో గాని, ఇతర అర్చకులకు ఎవరికి తెలియపరచలేదని, వారిద్దరి మధ్యనే వ్యవహారమంతా నడిచినట్టుగా కూడా కొందరు తెలిపారు. ఆలయంలో పూజలు జరిగాయా? లేవా? అన్న విషయమై ఏ ఒక్కరూ స్పష్టంగా చెప్పలేదని సమాచారం. అయితే శుక్రవారం ఉదయం ఇంద్రకీలాద్రికి విచారణాధికారులు చేరుకోవడం, ఈవో కూడా ఉదయాన్నే రావడం, వైదిక కమిటీ సభ్యులు, ఇతర అర్చకులు అందరు అక్కడకు చేరుకోవడంతో ఏం జరుగుతుందోనన్న దానిపై అందరు ఉత్కంఠతో ఎదురుచూశారు. విచారణ జరుగుతున్న గదిలోకి వేరెవరనీ అనుమతించలేదు, మధ్యాహ్నం 2.30 గంటలకు విచారణాధికారుల్లో ఒకరైన రఘునాథ్ భోజనం చేసి మరలా గదిలోకి వెళ్లారు. ఆ తరువాత కొద్దిసేపటికి బయటకు వెళుతున్న ఆయనను మీడియా ప్రశ్నించినప్పుడు తాము 40 మందిని విచారించామని, శనివారం నివేదికను ఇస్తామని తెలిపారు.

ఫుడ్‌కోర్టు నిర్మాణానికి మార్కింగ్

నాగాయలంక, జనవరి 5 : స్థానిక శ్రీ రామ పాదక్షేత్రం పుష్కరఘాట్‌కు ఉత్తరం వైపున పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఫుడ్‌కోర్టును నిర్మించేందుకు అధికారులు మార్కింగ్ పనులను ప్రారంభించారు. ఇటీవల ఆ ప్రాంతాన్ని రెవెన్యూ అధికారులు పర్యాటక శాఖకు అప్పగించారు. త్వరలో కాంట్రాక్టర్ నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.



లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

- బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.
- కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.
- కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

ఈ షోకు 'లైట్‌అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

- ✧ లైట్‌అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.
- ✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.
- ✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.
- ✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

- బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
- ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
- ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

నోరు తిరుగుతోందా?

How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?




పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.

జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶............
2. భవంవై ▶............
3. శ్చితానిర్థం ▶............
4. ధుబంత్రులుమి ▶............
5. కరాపోలుక ▶............

ఆణిముత్యం

ఒర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.



జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలను కనుక్కోండి

shoe
duck
doll
globe
block
green

x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్



1. LICPOE ____
2. IRF ____
3. RICME ____
4. MMCOISIONRE ____
5. SPINEORCT ____

దారి కనుక్కోండి



ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!



1. కుక్క
2. DOG
3. कुत्ता

నీడలు గుర్తించండి



జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), **జతపరచండి:** 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. **జంబ్లింగ్ వర్డ్స్** : 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, **పొడుపు కథ** : మేఘం, **జంతర్‌మంతర్** : 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు

వార్తలు



కలగరలో పందేలకు సిద్ధం చేస్తున్న పుంజులు

గ్రామాల్లో కోడి పందేల జోరు

విస్సన్నపేట, జనవరి 5: సంక్రాంతి సమీపిస్తుండటంతో గ్రామాల్లో కోడిపందేలు మొదలయ్యాయి. పోలీసుల హెచ్చరికలు పట్టించుకోకుండా ప్రజలు గ్రామాల్లో కోడిపందేలు వేస్తున్నారు. కత్తులు కట్టకుండా కోడిపందేలు వేసుకోవచ్చని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో చాలా చోట్ల కత్తులు కట్టి పందేలు వేస్తున్నారు. పోలీసులు చర్యలు చేపడుతున్నా పందేలు ఆగడం లేదు.

జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ బాధ్యతల స్వీకారం



మచిలీపట్నం-టౌన్, జనవరి 5: జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కైల రామకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రామకృష్ణను జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమిస్తూ జీవో జారీ చేసింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఎం.వి.కొండయ్య పదవీ కాలం ముగియడంతో ఆయన స్థానంలో రామకృష్ణ నియామకం జరిగింది. కైల రామకృష్ణ సీనియర్ న్యాయవాది, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోగంటి సాయి మోహనరావు వద్ద 20 సంవత్సరాలుగా క్రిమినల్ కేసులు నిర్వహిస్తున్నారు. ఆయన నియామకం పట్ల న్యాయవాదుల సంఘం హర్షం తెలిపింది.

వీఆర్‌ఏ హత్య కేసులో నిందితుడి అరెస్టు

కోడూరు, జనవరి 5: వీఆర్‌ఏ చిరువోళ్ల నాంచారయ్య మృతి కేసులో నిందితుడైన జరుగు గోపిని అరెస్టు చేసినట్లు సీఐ మూర్తి తెలిపారు. డిసెంబరు 14న రాత్రి మందపాకల గ్రామానికి చెందిన వీఆర్‌ఏ చిరువోళ్ల నాంచారయ్య మందపాకల నుంచి కోడూరుకు సైకిల్‌పై వస్తుండగా, జరుగువానిపాలెం గ్రామానికి చెందిన జరుగు శ్రీరామ్మూర్తి కోడూరు నుంచి జరుగువానిపాలెం సైకిల్‌పై వెళుతుండగా ఒకరికొకరు ఢీకొన్నారు. తన పెద్దనాన్న శ్రీరామ్మూర్తిని సైకిల్‌తో ఎందుకు ఢీకొన్నావంటూ జరుగు గోపి వీఆర్‌ఏ నాంచారయ్యపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన నాంచారయ్య గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని బంధువు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి అవనిగడ్డ కోర్టులో హాజరుపరచినట్లు సీఐ తెలిపారు.



అరెస్టు చేసిన నిందితుడితో సీఐ మూర్తి, ఎస్సై ప్రియకుమార్

కోడిపందేలు, జూదాలపై కఠిన చర్యలు

అవనిగడ్డ సర్కిల్ పరిధిలో సంక్రాంతి పండగను పురస్కరించుకుని కోడిపందేలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అవనిగడ్డ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మూర్తి తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ, కోడిపందేలు, జూదాలకు అనుమతులు వచ్చాయని దళారుల మాటలు విని వెళితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పగలు, రాత్రి వేళల్లో గస్తీ నిర్వహిస్తామన్నారు. ఎస్సై ప్రియకుమార్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో కూలీ మృతి

ఎ.కొండూరు, జనవరి 5: విద్యుత్ పనులు చేస్తున్న కూలీ అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఎ.కొండూరు ఎస్సై వెంకటరమణ తెలిపిన వివరాల ప్రకారం, పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు పట్టణం శనివారపుపేటకు చెందిన దేవరపల్లి ఆదాం (33) మరికొందరితో కలిసి ఎ.కొండూరు మండలంలో జరుగుతున్న 11 కెవి విద్యుత్ పనుల్లో కూలీలుగా పనిచేస్తున్నారు. ఆదాంకు బుధవారం మధ్యాహ్నం సమయంలో గుండెనొప్పిగా ఉందని చెప్పడంతో సహచరులు ద్విచక్ర వాహనంపై విస్సన్నపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లి అక్కడి నుంచి నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ మృతిచెందినట్లు తండ్రి దేవరపల్లి ధర్మరాజుకు తెలపగా ఆయన ఎ.కొండూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థులపై కోతుల మంద దాడి

ఇద్దరికి గాయాలు

జగ్గయ్యపేట, జనవరి 5: పట్టణంలో 19వ వార్డులో నిర్వహించిన జన్మభూమి ఆటల పోటీలకు వెళ్లి వస్తున్న సెంటర్ స్కూల్ విద్యార్థిని, ఉపాధ్యాయుడిపై కోతుల మంద దాడి చేయటంతో గాయపడ్డారు. కోతులు ఒక్కసారిగా ఎదురు కావటంతో ఏమి చేయాలో తోచక విద్యార్థులు పరుగు లంకించుకోగా, కోతులు వెంబడించి బాలికను, టీచర్‌ను గాయపర్చాయి. 19వ వార్డు ఆకులవారి వీధిలో పిల్లలకు జన్మభూమి నిర్వహణ కమిటీ మ్యూజికల్ చైర్ పోటీలు, పాటల పోటీలు నిర్వహించారు. ముళ్ళపొదల్లో ఆ వార్డు పరిధిలోకి వచ్చే సెంటర్ స్కూల్ విద్యార్థులను ఉపాధ్యాయుడు హరిసింగ్‌ను తోడుగా ఇచ్చి హెచ్ఎం కుమార్ పంపించారు. పోటీలు పూర్తయి కార్పొరేటర్ వారి సందులో నుంచి స్కూల్‌కు వస్తుండగా, కోతుల గుంపు ఎదురుపడింది. ఇరుకైన సందు కావటంతో పిల్లలు తప్పించుకోనే అవకాశం లేకుండా పోయింది. ఐదో తరగతి చదువుతున్న కమ్మరికుంట్ల శివనాగేశ్వరి (10)ని కోతులు మోకాలిపై, హరిసింగ్‌ను కాలిపై కరవటంతో వారు వెంటనే ప్రభుత్వాసుపత్రికి వెళ్లారు.



గాయపడిన శివనాగేశ్వరి



పట్టుబడిన గుట్కా వ్యాపారులతో ఎస్సై సందీప్, సిబ్బంది

11 మంది గుట్కా విక్రేతల అరెస్టు

లక్ష రూపాయల సరుకు స్వాధీనం

కంచికచర్లరూరల్, జనవరి 5: కంచికచర్ల పోలీసులు శుక్రవారం నిషేధిత గుట్కా ప్యాకెట్లు విక్రయిస్తున్న వ్యాపారులపై కొరడా ఝుళిపించారు. ఎస్సై సందీప్, సిబ్బంది కంచికచర్ల, పరిటాల గ్రామాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించారు. మొత్తం 11 మందిని అదుపులోకి తీసుకుని, లక్ష రూపాయల విలువైన గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. గుట్కా ప్యాకెట్లు అమ్మితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, రెండు సార్లు పట్టుబడితే రౌడీషీట్ తెరుస్తామని ఎస్సై హెచ్చరించారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న చెరకు ట్రాక్టర్: ఒకరికి గాయాలు

వీరంకిలాకు (పమిడిముక్కల) జనవరి 5: ట్రాక్టర్ ఆపరేటర్లు పరిమితికి మించి లోడుతో చెరకు రవాణా చేస్తూ ఇతర వాహనాలకు ఆటంకం, విద్యుత్ లైన్లు తెంపుకొంటూ పోతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. శుక్రవారం రాత్రి వీరంకి వైపు నుంచి ఉయ్యూరు చక్కెర కర్మాగారానికి చెరకు లోడుతో వస్తున్న ట్రాక్టర్ ఎన్టీఆర్ కాలనీ సమీపంలో రోడ్డు పక్కనున్న విద్యుత్ లైన్లను పట్టి ఈడ్చుకు పోయింది. దాంతో విద్యుత్ తీగలు తెగటంతో పాటు విద్యుత్ స్తంభం రోడ్డుపై పడింది. ట్రాక్టర్ వెనుక వైపు వస్తున్న బైక్‌పై స్తంభం పడటంతో బైక్‌పై ఉన్న మహిళకు గాయాలయ్యాయి. ఆమెను ఉయ్యూరు ఆసుపత్రికి తరలించారు. విద్యుత్ తీగలు తెగి కరెంట్ ట్రిప్పు అయి సరఫరా ఆగిపోవటంతో పెద్ద ప్రమాదం తప్పిందని, లేకుంటే విద్యుదాఘాతంతో ప్రాణాపాయం కలిగేదని స్థానికులు తెలిపారు. కొంత సేపు విద్యుత్‌కు అంతరాయం కలిగింది. విద్యుత్ సిబ్బంది వచ్చి సరఫరా పునరుద్ధరించారు.





కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దకు వచ్చిన రొయ్యూరు దళితులు, ఇసుక తవ్విన ప్రదేశం

రొయ్యూరు ఇసుక తవ్వకాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

తోట్లవల్లూరు, జనవరి 5: మండలంలోని రొయ్యూరు లంకలో దిలీప్ కంపెనీ చేపట్టిన ఇసుక తవ్వకాలపై దళితులు శుక్రవారం విజయవాడలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని మాజీ సర్పంచ్ దాసరి సుందరకుమార్ చెప్పారు. లారీల్లో సుమారు 200 మంది దళితులు విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారని, కలెక్టర్ లక్ష్మీకాంతం వారి ప్రతినిధులతో మాట్లాడారని తెలిపారు. ఇసుక తవ్వకాలతో ఎస్సీ సొసైటీ భూములకు ప్రమాదం ఏర్పడుతుందని వివరించామని సుందరకుమార్ చెప్పారు. ఎస్సీల భూములకు ప్రమాదం ఏర్పడే విధంగా ఎలా అనుమతి ఇచ్చారని కలెక్టర్ అన్నారని, ఇసుక తవ్వకాల అనుమతిని రద్దు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. గత మూడు రోజులుగా దళితుల ఆందోళనతో ఇసుకత వ్వకాలు నిలిచిపోయాయి.

నాటుసారా తయారీపై ఎక్సైజ్ దాడులు

కృత్తివెన్ను, జనవరి 5: నాటుసారా తయారీపై ఎక్సైజ్ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. గురు, శుక్రవారాల్లో చినగొల్లపాలెంలో ఎక్సైజ్ అధికారులు ముమ్మరంగా దాడులు చేశారు. చినగొల్లపాలెంలో నాటుసారా తయారీ, తరలింపు, విక్రయాలపై వరుసగా 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనాలపై ఎక్సైజ్ శాఖ సూపరింటిండెంట్ సీరియస్‌గా స్పందించారు. తీరంలో సారాను నియంత్రించే వరకు అలుపు లేకుండా దాడులు చేయాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు దాడులు కొనసాగుతున్నాయి. చినగొల్లపాలెంలో ఈఎస్‌టీఎఫ్, ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది సంయుక్తంగా దాడులు జరిపి, 200 లీటర్ల బెల్లపు ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. ఈ ఊట దొరికిన సరుకు తోటల యజమానులైన ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ అమరేశ్వరరావు తెలిపారు.



చినగొల్లపాలెంలో బెల్లపు ఊటను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

గుడివాడ (రాజేంద్రనగర్), జనవరి 5: చోరీ కేసులో నిందితుడిని అరెస్టు చేసి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు టూటౌన్ ఇన్‌చార్జి సీఐ జి.శ్రీనివాసరావు చెప్పారు. టూటౌన్ పోలీసుస్టేషన్‌లో శుక్రవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, బైపాస్ రోడ్డులోని బాపినీడు పెట్రోలు బంక్ ఎదురుగా గల ఎ.వి. ఆటో కన్సల్టెన్సీలో డిసెంబరు 19న రాత్రి అదే షాపులో మెకానిక్‌గా పనిచేస్తున్న హరిసోమయాజుల సురేష్ షాపు పక్కన ఉన్న చెక్క తలుపును స్క్రూడ్రైవరుతో పగులగొట్టి రూ.2 లక్షలు నగదు చోరీ చేశాడన్నారు. షాపు యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై షబ్బీర్ అహ్మద్ దర్యాప్తు చేపట్టారు. పెద కాలువ సెంటర్ వద్ద గురువారం సాయంత్రం నిందితుడిని అరెస్టు చేసి రూ.1.90 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఎస్సై షబ్బీర్ అహ్మద్, సిబ్బంది పాల్గొన్నారు.



నిందితుడితో పోలీసు సిబ్బంది

What is myopia?

N. Sunilkumar
Senior Faculty



Sr. Inter PHYSICS

RAY OPTICS

VERY SHORT ANSWER QUESTIONS

1. Define focal length and radius of curvature of a concave lens.

Ans: Focal length of a concave lens is the distance between optical centre and principal focus of the lens.
Radius of curvature of a concave lens is the radius of the sphere from which the lens is cut.

2. What are the laws of reflection through curved mirrors?

Ans: **Laws of reflection:**
1. The angle of reflection is equal to the angle of incidence.
2. The incident ray, reflected ray and the normal to the reflecting surface at the point of incidence lie in the same plane.

3. Define 'power' of a convex lens. What is its unit?

Ans: The power of a convex lens is defined as the tangent of the angle by which a lens converges a beam of light falling at unit distance from the optical centre. It is reciprocal of focal length $P=\frac{1}{f}$

SI unit of power of lens is dioptre (D).

4. What is dispersion? Which composite colour gets relatively more dispersed?

Ans: The phenomenon of splitting of white light into its constituent colours is known as dispersion.
Violet colour is relatively more dispersed.

5. What is myopia? How can it be corrected?

Ans: When the light from a distant object get converged at a point infront of retina then the distant object is not clearly visible. This defect is called myopia or short-sightedness.
Myopia is corrected by using spectacles having divergent lens (concave lens)
(or)
If the image of a distant object is focussed before the retina then it can not be seen clearly. This defect of eye is called myopia.

6. What is hypermetropia? How can it be corrected?


Ans: When the image of near object is formed behind the retina then near objects are not clearly visible. This defect of eye is called hypermetropia. Hypermetropia can be corrected by using spectacles having convergent lens.

SHORT ANSWER QUESTIONS

7. Define critical angle. Explain total internal reflection using a neat diagram.

Ans: The angle of incidence corresponding to an angle of refraction of 90^0 is called critical angle. i.e for a given pair of media.

When light travelling from denser medium towards rarer medium is incident on the interface of two media at an angle greater than critical angle it is totally reflected back into denser medium. This phenomenon is called total internal reflection.



Explanation:

When light ray enters from denser medium to a rarer medium it bends away from normal as shown by the ray AO_1B.

The incident ray AO_1 is partially reflected (O_1C) and partially refracted (O_1B). Here angle of refraction 'r' is greater than angle of incidence (i).


As the angle of incidence increases the angle of refraction also increases and finally bacomes $\frac{\pi}{2}$ as shown for ray AO_3. Here refracted ray AO_3D grazes the interface.

Now, if the angle of incidence is further increased as shown for ray AO_4 the refraction is not possible and the incident ray is totally reflected back into denser medium which is called total internal reflection.


8. With a neat labelled diagram explain the formation of image in a simple microscope.

Ans: A simple microscope is a converging lens of small focal length.

In a simple microscope object is to be kept at a distance less than or equal to focal length of lens and eye is very close to lens. This forms an erect, magnified and virtual image between object and infinity.



When the object is at distance equal to focal length of the lens, the rays from the object after passing through the lens are parallel to each other. Hence image is formed at infinity as shown in figure (a)



When the object is at a distance less than focal length f of the lens, the rays after passing through the lens diverge away. When these diverging rays are produced back they meet between object and infinity i.e. image is formed between object and infinity (generally at near point) as shown in figure (b).


LONG ANSWER QUESTIONS

9. (a) Define snell's law. Using a neat labelled diagram derive an expression for the refractive index of the material of an equilateral prism.
(b) A ray of light, after passing through a medium, meets the surface separating the medium from air at an angle of 45^0 and is just not refracted. What is the refractive index of the medium?

Ans: **Snell's law:** The ratio of sine of angle of incidence (i) to the sine of angle of refraction (r) is a constant. This is called Snell's law.

$$\frac{\sin i}{\sin r}=\text{constant} \text{ or } \frac{\sin i}{\sin r}=\mu_{21}$$

Here, n_{21} is refractive index of second medium with respect to first medium which is a constant for a given pair of media and for a given wave length of light.



Expression for refractive index of material of prism:
Consider a triangle prism ABC
Let the angle of incidence and angle of refraction of first face AB are i and r_1
The angle of incidence at second face AC be r_2 and angle of refraction or angle of emergence be e.
Here, The angle between emergent ray RS and direction of incident ray PQ is called angle of deviation δ.
From quadrilateral AQNR

$\angle A+\angle QNR=180^0$...(i) ($\because$ angles at vetices Q and R are right angles)

From triangle QNR, $r_1+r_2+\angle QNR=180^0$ ...(ii)

from Eq. (i) and (ii), $r_1+r_2=A$...(iii)

As total deviation δ is external angle in triangle QMR

$\delta=(i-r_1)+(e-r_2)$

$\delta=i+e-A$...(iv)

From Eq.(iv) it is clear that angle of deviation depends upon angle of incidence.
From the graph between angle of incidence (i) and angle of deviation (δ) as shown in figure except for $i=e$ the ray will have same deviation for two values of i and e

At minimum deviation D_m the refracted ray inside the prism is parallel to base BC.

When $\delta=D_m$ we have $i=e$ and $r_1=r_2$

$\therefore$ from Eq. (iii) $2r=A$ or $r=\frac{A}{2}$

from Eq. (iv) $D_m=2i-A$ or $i=\frac{A+D_m}{2}$

The refractive index of prism material with respect to surroundings is

$$\mu_{21}=\frac{\mu_2}{\mu_1}=\frac{\sin i}{\sin r}=\frac{\sin\left(\frac{A+D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$

$$\therefore \mu_{21}=\frac{\sin\left(\frac{A+D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$


(b) Angle of incidence $i=45^0$
angle of refraction $r=90^0$
refractive index $n=?$
As the ray of light is travelling from denser towards rarer (air) medium

$$\mu=\frac{\sin r}{\sin i}=\frac{\sin 90^0}{\sin 45^0}=\frac{1}{\left(\frac{1}{\sqrt{2}}\right)}=\sqrt{2}=1.414$$

10. (a) Using a neat labelled diagram derive the mirror equation. Define linear magnification.
(b) An object is placd at 5cm from a convex lens of focal length 15cm. What is the position and nature of the image?

Ans. Mirror equation is the relation between object distance (u) image distance (v) and focal length (f)

$$\frac{1}{v}+\frac{1}{u}=\frac{1}{f}$$



Derivation: Consider a concave mirror MPN of focal length f
Let an object AB is kept on the principal axis at a distance 'u' from the pole 'P' of the mirror. Consider three rays from A as shown in figure.
The ray AM parallel to principal axis after reflection passes through focus F.
The ray ACN passing through centre of curvature retraces its path after reflection.
The ray AP incident at pole 'P' is reflected back following the laws of reflection.
Now the point A' where all these rays meet is in the image of point 'A'. In the same way the image of point B is at B'.
Here for the object AB image $A'B'$ is formed at a distance v from the pole.
For paraxial rays MP is almost a straight line perpendicular to CP.
From similar triangles $A'B'F$ and MPF

$$\frac{B'A'}{PM}=\frac{B'F}{FP} \text{ or } \frac{B'A'}{BA}=\frac{B'F}{FP} \quad (\because PM=AB)$$
...(i)

Also as $\angle APB=\angle A'PB'$ the triangles $A'B'P$ and ABP are also similar.

$$\therefore \frac{B'A'}{BA}=\frac{B'P}{BP} \text{....(ii)}$$

From Eq.(i) and (ii)

$$\frac{B'F}{FP}=\frac{B'P}{BP} \text{....(iii)}$$

But $B'F=B'P-FP$

$\therefore$ Eq. (iii) becomes. $\frac{B'P-FP}{FP}=\frac{B'P}{BP}$

Now taking the cartesian sign convention

$B'P=-v, FP=-f$ and $BP=-u$

$$\frac{-v-(-f)}{-f}=\frac{-v}{-u} \text{ or } \frac{v}{f}-1=\frac{v}{u}$$

$$\frac{v}{f}=1+\frac{v}{u} \quad \therefore \frac{1}{f}=\frac{1}{v}+\frac{1}{u}$$

This relation is mirror equation.

Linear magnification: Linear magnification is defined as the ratio of height of the image to height of the object.

$$m=\frac{h'}{h}=-\frac{v}{u}$$

(b) Object distance $u=-5cm$
focal length $f=15cm$
image distance $v=?$

from lens formula, $\frac{1}{v}-\frac{1}{u}=\frac{1}{f}$

$$\frac{1}{v}+\frac{1}{5}=\frac{1}{15}$$

$$\frac{1}{v}=\frac{1}{15}-\frac{1}{5}=\frac{1-3}{15}=\frac{-2}{15}$$

$\therefore v=-7.5cm$
Image is virtual.

సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?

ప్రాచీన భారతదేశ చరిత్ర

1. ఆర్యులు భారతదేశంలో స్థిరపడిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.2000 బి) క్రీ.పూ.1750
సి) క్రీ.పూ.1500 డి) క్రీ.పూ.1000
2. ఆర్యులు భారతదేశంలో నివసించిన తొలి ప్రాంతానికి గల పేరు?
ఎ) గంగా యమున అంతర్వేది బి) ఎగువ సింధు
సి) హిమాలయాలు డి) సప్తసింధు
3. ఆర్యులు స్థానికంగా నివాసం ఏర్పర్చుకొన్న సింధు ప్రజలను ఏ పేరుతో వ్యవహరించేవారు?
ఎ) ద్రవిడులు బి) దస్యులు
సి) పాణీలు డి) దేశీయులు
4. ఆర్యులు ఆగమనం, వారి స్వస్థలాలకు సంబంధించి, రచయితల అభిప్రాయంలో సరైనది?
ఎ) ఆర్యులు జన్మస్థలం యురేషియా - మాక్స్‌ముల్లర్
బి) ఆర్యుల తొలి నివాసం పర్షియా - రోడ్స్
సి) ఆర్యులు టిబెట్ ప్రాంతవాసులు - దయానంద సరస్వతి డి) పైవన్నీ
5. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వలసవచ్చారని పేర్కొంటూ 'ద ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ ఆర్యన్స్' గ్రంథాన్ని రచించింది?
ఎ) లాసెన్ బి) బాలగంగాధర్ తిలక్
సి) రాజారామ్మోహన్‌రాయ్ డి) ఎవరూ కాదు
6. ఆర్యుల గురించి, వారి ఇష్ట దైవాల గురించి తెలిపే భోగజ్‌కోయి శాసనాన్ని ఎక్కడ కనుగొన్నారు?
ఎ) టర్కీ బి) ఇరాన్ సి) ఇండోనేషియా డి) చైనా
7. ఆర్య సంస్కృతికి ప్రతీకమైన వేదాలను 'అపౌరుషేయాలు' అనడానికి కారణం?
ఎ) ప్రపంచంలో తొలి మత గ్రంథాలు కావడం
బి) వీటిని మానవులు సృష్టించలేదు
సి) ప్రాచీన కాలానికి చెంది ఉండటం డి) పైవన్నీ
8. కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలను గురించిన చర్చలు ఉన్న వేద భాగం?
ఎ) అరణ్యకాలు బి) బ్రాహ్మణాలు
సి) ఉపనిషత్తులు డి) ఏవీకావు
9. భారత ఆధ్యాత్మిక చింతనకు మూలాధారాలు?
ఎ) ఉపనిషత్తులు బి) అరణ్యకాలు
సి) ఉపవేదాలు డి) బ్రాహ్మణాలు
10. ప్రపంచంలో అతి ప్రాచీన గ్రంథం?
ఎ) రుగ్వేదం బి) జెండ్ అవెస్తా
సి) ఓల్డ్ టెస్ట్‌మెంట్ డి) పంచ్‌జంగ్
11. రుగ్వేదానికి సంబంధించి కింది వాటిలో వాస్తవాన్ని గుర్తించండి?
ఎ) రుగ్వేదంలో మండలాలు 10
బి) రుగ్వేదంలో శ్లోకాలు 1028
సి) రుగ్వేదంలో 1028 సార్లు ప్రయోగించిన పదం 'ఓం'
డి) పైవన్నీ
12. పురుష సూక్తంలో చాతుర్వర్ణ వ్యవస్థను ప్రస్తావించిన వేదం?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం
13. రుగ్వేదంలో ప్రస్తావించిన జంతువు, ముఖ్యనదిని పేర్కొనండి?
ఎ) ఆవు - గంగానది బి) ఏనుగు - సింధునది
సి) పులి - గంగానది డి) సింహం - సరస్వతి
14. ఆంధ్రుల ప్రస్తావన ఉన్న ఐతరేయ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం
15. సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?
ఎ) సంగీతం బి) మధురం సి) గీతం డి) శ్రావ్యం
16. బ్రాహ్మణాల్లో పెద్దదైన శతపథ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం
సి) సామవేదం డి) అధర్వణవేదం
17. 'సత్యమేవ జయతే' అనే వాక్యం ఉన్న మండోక ఉపనిషత్తు ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం
18. కింది వాటిలో అధర్వణవేదానికి సంబంధించి వాస్తవం ఏది?
ఎ) ఆయుర్వేద వైద్యానికి నిలయం
బి) మంత్రాలు, వశీకరణ శక్తులకు నిలయం
సి) గణిత శాస్త్రానికి నిలయం డి) పైవన్నీ
19. కింది వాటిలో వేదాంగాలు, వాటి అంశాల సరిజత క్రమం.

1. కల్ప	ఎ. సక్రమ ఉచ్ఛారణ
2. శిక్ష	బి. సూత్రాలు
3. నిరుక్త	సి. స్వర ఉచ్ఛారణ
4. చందస్సు	డి. భాషోత్పత్తి
5. జ్యోతిష్యం	ఇ. భవిష్యత్ తరం

ఎ) ఎ, బి, సి, డి, ఇ బి) ఇ, డి, సి, బి, ఎ
సి) బి, ఎ, డి, సి, ఇ డి) ఎ, డి, సి, ఇ, బి
20. కింది వాటిలో ప్రాచీన కాలం నాటి నదులను నూతన పేర్లతో జతపరచండి.
ఎ) అస్కిణి - చీనాబ్ బి) సురాపి - సరస్వతి
సి) సుతుద్రి - సట్లెజ్ డి) పైవన్నీ
21. ఆర్యుల రాజ్యాలకు గల పేరు?
ఎ) నగర రాజ్యాలు బి) తెగల రాజ్యాలు
సి) ఉన్నత రాజ్యాలు డి) వలస రాజ్యాలు

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ హిస్టరీ

22. ఆర్య తెగల మధ్య జరిగిన చారిత్రక యుద్ధం?
ఎ) దశరాజగణ యుద్ధం బి) తెగ రాజుల యుద్ధం
సి) కురుక్షేత్ర యుద్ధం డి) ఏదీకాదు
23. దశరాజగణ యుద్ధంలో విజయం సాధించిన భరత తెగ పాలకుడు?
ఎ) సుదాముడు బి) శత్రుఘ్నుడు సి) తక్షుడు
డి) భరతుడు
24. ఆర్యుల పరిపాలనలో వివిధ స్థాయులను తెలిపే పాలన క్రమం.
ఎ) గ్రామ - విష్ - కుల - జన
బి) కుల - గ్రామ - విష్ - జన
సి) జన - కుల - విష్ - గ్రామ
డి) విష్ - గ్రామ - కుల - జన
25. ఆర్యుల కాలంలో సభ, సమితుల కర్తవ్యం?
ఎ) పన్నుల వసూళ్ల బి) సలహా సంస్థలు
సి) శాసన సంస్థలు
డి) గ్రామ పాలన సంస్థలు
26. రుగ్వేదం కాలంలో అత్యంత ప్రాముఖ్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగి?
ఎ) సేనాని బి) యువరాజు
సి) పురోహితుడు డి) గ్రామణి
27. ఆర్యుల కాలంలో ప్రజాస్వామ్య విధానానికి నిదర్శనంగా నిలిచే లక్షణం?
ఎ) గ్రామ పాలన బి) రాజును ఎన్నుకోవడం
సి) స్త్రీలకు ఉన్నత అవకాశాలు ఇవ్వడం
డి) కుల వ్యవస్థ లేకపోవడం
28. తెగలోని ప్రజలందరికీ సభ్యత్వం కలిగి, రాజన్‌ను ఎన్నుకొనే సంస్థ?
ఎ) సభ బి) సమితి
సి) విదాత డి) గణ
29. రుగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి?
ఎ) వడ్రంగం బి) వ్యవసాయం
సి) పశుపోషణ డి) వాణిజ్యం
30. పశువుల మందల కోసం ఆర్య తెగల మధ్య జరిగే యుద్ధాలు?
ఎ) పాణీలు బి) గోవిష్టులు సి) గవిష్టి డి) గణాలు
31. ఆర్యులకాలంలో పరిపాలన అధికారులు, విధులకు సంబంధించి సరైనది?
ఎ) గూఢచారి - స్పాస బి) రక్షక భటుడు - జీవగృభ
సి) పచ్చిక మైదానాల పర్యవేక్షకుడు - వ్రజపతి
డి) పైవన్నీ
32. ఆర్యుల కాలంలో సోమ, సుర అనేవి?
ఎ) గ్రామసభలు బి) రెవెన్యూ డివిజన్లు
సి) మత్తు పానీయాలు డి) న్యాయస్థానాలు
33. రుగ్వేద ప్రజలు తమ రక్షణ కోసం రాజుకు చెల్లించే పన్ను?
ఎ) బలి బి) భాగ సి) సుల్క డి) పైవన్నీ
34. రుగ్వేద కాల యుద్ధాల్లో తరచూ వాడే పదం 'పుర చరిష్ను' అంటే?
ఎ) పదాతి దళాలు బి) రథాల వరుసలు
సి) అశ్విక దళాలు డి) కదిలే కోటలు
35. ఆర్యుల కాలంలో విశ్వవర, లోపాముద్ర, గార్గి, ఘోష్ అనేవారు?
ఎ) వేద పండితులు బి) మహిళా విద్వాంసులు
సి) మహిళా పాలకులు డి) రాజు బంధువులు
36. ఆర్యులు ఎక్కువగా ధరించే వస్త్రాలు?
ఎ) పట్టు వస్త్రాలు బి) నూలు వస్త్రాలు
సి) ఉన్ని వస్త్రాలు డి) పైవన్నీ
37. ఆర్యుల ఆభరణంగా, ప్రామాణిక ద్రవ్యంగా చెలామణి అయినది?
ఎ) నిష్కం బి) శతమానం సి) కర్షాపణం డి) సువర్ణం
38. ఆర్యులు గుర్రాలను ఎక్కువగా ఏ కార్యక్రమాలకు ఉపయోగించారు?
ఎ) వ్యవసాయం బి) యుద్ధాలు
సి) రథ పందేలు డి) రవాణా
39. ఆర్యులకు సంబంధించి వస, అభివసు, నివి అనేవి దేనికి సంబంధించినవి?
ఎ) వస్త్రాలు బి) ఆహార పదార్థాలు
సి) పన్నులు డి) నాణేలు
40. ఆర్యుల ప్రధాన ఆరాధ్య దైవం?
ఎ) ఇంద్రుడు బి) బ్రహ్మ
సి) మహేశ్వరుడు డి) శ్రీరాముడు
41. రుగ్వేద ఆర్యులు ఇంద్రుడిని ఏ పేరుతో పూజించేవారు?
ఎ) విజయుడు బి) పురంధరుడు
సి) వజ్రాయుధుడు డి) సురరాజు
42. సర్వాంతర్యామిగా, నీతి పాలకుడిగా ఆర్యులు ఏ దేవుణ్ని ఆరాధించారు?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు
సి) ఆశ్విని దేవతలు డి) అగ్ని
43. ఆర్యులు మధ్యవర్తి, పథకృతి అనే పేర్లతో ఆరాధించే దైవం?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు సి) అగ్ని డి) సోముడు
44. నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు అనుసరించిన మతాన్ని 'హెనోథీయిజం' అంటారు. దాని అర్థం?
ఎ) ప్రకృతి ఆరాధన బి) దేవుడు సర్వాంతర్యామి
సి) అన్ని మతాలు ఒక్కటే
సి) దేవుడు ఒక్కడే,
రూపాలు వేరు
45. రాజకీయ అంశాల్లో రుగ్వేద, మలివేద కాలాల మధ్య తేడాల్లో సరైనది.
ఎ) రాజన్ విరాట్, సామ్రాట్ బిరుదులు ధరించారు
బి) సభ, సమితులు ప్రాధాన్యం కోల్పోయాయి
సి) మహిళల స్వేచ్ఛ అడుగంటింది డి) పైవన్నీ
46. పురోహితుడికి వధువును కానుకగా ఇవ్వడాన్ని ఏ వివాహంగా పరిగణిస్తారు?
ఎ) ఆర్ష వివాహం
బి) దైవ వివాహం
సి) బ్రహ్మ వివాహం
డి) ప్రజాపత్య వివాహం


ఎస్.రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

47. వరకట్నం, కన్యాశుల్కం లేకుండా జరిగే వివాహాలను ఆర్యుల కాలంలో ఏమని పిలిచేవారు?
ఎ) ఆర్ష వివాహం
బి) అసుర వివాహం
సి) ప్రజాపత్య వివాహం
డి) బ్రహ్మ వివాహం
48. భారతదేశంలో క్రీ.పూ. 1000లో ఇనుమును కనుగొన్న ప్రాంతం?
ఎ) గాంధార బి) తక్షశిల సి) వారణాసి డి) గిరివ్రజం
49. మలివేద కాలంలో విధులు నిర్వహించే ఉద్యోగుల్లో సరైనది.
ఎ) సంగ్రాహిత - కోశాధికారి
బి) భాగదుమ - పన్నుల వసూళ్ల
సి) అక్షవహ - జూదగృహ పర్యవేక్షణ డి) పైవన్నీ
50. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే గ్రంథాలు వాటి సంఖ్యను తెలిపే సరైన క్రమం?
ఎ) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
బి) వేదాలు 4, ఉపవేదాలు 5, ఉపనిషత్తులు 100, పురాణాలు 3
సి) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 100, పురాణాలు 21
డి) వేదాలు 4, ఉపవేదాలు 6, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
51. పంచమవేదం, జయసంహితగా పేరుపొందిన భారత ఇతిహాస గ్రంథం?
ఎ) రామాయణం బి) మహాభారతం
సి) భాగవతం డి) ఏదీకాదు
52. కురుక్షేత్రంలో కౌరవ పాండవుల మధ్య చారిత్రక యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.800 బి) క్రీ.పూ.750
సి) క్రీ.పూ.700 డి) క్రీ.పూ.620

సమాధానాలు

1) సి	12) ఎ	23) ఎ	34) డి	45) డి
2) డి	13) డి	24) బి	35) బి	46) బి
3) బి	14) ఎ	25) సి	36) సి	47) సి
4) డి	15) డి	26) సి	37) ఎ	48) ఎ
5) బి	16) బి	27) బి	38) ఎ	49) డి
6) బి	17) డి	28) బి	39) ఎ	50) ఎ
7) బి	18) డి	29) సి	40) ఎ	51) బి
8) సి	19) సి	30) సి	41) బి	52) బి
9) ఎ	20) డి	31) డి	42) బి	
10) ఎ	21) బి	32) సి	43) సి	
11) డి	22) ఎ	33) ఎ	44) డి	

అడ్మిషన్స్

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.
వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16
వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

మ్యాట్ - ఫిబ్రవరి 2018

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మేనేజ్‌మెంట్ సంస్థలోని ఎంబిఏ, పిజిడిఎం కోర్సుల్లో ప్రవేశానికి ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఎఐఎంఏ) దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా అర్హులే.
ఎంపిక: మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) ద్వారా
ప్రవేశ పరీక్ష తేదీ:
2018 ఫిబ్రవరి 4 (పేపర్ బేస్డ్ టెస్ట్), 2018 ఫిబ్రవరి 10 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 26
వెబ్‌సైట్: http://apps.aima.in/matfeb18/

మచిలీపట్నం నియోజకవర్గం

మచిలీపట్నం - మచిలీపట్నం రూరల్

సినిమాలు

నటరాజ్	: 10	సిరికృష్ణ	: ఒక్కక్షణం
రేవతి	: మళ్ళీరావా	సిరి వెంకట్	: ఎంసీఏ
మినీ రేవతి	: జూలియట్ లవర్‌ఆఫ్ ఇడియట్	వెంకటేశ్వర	: టైగర్ జిందాహై
వినాయక్	: టు కంట్రీస్	రామ్‌శాంతి	: సీతరామునికోసం
		బృందావన్	: తొలిపరిచయం
		రామరాజు	: హలో

సంక్షిప్తం



బాధితులకు సాయం చేస్తున్న సర్పంచ్ రవిశంకర్ తదితరులు

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

మచిలీపట్నం - రూరల్, జనవరి 5: మండల పరిధిలోని తాళ్లపాలెం పంచాయతీ పల్లెతాళ్లపాలెంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితుడు చెక్కా రామారావుకు శుక్రవారం పలువురు సాయం అందించారు. పల్లె తాళ్లపాలెం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు, బియ్యం అందించగా, సర్పంచ్ వాలిశెట్టి రవిశంకర్, వార్డు సభ్యుడు చెక్కా కృష్ణారావు ఆర్థిక సాయం చేశారు. తిరుమలశెట్టి పరశురామయ్య, మోపిదేవి శివనాగరాజు, బొమ్మిడి నారాయణ స్వామి, టి.శివ, సిహెచ్.రాజా, పి.విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



డ్రెయిన్‌లో పేరుకుపోయిన చెత్త

డ్రెయిన్‌లో పారని మురుగు

మచిలీపట్నం-టౌన్, జనవరి 5: ఒక పక్క జన్మభూమి కార్యక్రమాల వేదికలపై పారిశుధ్యంపై ప్రజాప్రతినిధులు, అధికారులు ఉపన్యాసాలు ఇస్తున్నప్పటికీ ప్రధాన డ్రెయిన్లలో మురుగు నీరు పారక ప్రజలు దోమలతో ఇబ్బందులు పడుతున్నారు. శక్తిగుడి సెంటర్ వద్ద ఈడేపల్లి ప్రధాన డ్రెయిన్‌లో చెత్త పేరుకుపోయి మురుగునీరు పారడం లేదు. దీంతో ఆరు రోడ్ల కూడలి అయిన ఈ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతోంది. సంబంధిత అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యార్థుల ర్యాలీ



జన్మభూమి సందర్భంగా ఈడేపల్లి ఏపీ గురుకుల మైనారిటీ పాఠశాల విద్యార్థులు శుక్రవారం ప్రిన్సిపాల్ బేతపూడి రవి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, బాలకార్మిక వ్యవస్థ రూపుమాపాలని నినదించారు - **మచిలీపట్నం-టౌన్**

నత్తనడకన మునిసిపల్ భవన నిర్మాణం

» ఏడాది క్రితం శంకుస్థాపన » ఇసుక నేల కావడంతో సమస్యలు

మచిలీపట్నం-టౌన్, జనవరి 5: బందరు పురపాలక సంఘ కార్యాలయ నూతన భవన నిర్మాణం నత్తనడకన సాగుతోంది. ఏడు కోట్ల రూపాయల వ్యయంతో స్థానిక రైల్వేస్టేషన్‌కు దగ్గరలోని ట్రావలెర్స్ బంగళా వద్ద ఏడాది క్రితం మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయణరావు నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంపీ నిధుల నుంచి తన వంతు కోటి రూపాయలు ఇస్తానని కొనకళ్ల నారాయణ వాగ్దానం చేశారు. మొదటిసారి భవన నిర్మాణానికి టెండర్లు పిలిచినా ఎవరూ రాలేదు. డిజైనింగ్ వచ్చిన తరువాత మళ్లీ టెండర్లు పిలిచారు. ఆన్‌లైన్‌లో టెండర్‌ను దక్కించుకున్న కాంట్రాక్టరు పనులు ప్రారంభించారు. అయితే ఇసుక నేల కావడంతో కాంట్రాక్టరు బెడ్ కాంక్రీటు వేయడంపై సమస్యలను ఎదుర్కొంటున్నట్టు ఇంజనీర్లు చెబుతున్నారు. మొదటి దశగా రూ.5 కోట్ల పనులు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరో రూ.2 కోట్లతో పనులు జరుపుతారు. ఈ పాలకవర్గం పదవీ కాలం ముగిసేలోగా కనీసం ఒక సమావేశమైనా నూతన కార్యాలయంలో నిర్వహించాలని ఆశిస్తున్నారు.

పనులు సకాలంలో జరిపిస్తాం

కాంట్రాక్టరుకు వేగవంతంగా పనులు చేయగల అనుభవం ఉంది. అయితే ఇసుక నేల కావడం వల్ల ఫౌండేషన్ బెడ్ కాంక్రీటు వేయడంలో జాప్యం జరుగుతోంది. ఏడాదిలో భవన నిర్మాణం పూర్తవుతుందని ఆశిస్తున్నాం

- ఎం.జస్వంతరావు, కమిషనరు



పునాదుల స్థాయిలో ఉన్న మునిసిపల్ కార్యాలయ నూతన భవన నిర్మాణం



పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు అమ్మాల నాగరాజు దంపతులను సన్మానిస్తున్న న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన 'అమ్మాల'

మచిలీపట్నం - రూరల్, జనవరి 5: తన బోధన సరళితో ఉపాధ్యాయ వృతికే అమ్మాల నాగరాజు వన్నెతెచ్చారని ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. మండల పరిధిలోని వి.కానూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడు నాగరాజు పదవి విరమణ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బాలాజీ మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.వి.హరనాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు నాగరాజు సేవలను కొనియాడారు. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించడంతోపాటు నైతిక విలువలను విద్యార్థులకు బోధించారన్నారు. అనేకమంది విద్యార్థులకు ఉత్తమ విద్యనందించి మంచి సమాజాన్ని ఏర్పాటు చేయడంలో తనవంతు కర్తవ్యాన్ని నెరవేర్చారని కొనియాడారు. పాఠశాల విద్యార్థులు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు, లయన్స్ సొసైటీ సభ్యులు నాగరాజు దంపతులకు సన్మానం చేశారు. మాజీ మునిసిపల్ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ, అరిశేపల్లి పీఏసీఎస్ కార్యదర్శి ఎం.వి.వి.రామాంజనేయులు బాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక వికాసం

సర్పంచ్ నరిశెట్టి నాగసునీత

మచిలీపట్నం - రూరల్, జనవరి 5: క్రీడలతో విద్యార్థులకు మానసిక వికాసం కలుగుతుందని అరిశేపల్లి సర్పంచ్ నరిశెట్టి నాగసునీత అన్నారు. మండల పరిధిలోని అరిశేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు బాలికలకు సైకిళ్ల పంపిణీ, ఇతర సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. దీంతో పాటు క్రీడల్లో రాణించిన అనేక మందికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించి బంగారు భవిత కల్పిస్తోందన్నారు. స్కిప్పింగ్, ఖోఖో తదితర ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖుడు నరిశెట్టి రత్తయ్య, ఏఎన్ఎంలు, డ్వాక్రా, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



అరిశేపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద ఆటల పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ నాగసునీత

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన

మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం-టౌన్, జనవరి 5: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు అభివృద్ధి చేసి నాణ్యమైన విద్య అందిస్తున్నట్టు మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం స్థానిక మునిసిపల్ ప్రధాన పార్కులో మంత్రి పట్టణ పరిధిలోని మునిసిపల్ పాఠశాలలకు 980 బెంచీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో పాఠశాలల్లో సరైన వసతులు లేక విద్యలో వెనుకబడేవారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యపై ఎక్కువ శ్రద్ధ పెట్టి మౌలిక వసతులు కల్పిస్తున్నందువల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. టీడీపీ నాయకుడు కొనకళ్ల జగన్నాథరావు మాట్లాడుతూ, విద్యార్థులు బాల్యం నుంచి చదువుపై శ్రద్ధ పెట్టాలంటే పాఠశాలల్లో వసతులు బాగుండాలని, ప్రభుత్వం ఈ దిశగా కృషి చేస్తోందన్నారు. మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ, ఎన్నడూ లేని విధంగా మునిసిపల్ పాఠశాలలన్నింటికి ప్రభుత్వం 980 బెంచీలు అందిస్తున్నందుకు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు గోపీచంద్, మార్కెట్‌యార్డు చైర్మన్ చిలంకుర్తి సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్లు శేషుబాబు, బత్తినదాసు, కొట్టే వెంకట్రావు, హేమకుసుమ, బచ్చుల అనీల్, నాయకులు ఇలియాస్‌పాషా, నాంచారయ్య, కాసాని భాగ్యారావు, పిప్పళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలకు బల్లలు అందజేస్తున్న మంత్రి రవీంద్ర, చిత్రంలో చైర్మన్ బాబాప్రసాద్ తదితరులు

నేడు మంత్రులు ఆనందబాబు యనమల రాక

మచిలీపట్నం - రూరల్, జనవరి 5: మచిలీపట్నం హిందూ కాలేజ్ గ్రౌండ్‌లో జరిగే యువ కెరటాలకు శనివారం విచ్చేయుచున్న మంత్రులు నక్కా ఆనందబాబు, యనమల రామకృష్ణుడుకు మచిలీపట్నం నియోజకవర్గ ఎస్సీ సెల్ స్వాగతం పలుకుతున్నట్లు టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు పేర్కొన్నారు.

శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎస్సీ సెల్ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, టీడీపీలో ఎస్సీలకు తగిన ప్రాధాన్యంతో పాటు, కార్పొరేషన్ రుణాలు అందించాలని మంత్రుల దృష్టికి తీసుకెళ్లాలని కోరుతామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిట్టూరి యువరాజు, సాతులూరి నాంచారయ్య, బేతపూడి మనోహర్, జూనపూడి రాంబాబు, యర్రంశెట్టి పోతరాజు, నాగేంద్రరావు, బలాజీ, జోజిబాబు, కర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	88, 95, 105
చికెన్ విత్ స్కిన్	170
చికెన్ స్కిన్‌లెస్	180

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	86
రిటైల్ ధర	108
చికెన్ విత్ స్కిన్	157
చికెన్ స్కిన్‌లెస్	178

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.3,04,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.28,300
వెండి (కిలో)	రూ.40,200
వెండి (10 గ్రా)	రూ.402

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
దిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.93



సీనియర్ ఐఏఎస్ అధికారిణి ఉషాకుమారి, ప్రముఖ పారిశ్రామికవేత్త అడుసుమిల్లి అప్పాజిమ్మ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్యను సన్మానిస్తున్న అధికారులు

దాతల చేయూత అభినందనీయం

గుడివాడ రూరల్, జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు దాతలు చే యూత నందిం చడం సంతోషించ దగ్గ విషయమని సీనియర్ ఐఏఎస్ అధికారిణి ఉషాకుమారి అన్నారు. శెరీదింటకుర్రు జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో శుక్రవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జి) శెరీదింటకుర్రు గ్రామంలో 25 మరుగు దొడ్ల నిర్మాణానికి రూ.1.5 లక్షలు విరాళం ఇవ్వడంతో అందరూ మరుగు దొడ్లు నిర్మించు కున్నారని చెప్పారు. రక్షిత తాగునీటి కోసం స్థలం విరాళంగా ఇచ్చిన ప్రముఖ పారిశ్రామి కవేత్త అడుసుమిల్లి అప్పాజిమ్మ దాతృత్వాన్ని అభినందిస్తున్నానన్నారు. ప్రతి గ్రామంలో ఇలానే దాతలు ముందుకు రావాలని, అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గుడి వాడ అర్బన్‌బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జి) మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఐఏఎస్ అధికారి ఉషాకుమారి, దాతలు పూర్ణవీరయ్య బాబ్జి, అప్పాజిమ్మలను మండల ప్రత్యేకాధికారి కృపావరం, ఎంపీడీవో కె.జ్యోతి, తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన, సర్పంచ్ ఆకునూరి జ్యోతి, వివిధ శాఖల అధికారులు గ్రామస్థులు సత్కరించారు.

పట్టుదలతో ముందుకు సాగాలి

రాష్ట్ర పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి జవహర్‌రెడ్డి



విద్యా వికాసంపై విద్యార్థులతో మాట్లాడుతున్న పీఆర్ కార్యదర్శి జవహర్‌రెడ్డి

పామర్రు, జనవరి 5 : విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే పోటీతత్వం అలవర్చు కుని పట్టుదలతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి జవహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ దత్తత గ్రామమైన నిమ్మకూరులో రూ. 2.5 కోట్ల నిధులతో నిర్మిస్తున్న అంతర్గత భూగర్భ డ్రైనేజి నిర్మాణ పనులు, సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ పథకం పరిశీలనకు శుక్రవారం వచ్చారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయం వద్ద విద్యార్థులకు జరుగుతున్న విద్య వికాస కార్యక్రమంలో జవహర్‌రెడ్డి బాగస్వాములయ్యారు. విద్యార్థులతో ఆయన ముచ్చటిస్తూ తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని ఈ స్థాయికి చేరుకున్నానన్నారు. విద్య ప్రాముఖ్యతను పిల్లలకు వివరించడంతోపాటు ఓడీఎఫ్‌పై విద్యార్థులకు ఉన్న అవగాహనను తెలుసుకున్నారు. హరిజనవాడలో పూర్తయిన డ్రైనేజి పరిశీలిండంచడంతోపాటు, ఎక్కడా లీకులు లేని విధంగా నిర్మాణ పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికార్లను ఆయన ఆదేశించారు. గ్రామ సర్పంచ్ జంపాని వెంకటేశ్వరరావు, చీఫ్ ఇంజనీరు సి.వి.రవీంద్ర, పీఆర్‌ఈలు పి.అశోక్‌కుమార్, శ్రీనివాసులు, జడ్పీహైస్కూల్ హెచ్‌ఎం ఎల్.చైతన్యప్రభు, ఏపీఆర్‌ఆర్‌జేసీ పాఠశాల ప్రధానాచార్యులు కె.వి.ఎన్. మూర్తి, టీడీపీ ప్రముఖులు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, ఎన్.శివరామకృష్ణ, డివిజనల్ పంచాయతీ అధికారి విక్టర్‌బాబు, పంచాయతీ విస్తరణాధికారి జ్యోతిర్మయి, కార్యదర్శి మురళీకృష్ణ పాల్గొన్నారు.

సెంట్రల్‌జోన్ ఆటల పోటీల్లో వల్లూరుపాలెం విద్యార్థుల ప్రతిభ



విజేతలతో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, పీఈటీ సాయికుమార్, ఎస్‌ఎంసీ చైర్మన్ వాసు

వల్లూరుపాలెం(తోట్లవల్లూరు) జనవరి 5 : మండలంలోని వల్లూరుపాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఈ నెల 3న విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన 81వ గ్రిగ్ మెమోరియల్ సెంట్రల్‌జోన్ ఆటల పోటీల్లో ప్రతిభ కనపర్చారని ప్రధానోపాధ్యాయుడు వై.శ్రీనివాస్, పీఈటీ మిరియాల సాయికుమార్ తెలిపారు. అండర్-17 విభాగంలో బాలురు వి.దినేష్, యు.వెంకన్న, ఎన్.పూర్ణసాయితేజ, వి.లక్ష్మణకుమార్, యు.పవన్, పి.రామకృష్ణ, సీహెచ్.ప్రవీణ్ విన్నర్స్‌గా నిలిచారని తెలిపారు.అండర్-17 బాలికల విభాగంలో ఎస్.భార్గవి, వి.నిఖిత, పి.స్రవంతి, ఎస్ షైనీ, టి.దీపిక, పి.భావన, ఎన్.సాయితేజ రన్నర్స్‌గా నిలిచారని శ్రీనివాస్ వివరించారు. హైస్కూల్‌కి మంచిపేరు తీసుకు వచ్చిన విద్యార్థులకు మంచి క్రీడా భవిష్యత్తు ఉంటుందని అన్నారు. వీరిని ఎస్‌ఎంసీ చైర్మన్ ఈడే వాసు ఉపాధ్యాయులు అభినందించారు.

పరిశోధనా రంగంలో ప్రావీణ్యతతో మెరుగైన ఉపాధి



అజయ్‌ను సన్మానిస్తున్న కళాశాల కార్యదర్శి పర్వతనేని

గుడివాడ (రాజేంద్రనగర్), జనవరి 5 : పరిశోధనా రంగంలో ప్రావీణ్యత సాధిస్తే మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఏఎన్ఆర్ కళాశాల పాలకవర్గ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పర్వతనేని నాగేశ్వరరావు అన్నారు. ఏఎన్ఆర్ కళశాల పూర్వ విద్యార్థి చిన్నం అజయ్‌కుమార్ ఐటీఐ ముంబైలో ఆర్గానిక్ సింథసిస్‌లో పరిశోధన చేస్తూ ఇజ్రాయెల్‌లోని టెల్ అవిన్ యూనివర్శిటీలో పోస్ట్ డాక్టరేట్ స్టడీస్‌కు ఎంపిక కావడంతో శుక్రవారం కళాశాల కమిటీ హాల్‌లో అభినందించారు. రసాయన శాస్త్రంలో ఎన్నో నూతన పరిశోధనలు జరుగుతున్నాయని, ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగంలో అజయ్ ప్రారంభించడం పట్ల ఆనందం వ్యక్తంచేశారు. అజయ్ రానున్న కాలంలో తన పరిశోధనల ద్వారా గుడివాడకు రాష్టానికి అంతర్జాతీయంగా కీర్తి ప్రతిష్టలు తేవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి కెఎస్ అప్పారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాజశేఖర్, డైరెక్టర్ పి.ఎ.ఎస్. కుమార్, అదనపు డైరెక్టర్ డాక్టర్ ఎం.శివనాథ్, కెమిస్ట్రీ హెచ్‌వోడీ ఎన్.కృష్ణమోహన్ తదితరులు పాల్గొని అభినందించారు.

శాస్త్రవేత్తగా దేశానికి సేవ చేయాలని ఉంది జయ్‌కుమార్

ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్ యూనివర్సిటీలో హై ఎనర్జిటిక్ ఆర్గానిక్ మెటీరియల్స్ అంశంపై పోస్ట్‌డాక్టోరల్ స్టడీస్‌కు ఎంపికయ్యాను. పరిశోధనల ద్వారా గుర్తింపు పొంది శాస్త్రవేత్తగా దేశానికి సేవ చేయాలని ఉంది.

విద్యార్థులు-ఆత్మహత్యలపై రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీలు

జగ్గయ్యపేట, జనవరి 5: ఎస్జీఎస్ కళాశాలలో విద్యార్దులు-ఆత్మహత్యలు అనే అంశంపై రాష్ట్రస్థాయి వకృత్వ పోటీలు జరిగాయి. పోటీలను కళాశాల చైర్మన్ సామినే ని ఉదయభాను ప్రారంభించగా, న్యాయనిర్ణేతలుగా పూర్వ ప్రిన్సిపాల్స్ డాక్టర్ గుర్రం సుబ్బారావు, పి.విజయలక్ష్మి, అబ్బాసాలీ, ఎస్.వెంకటరెడ్డిలు వ్యవహరించారు. విజేతలకు బహుమతులు ఉదయభాను అందజేశారు. ప్రిన్సిపాల్ ఎస్.ఈశ్వరయ్య శెట్టి పర్యవేక్షణలో పోటీలు జరిగాయి.



విద్యార్థినీ, విద్యార్థులతో ఎస్జీఎస్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకవర్గం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6,8,9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆరోగ్యం మెరుగువుతుంది. ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పై అధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు, వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): సమీక్షలకు అనుకూలం. గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. శుభవార్త అందుకుంటారు. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జన సంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంతతి విషయాల్లో శుభప్రదం. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు. దూరంలోఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృంద కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీ రంగాల వారు కీలక పదవులు అందుకుంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): కొత్త స్నేహాలు చిగురిస్తాయి బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది. ప్రమోషన్లకు అనుకూలం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): బృంద కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మినుములు అమ్మి పెట్టండి మహాప్రభో!

- నేతల చుట్టూ తిరుగుతున్న రైతులు
- కొనుగోళ్లు నిలిపివేసిన మార్క్‌ఫెడ్
- దారుణంగా పడిపోయిన ధర
- ఆందోళన చెందుతున్న రైతులు

(కంచికచర్ల)

జిల్లాలో మినుములు కొనుగోళ్లు నిలిపివేయటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇప్పటికే మినుములు కొనటం వల్ల నాఫెడ్ గుడ్‌బై చెప్పటంతో మార్క్‌ఫెడ్ చేతులెత్తేసింది. తాజాగా కేంద్రం నుంచి ఉత్తర్వులు వస్తేనే కొంటామని, లేని పక్షంలో చేయగలిదేమీ లేదని అధికారులు బల్లగుద్ది చెపుతున్నారు. బయటి మార్కెట్ ధర దారుణంగా ఉంది. మద్దతు ధర కన్నా వెయ్యి రూపాయలకు పైగా తక్కువ ఉంది. మినుములు అమ్మి పుణ్యం కట్టుకొండి మహాప్రభో అంటూ రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. .



కంచికచర్ల యార్డులో నిల్వ ఉన్న మినుములు బస్తాలు

మూలుగుతున్న నిల్వలు

జిల్లాలో రైతుల వద్ద మినుముల నిల్వలు మూలుగుతున్నాయి. రైతుల ఇళ్లల్లో వేలాది క్వింటాళ్ల నిల్వలు ఉన్నాయి. రెండేళ్ల క్రితం బయటి మార్కెట్లో మినుముల ధర అనూహ్యంగా పెరిగింది. క్వింటా రూ.12 వేలు పలికింది.

ఎక్కువ మంది రైతులు గత ఏడాది మినుములు అమ్మకుండా నిల్వ చేశారు. ఇప్పుడా నిల్వలు పెద్దయెత్తున పేరుకుపోయి ఉన్నాయి. ఒక అధికారి అంచనా ప్రకారం తూర్పు కృష్ణాలో లక్ష క్వింటాళ్లకు పైగా నిల్వలు ఉన్నాయి.

డెల్టాలో ఖరీఫ్ సీజన్ వరి నూర్పిళ్లు అయిన తర్వాత రబీ సీజన్‌లో ఎక్కువ మంది రైతులు మినుము సాగు చేస్తున్నారు. గత రబీ సీజన్ పంట ఇంకా రైతుల వద్ద ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది రబీ సీజన్ పంట మరో నెల రోజుల్లో రానున్నది.

గిట్టుబాటు కాని ప్రైవేట్ ధర

ప్రస్తుతం బయట మార్కెట్లో లభిస్తున్న ధర రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కాదు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటా 54 వందల రూపాయలు. బయటి మార్కెట్లో నాణ్యత కల్గిన (బెస్ట్ క్వాలిటీ) మినుములకు నాలుగు వేల నుంచి 45 వందల రూపాయల ధర లభిస్తున్నది. అది కూడా ప్రైవేట్ వ్యాపారులు మూడు నాలుగు సార్లు జల్లెడ వేస్తున్నారు. పైగా తరుగు పేరుతో క్వింటాకు రెండు కిలోల వంతున తీసేస్తున్నారు. గత్యంతరం లేక వ్యాపారులకు అమ్ముకుంటున్నారు తప్పితే బయటి మార్కెట్ ధర రైతులకు గిట్టుబాటు కావటం లేదు.

ప్రభుత్వ స్థాయిలో కదలిక రావాలి

మినుములు కొనుగోళ్లకు సంబంధించి ప్రభుత్వ స్థాయిలో కదలిక రావాలి. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు చేయగలిగిందేమీలేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. రైతుల ఇబ్బందులను వ్యవసాయ మంత్రి లేదా, సీఎం స్థాయిలో కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాలి. పంట కొనుగోళ్లకు సంబంధించి కేంద్రం నుంచి తాజాగా నాఫెడ్ ఆదేశాలు ఇప్పించాలి. కేంద్రం నుంచి ఆదేశాలు వస్తే తప్పితే కిలో కూడా కొనే పరిస్థితి లేదని అధికారులు తెగేసి చెపుతున్నారు. రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించాల్సి ఉంటుందని అంటున్నారు.

లక్ష్యం మేరకు కొన్నాం

శ్రీనివాసరావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్

జిల్లాలో లక్ష్యం మేరకు మినుములు కొన్నాం. దీంతో నాఫెడ్ కొనుగోళ్లను నిలిపివేసింది. మరల కేంద్రం నుంచి ఉత్తర్వులు వస్తేనే నాఫెడ్ కొంటుంది. లేని పక్షంలో మినుములు విషయంలో చేసేదేమీ లేదు. పెసల కొనుగోళ్లకు మాత్రం ఇబ్బంది లేదు. జిల్లాలో ఇప్పటికీ 15,400 క్వింటాళ్ల పెసలు కొన్నాం. పెసలు ఇంకా కొద్ది రోజులు కొంటాం.



మచిలీపట్నం-గుడివాడ రోడ్డులో లైట్లు వేసుకుని ప్రయాణిస్తున్న వాహనదారులు



పొగమంచులో లైటు లేకుండా వెళుతున్న ట్రాక్టర్

పొగమంచే కమ్మేసిందిలే...

మచిలీపట్నంపై మంచు దుప్పటి

జిల్లా కేంద్రం మచిలీపట్నాన్ని పొగమంచు కమ్మేసింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉదయం 8.30 గంటలకు కూడా లైట్లు వేసుకుని ప్రయాణించాల్సి వచ్చింది. మార్నింగ్ వాకర్స్ ఇక్కట్లకు గురయ్యారు. ఉదయం 9 గంటలైనా మంచుతెరలు అడ్డురావటంతో ప్రయాణికులకు అవస్థలు తప్పలేదు...

(ఆంధ్రజ్యోతి, మచిలీపట్నం)



మచిలీపట్నం-గుడివాడ రోడ్డులో

సంక్షిప్తం



బాలుడికి అన్నప్రాసన చేస్తున్న ఎంపీపీ గోపాలకృష్ణ

జన్మభూమిలో బాలుడికి అన్నప్రాసన

ఆరు నెలల ప్రాయం గల చిన్నారికి నాగాయలంక మండలం గణపేశ్వరంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలసి అన్నప్రాసన చేశారు. గ్రామానికి చెందిన సాలా నాగజ్యోతి కుమారుడు శివకృష్ణ (ఆరు నెలలు) ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ, ఎంపీటీసీ తలశిల స్వర్ణలత స్పూన్‌తో పరమాన్నం పెట్టి అన్నప్రాసన చేయించారు.

(నాగాయలంక)



భారీ మానవహారం

ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారం విద్యార్థినులు సంప్రదాయ దుస్తులతో భారీ మానవహారం నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు అధిక సంఖ్యలో సంప్రదాయం ఉట్టిపడేలా దుస్తులు ధరించి మానవహారంలో పాల్గొన్నారు. ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా మండలంలో వివిధ పాఠశాలల్లో విద్యార్థులు ప్రజాప్రతినిధులతో కలసి ర్యాలీలు నిర్వహించారు.

(అవనిగడ్డ)

విద్యార్థులకు ట్రెజర్ హంట్



ట్రెజర్ హంట్‌లో పాల్గొన్న వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు

యువ కెరటాలు నేపథ్యంలో సైకిల్ రేస్

మచిలీపట్నం-టౌన్, జనవరి 5 : యువ కెరటాలు కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు సైకిల్ రేస్ నిర్వహించారు. ఈ సైకిల్ రేసులో 850 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ట్రెజర్ హంట్ పేరుతో నిర్వహించిన ఈ సైకిల్ రేస్ వైవిధ్యంగా కొనసాగింది. కోనేరుసెంటర్ నుంచి విద్యార్థులు సైకిల్‌పై వెళుతూ గమ్యస్థానమైన హిందూ కళాశాల యువకెరటాలు వేదిక వద్దకు చేరుకోవాలి. ఈ రేస్‌లో పాల్గొన్న విద్యార్థులకు 17 స్థానాలను సృశించి అక్కడ వాలంటీర్ల వద్ద ఆ స్థానం సందర్శించినట్టు సంతకం తీసుకుని మరొక స్థానం వద్దకు వెళ్ళాలి. ఇలా కోనేరుసెంటర్‌లో శుక్రవారం ఉదయం రేస్ ప్రారంభమైంది. నిర్ణీత సమయంలో హిందూ కళాశాల వేదిక వద్దకు రావాలి. 490 మంది విద్యార్థులు గమ్యస్థానానికి చేరుకున్నారు. వీరిలో 17 స్థలాలను ఎవరు టచ్ చేశారో వారిని గుర్తిస్తున్నారు. మంత్రి కొల్లు రవీంద్ర సారథ్యంలో 6, 7 తేదీల్లో హిందూ కళాశాలలో నిర్వహిస్తున్న యువకెరటాలకు ఈ కార్యక్రమం ప్రేరణ ఇస్తుందని నిర్వాహకులు ఆశిస్తున్నారు. పట్టణంలోని ప్రముఖ స్థలాలపై విద్యార్థులకు అవగాహన ఏర్పాటు చేసేందుకు ఈ సైకిల్ రేస్ దోహదపడింది. సైకిల్‌లో రేస్‌లో వారికి ఇచ్చిన బొమ్మ ఆధారం చేసుకుని రేస్‌లో పాల్గొన్న యువతీ యువకులు ఇచ్చిన స్థలాలను గుర్తిస్తూ గమ్యం చేరుకున్నారు.



విద్యార్థులు రూపొందించిన పంటను కాపాడే యంత్రం



రాష్ట్రస్థాయిలో గెలుచుకున్న షీల్డ్‌తో విద్యార్థులు

వర్షం నుంచి పంటను కాపాడే యంత్రానికి

రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి

జగ్గయ్యపేట, జనవరి 5: స్థానిక జీవీజే బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రూపొందించిన వర్షం నుంచి పంటలు తడవకుండా కాపాడే యంత్రానికి నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ బహుమతి లభించి జాతీయ పోటీలకు ఎంపికైంది. పంట కోసి ఆరబెట్టినపుడు అకాల వర్షాలు వల్ల తడిసిపాడైపోతున్న క్రమంలో రైతాంగ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఫిజిక్స్ ఉపాధ్యాయుడు జి.చంద్రశేఖర్ మార్గ దర్శకత్వంలో విద్యార్థులు ప్రదర్శించిన క్రాప్ ప్రొటెక్టర్ ఫ్రమ్ రైన్‌కు బహుమతితో పాటు ప్రశంసలు లభించాయి. వర్షపు జల్లులను గుర్తించే సెన్సార్లు స్పందించి పంట తడవకుండా పట్టాలతో పంటను కప్పివేసేలా యంత్రం పనిచేస్తుంది. రైతులు ఎక్కడ ఉన్నా నిశ్చింతగా ఉండవచ్చని ఈ యంత్రాన్ని తయారు చేసిన 9వ తరగతి విద్యార్థులు డి.మోహన్‌స్వరాజ్, మోహనకృష్ణలు చెప్పారు. జాతీయస్థాయి పోటికి ఎంపిక కావటం హైస్కూల్ విద్యార్థులలో ఆనందోత్సాహన్ని నింపింది. విద్యార్థులు, వారికి మార్గదర్శనం చేసిన ఉపాధ్యాయుడు జి. చంద్రశేఖర్‌లను, హెచ్‌ఎం జ్యోతిలను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, మునిసిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ తదితరులు అభినందించారు. జాతీయస్థాయిలో కూడా ప్రథమ బహుమతి వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతా: చైర్మన్


మచిలీపట్నం - టౌన్, జనవరి 5: తాను ప్రాతినిధ్యం వహిస్తున్న 14వ వార్డును మోడల్ వార్డుగా చేస్తానని చైర్మన్ బాబాప్రసాద్ అన్నారు. శుక్రవారం సాయంత్రం వార్డులో జరిగిన జన్మభూమి సభలో చైర్మన్ చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు బుల్లయ్య, ఇలియాస్‌పాషా, సురేష్, అధికారులు పాల్గొన్నారు.



కోనేరుసెంటర్‌లో ట్రాఫిక్ రద్దీ

మచిలీపట్నం-టౌన్, జనవరి 5: సంక్రాంతి పండుగ దృష్ట్యా వివిధ గ్రామాల నుంచి కొత్త దుస్తులు కొనుక్కునేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు కోనేరుసెంటర్‌కు వస్తున్నారు. దీంతో రోడ్లపై రద్దీ పెరుగుతోంది. దీనికి తోడు జన్మభూమి సందర్భంగా వివిధ విద్యాసంస్థల విద్యార్థులు పెద్ద ఎత్తున కోనేరుసెంటర్‌కు ర్యాలీగా వస్తున్నారు. ట్రాఫిక్ అదుపు చేయడం పోలీసులకు సవాల్ అవుతోంది. శుక్రవారం ట్రాఫిక్ డీఎస్పీ వెంకటేశ్వర్లు స్వయంగా ట్రాఫిక్‌ను పర్యవేక్షించారు. వాహనాలను నిర్ణీత ప్రాంతంలో పార్కింగ్ చేయించాలని ఆయన ఎస్సైలకు సూచించారు.

రైతుబజార్ ధరలు



టమాటో 10.00, వంగ 10.00 బెండ 15.00, పచ్చిమిర్చి 40.00, కాకర 21.00, బీర 26.00, క్యాబేజి 14.00, క్యారెట్ 44.00, దొండ 16.00, బంగాళాదుంప 13.00, ఉల్లిపాయలు 40.00, గోరుచిక్కుళ్ళు 20.00, దోస 20.00, సొర 10, పొట్ల 12, అరటి 6, చిక్కుడుకాయలు 26, చామ 34.00, మునగ 10, ఆకుకూరలు కట్ట 2.00, కంద 26.00, బీట్‌రూట్ 24.00, కీరదోస 14.00, బీన్స్ 26.00, కాప్సికం 40.00, అలచంద 24.00, విడిగోంగూర కేజి 40.00, చిలకడదుంప 22.00, నిమ్మకాయలు 14.00, బొప్పాయి 20.00, కొత్తిమీర 6, పొదీనా 9, మామిడి 10, కొబ్బరికాయలు 20, అల్లం కేజి 34.00, వెల్లుల్లి కేజి 40.00, ముల్లంగి 7.00

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 5 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 5 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 5 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్,ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 5 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి

పథకాల లబ్ధి అందరికీ చేరేందుకే జన్మభూమి

ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు

మచిలీపట్నం - రూరల్, జనవరి 5: ప్రభుత్వ పథకాల లబ్ధి అందరికీ చేరేందుకే జన్మభూమి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఎమ్డీవో జి.వి.సూర్యనారాయణ అధ్యక్షతన మండల పరిధిలోని భోగిరెడ్డిపాలెం, పెదయాదరలో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. పెదయాదరలో పలువురు మహిళలు గ్యాస్ కనెక్షన్లకు సొమ్ము కట్టి నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా కనెక్షన్ ఇవ్వడంలేదని అధికారుల దృష్టికి తెచ్చారు. దీనిపై కో-ఆర్డినేటర్ లవణ్యను ఎమ్డీవో, ఎంపీపీ వివరణ అడగ్గా ఆన్‌లైన్ చేయించి ఇవ్వాలని ముక్తసరి సమాధానం చెప్పారు. మరోసారి ఫిర్యాదు అందకుండా సమస్య పరిష్కరించాలని ఎమ్డీవో ఆదేశించారు. పెదయాదరలో జరిగిన జన్మభూమిలో గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులు వర్మీకంపోస్టు యూనిట్ నమూనా, వస్తువులను ప్రదర్శించారు. పింఛన్లు, రేషన్‌కార్డులకు అర్హులను గ్రామ సభల్లో గుర్తించామని, త్వరలో అందరికి పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు. అనంతరం ఎన్.గొల్లపాలెం, గుండుపాలెంలో జన్మభూమి గ్రామ సభలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దారు నారదముని, గ్రామ సర్పంచులు కంచర్ల పల్లి శారద, తమ్మన వెంకటప్రభావతి, నిమ్మగడ్డ శిరీష, ఎంపీటీసీలు అర్జా నాగమణి, కందుల ప్రసాద్, కంచర్ల కృష్ణమూర్తి, పెదయాదర గ్రామ టీడీపీ అధ్యక్షుడు కంచర్లపల్లి మోహన్, భోగిరెడ్డిపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు అనిశెట్టి రాము, తమ్మన మురళీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశవర్కర్లు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



పెదయాదర గ్రామ సభలో గ్యాస్ కనెక్షన్లు ఇవ్వలేదని ఫిర్యాదు చేస్తున్న మహిళలు

రైతు పక్షాన పోరాటం చేస్తాం

సీపీఎం నాయకుడు రఘు

కోడూరు, జనవరి 5 : రైతుల పక్షాన పోరాటాలు చేయటానికి సీపీఎం సిద్ధంగా ఉందని సీపీఎం తూర్పుకృష్ణా కార్యదర్శి ఆర్.రఘు తెలిపారు.

శుక్రవారం సీపీఎం కార్యాలయం వద్ద విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చుక్కల భూముల పేరుతో రైతులకు సంబంధించిన పట్టా భూములను ప్రభుత్వ భూములుగా ప్రభుత్వం చిత్రీకరిస్తుందని తెలిపారు. 298 జీవోను రద్దు చేయకపోతే ప్రభుత్వంపై పోరాటాలు చేస్తామన్నారు. రైతుల సమస్యల పరి ష్కారం కొరకు ఈనెల 11న కోడూరు గ్రామంలో కోడూరు, నాగాయలంక మండలాలకు చెందిన రైతులతో సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు వామపక్ష పార్టీల నాయకులు, రైతులు, కౌలు రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కౌలు రైతు జిల్లా కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో కౌలు రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యులు ఆవుల బసవయ్య, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి శీలం నారాయణరావు, మండల రైతు సంఘ నాయకులు మెండు వెంకట కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు

మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం - టౌన్, జనవరి 5: బందరు పట్టణంలో అర్హులందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు అందచేస్తున్నట్టు మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. 15వ వార్డులోని టౌన్‌హాలులో శుక్రవారం జరిగిన జన్మభూమి సభలో మంత్రి రవీంద్ర మాట్లాడుతూ, పట్టణంలో అన్ని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఈ నెలలో జీ ప్లస్ 3 ఇళ్ల నిర్మాణాలను చేబడతామన్నారు. పోర్టు నిర్మాణంతో పట్టణంలోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. టీడీపీ నాయకుడు కొనకళ్ల బుల్లయ్య మాట్లాడుతూ, ప్రజా సమస్యలను అధికారుల వద్దకు తీసుకువెళ్లి పరిష్కార మార్గం చూపేందుకు జన్మభూమి కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ మాట్లాడుతూ, 15వ వార్డు ప్రతిపక్ష సభ్యులదైనప్పటికీ మూడేళ్లలో పది రోడ్లు, డ్రెయిన్లకు రూ.28 లక్షలు మంజూరు చేశామన్నారు. ప్రతిపక్ష కౌన్సిలర్ మేకల సుబ్బన్న మాట్లాడుతూ, జన్మభూమి గ్రామసభలు పోలీసుల పహారాలో నిర్వహించడం దారుణమన్నారు. అనంతరం మంత్రి రవీంద్రను సన్మానించిన ఆయన తన వార్డు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ ఎం.వి.రమేష్‌కుమార్, కమిషనర్ జస్వంతరావు, కౌన్సిలర్లు నారగాని ఆంజనేయప్రసాద్, బత్తిన దాసు తదితరులు పాల్గొన్నారు.



పదిహేనో వార్డు జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర. చిత్రంలో చైర్మన్ బాబా ప్రసాద్, వైస్ చైర్మన్ కాశీవిశ్వనాథం, బుల్లయ్య, నీరజ, కమిషనర్ జస్వంతరావు తదితరులు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

కోడూరు, జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని వివిధ శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు శుక్రవారం లింగారెడ్డిపాలెం గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి విచ్చేసిన నోడల్ అధికారి డి.ఉమామహేశ్వరరావు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగ సంఘాల నేతలు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు పెరవలి రాం బాబు, బి.పి.ఎల్.ప్రసాద్, యలవర్తి సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు ఉన్నారు.



నోడల్ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగ సంఘం నాయకులు

సంక్షిప్త వార్తలు



విజయవాడ రోడ్డులో రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎమ్మార్పీఎస్ రాస్తారోకో

మచిలీపట్నం-టౌన్, జనవరి 5: ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మంద కృష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా శుక్రవారం ఉదయం స్థానిక విజయవాడ రోడ్డులో ధర్నా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ తూర్పు కృష్ణా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కొల్లూరి బసవేశ్వరరావు, బందరు నియోజకవర్గ అధ్యక్షుడు చీలి రవీంద్ర, నడకుదిటి రాజేష్, పెదపూడి శ్రీనివాస్, కొల్లూరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. కాగా ఆర్‌పేట పోలీసులు ఆందోళన కారులను అదుపులోకి తీసుకుని సొంత పూచీకతుపై శుక్రవారం రాత్రి విడుదల చేశారు.



చింతగుంటపాలెంలో డ్రెయిన్ పనులను పరిశీలిస్తున్న షేక్ అచ్చాబా

పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

మచిలీపట్నం-టౌన్, జనవరి 5: పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పురపాలక సంఘం ప్రతిపక్ష నాయకుడు అచ్చాబా అన్నారు. స్థానిక చింతగుంటపాలెం తదితర ప్రాంతాలల్లో అచ్చాబా పర్యటించారు. ఈ ప్రాంతాల్లో మసీదులు ఎక్కువగా ఉన్నందున శుక్రవారాల్లో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పట్టణంలో కొన్ని ప్రాంతాలలో మురుగునీరు సరిగా పారటల్లేదని, దీని వల్ల దోమల బెడద ఎక్కువైందన్నారు. అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు.

డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభం

లింగారెడ్డిపాలెం (కోడూరు), జనవరి 5: లింగారెడ్డిపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్‌ను శుక్రవారం మండలి బుద్ధప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.

సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?

ప్రాచీన భారతదేశ చరిత్ర

1. ఆర్యులు భారతదేశంలో స్థిరపడిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.2000 బి) క్రీ.పూ.1750
సి) క్రీ.పూ.1500 డి) క్రీ.పూ.1000

2. ఆర్యులు భారతదేశంలో నివసించిన తొలి ప్రాంతానికి గల పేరు?
ఎ) గంగా యమున అంతర్వేది బి) ఎగువ సింధు
సి) హిమాలయాలు డి) సప్తసింధు

3. ఆర్యులు స్థానికంగా నివాసం ఏర్పర్చుకున్న సింధు ప్రజలను ఏ పేరుతో వ్యవహరించేవారు?
ఎ) ద్రవిడులు బి) దస్యులు
సి) పాణీలు డి) దేశీయులు

4. ఆర్యులు ఆగమనం, వారి స్వస్థలాలకు సంబంధించి, రచయితల అభిప్రాయంలో సరైనది?
ఎ) ఆర్యులు జన్మస్థలం యురేషియా - మాక్స్‌ముల్లర్
బి) ఆర్యుల తొలి నివాసం పర్షియా - రోడ్స్
సి) ఆర్యులు టిబెట్ ప్రాంతవాసులు - దయానంద సరస్వతి డి) పైవన్నీ

5. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వలసవచ్చారని పేర్కొంటూ 'ద ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ ఆర్యన్స్' గ్రంథాన్ని రచించింది?
ఎ) లాసెన్ బి) బాలగంగాధర్ తిలక్
సి) రాజారామ్మోహన్‌రాయ్ డి) ఎవరూ కాదు

6. ఆర్యుల గురించి, వారి ఇష్ట దైవాల గురించి తెలిపే భోగజ్‌కోయి శాసనాన్ని ఎక్కడ కనుగొన్నారు?
ఎ) టర్కీ బి) ఇరాన్ సి) ఇండోనేషియా డి) చైనా

7. ఆర్య సంస్కృతికి ప్రతీకమైన వేదాలను 'అపౌరుషేయాలు' అనడానికి కారణం?
ఎ) ప్రపంచంలో తొలి మత గ్రంథాలు కావడం
బి) వీటిని మానవులు సృష్టించలేదు
సి) ప్రాచీన కాలానికి చెంది ఉండటం డి) పైవన్నీ

8. కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలను గురించిన చర్చలు ఉన్న వేద భాగం?
ఎ) అరణ్యకాలు బి) బ్రాహ్మణాలు
సి) ఉపనిషత్తులు డి) ఏదీకాదు

9. భారత ఆధ్యాత్మిక చింతనకు మూలాధారాలు?
ఎ) ఉపనిషత్తులు బి) అరణ్యకాలు
సి) ఉపవేదాలు డి) బ్రాహ్మణాలు

10. ప్రపంచంలో అతి ప్రాచీన గ్రంథం?
ఎ) రుగ్వేదం బి) జెండ్ అవెస్తా
సి) ఓల్డ్ టెస్టమెంట్ డి) పంచ్‌జంగ్

11. రుగ్వేదానికి సంబంధించి కింద వాటిలో వాస్తవాన్ని గుర్తించండి?
ఎ) రుగ్వేదంలో మండలాలు 10
బి) రుగ్వేదంలో శ్లోకాలు 1028
సి) రుగ్వేదంలో 1028 సార్లు ప్రయోగించిన పదం 'ఓం'
డి) పైవన్నీ

12. పురుష సూక్తంలో చాతుర్వర్ణ వ్యవస్థను ప్రస్తావించిన వేదం?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

13. రుగ్వేదంలో ప్రస్తావించిన జంతువు, ముఖ్యనదిని పేర్కొనండి?
ఎ) ఆవు - గంగానది బి) ఏనుగు - సింధునది
సి) పులి - గంగానది డి) సింహం - సరస్వతి

14. ఆంధ్రుల ప్రస్తావన ఉన్న ఐతరేయ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

15. సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?
ఎ) సంగీతం బి) మధురం సి) గీతం డి) శ్రావ్యం

16. బ్రాహ్మణాల్లో పెద్దదైన శతపథ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం
సి) సామవేదం డి) అధర్వణవేదం

17. 'సత్యమేవ జయతే' అనే వాక్యం ఉన్న మండోక ఉపనిషత్తు ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

18. కింది వాటిలో అధర్వణవేదానికి సంబంధించి వాస్తవం ఏది?
ఎ) ఆయుర్వేద వైద్యానికి నిలయం
బి) మంత్రాలు, వశీకరణ శక్తులకు నిలయం
సి) గణిత శాస్త్రానికి నిలయం డి) పైవన్నీ

19. కింది వాటిలో వేదాంగాలు, వాటి అంశాల సరిజత క్రమం.

1. కల్ప	ఎ. సక్రమ ఉచ్ఛారణ
2. శిక్ష	బి. సూత్రాలు
3. నిరుక్త	సి. స్వర ఉచ్ఛారణ
4. ఛందస్సు	డి. భాషోత్పత్తి
5. జ్యోతిష్యం	ఇ. భవిష్యత్ తరం

ఎ) ఎ, బి, సి, డి, ఇ బి) ఇ, డి, సి, బి, ఎ
సి) బి, ఎ, డి, సి, ఇ డి) ఎ, డి, సి, ఇ, బి

20. కింది వాటిలో ప్రాచీన కాలం నాటి నదులను నూతన పేర్లతో జతపరచండి.
ఎ) అస్కిణి - చీనాబ్ బి) సురౌపి - సరస్వతి
సి) సుతుద్రి - సట్లెజ్ డి) పైవన్నీ

21. ఆర్యుల రాజ్యాలకు గల పేరు?
ఎ) నగర రాజ్యాలు బి) తెగల రాజ్యాలు
సి) ఉన్నత రాజ్యాలు డి) వలస రాజ్యాలు

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ హిస్టరీ

22. ఆర్య తెగల మధ్య జరిగిన చారిత్రక యుద్ధం?
ఎ) దశరాజగణ యుద్ధం బి) తెగ రాజుల యుద్ధం
సి) కురుక్షేత్ర యుద్ధం డి) ఏదీకాదు

23. దశరాజగణ యుద్ధంలో విజయం సాధించిన భరత తెగ పాలకుడు?
ఎ) సుదాముడు బి) శత్రుఘ్నుడు సి) తక్షుడు
డి) భరతుడు

24. ఆర్యుల పరిపాలనలో వివిధ స్థాయిలను తెలిపే పాలన క్రమం.
ఎ) గ్రామ - విష్ - కుల - జన
బి) కుల - గ్రామ - విస్ - జన
సి) జన - కుల - విష్ - గ్రామ
డి) విస్ - గ్రామ - కుల - జన

25. ఆర్యుల కాలంలో సభ, సమితుల కర్తవ్యం?
ఎ) పన్నుల వసూళ్లు బి) సలహా సంస్థలు
సి) శాసన సంస్థలు
డి) గ్రామ పాలన సంస్థలు

26. రుగ్వేదం కాలంలో అత్యంత ప్రాముఖ్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగి?
ఎ) సేనాని బి) యువరాజు
సి) పురోహితుడు డి) గ్రామణి

27. ఆర్యుల కాలంలో ప్రజాస్వామ్య విధానానికి నిదర్శనంగా నిలిచే లక్షణం?
ఎ) గ్రామ పాలన బి) రాజును ఎన్నుకోవడం
సి) స్త్రీలకు ఉన్నత అవకాశాలు ఇవ్వడం
డి) కుల వ్యవస్థ లేకపోవడం

28. తెగలోని ప్రజలందరికీ సభ్యత్వం కలిగి, రాజన్‌ను ఎన్నుకొనే సంస్థ?
ఎ) సభ బి) సమితి
సి) విదాత డి) గణ

29. రుగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి?
ఎ) వర్తకం బి) వ్యవసాయం
సి) పశుపోషణ డి) వాణిజ్యం

30. పశువుల మందల కోసం ఆర్య తెగల మధ్య జరిగే యుద్ధాలు?
ఎ) పాణీలు బి) గోవిష్టులు సి) గవిష్టి డి) గణాలు

31. ఆర్యులకాలంలో పరిపాలన అధికారులు, విధులకు సంబంధించి సరైనది?
ఎ) గూఢచారి - స్పాస బి) రక్షక భటుడు - జీవగృభ
సి) పచ్చిక మైదానాల పర్యవేక్షకుడు - వ్రజపతి
డి) పైవన్నీ

32. ఆర్యుల కాలంలో సోమ, సుర అనేవి?
ఎ) గ్రామసభలు బి) రెవెన్యూ డివిజన్లు
సి) మత్తు పానీయాలు డి) న్యాయస్థానాలు

33. రుగ్వేద ప్రజలు తమ రక్షణ కోసం రాజుకు చెల్లించే పన్ను?
ఎ) బలి బి) భాగ సి) సుల్క డి) పైవన్నీ

34. రుగ్వేద కాల యుద్ధాల్లో తరచూ వాడే పదం 'పుర చరిష్ను' అంటే?
ఎ) పదాతి దళాలు బి) రథాల వరుసలు
సి) అశ్విక దళాలు డి) కదిలే కోటలు

35. ఆర్యుల కాలంలో విశ్వవర, లోపాముద్ర, గార్గి, ఘోష్ అనేవారు?
ఎ) వేద పండితులు బి) మహిళా విద్యావంసులు
సి) మహిళా పాలకులు డి) రాజు బంధువులు

36. ఆర్యులు ఎక్కువగా ధరించే వస్త్రాలు?
ఎ) పట్టు వస్త్రాలు బి) నూలు వస్త్రాలు
సి) ఉన్ని వస్త్రాలు డి) పైవన్నీ

37. ఆర్యుల ఆభరణంగా, ప్రామాణిక ద్రవ్యంగా చెలామణి అయినది?
ఎ) నిష్కం బి) శతమానం సి) కర్షాపణం డి) సువర్ణం

38. ఆర్యులు గుర్రాలను ఎక్కువగా ఏ కార్యక్రమాలకు ఉపయోగించారు?
ఎ) వ్యవసాయం బి) యుద్ధాలు
సి) రథ పందేలు డి) రవాణా

39. ఆర్యులకు సంబంధించి వస, అధివసు, నివి అనేవి దేనికి సంబంధించినవి?
ఎ) వస్త్రాలు బి) ఆహార పదార్థాలు
సి) పన్నులు డి) నాణేలు

40. ఆర్యుల ప్రధాన ఆరాధ్య దైవం?
ఎ) ఇంద్రుడు బి) బ్రహ్మ
సి) మహేశ్వరుడు డి) శ్రీరాముడు

41. రుగ్వేద ఆర్యులు ఇంద్రుడిని ఏ పేరుతో పూజించేవారు?
ఎ) విజయుడు బి) పురంధరుడు
సి) వజ్రాయుధుడు డి) సురరాజు

42. సర్వాంతర్యామిగా, నీతి పాలకుడిగా ఆర్యులు ఏ దేవుణ్ని ఆరాధించారు?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు
సి) అశ్విని దేవతలు డి) అగ్ని

43. ఆర్యులు మధ్యవర్తి, పథకృత అనే పేర్లతో ఆరాధించే దైవం?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు సి) అగ్ని డి) సోముడు

44. నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు అనుసరించిన మతాన్ని 'హెనోథియిజం' అంటారు. దాని అర్థం?
ఎ) ప్రకృతి ఆరాధన బి) దేవుడు సర్వాంతర్యామి
సి) అన్ని మతాలు ఒక్కటే
డి) దేవుడు ఒక్కడే, రూపాలు వేరు

45. రాజకీయ అంశాల్లో రుగ్వేద, మలివేద కాలాల మధ్య తేడాల్లో సరైనది.
ఎ) రాజన్ విరాట్, సామ్రాట్ బిరుదులు ధరించారు
బి) సభ, సమితులు ప్రాధాన్యం కోల్పోయాయి
సి) మహిళల స్వేచ్ఛ అడుగంటింది డి) పైవన్నీ

46. పురోహితుడికి వధువును కానుకగా ఇవ్వడాన్ని ఏ వివాహంగా పరిగణిస్తారు?
ఎ) ఆర్ష వివాహం
బి) దైవ వివాహం
సి) బ్రహ్మ వివాహం
డి) ప్రజాపత్య వివాహం



ఎస్.రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

47. వరకట్నం, కన్యాశుల్కం లేకుండా జరిగే వివాహాలను ఆర్యుల కాలంలో ఏమని పిలిచేవారు?
ఎ) ఆర్ష వివాహం
బి) అసుర వివాహం
సి) ప్రజాపత్య వివాహం
డి) బ్రహ్మ వివాహం

48. భారతదేశంలో క్రీ.పూ. 1000లో ఇనుమును కనుగొన్న ప్రాంతం?
ఎ) గాంధార బి) తక్షశిల సి) వారణాసి డి) గిరివ్రజం

49. మలివేద కాలంలో విధులు నిర్వహించే ఉద్యోగుల్లో సరైనది.
ఎ) సంగ్రాహిత - కోశాధికారి
బి) భాగదుమ - పన్నుల వసూళ్లు
సి) అక్షవహ - జూదగృహ పర్యవేక్షణ డి) పైవన్నీ

50. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే గ్రంథాలు వాటి సంఖ్యను తెలిపే సరైన క్రమం?
ఎ) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
బి) వేదాలు 4, ఉపవేదాలు 5, ఉపనిషత్తులు 100, పురాణాలు 3
సి) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 100, పురాణాలు 21
డి) వేదాలు 4, ఉపవేదాలు 6, ఉపనిషత్తులు 108, పురాణాలు 18

51. పంచమవేదం, జయసంహితగా పేరుపొందిన భారత ఇతిహాస గ్రంథం?
ఎ) రామాయణం బి) మహాభారతం
సి) భాగవతం డి) ఏదీకాదు

52. కురుక్షేత్రంలో కౌరవ పాండవుల మధ్య చారిత్రక యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.800 బి) క్రీ.పూ.750
సి) క్రీ.పూ.700 డి) క్రీ.పూ.620

సమాధానాలు

1) సి	12) ఎ	23) ఎ	34) డి	45) డి
2) డి	13) డి	24) బి	35) బి	46) బి
3) బి	14) ఎ	25) బి	36) సి	47) సి
4) డి	15) డి	26) సి	37) ఎ	48) ఎ
5) బి	16) బి	27) బి	38) ఎ	49) డి
6) బి	17) డి	28) బి	39) ఎ	50) ఎ
7) బి	18) డి	29) సి	40) ఎ	51) బి
8) సి	19) సి	30) సి	41) బి	52) బి
9) ఎ	20) డి	31) డి	42) బి	
10) ఎ	21) బి	32) సి	43) సి	
11) డి	22) ఎ	33) ఎ	44) డి	

అడ్మిషన్స్

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.
వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16
వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

మ్యాట్ - ఫిబ్రవరి 2018

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మేనేజ్‌మెంట్ సంస్థల్లోని ఎంబీఏ, పీజీడీఎం కోర్సుల్లో ప్రవేశానికి ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఎఐఎంఎ) దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా అర్హులే.
ఎంపిక: మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) ద్వారా
ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4 (పేపర్ బేస్డ్ టెస్ట్), 2018 ఫిబ్రవరి 10 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 26
వెబ్‌సైట్: http://apps.aima.in/matfeb18/

పెడన నియోజకవర్గం

ఘనంగా గ్యార్మిషరీఫ్ వేడుకలు

పెడన, జనవరి 5 : పట్టణంలోని గూడూరు రోడ్డులో గల బైలిన్‌సాహెబ్ మహల్లాలో ఎంహెచ్‌ఎస్‌ఎఫ్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్యార్మిషరీఫ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువుల పర్యవేక్షణలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. రాత్రి జరిగిన ఆధ్యాత్మిక సభలో జామియా మసీదు ఇమామ్ మహెపూజ్ ఆలం, మస్జిద్ ఎ కౌసర్ ఇమామ్ అయూబ్ రజాక్, ఆకులమన్నాడు మస్జిద్ ఇమామ్ అహ్మద్ రజాలు ముఖ్యఅతిథులుగా పాల్గొని ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. కార్యక్రమ ఏర్పాట్లను ఎంహెచ్‌ఎస్‌ఎఫ్ యూత్ సభ్యులు పర్యవేక్షించారు.

ఇళ్ల స్థలాలు చూపండి

» అధికారులను నిలదీసిన లబ్ధిదారుల వినతి
» ఆటపాటలతో చిందులేసిన అధికారులు

పెడన, జనవరి 5 : పట్టణంలోని 9, 10, 11 వార్డులలో శుక్రవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. సభలకు కౌన్సిలర్లు గరికముక్కు చంద్రబాబు, వీరంకి నరసింహారావు, జన్ను వీరకుమారిలు అధ్యక్షత వహించారు. కమిషనర్ జన్మభూమి ప్రతిజ్ఞ చేయించడంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశాన్ని వినిపించారు. 9వ వార్డులో జరిగిన గ్రామసభలో కౌన్సిలర్ చంద్రబాబు తన వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరవు పెట్టి వాటిని పరిష్కరించాలని కోరారు.కాగా, మూడున్నరేళ్ల పాలనలో టీడీపీ అనితరసాధ్యమైన పలితాలు సాధించిందని టీడీపీ అధ్యక్షుడు శ్యామలయ్య శ్లాఘించారు. తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని పలువురు మహిళలు ఆర్డీవో ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. చైర్మన్ బండారు ఆనందప్రసాద్, వైస్ చైర్మన్ అబ్దుల్ ఖయూం, ఆర్డీవో ఉదయ భాస్కర్, కమిషనర్ తమ్మన నాగేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ కుమార్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, జన్మభూమి కమిటీ సభ్యులు బొడ్డు బాబూరావు, గోవాద చక్రధరరావు, కౌన్సిలర్ బెజవాడ నాగరాజు, హౌసింగ్ ఏఈలు సురేష్, సూర్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జివి సుబ్బారావు, చేనేత జౌళిశాఖ అధికారి చింతయ్య పాల్గొన్నారు.

● **పెడన-రూరల్‌లో...:** ఇళ్ల నిర్మాణాల కోసం పదేళ్ల క్రితం స్థలాలు మంజూరు చేసి ఇంత వరకు చూపడం లేదని గురువిందగుంట లబ్ధిదారులు శుక్రవారం జన్మభూమి కార్యక్రమంలో అధికారులను ప్రశ్నించారు. ఎనిమిది మందికి 2007 సంవత్సరంలో ఇళ్ళ నిర్మాణం కోసం అనుమతి పత్రాలు మంజూరు చేసి వాటి నిర్మాణానికి స్థలాలు చూపక పోవడంతో కార్యాలయాల చుట్టూ తిరగడం సరిపోతోందని దుర్గ తెలిపారు.


ఇళ్లస్థలాలు చూపలేదని అధికారులకు వివరిస్తున్న లబ్ధిదారులు

ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 2007 సంవత్సరంలో 12 మంది లబ్ధిదారులకు ఇళ్ళ స్థలాలు కేటాయిస్తూ పత్రాలు మంజూరు చేశారు. దీనిలో ముగ్గురు నిర్మాణ పనులు చేపట్టగా మిగిలిన వారిలో కొందరు ఊరు విడిచి వెళ్లగా, ఐదారుగురు మాత్రమే మిగిలారని వారు పేర్కొన్నారు దీనిపై స్పందించిన ఎంవి సత్యనారాయణ మాట్లాడుతూ, పట్టాలు పొందిన వారికి స్థలాలు కొలిచి అప్పచెప్పాలని సర్వేయర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఇన్‌చార్జి ఎమ్డీవో హరనాథ్‌బాబు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం విజయలక్ష్మి, ఏఈలు ప్రసాద్, భాస్కరరావు, జహీదావేగం, తులసీబాల, సూర్యనారాయణ పాల్గొన్నారు.

● **గూడూరులో...:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఐఏఎస్ అధికారిణి సుజాత శర్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రామన్నపేట, ఐదుగుళ్ళపల్లి, పోలవరం గ్రామాలలో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఐదుగుళ్ళపల్లి గ్రామ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుజాతశర్మ మాట్లాడుతూ, అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ సభల్లో పింఛన్లు, రేషన్‌కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండల ప్రత్యేకాధికారి ప్రసాద్, ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, ఎంపీడీవో పద్మ, యక్కటి రవికుమార్, పెద్ది కిషోర్, కారుపర్తి రత్నం, ఎంపీటీసీ దారపురెడ్డి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


చినతుమ్మిడిలో జన్మభూమిలో పాల్గొన్న అధికారులు

● **బంటుమిల్లిలో...:** జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాతులూరు, చినతుమ్మిడి, రామవరపు మోడి గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించారు. చినతుమ్మిడిలో జరిగిన కార్యక్రమంలో ఇరు వర్గాల మధ్య వివాదాలు జరిగాయి. ఎమ్మెల్యే, ఎంపీలు మా గ్రామానికి ఏం చేశారంటూ గ్రామస్థులు అధికారులను నిలదీశారు. మచిలీపట్నంకు తుమ్మిడికి సాతులూరు మీదుగా లింకు రోడ్డును పూర్తిస్థాయిలో నిర్మించలేక పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన టీడీపీ నాయకులు మాట్లాడుతూ, పార్టీల కతీతంగా అభివృద్దే ధ్యేయంగా టీడీపీ పనిచేస్తోందన్నారు. అనంతరం సాతులూరులో జరిగిన జన్మభూమిలో వంతెనకు సంబంధించి అప్రోచ్ రోడ్డును రైతులు స్వచ్ఛందంగా నిర్మించుకున్నామని, ప్రభుత్వ సాయం అంతంతమాత్రంగా ఉందని పేర్కొన్నారు.


మాట్లం సభలో ప్రసంగిస్తున్న ప్రత్యేకాధికారి సత్యనారాయణ

కార్యక్రమంలో చినతుమ్మిడి సర్పంచ్ వెలివల సీతామహాలక్ష్మి, సాతులూరు సర్పంచ్ గోవాడ మురళీకృష్ణ, మోడి సర్పంచ్ ఏడుకొండలు, ఎంపీపీ పాలడుగు వనవలమ్మ, బొల్లా వెంకన్న, చినబాబు, పాలడుగు వెంకటేశ్వరరావు, పలగాని మంగయ్య, ఓవై వలం, రాదాకృష్ణ, తహసీల్దార్ శేఖరరావు, ఎమ్డీవో కళావతి, తదితరులు పాల్గొన్నారు.

● **కృత్తివెన్నులో...:** ప్రజల వద్దకే పాలనంటూ ప్రభుత్వం అన్ని శాఖల అధికారులను జన్మభూమి పేరుతో గ్రామాలకు నడిపిస్తుంటే, వారు మాత్రం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, ఆటపాటలతో చిందులేసి, సరదగా నవ్వుకుంటూ, కాలక్షేపంగా ప్రసంగాలు చేసేసి, జన్మభూమి లక్ష్యాన్ని పెడదోవపట్టిస్తున్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాట్లం, గరిశపూడి పంచాయతీల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు.

సభలో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, ఏఎంసీ గుడిశేవ మహాలక్ష్మి, ఎంపీటీసీ వలవల సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు ఒడుగు తులసి రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తమ్ము వెంకట లక్ష్మి, వాటాల మంగమ్మ, డీసీ నెక్కంటి భాస్కరరావు, తహసీల్దార్ భరత్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వార్తలు

విద్యావికాసంతో సమాజాభివృద్ధి



విద్యావికాసంతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని రాయవరం గ్రామ సర్పంచ్ తమ్మిశెట్టి వరలక్ష్మి అన్నారు. గ్రామాలలో నిర్వహిస్తున్న జన్మభూమి భాగంగా ఆయా గ్రామ పంచాయతీలలో విద్యా వికాసంపై విద్యార్థులు, తల్లిదండ్రులతో అవగాహన సదస్సు నిర్వహించారు. విద్య వల్ల కలిగే లాభాలను, ప్రయోజనాలను వివరించారు. ఈసందర్భంగా విద్యార్థులతో కలిసి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. రాయవరం గ్రామ ప్రముఖులు తమ్మిశెట్టి శ్రీనివాసరావు, అంగన్‌వాడీ, పంచాయతీ, వెలుగు శాఖల సిబ్బంది పాల్గొన్నారు. మిగిలిన పంచా యతీలలోను విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. - **గూడూరు**

విద్యార్థుల ర్యాలీ


బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ వీర వెంకట్రావు

పెడన-రూరల్, జనవరి 5 : ఆత్మగౌరవ దీక్షలతో పాటు జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కమలాపురం, చేవేంద్ర, చెన్నూరు, ఉరిమి, పెనుమల్లి, నడుపూరు తదితర గ్రామాలలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి గ్రామీణ ఆటలు ఆడించారు. పెనుమల్లి సర్పంచ్ గరికపాటి వీర వెంకట్రావు, అప్పాద్, వాణి, గీత, పార్వతి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

ఉచిత సహజ యోగ ధ్యాన పరిచయం

పెడన, జనవరి 5 : పట్టణంలోని బ్రహ్మపురం దేవాంగ కల్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు ఉచిత సహజ యోగ ధ్యానపరిచయ కార్యక్రమం నిర్వహిస్తారు. కార్యక్రమంలో పెడన కేంద్రం కో ఆర్డినేటర్ ఏ. దుర్గాప్రసాద్, రాష్ట్ర పూజా కేంద్రం సభ్యురాలు ఎస్. రాధిక, రాష్ట్ర స్ప్రెగ్గింగ్ కోఆర్డినేటర్ ఎస్. సతీష్, తదితరులు పాల్గొంటారు.

విద్యార్థులు నైతిక విలువలు పెంచుకోవాలి

పెడన, జనవరి 5 : జన్మభూమి కార్యక్రమాన్ని పురస్కరించుకుని మచిలీపట్నం హిందూ కళాశాల ఆధ్వర్యంలో పట్టణంలోని భట్ల జ్ఞాన కోటయ్య జిల్లాపరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం విద్యావికాస సదస్సు నిర్వహించారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ వి. ఉషారాణి విద్యార్థులకు విద్య ఆవశ్యకతను తెలియజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్మన్ బండారు ఆనందప్రసాద్ విద్యార్థులు నైతిక విలువలు పెంచుకోవాలని సూచించారు. సదస్సులో హిందూ కళాశాల అధ్యాపకులు యక్కల రవిబాబు, దాస్, రవితేజ, చంద్రలీల, సుజాత, నాగలక్ష్మి, రజని, భాస్కర్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని ఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విభాగంలో మెకానికల్ ఓ ప్రత్యేకత

పెడన-రూరల్, జనవరి 5 : ఇంజనీరింగ్ విభాగంలో మెకానికల్‌కు ప్రత్యేకత ఉందని ఆటో మొబైల్స్ అండ్ ఐసీ ఇంజన్స్ డిజైన్ ట్రైనర్ రాజేష్ శర్మ అన్నారు. నందమూరు శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ మెకానికల్ చదువుతున్న విద్యార్థులకు రెండు రోజులు శిక్షణ తరగతులను రాజేష్‌శర్మ వివరించారు. ఐబిటీ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హైస్పీడ్ ఇంజన్ విడిభాగాలను విడదీసి విద్యార్థులచే తిరిగి అసెంబ్లింగ్ చేయించారు. ద్విచక్ర వాహనాల్లో వేగాన్ని పెంచేందుకు హైస్పీడ్ మోటార్లను తయారు చేయాలన్నారు. ప్రిన్సిపాల్ ఎవి శ్రీనివాసరావు, కరస్పాండెంట్ కాకి కుమార్‌బాబు, మెకానికల్ అధిపతి రాజా రమేష్, పి సత్యనారాయణ పాల్గొన్నారు.


విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న రాజేష్ శర్మ

పంట కాలువను కాపాడండి

కృత్తివెన్ను, జనవరి 5: రోడ్డు విస్తరణతో ప్రధాన పంటకాలువ పూడుకుపోతుందంటూ రైతులు అధికారులకు శుక్రవారం మొరపెట్టుకున్నారు. మండలంలోని యండపల్లి నుంచి లక్ష్మీపురం వరకు ప్రధాన పంటకాలువను అనుకొనే 216 జాతీయ రహదారి ఉంది. రహదారి విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో కాలువ మార్జిన్‌ను పూడ్చేసి, రోడ్డు పనులు చేస్తున్నారని, ఆ పనుల వల్ల పంట కాలువ పూడికకు గురౌతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూడుకుపోతున్న పంటకాలువను కాపాడాలంటూ రైతులు మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణకు, తహసీల్దార్ భరత్‌రెడ్డికి వినతిపత్రాలు అందజేశారు.


పూడుకుపోతున్న పంటకాలువను అధికారులకు చూపుతున్న రైతులు

మోటారు వాహనాల చట్ట సవరణ బిల్లు ఆమోదించొద్దు

బంటుమిల్లి, జనవరి 5 : రవాణా రంగానికి ప్రమాదభరితమైన మోటారు వాహనాల చట్ట సవరణ బిల్లును లోక్‌సభలో ఆమోదించరాదంటూ బంటుమిల్లి సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. శుక్రవారం స్థానిక లక్ష్మీపురం సెంటర్‌లో జరిగిన ధర్నాలో వారు మాట్లాడుతూ, రవాణా రంగానికి చెందిన కార్మికులకు వ్యతిరేకంగా చేపట్టిన బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ధర్నాలు, ప్రదర్శనలు, దిష్టిబొమ్మలు దహనం చేయడం, నిరసనలు, మీటింగ్‌లు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. లారీలు, బస్సులు, ఆటోలు, కార్లు, రవాణాగ్యారేజీ సిబ్బంది తదితరులు ఉద్యమంలో కీలకపాత్ర పోషించాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజేటి శివ శ్రీనివాసరావు, ధనశ్రీ, రత్నకుమారి, అజయ్‌ఘోష్, కృష్ణ, సురేష్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ నియోజకవర్గం

గుడివాడ - గుడివాడ రూరల్ - నందివాడ - గుడ్లవల్లేరు

సీఎం సాయం అందజేత

గుడివాడ టౌన్, జనవరి 5 : ఆపన్న హస్తం అందిస్తున్న చంద్రబాబుని ప్రజలు బలపర చాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. 19వ వార్డులో రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఉప్పలపాటి అరుణ కుమారికి సహాయ నిధి చెక్కును శుక్రవారం అందచేశారు. టీడీపీ నేతలు పరసా సురేష్, ఎం.రమేష్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్తం



మినరల్ మిక్చర్ ప్యాకెట్లను అందజేస్తున్న ఉపద్రష్ట రాంబాబు

పశువైద్య శిబిరం

గుడివాడ రూరల్, జనవరి 5 : లయన్స్ ప్రగతి అధ్యక్షులు ఉపద్రష్ట రాంబాబు ఆధ్వర్యంలో శెరీవేల్పూరు గ్రామంలో శుక్రవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. రైతులకు పాడిపశువుల దాణాగా మినరల్ మిక్చర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పశువైద్యాధికారి జి. రామకృష్ణ, లయన్స్ క్లబ్ సభ్యులు, రైతులు పాల్గొన్నారు. వైద్య శిబిరం 100 పశువు లకు పరీక్షలు నిర్వహించారు.



ప్రోత్సాహక బహుమతులు

గుడ్లవల్లేరు, జనవరి 5 : సంక్షేమ పథకాలు అందరికీ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, రేషన్‌కార్డులు అందించడానికి ముఖ్యమంత్రి జన్మభూమిని నిర్వహిస్తున్నారని ఎంపీపీ కొసరాజు విజయ భారతి అన్నారు. మండలంలోని పురిటిపాడు, చినగొన్నూరు, కౌతవరం గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, స్కాలర్‌షిప్‌లు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్యచౌదరి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు జంగం మోహనరావు, జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ శాయన పుష్పావతి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అవగాహన సదస్సు

గుడ్లవల్లేరు, జనవరి 5 : యువజన సర్వీసుల శాఖ, సెట్, కృష్ణ విజయవాడ ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులకు శుక్రవారం నేషనల్ ఎనర్జీ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎలక్ట్రికల్ విభాగాధిపతి ఎం.వినయ్ రీసోర్స్‌పర్సన్‌గా విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువజన సర్వీ సుల శాఖ సీనియర్ అసిస్టెంట్ ఎం.వి.ఎస్ సాయి బాబు, ప్రిన్సిపాల్ ఎస్ఎస్ఎస్‌వి రామాంజనేయులు, ఎలక్ట్రికల్ విభా గాధిపతి పి.గణేష్, ఎస్.వణికుమార్ తదితరులు పాల్గొన్నారు.





పెద్దపెద్ద గోతులతో అభివృద్ధికి నోచుకోని విన్నకోట - చింతలగుంట రహదారి

నాలుగు గ్రామాలకు నరకం

» విన్నకోట - చింతలగుంట రహదారి అధ్వానం » అభివృద్ధి పట్టని పాలకులు » ప్రజలు, విద్యార్థులు ఇక్కట్లపాలు

గుడ్లవల్లేరు, జనవరి 5 : విన్నకోట - చింతలగుంట రహదారి అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు. ఆ రహదారిలో నిత్యం నాలుగు గ్రామాల ప్రజలు, విద్యార్థులు ప్రయాణిస్తుంటారు. వందలాది ద్విచక్ర వాహన చోదకులు ప్రయాణిస్తూ అగచాట్లు పడుతున్నా పాలకులకు వారి అవస్థలు పట్టవు.

విన్నకోట - చింతలగుంట రహదారిలో చినగొన్నూరు, పురిటిపాడు, కట్టాని చెరువు, తడికల్ల, చింతలగుంట గ్రామాల నుంచి వందలాది మంది విద్యార్థులు విన్నకోట హైస్కూల్‌కు చదువుకునేందుకు వెళుతుంటారు.

ఆ గ్రామ ప్రజలు విన్నకోట, గురజ, ముదినేపల్లి వెళ్ళేందుకు దగ్గర దారిగా ఉపయోగిస్తుంటారు. అయితే ఈ రహదారి ఒక కిలోమీటరు మేర అడుగడుగునా గోతులే. వర్షాకాలం నడవడానికి కూడా వీలు లేని విధంగా ఉంటుంది. రాత్రిపూట కనీసం వీధి దీపాలు కూడా ఉండని ఈ రోడ్డులో విద్యార్థులు సైకిళ్లపై వెళ్లే అనేక మార్లు గోతుల్లో పడి గాయపడిన దాఖలాలు ఎన్నో. ఈ రహదారి పక్కన ఒక పంట కాలువ ఉంది జారి ఎక్కడ కాల్వలో పడతామోననే భయం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు సరిగా లేనందున జేమ్స్‌పేట మీదుగా చుట్టు తిరిగి గొన్నూరు రహదారిలోకి రావాల్సి ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఏలిన వారు ఈ రహదారిని పక్కా రహదారిగా నిర్మించి నాలుగు గ్రామాల ప్రజలను అవస్థల నుంచి బయట పడేయాలని కోరుతున్నారు.

ఆటో ఆ దారిలో వెళ్లాలంటే గగనమే



విన్నకోట నుంచి చింతలగుంత రహదారిలో కిరాయిలు వచ్చి ప్రయాణించాలంటే చాలా కష్టతరంగా ఉంది. గుంతల్లో ప్రయా ణం వల్ల ఆటో ఎక్కడ తిరగబడుతుందోనని భయంగా ఉంది. **- నాగేంద్రం**

ప్రయాణం కష్టతరం



ఈ రహదారిలో రోజూ ఉద్యోగాల నిమిత్తం ఎందరో ముది నేపల్లి వైపు వెళతారు. విద్యార్థులు ప్రమాదాలకు గురవుతున్నారు. పక్కనే బోదె ఉండడంతో ఎప్పుడు దానిలో పడతామేమోనని భయ పడుతున్నారు. **- బాబి**

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలి

గుడివాడ రూరల్, జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అందే విధంగా అధికారులు కృషి చేయాలని తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ అన్నారు. శుక్రవారం శెరీవేల్పూరు, సిద్ధాంతం గ్రామాల్లో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. శెరీవేల్పూరు జన్మభూమిలో గుత్తా మాట్లాడుతూ అభివృద్ధి పనులు రాష్ట్రంలో వేగంగా జరుగుతున్నాయన్నారు. సిద్ధాంతం జన్మభూమిలో ప్రముఖ పారిశ్రామికవేత్త అడుసుమిల్లి అప్పాజిమ్మ మాట్లాడుతూ, ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ఉండా లన్నారు. మండల ప్రత్యేకాధికారి కృపావరం, ఎంపీడీవో కె జ్యోతి, తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన, శెరీదింటకుర్రు సహకార సంఘం అధ్యక్షుడు అడుసుమిల్లి లక్ష్మణరావు, శెరీవేల్పూరు సర్పంచ్ నాగమల్లేశ్వరి, సిద్ధాంతం సర్పంచ్ వీరవనేని ఏసుబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.



సిద్ధాంతం జన్మభూమిలో ప్రసంగిస్తున్న ప్రముఖ పారిశ్రామికవేత్త అడుసుమిల్లి అప్పాజిమ్మ



రుద్రపాక జన్మభూమిలో ఉషాకుమారి, ఆప్కాబ్ ఛైర్మన్, గుడివాడ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

నందివాడ, జనవరి 5 : సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ఎండీ ఉషాకుమారి అన్నారు. రుద్రపాకలో శుక్రవారం జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆప్కాబ్ ఛైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. ముగ్గుల పోటీలు కనువిందుచేశాయి. విజేత లకు ఉషాకుమారి, వెంకటేశ్వరరావు, బాబ్జి, గ్రామ సర్పంచ్ బేతపూడి విజయలక్ష్మి బహు మతులు అందచేశారు. రేషన్‌కార్డులు లబ్ధిదా రులకు పంపిణీ చేశారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీమన్నా రాయణ, తహసీల్దార్ శ్రీనివాస్ నాయక్, నానారావు, ధర్మపాల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎల్ఎన్‌పురంలో ....

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని గుడివాడ టీడీపీ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు అన్నారు. ఎల్ఎన్‌పురం గ్రామంలో శుక్రవారం జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో రావి పాల్గొన్నారు. తాగునీరు కలుషితమైందని, రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని ప్రజలు సమస్యలను రావి దృష్టికి తీసుకువచ్చారు. మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆరేకపూడి రామశాస్త్రి, జిల్లా టీడీపీ కార్యదర్శి తమ్మినేని రోమేశ్వరరావు, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, మండల వైస్ ఎంపీపీ బడాని దామోదరరావు, (దాబాబు), గ్రామ టీడీపీ అధ్యక్షుడు రంగారావు, గ్రామ సర్పంచ్ నానుపాత్రుని సత్యవతి, నానుపాత్రుని సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కుటుంబరావు పాల్గొన్నారు. దండిగానపూడి లో జరిగిన సభలో గుడివాడ మార్కెట్‌యార్డు ఛైర్మన్ రామశాస్త్రి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

రైతుబజారులో కూరగాయల ధరలు

టమోటా-10, వంకాయ-14, బెండ-18, మిర్చి-18, కాకర-20, బీర-26, క్యాబేజీ-14, క్యారెట్-42, దొండ-20, బంగాళదుంప-12, ఉల్లి-41, గోరుచిక్కుడు-20, దోస-16, చిక్కుడు-24, చేమదుంప-30, కంద-20, బీట్‌రూట్-20, కీరదోస-12, బీన్స్-24, క్యాప్సికం-48, అలసంద-20.

సినిమాలు

శ్రీలక్ష్మి	: జ్యామంజి
శ్రీబ్రహ్మ	: 2 కంట్రీస్
శ్రీరామ్	: సారథి
భాస్కర్ 35 ఎం.ఎం :	హలో
భాస్కర్ 70 ఎం.ఎం :	ఒక్క క్షణం
సింధూర	: ఎంసీఏ
బొమ్మరిలు	: హలో
బొమ్మరిల్లు మినీ :	అజ్ఞాతవాసి
బాలాజీ	: ఖాకీ


చిన్నారుల సంప్రదాయ వస్త్రధారణ

విశ్వభారతిలో సంక్రాంతి సంబరాలు

గుడివాడ (రాజేంద్రనగర్), జనవరి 5 : సంప్రదాయాన్ని ప్రతిబింబించేవే సంబరాలు అని విశ్వభారతి చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ అన్నారు. సంక్రాంతి సంబరాలు శుక్రవారి రెండో రోజుకు చేరాయి. హరి దాసుల కీర్తన లు, గంగిరెద్దుల ఆటలు, ముత్యాల ముగ్గులు, భోగి మంటలు, బొమ్మల కొలువు, సంప్రదాయ వస్త్రధారణతో చిన్నారులు సందడి చేశారు.


రేషన్‌కార్డు అందిస్తున్న రావి, యలవర్తి, ఆర్డీవో చక్రపాణి


రంగవల్లులు తిలకిస్తున్న చైర్మన్ యలవర్తి

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

గుడివాడ టౌన్, జనవరి 5 : అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి రోజుకు 18 గంటలు శ్రమిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వ రరావు అన్నారు. జన్మభూమి - మా ఊరు గ్రామ సభలు శుక్రవారం 7, 8, 25, 26 వార్డులో జన్మభూమి నోడల్ ఆఫీసర్ ఆర్డీవో చక్రపాణి అధ్యక్షతన జరిగాయి. రావి మాటాడుతూ మూడేళ్లలో రూ. 2 లక్షల కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత దేశంలో చంద్ర బాబుకే దక్కుతుం దన్నారు. డ్వాక్రా, రైతు రుణమాఫీ, పేదలకు ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిం దన్నారు. మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ 14 ఏళ్లుగా పట్టణ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా ఉందన్నారు. మూడేళ్లుగా అభివృద్ధి అంటే ఇలా ఉంటుందని పట్టణ ప్రజలు మెచ్చు కునేలా చర్యలు చేపట్టా మన్నారు. అభివృద్ధిని అడ్డుకునేందుకు రౌడీయిజం, గూండాయిజం ప్రదర్శిస్తే కటకటాలు లెక్కించాల్సి ఉంటుందని యలవర్తి హెచ్చ రించారు. మొబైల్ పోలీస్‌స్టేషన్ వస్తుందని, పట్టణం అంతా సీసీ కెమెరాల మయమవుతుందన్నారు. ఎక్కడ అరాచకానికి పాల్పడిన తెలిసిపోతుందన్నారు. రౌడీలు, గూండాలు లేని పట్టణాన్ని ప్రజలు కోరుకుం టున్నారన్నారు. గుడివాడ సమగ్రాభి వృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళలకు రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. నలంద విద్యార్థిని సింధు యోగా అలరించింది. మహిళల రంగవల్లులు పరిశీలించారు. 2,5, 8, 26 వార్డుల కౌన్సిలర్లు రేమల్లి ప్రబోధారాణి, వెంపల హైమావతి, పెనుమూడి రమేష్, వసంతవాడ దుర్గారావు, పొట్లూరి వెంకట కృష్ణారావు, లింగం ప్ర టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టీడీపీ నేతలు వడ్డాది నాగరాజు, అప్పారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


యోగా చేస్తున్న నలందా స్కూల్ విద్యార్థి సింధు


ముక్కుమూసుకుని వెళుతున్న కౌతవరం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు

కుక్కతోక వంకర చందంగా బహిరంగ మల విసర్జన

గుడ్లవల్లేరు, జనవరి 5 : ఆత్మగౌరవ దీక్షలను పక్షం రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ విషయంలో ప్రభుత్వం కృషి, ఉద్యోగుల కష్టం బూడిదలో పోసిన పన్నీరనే చెప్పాలి, ఎన్నో రకాల కార్యక్రమాలను అధికారులు రూపొందించారు. చెంబుకు ఖననం వంటి కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమాలు జరుగుతున్న రోజుల్లో కూడా బహిరంగ మల విసర్జనను నిలువరించలేకపోతున్నారంటే చేసే కార్యక్రమాల్లో చిత్తశుద్ధి లేదా? లేక బహిరంగ మల విసర్జన నిసిగ్గుగా చేస్తున్నార వారికి బుద్ధి లేదా..? అనే అనుమానం తలెత్తింది. కౌతవరం లోజడ్పీ హైస్కూల్‌కు వెళ్ళే ప్రధాన రహదారి, రక్షిత తాగునీటి ఫిల్టర్‌బెడ్‌లకు అతి సమీపంలో బీసీ బాలుర వసతి గృహం దగ్గర రోడ్డుకు ఇరు వైపులా కొందరు మూర్ఖులు బహిరంగ మలవిసర్జన చేయడమే దీనికి నిదర్శనం. అటుగా వెళ్లే విద్యార్థులు ముక్కులు మూసుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వ ఆసుపత్రి అతి సమీపంలో కూడా రహదారికి ఇరువైపులా ఇదే పరిస్థితి. వైద్య సిబ్బంది ముక్కు మూసుకొని ఆసుపత్రికి వెళుతున్నారు. మనుషుల్లో మార్పు రానిదే చెంబులు బొందపెట్టినా ఉపయోగం ఏముంది? చైతన్యం లేని వారి బుద్ధిని బొంద పెట్టాలి మరి!


మానవహారం నిర్వహిస్తున్న హైస్కూల్ విద్యార్థులు

సెల్ వీడండి..చదువుపై శ్రద్ధ చూపండి

గుడ్లవల్లేరు, జనవరి 5 : విద్యార్థులు సెల్‌ఫోన్, అంతర్జాలం, టెలివిజన్, సినిమాలపై సమయం తగ్గించి విద్యపై మక్కువ పెంచుకోవాలని, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవీంద్రబాబు అన్నారు. శుక్రవారం కౌతవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు జన్మభూమి కార్యక్రమంలో భాగంగా జన్మభూమి - మా ఊరు కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం గ్రామంలో పాఠశాల విద్యార్థులు, జీఈసీ ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు కలిసి ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జీఈసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కరుణకుమార్, హైస్కూల్ హెచ్‌ఎం విజయకుమారి, పీఆర్వో సిహెచ్ శ్రీనివాస్, పీడీ ఎం శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.


కౌతవరం జడ్పీ హైస్కూల్లో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

సంక్షిప్తం


రక్తదానం చేస్తున్న చిన్ని నవీన్

రక్తదానం

గుడివాడ టౌన్, జనవరి 5 : ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని కొనకళ్ల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కొనకళ్ళ సీతయ్య అన్నారు. స్థానిక 16వ వార్డుకు చెందిన తాడంకి జ్యోతి కాన్పు నిమిత్తం ప్రభు త్వ అసుపత్రిలో చేరింది. బి-పాజిటివ్ రక్తం కావాలన్న వైద్యులు సూచన మేరకు కొనకళ్ల ట్రస్టు సభ్యుడు చిన్ని నవీన్ రక్తదానం చేశారు. రక్తదానం చేసిన నవీన్‌ను జ్యోతి కుటుంబ సభ్యులు, ట్రస్టు చైర్మన్ సీతయ్య అభినందించారు.


లక్ష్మీగణపతి హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

వైభవంగా లక్ష్మీ గణపతి హోమం

గుడివాడ టౌన్, జనవరి 5 : సంకష్టహర చతుర్థి సందర్భంగా మెయిన్ రోడ్డు విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం శ్రీలక్ష్మీ గణపతి హోమం వైభవంగా నిర్వహించారు. ఉభయదాతలు హోమంలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ పరిసె వెంకటేశ్వ రరావు, మేనేజర్ కిషోర్, ధర్మకర్తలు కె.వెంకటేశ్వరరావు, కె.భుజంగరావు, జి.సుందర నారాయణ, పి.శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ట్రాన్స్‌ఫార్మర్ తొలగించాలి

గుడివాడ (రాజేంద్రనగర్), జనవరి 5 : రహదారిపై చిన్న పిల్లలకు అందేస్థాయిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని బేతవోలులోని భూషణగుళ్ల డొంకరోడ్డు వాసులు కోరుతున్నారు. భూషణగుళ్ల డొంకరోడ్డులో డ్రెయిన్ నిర్మాణ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కిందనే ఉండడం, రక్షణ లేకపోవడం వల్ల పిల్లలు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. గతం లో అధికారులకు ఎన్నో మార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని వాపోయారు. జన్మభూమిలో ఫిర్యాదు చేస్తామన్నారు.

సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?

ప్రాచీన భారతదేశ చరిత్ర

1. ఆర్యులు భారతదేశంలో స్థిరపడిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.2000 బి) క్రీ.పూ.1750
సి) క్రీ.పూ.1500 డి) క్రీ.పూ.1000

2. ఆర్యులు భారతదేశంలో నివసించిన తొలి ప్రాంతానికి గల పేరు?
ఎ) గంగా యమున అంతర్వేది బి) ఎగువ సింధు
సి) హిమాలయాలు డి) సప్తసింధు

3. ఆర్యులు స్థానికంగా నివాసం ఏర్పర్చుకొన్న సింధు ప్రజలను ఏ పేరుతో వ్యవహరించేవారు?
ఎ) ద్రవిడులు బి) దస్యులు
సి) పాణీలు డి) దేశీయులు

4. ఆర్యులు ఆగమనం, వారి స్వస్థలాలకు సంబంధించి, రచయితల అభిప్రాయంలో సరైనది?
ఎ) ఆర్యులు జన్మస్థలం యురేషియా - మాక్స్‌ముల్లర్
బి) ఆర్యుల తొలి నివాసం పర్షియా - రోడ్స్
సి) ఆర్యులు టిబెట్ ప్రాంతవాసులు - దయానంద సరస్వతి డి) పైవన్నీ

5. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వలసవచ్చారని పేర్కొంటూ 'ద ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ ఆర్యన్స్' గ్రంథాన్ని రచించింది?
ఎ) లాసెన్ బి) బాలగంగాధర్ తిలక్
సి) రాజారామ్మోహన్‌రాయ్ డి) ఎవరూ కాదు

6. ఆర్యుల గురించి, వారి ఇష్ట దైవాల గురించి తెలిపే భోగజ్‌కోయి శాసనాన్ని ఎక్కడ కనుగొన్నారు?
ఎ) టర్కీ బి) ఇరాన్ సి) ఇండోనేషియా డి) చైనా

7. ఆర్య సంస్కృతికి ప్రతీకమైన వేదాలను 'అపౌరుషేయాలు' అనడానికి కారణం?
ఎ) ప్రపంచంలో తొలి మత గ్రంథాలు కావడం
బి) వీటిని మానవులు సృష్టించలేదు
సి) ప్రాచీన కాలానికి చెంది ఉండటం డి) పైవన్నీ

8. కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలను గురించిన చర్చలు ఉన్న వేద భాగం?
ఎ) అరణ్యకాలు బి) బ్రాహ్మణాలు
సి) ఉపనిషత్తులు డి) ఏవీకావు

9. భారత ఆధ్యాత్మిక చింతనకు మూలాధారాలు?
ఎ) ఉపనిషత్తులు బి) అరణ్యకాలు
సి) ఉపవేదాలు డి) బ్రాహ్మణాలు

10. ప్రపంచంలో అతి ప్రాచీన గ్రంథం?
ఎ) రుగ్వేదం బి) జెండ్ అవెస్తా
సి) ఓల్డ్ టెస్ట్‌మెంట్ డి) పంచ్‌జంగ్

11. రుగ్వేదానికి సంబంధించి కింది వాటిలో వాస్తవాన్ని గుర్తించండి?
ఎ) రుగ్వేదంలో మండలాలు 10
బి) రుగ్వేదంలో శ్లోకాలు 1028
సి) రుగ్వేదంలో 1028 సార్లు ప్రయోగించిన పదం 'ఓం'
డి) పైవన్నీ

12. పురుష సూక్తంలో చాతుర్వర్ణ వ్యవస్థను ప్రస్తావించిన వేదం?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

13. రుగ్వేదంలో ప్రస్తావించిన జంతువు, ముఖ్యనదిని పేర్కొనండి?
ఎ) ఆవు - గంగానది బి) ఏనుగు - సింధునది
సి) పులి - గంగానది డి) సింహం - సరస్వతి

14. ఆంధ్రుల ప్రస్తావన ఉన్న ఐతరేయ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

15. సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?
ఎ) సంగీతం బి) మధురం సి) గీతం డి) శ్రావ్యం

16. బ్రాహ్మణాల్లో పెద్దదైన శతపథ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం
సి) సామవేదం డి) అధర్వణవేదం

17. 'సత్యమేవ జయతే' అనే వాక్యం ఉన్న మండోక ఉపనిషత్తు ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

18. కింది వాటిలో అధర్వణవేదానికి సంబంధించి వాస్తవం ఏది?
ఎ) ఆయుర్వేద వైద్యానికి నిలయం
బి) మంత్రాలు, వశీకరణ శక్తులకు నిలయం
సి) గణిత శాస్త్రానికి నిలయం డి) పైవన్నీ

19. కింది వాటిలో వేదాంగాలు, వాటి అంశాల సరిజత క్రమం.

1. కల్ప	ఎ. సక్రమ ఉచ్ఛారణ
2. శిక్ష	బి. సూత్రాలు
3. నిరుక్త	సి. స్వర ఉచ్ఛారణ
4. చందస్సు	డి. భాషోత్పత్తి
5. జ్యోతిష్యం	ఇ. భవిష్యత్ తరం

ఎ) ఎ, బి, సి, డి, ఇ బి) ఇ, డి, సి, బి, ఎ
సి) బి, ఎ, డి, సి, ఇ డి) ఎ, డి, సి, ఇ, బి

20. కింది వాటిలో ప్రాచీన కాలం నాటి నదులను నూతన పేర్లతో జతపరచండి.
ఎ) అస్కిణి - చీనాబ్ బి) సురౌపి - సరస్వతి
సి) సుతుద్రి - సట్లెజ్ డి) పైవన్నీ

21. ఆర్యుల రాజ్యాలకు గల పేరు?
ఎ) నగర రాజ్యాలు బి) తెగల రాజ్యాలు
సి) ఉన్నత రాజ్యాలు డి) వలస రాజ్యాలు

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ హిస్టరీ

22. ఆర్య తెగల మధ్య జరిగిన చారిత్రక యుద్ధం?
ఎ) దశరాజగణ యుద్ధం బి) తెగ రాజుల యుద్ధం
సి) కురుక్షేత్ర యుద్ధం డి) ఏదీకాదు

23. దశరాజగణ యుద్ధంలో విజయం సాధించిన భరత తెగ పాలకుడు?
ఎ) సుధాముడు బి) శత్రుఘ్నుడు సి) తక్షుడు
డి) భరతుడు

24. ఆర్యుల పరిపాలనలో వివిధ స్థాయులను తెలిపే పాలన క్రమం.
ఎ) గ్రామ - విష్ - కుల - జన
బి) కుల - గ్రామ - విస్ - జన
సి) జన - కుల - విష్ - గ్రామ
డి) విస్ - గ్రామ - కుల - జన

25. ఆర్యుల కాలంలో సభ, సమితుల కర్తవ్యం?
ఎ) పన్నుల వసూళ్లు బి) సలహా సంస్థలు
సి) శాసన సంస్థలు
డి) గ్రామ పాలన సంస్థలు

26. రుగ్వేదం కాలంలో అత్యంత ప్రాముఖ్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగి?
ఎ) సేనాని బి) యువరాజు
సి) పురోహితుడు డి) గ్రామణి

27. ఆర్యుల కాలంలో ప్రజాస్వామ్య విధానానికి నిదర్శనంగా నిలిచే లక్షణం?
ఎ) గ్రామ పాలన బి) రాజును ఎన్నుకోవడం
సి) స్త్రీలకు ఉన్నత అవకాశాలు ఇవ్వడం
డి) కుల వ్యవస్థ లేకపోవడం

28. తెగలోని ప్రజలందరికీ సభ్యత్వం కలిగి, రాజన్‌ను ఎన్నుకొనే సంస్థ?
ఎ) సభ బి) సమితి
సి) విధాత డి) గణ

29. రుగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి?
ఎ) వడ్రంగం బి) వ్యవసాయం
సి) పశుపోషణ డి) వాణిజ్యం

30. పశువుల మందల కోసం ఆర్య తెగల మధ్య జరిగే యుద్ధాలు?
ఎ) పాణీలు బి) గోవిష్టులు సి) గవిష్టి డి) గణాలు

31. ఆర్యులకాలంలో పరిపాలన అధికారులు, విధులకు సంబంధించి సరైనది?
ఎ) గూఢచారి - స్పాస బి) రక్షక భటుడు - జీవగృభ
సి) పచ్చిక మైదానాల పర్యవేక్షకుడు - వ్రజపతి
డి) పైవన్నీ

32. ఆర్యుల కాలంలో సోమ, సుర అనేవి?
ఎ) గ్రామసభలు బి) రెవెన్యూ డివిజన్లు
సి) మత్తు పానీయాలు డి) న్యాయస్థానాలు

33. రుగ్వేద ప్రజలు తమ రక్షణ కోసం రాజుకు చెల్లించే పన్ను?
ఎ) బలి బి) భాగ సి) సుల్క డి) పైవన్నీ

34. రుగ్వేద కాల యుద్ధాల్లో తరచూ వాడే పదం 'పురు చరిష్ను' అంటే?
ఎ) పదాతి దళాలు బి) రథాల వరుసలు
సి) అశ్విక దళాలు డి) కదిలే కోటలు

35. ఆర్యుల కాలంలో విశ్వపర, లోపాముద్ర, గార్గి, ఘోష్ అనేవారు?
ఎ) వేద పండితులు బి) మహిళా విద్వాంసులు
సి) మహిళా పాలకులు డి) రాజు బంధువులు

36. ఆర్యులు ఎక్కువగా ధరించే వస్త్రాలు?
ఎ) పట్టు వస్త్రాలు బి) నూలు వస్త్రాలు
సి) ఉన్ని వస్త్రాలు డి) పైవన్నీ

37. ఆర్యుల ఆభరణంగా, ప్రామాణిక ద్రవ్యంగా చెలామణి అయినది?
ఎ) నిష్కం బి) శతమానం సి) కర్షాపణం డి) సువర్ణం

38. ఆర్యులు గుర్రాలను ఎక్కువగా ఏ కార్యక్రమాలకు ఉపయోగించారు?
ఎ) వ్యవసాయం బి) యుద్ధాలు
సి) రథ పందేలు డి) రవాణా

39. ఆర్యులకు సంబంధించి వస, అభివసు, నివి అనేవి దేనికి సంబంధించినవి?
ఎ) వస్త్రాలు బి) ఆహార పదార్థాలు
సి) పన్నులు డి) నాణేలు

40. ఆర్యుల ప్రధాన ఆరాధ్య దైవం?
ఎ) ఇంద్రుడు బి) బ్రహ్మ
సి) మహేశ్వరుడు డి) శ్రీరాముడు

41. రుగ్వేద ఆర్యులు ఇంద్రుడిని ఏ పేరుతో పూజించేవారు?
ఎ) విజయుడు బి) పురంధరుడు
సి) వజ్రాయుధుడు డి) సురరాజు

42. సర్వాంతర్యామిగా, నీతి పాలకుడిగా ఆర్యులు ఏ దేవుడ్ని ఆరాధించారు?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు
సి) ఆశ్విని దేవతలు డి) అగ్ని

43. ఆర్యులు మధ్యవర్తి, పథకృతి అనే పేర్లతో ఆరాధించే దైవం?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు సి) అగ్ని డి) సోముడు

44. నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు అనుసరించిన మతాన్ని 'హెనోథియిజం' అంటారు. దాని అర్థం?
ఎ) ప్రకృతి ఆరాధన బి) దేవుడు సర్వాంతర్యామి
సి) అన్ని మతాలు ఒక్కటే
సి) దేవుడు ఒక్కడే, రూపాలు వేరు

45. రాజకీయ అంశాల్లో రుగ్వేద, మలివేద కాలాల మధ్య తేడాల్లో సరైనది.
ఎ) రాజన్ విరాట్, సామ్రాట్ బిరుదులు ధరించారు
బి) సభ, సమితులు ప్రాధాన్యం కోల్పోయాయి
సి) మహిళల స్వేచ్ఛ అడుగంటింది డి) పైవన్నీ

46. పురోహితుడికి వధువును కానుకగా ఇవ్వడాన్ని ఏ వివాహంగా పరిగణిస్తారు?
ఎ) ఆర్ష వివాహం
బి) దైవ వివాహం
సి) బ్రహ్మ వివాహం
డి) ప్రజాపత్య వివాహం



ఎస్.రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

47. వరకట్నం, కన్యాశుల్కం లేకుండా జరిగే వివాహాలను ఆర్యుల కాలంలో ఏమని పిలిచారు?
ఎ) ఆర్ష వివాహం
బి) అసుర వివాహం
సి) ప్రజాపత్య వివాహం
డి) బ్రహ్మ వివాహం

48. భారతదేశంలో క్రీ.పూ. 1000లో ఇనుమును కనుగొన్న ప్రాంతం?
ఎ) గాంధార బి) తక్షశిల సి) వారణాసి డి) గిరివజ్రం

49. మలివేద కాలంలో విధులు నిర్వహించే ఉద్యోగుల్లో సరైనది.
ఎ) సంగ్రాహిత - కోశాధికారి
బి) బాగదఘ - పన్నుల వసూళ్లు
సి) అక్షవహ - జూదగృహ పర్యవేక్షణ డి) పైవన్నీ

50. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే గ్రంథాలు వాటి సంఖ్యను తెలిపే సరైన క్రమం?
ఎ) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
బి) వేదాలు 4, ఉపవేదాలు 5, ఉపనిషత్తులు 100, పురాణాలు 3
సి) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 100, పురాణాలు 21
డి) వేదాలు 4, ఉపవేదాలు 6, ఉపనిషత్తులు 108, పురాణాలు 18

51. పంచమవేదం, జయసంహితగా పేరుపొందిన భారత ఇతిహాస గ్రంథం?
ఎ) రామాయణం బి) మహాభారతం
సి) భాగవతం డి) ఏదీకాదు

52. కురుక్షేత్రంలో కౌరవ పాండవుల మధ్య చారిత్రక యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.800 బి) క్రీ.పూ.750
సి) క్రీ.పూ.700 డి) క్రీ.పూ.620

సమాధానాలు

1) సి	12) ఎ	23) ఎ	34) డి	45) డి
2) డి	13) డి	24) బి	35) బి	46) బి
3) బి	14) ఎ	25) సి	36) సి	47) సి
4) డి	15) డి	26) సి	37) ఎ	48) ఎ
5) బి	16) బి	27) బి	38) ఎ	49) డి
6) బి	17) డి	28) బి	39) ఎ	50) ఎ
7) బి	18) డి	29) సి	40) ఎ	51) బి
8) సి	19) సి	30) సి	41) బి	52) బి
9) ఎ	20) డి	31) డి	42) బి	
10) ఎ	21) బి	32) సి	43) సి	
11) డి	22) ఎ	33) ఎ	44) డి	

అడ్మిషన్స్

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16

వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

మ్యాట్ - ఫిబ్రవరి 2018

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మేనేజ్‌మెంట్ సంస్థలోని ఎంబిఏ, పిజిడిఎం కోర్సుల్లో ప్రవేశానికి ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఎఐఎంఏ) దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా అర్హులే.

ఎంపిక: మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ:
2018 ఫిబ్రవరి 4 (పేపర్ బేస్డ్ టెస్ట్), 2018 ఫిబ్రవరి 10 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 26

వెబ్‌సైట్: http://apps.aima.in/matfeb18/

కైకలూరు నియోజకవర్గం

మంత్రి కామినేని పర్యటన ఇలా...

కైకలూరు, జనవరి 5 : మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ శనివారం నియోజకవర్గంలో జరిగే జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 9గంటలకు కలిదిండి మండలం భాస్కరరావుపేట, గం.11.30ని.లకు ముదినేపల్లి మండలం కాకరవాడ, గం.2.30 ని.లకు మండవల్లి మండలం నందిగామలంకలో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, 3గంటలకు ఇంగిలిపాకలంక జన్మభూమిల్లో పాల్గొంటారని క్యాంపు కార్యాలయ సిబ్బంది తెలిపారు.

సినిమాలు

కైకలూరు

విజయలక్ష్మి : ఎంసీఏ
మాగంటి : హలో

ముదినేపల్లి

పూర్ణిమ : 2 కంట్రీస్

సంక్షిప్తం


జన్మభూమి సభలో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ బండి లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు రమాదేవి

జన్మభూమితో సమస్యల పరిష్కారం

కలిదిండి, జనవరి 5 : జన్మభూమితోనే ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎంపీపీ బండి లక్ష్మి అన్నారు. సంతోషపురం, అమరావతి గ్రామాల్లో జన్మభూమి - మా ఊరు గ్రామ సభలు శుక్రవారం నిర్వహించారు. పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. గర్భిణీలకు సీమంతం చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఇంటికి గ్యాస్ కనెక్షన్ ఇచ్చి పొగ రహిత సమాజాన్ని నిర్మించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు రమాదేవి, సంతోషపురం, అమరావతి సర్పంచ్‌లు లక్ష్మి, మాధురిదేవి, ఎంపీటీసీ నల్లయ్య, తహసీల్దార్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.


పసిబిడ్డతో జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మీ

పసిబిడ్డతో జన్మభూమికి..!

ముదినేపల్లి, జనవరి 5 : వణుదుర్రు ఎంపీటీసీ సభ్యురాలు కమ్మకట్టి లక్ష్మీ పసిబిడ్డతో జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొని అందరిని ఆశ్చర్యపరిచకితులను చేశారు. దేవపూడి, ప్రొద్దువాక గ్రామాల్లో జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలకు శుక్రవారం హాజరయ్యారు. ఐదు నెలల పసిబిడ్డ ఆలనా పాలనా చూసుకుంటూ మూడు గంటలపాటు జన్మభూమిలో పాల్గొని పలువురు ప్రజాప్రతినిధులకు మార్గదర్శకంగా నిలిచారు.

సబ్‌స్టేషన్ ఆపరేటర్లు బెజవాడ తరలిరావాలి

కైకలూరు, జనవరి5 : విద్యుత్ సబ్‌స్టేషన్‌ల ఆపరేటర్లు ఈనెల 9వ తేదీన విజయవాడలో జరిగే నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని సీఐటీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి.మణిపాల్ పిలుపునిచ్చారు. ఈనెల 9వ తేదీన ఎస్‌ఈ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించేందుకు గుడివాడ రూరల్ సబ్‌స్టేషన్‌ల ఆపరేటర్లందరూ పెద్ద ఎత్తునతరలిరావాల్సిందిగా కోరారు. ఈ నిరసన కార్యక్రమాలు సమస్యల పరిష్కారానికి దోహదపడతాయని అన్నారు.


కైకలూరు జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కామినేని శ్రీనివాస్


పులపర్రులో సమస్యలు వివరిస్తున్న సాగునీటి సంఘాధ్యక్షుడు చదలవాడ శేషగిరిరావు

కలుషిత నీరు తాగుతున్నాం

- ఆటపాక జన్మభూమిలో మంత్రి కామినేనికి గ్రామస్థుల గోడు
- కొత్త చెరువు ఏర్పాటుకు హామీ

కైకలూరు, జనవరి 5 : ప్రజాసమస్యలను పరిష్కరించుకోవాలని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఆటపాక, కైకలూరు గ్రామాల్లో శుక్రవారం అధికారులు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటపాకలో జరిగిన గ్రామసభలో మంచినీటి చెరువులో నీరు అడుగంటిపోవడంతో కలుషిత నీరు తాగాల్సి వస్తోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.

కాలువలు లేని సమయంలో అధికారులు అనాలోచిత నిర్ణయాలతో మంచినీటి చెరువుల్లో చేపలను పట్టివేశారని, అప్పటి నుంచి నీరు దుర్గంధం వెదజల్లుతోందన్నారు. మంచినీటి సీసాలను మంత్రి కామినేనికి చూపించారు. గ్రామంలో నివేశన స్థలాలను అందచేయాలని కోరారు. మంత్రి కామినేని మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రజలు అవగాహనతో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆటపాక గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు 13 ఎకరాల చెరువును నూతనంగా ఏర్పాటు చేస్తామని, ఇప్పటికే రూ.45 లక్షలతో రక్షిత మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించామన్నారు. కైకలూరులో రూ.కోటి 90 లక్షలతో నిర్మాణం చేసిన ర్యాపిడ్ శాండ్ ఫిల్టర్‌ను నెల రోజుల్లో ప్రారంభిస్తామన్నారు. ప్రజలకు సురక్షిత తాగునీరు అందించనున్నట్లు తెలిపారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను, నూతన రేషన్‌కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. కైకలూరులో 1267 పింఛన్లు అందచేస్తున్నామన్నారు. అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. ఆటపాక గ్రామసభలో మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ పేదలకు అండగా టీడీపీ ప్రభుత్వం ఉంటుందని, సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేస్తామని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి, ఎంపీపీ బండి సత్యవతి, ఏఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ, మండల ప్రత్యేకాధికారి ఎన్.వి.ఆనందబాబు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు నర్సిపల్లి అప్పారావు, కొదమల శ్యామలత, ఎమ్డీవో ఆర్.దివాకర్, తహసీల్దార్ బి శ్రీనునాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మండవల్లి(పులపర్రు): అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ వెల్లడించారు. మండవల్లి మండలం పులపర్రులో శుక్రవారం జరిగిన జన్మభూమి సభలో మంత్రి కామినేని పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ పథకాలు అందకుంటే దరఖాస్తు చేసుకుంటే తక్షణమే అందించడం జరుగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, ఎంపీపీ సాకే జెసింత, డీసీ చైర్మన్ పాలచర్ల శ్రీనివాస్‌చౌదరి, వైస్‌చైర్మన్, ఉనికిలి సాగునీటి సంఘాధ్యక్షుడు చదలవాడ శేషగిరిరావు, రాష్ట్ర చేపల రైతుల అసోసియేషన్ అధ్యక్షుడు ముదునూరి సీతారామరాజు, మండవల్లి స్పెషల్ ఆఫీసర్ నాగ లించారి, తహసీల్దార్ మధుసూదనరావు, ఎంపీడీవో పూర్ణచంద్రరావు, పులపర్రు సర్పంచ్ బలే నాగరాజు, ఎంపీటీసీ సభ్యుడు పల్లె శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


ప్రొద్దువాకలో గర్భిణులకు సీమంతం

ఇంటింటా సంక్షేమం..చంద్రబాబు సంకల్పం

ముదినేపల్లి, జనవరి 5 : ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ అన్నారు. ముదినేపల్లి మండలం వణుదుర్రు, దేవపూడి, ప్రొద్దువాక గ్రామాల్లో శుక్రవారం ఆయా గ్రామాల సర్పంచ్‌లు పెద్ది సత్యవతి, గొర్ల వెంకటస్వామి అధ్యక్షతన జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలను ప్రత్యేకాధికారి యాకూబ్ బాషా, ఎంపీడీవో మణికుమార్, తహసీల్దార్ సూర్యారావు నిర్వహించారు.

దేవపూడి సభలో జయమంగళ మాట్లాడుతూ 2019 నాటికి ప్రతి పేద వ్యక్తి సంతోషంగా, సంతృప్తిగా జీవించాలన్న ధ్యేయంతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. ప్రొద్దువాక వణుదుర్రు సభల్లో ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని, పక్కా గృహాలు మంజూరు చేయాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని పలువురు కోరారు. బీఎండి చానల్‌కు నీరు విడుదల చేసి మంచినీటి చెరువులను నింపాలని కోరారు. ఎంపీపీ పోసిన కుమారి, జడ్పీటీసీ సభ్యురాలు భూపతి నాగకళ్యాణి, టీడీపీ నేతలు కొత్తూరి విఠల్, బొప్పన సుందరామయ్య, ఈడ్పుగంటి శ్రీనివాస్, నీటి సంఘం అధ్యక్షుడు మట్లపూడి రాంబాబు, దేవపూడి, వణుదుర్రు, ఉప్పల సర్పంచ్‌లు దాసరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, నంగెడ్డ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మండవల్లి నుంచి శబరిమలకు

మండవల్లి , జనవరి 5 : మండవల్లి నుంచి అయ్యప్ప భక్తులు శుక్రవారం శబరిమలకు బయలు దేరారు. భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానంలో భక్తులకు ఇరుముడి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



వైభవంగా సత్యనారాయణ స్వామి శాంతికల్యాణం

కైకలూరు, జనవరి 5 : శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ధనుర్మాస మహోత్సవాలను పురస్కరించుకుని శ్రీరమాసత్యనారాయణస్వామి శాంతి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని పెండ్లికుమారుడిగా, అమ్మవారిని పెండ్లికుమార్తెగా అలంకరించి కల్యాణాన్ని నిర్వహించారు. ఉదయం ఆలయంలో 50 మంది మహిళలు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. ఆలయ కమిటీ సభ్యులు కొలిపాకుల వెంకటేశ్వరరావు, భాస్కర వెంకటేశ్వరరావు, జవ్వాజి కృష్ణ ఏర్పాట్లను పర్యవేక్షించి భక్తులకు వసతులను కల్పించారు.


సామూహిక సత్యనారాయణ వ్రతాలు

ఆకట్టుకున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శన



ముదినేపల్లి, జనవరి 5 : వణుదుర్రు మండల పరిషత్ పాఠశాలలో శుక్రవారం సైన్స్‌ఫెయిర్ జరిగింది. విజ్ఞానాన్ని పెంచే పలు ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. సామాన్య శాస్త్రానికి సంబంధించి ఏర్పాటు చేసిన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. హెచ్‌ఎం జి.రమేష్ ఆధ్వర్యంలో జరిగినీ ప్రదర్శనలో ఎంపీపీ పోసిన కుమారి, జడ్పీటీసీ సభ్యురాలు భూపతి నాగకళ్యాణి, టీడీపీ నాయకులు కొత్తూరు విఠల్, బొప్పన సుందరామయ్య, దావు నాగరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించారు.

వైద్య సేవలు ఎంతో ముఖ్యం

ముదినేపల్లి, జనవరి 5 : జన్మభూమి - మా ఊరు కార్యక్రమాల్లో వైద్య ఆరోగ్య శిబిరాలను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఐఎఫ్‌ఎస్ అధికారి, కైకలూరు నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేక అధికారి వి.భాస్కర రామమూర్తి అన్నారు. ముదినేపల్లి మండలంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. దేవపూడిలో డాక్టర్ శ్రీకాంత్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య ఆరోగ్య శిబిరాన్ని సందర్శించారు.


దేవపూడిలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న భాస్కరరామమూర్తి

పామర్రు
నియోజకవర్గం

పామర్రు - తోట్లవల్లూరు - పమిడిముక్కల - పెదపారుపూడి - మొవ్వ

నాలుగు గ్రామాల్లో విద్యార్థుల ర్యాలీ

పెదపారుపూడి, జనవరి 5:: మండలంలోని వెంట్రప్రగడ, పెదపారుపూడి, యలమర్రు, వానపాముల గ్రామాల్లో అధికారులు శుక్రవారం విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీలు నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులను ప్రదర్శించారు. మరుగుదొడ్లు నిర్మించుకోవడంతోపాటు వాటిని వాడుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు ఎలీషారావు, రాధిక, పిచ్చియ్య, పూర్ణచంద్రరావు, నరసింహారావు, అంగన్‌వాడీ, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

తోట్లవల్లూరులో విద్యా దినోత్సవ ర్యాలీ



తోట్లవల్లూరులో విద్యా దినోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

తోట్లవల్లూరు: తోట్లవల్లూరులో శుక్రవారం విద్యా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని వై. ధనలక్ష్మి, ఉపాధ్యాయులు స్వరాజ్యలక్ష్మి, బాబ్‌జానీ, నిర్మల, రమేష్, శారద తదితరులు విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం హైస్కూల్లో బోధనోపకరణాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు

అభివృద్ధిలో బ్యాంకుల పాత్ర గణనీయం



మొవ్వలో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు

మొవ్వ (కూచిపూడి): దేశ ఆర్థికాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర గణనీయమని కోసూరు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ఎన్.డి.పండు పేర్కొన్నారు. మొవ్వ వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో రెండవ రోజైన శుక్రవారం బ్యాంకింగ్ సేవలు అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పొదుపు, రుణాలు తదితర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను పరిశుభ్రపరిచారు. ప్రిన్సిపాల్ రమా జ్యోత్స్నకుమారి, పీఏసీఎస్ అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి డి.సీహెచ్. అప్పారావు, తాతినేని పూర్ణచంద్రరావు, మండవ కోటేశ్వరరావు,శీలం బాబురావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శన

వెలివోలు(చల్లపల్లి), జనవరి 5 : జన్మభూమి..మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వెలివోలులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. వరి కంకులు, వ్యవసాయ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాల్‌ను అధికారులు, ప్రజా ప్రతినిధులు, సందర్శించారు.



పోలవరం సభలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో జానకి, తహసీల్దార్ పద్మకుమారి



విద్యాశాఖ స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీడీవోలు



తోట్లవల్లూరు మండలం దేవరపల్లి గ్రామసభలో సీఎం సందేశాన్ని చదువుతున్న తహసీల్దార్ భద్రు

మోసాలకు విద్యతోనే చెక్

మండల ప్రత్యేకాధికారి కె .సుబ్రహ్మణ్యం

పామర్రు, జనవరి 5: సమాజంలో జరిగే అన్యాయాలు, మోసాలు అరికట్టేందుకు ప్రతి పౌరుడికి తెలివితేటలతోపాటు విద్య ఎంతో అవసరమని పామర్రు మండల ప్రత్యేకాధికారి కె .సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పోలవరం, ఉంట్రపూడి గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి - మా ఊరు గ్రామ సభల్లో ఆయన ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎవరైనా సరే ఖాళీ నోట్లపై, కాగితాలపై సంతకాలు చేసి చిక్కులు కొనితెచ్చుకొనరాదన్నారు. విద్యార్థులు విద్య ప్రాముఖ్యతను గుర్తించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. సర్పంచ్‌లు వెన్న శ్రీనివాసరావు, మట్టా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో గ్రామైక్య సంఘాల ఏపీఎం వి. వసంతరావు మాట్లాడుతూ 110 మందికి చంద్రన్న ఉపకరణ వేతనాలతోపాటు 40 మందికి పసుపు కుంకుమ పథకం క్రింద అర్హత పత్రాలు అందించామన్నారు. వీటితోపాటు సంక్రాంతి రేషన్‌కిట్లు, పింఛన్‌లు, రేషన్‌కార్డులు అర్హులకు పంపిణీ చేశారు. తహసీల్దార్ మట్టా పద్మకుమారి, నోడల్ అధికారి ఎన్. జానకిదేవి, వ్యవసాయశాఖ అధికారి బి. రంగనాథబాబు, వీరాంజనేయ దేవస్థానం చైర్మన్ వెన్నా కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

పామర్రులో...

జన్మభూమి గ్రామ సభలో భాగంగా పామర్రు పంచాయతీ వద్ద జరిగిన సభలో సర్పంచ్ దేవరకొండ రోహిణి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్. పద్మజాలు విద్య ప్రాముఖ్యతను విద్యార్థులకు, గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు మల్లెల బాబురావు, పీఈటీ జవహర్‌లాల్, పంచాయతీ శాఖ ఉద్యోగి శ్రీరంగం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో...

చాగంటిపాడు(తోట్లవల్లూరు): బ్యాంకులు రైతులను మోసగిస్తున్నాయని, సకాలంలో రుణం చెల్లించిన రైతులకు వడ్డీ రాయితీ రాకుండా చేస్తున్నాయని జన్మభూమి మా ఊరు గ్రామసభలో రైతులు ఆందోళన చేశారు. మండలంలోని చాగంటిపాడులో సర్పంచ్ కొల్లిపర కృష్ణకుమారి అధ్యక్షతన శుక్రవారం జన్మభూమి గ్రామసభ జరిగింది. రైతు జొన్నల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ 2015-16 సంవత్సరంలో సకాలంలో రుణాలు చెల్లించినప్పటికీ వడ్డీ రాయితీ జమ కాలేదన్నారు. పెనమకూరు బ్యాంక్ అధికారులను అడిగినప్పటికీ సరిగ్గా సమాధానం చెప్పలేదని, గట్టిగా పోట్లాడిన తరువాత వడ్డీ రాయితీ వచ్చిందన్నారన్నారు. నాలాగా బ్యాంకు అధికారులను నిలదీయలేని రైతులకు వడ్డీ రాయితీ ఇంతవరకు రాలేదని చెప్పారు. ఎస్‌బిఐ అధికారుల పనితీరు వల్ల వందల మంది రైతులు లక్షలాది రూపాయల వడ్డీ రాయితీని కోల్పోయారని, దీనికి సమాధానం చెప్పాలని గ్రామసభలో అధికారులను నిలదీశారు. దీంతో మండల ప్రత్యేకాధికారి జి. నాగేశ్వరరావు, తహసీల్దార్ జి భద్రు స్పందించి వ్యవసాయాధికారి జి.వి, శివప్రసాద్‌ను వివరణ అడిగారు. బ్యాంకు అధికారులతో మాట్లాడి అందరికి వడ్డీ రాయితీ వచ్చేలా చర్యలు తీసుకుంటానని ఏవో సమాధానమిచ్చారు.

ఐదారు నెలల నుంచి చాగంటిపాడులో పించన్ల పంపిణీని నిలిపివేశారని వృద్ధులు సమావేదిక వద్ద ఆందోళనకు దిగారు. ఎంపీపీ కళ్ళం వెంకటేశ్వరరెడ్డి లేచి పించన్ లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందిని ఎన్నిసార్లు అధికారులకు తెలిపినా ఫలితం లేకుండా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు స్పందించి చాగంటిపాడుకు బ్యాంకు కరస్పాండెంట్‌ని నియమిస్తున్నామని హామీ ఇచ్చారు. ఇకనుంచి అందరికి చాగంటిపాడులోనే పింఛన్‌లు ఇస్తారని హామీ ఇచ్చారు.

ఇంకా లంకలోని నాయుడుదిబ్బలో విద్యుత్ సమస్యలను ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి, రైతులు అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ సోమేశ్వరరావు స్పెషలాఫీసర్ ఆదేశించారు. కౌలురైతు మర్రెడ్డి వెంకటరెడ్డి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వం నుంచి ఎలాంటి పరిహారం అందలేదని, అలాగే బొమ్మారెడ్డి పార్వతీ భర్త చనిపోతే రూ. 25వేలు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వచ్చాయని ఏడాది క్రితం లేఖ ఇచ్చారని, ఇంత వరకు డబ్బులు రాలేదని బంధువులు అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.

కార్యక్రమంలో ఎంపీపీ కళ్ళం వెంకటేశ్వరరెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు తాతినేని పద్మావతి, డిఎల్‌పీవో కె.పి. చంద్రశేఖర్, తహసీల్దార్ జి. భద్రు, ఇన్‌చార్జి ఎంపీడీవో ఎస్. నాగేశ్వరరావు, ఎన్ఆర్ఈజీఎస్ డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు కళ్ళం శివారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు బివి సుబ్బారెడ్డి, ఎస్సై ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవరపల్లి పంచాయతీ కార్యాలయంలో జన్మభూమి గ్రామసభ జరిగింది.

పెదపారుపూడిలో....

సమస్యల పరిష్కార వేదికలుగా జన్మభూమి సభలు ఎంతో ఉపయోగపడతాయని ఎంపీపీ కాజ విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీషలు అన్నారు. మండలంలోని మోపర్రు, నాగాపురం గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోపర్రులో జరిగిన సభలో వారు మాట్లాడారు. దోసపాడు రైల్వేగేటు దగ్గర నుంచి మోపర్రు వరకు ఉన్న ఆర్అండ్‌బి రహదారి కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా ఉందని, వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. అర్హత ఉన్న కొంతమందికి పెన్షన్‌లు రావడం లేదన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామాలలో చేస్తున్న అభివృద్ధి పనులను తెలియచేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో బొజ్జగాని శ్రీనివాసరావు, తహసీల్దార్ బుల్లిబాబు, ఎంఈవో నిమ్మగడ్డ సింహాద్రి, సర్పంచ్‌లు జూపల్లి శేఖర్, కర్రె చిట్టిబాబు , ఎంపీటీసీ సభ్యురాలు కోటె లత, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అదనపు తరగతి గదులకు శంకుస్థాపన

పెనమకూరు(తోట్లవల్లూరు): మండలంలోని పెనమకూరు జడ్పీ హైస్కూల్లో అదనపు తరగతి గదులకు శుక్రవారం ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన శంకుస్థాపన చేశారు. భూమిపూజ చేసి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు తాతినేని పద్మావతి, ఎన్ఆర్‌జీజీఎస్ డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి, సర్పంచ్ సూరపనేని వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు ఆరేపల్లి రాధ, నీటి వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షుడు మొవ్వ శేషగిరిరావు, ప్రధానోపాధ్యాయుడు జి. కృష్ణదిలీప్, మాజీ సర్పంచ్ పిట్టు వెంకటేశ్వరరావు, మండవ వెంకట సుబ్బారావు, ఏఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటీసీ సభ్యురాలు పద్మావతి నిరసన

అదనపు తరగతి గదుల శంకుస్థాపన విషయంలో అధికారులు వ్యవహరించిన తీరు తమను అవమాన పరిచేలా ఉందని జడ్పీటీసీ సభ్యురాలు తాతినేని పద్మావతి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు మంజూరైనపుడు రాజీవ్ విద్యా మిషన్ కమిటీని ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షతన సమావేశ పరచిరి భవనం నిర్మాణ స్థలాన్ని ఎంపిక చేయాల్సి ఉండగా అలా ఎందుకు చేయలేదని పద్మావతి ప్రశ్నించారు. జడ్పీటీసీ సభ్యురాలినైన తనకు ఇది అవమానమంటు వెనుతిరిగి వెళ్ళగా అధికారులు మళ్ళీ శంకుస్థాపనకు తీసుకు వచ్చారు. పెనమకూరులో గతంలో కూడా తమను ఇలాగే అవమానించారని అన్నారు.



హైస్కూల్లో అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కల్పన, జడ్పీటీసీ సభ్యురాలు పద్మావతి, సర్పంచ్ వెంకటేశ్వరరావు

కృష్ణాపురంలో ఓడీఎఫ్ ర్యాలీ


ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

కృష్ణాపురం (పమిడిముక్కల) జనవరి 5: ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్డిని ఉపయోగించి ఆరోగ్యకరమైన సమాజానికి పాటుపడాలని కోరుతూ కృష్ణాపురంలో స్థానిక పంచాయతీ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి. సత్యనారాయణరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మౌలిక వసతులకు ప్రాధాన్యం

మామిళ్లపల్లి గ్రామసభలో ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన

మామిళ్ళపల్లి (పమిడిముక్కల) జనవరి 5: గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన తెలిపారు. శుక్రవారం మామిళ్ళపల్లి, పెనుమెత్స, లంకపల్లి, శ్రీరంగపురం గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. మామిళ్ళపల్లిలో జరిగిన జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలకు ప్రహరీ, ఆటస్థలాల అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. మామిళ్ళపల్లి గ్రామంలో రూ. 1.20 కోట్ల వ్యయంతో సిమెంట్ రోడ్డు అభివృద్ధి చేస్తున్నామని, దీనికి గాను మ్యాచింగ్ గ్రాంటు 10శాతాన్ని ఎస్‌డీఎఫ్ నిధులు వెచ్చించినట్టు చెప్పారు. రూ. 10 లక్షల వ్యయంతో గండ్రపువానిగూడెం రహదారిని, మరో రూ. 10 లక్షలతో గ్రామంలోని అంతర్గత రహదార్లను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ధూళిపూడి పాలెంకు చెందిన పులిపరశురామయ్య, చోరగుడికి చెందిన మరొకరికి సీఎం సహాయనిధి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ కార్యాలయ నూతన భవనానికి శంకుస్థాపన చేశారు.

సర్పంచ్ ద్రోణవల్లి శ్రీనివాసరావు సోదరులు రూ. 1.50 లక్షలు వితరణ చేయగా,


మామిళ్ళపల్లి జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన

ఎన్ఆర్‌జియస్ నిధులు రూ. 13.50 లక్షలు మంజూరైనట్టు చెప్పారు. ఎంపీపీ మెరసనమెట్ల దుర్గమ్మ, సర్పంచ్ ద్రోణవల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు, మండల ప్రత్యేకాధికారి పెంటోజీరావు, ఎంపీడీవో విద్యాధరి, మండల టీడీపీ అధ్యక్షుడు, కార్యదర్శి మైనేని వెంకట నరేంద్ర, కొల్లూరి బాబ్జి, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. పెనుమెత్సలో సర్పంచ్ కొడాలి ఉమామహేశ్వరరావు, లంకపల్లిలో సర్పంచ్ వేమూరి రత్నకుమారి, శ్రీరంగపురంలో సర్పంచ్ కొణతం శ్రీనివాసరావు ఆధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. పలువురు ఇళ్లస్థలాలు, రేషన్‌కార్డులు, పక్కా గృహాలు కావాలంటూ అధికారులకు అర్జీలు సమర్పించారు. తహసీల్దార్ రాజకుమారి, కార్యదర్శి ప్రభుకుమార్, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

పద్దారాయుడు తోట (కూచిపూడి), జనవరి 5 : రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన పేర్కొన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పద్దారాయుడు తోట గ్రామంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత జన్మభూమిలో వచ్చిన అర్జీలు పరిష్కరించటంతోపాటు నూతన సమస్యల పరిష్కారానికి జన్మభూమి గ్రామసభలు ప్రజలకు ఎంతగానో దోహదపడతాయన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సామూహిక సీమంతాల కార్యక్రమంలో ఆమె పాల్గొని గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అంతకుముందు కాజ గ్రామంలో జన్మభూమి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. అధికారులు సమయపాలన పాటించకుండా వారి శాఖలకు సంబంధించిన అంశాలపై సుదీర్ఘ ఉపన్యాసాలు ఇవ్వటంతో అర్జీలు అందించేందుకు వచ్చిన పలువురు అర్జీలు అందించకుండానే వెనుతిరగాల్సి వచ్చింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కొనకళ్ల జగన్నాథరావు (బుల్లయ్య), ఎంపీపీ కిలారపు మంగమ్మ, వైస్ ఎంపీపీ నన్నపనేని వీరేంద్ర, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మందా సుధారాణి, బత్తిన శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు తాతా స్వప్న, రాయవరపు అరుణ్‌కుమార్, జోగి నాగదుర్గాభవాని, తాతా వీరదుర్గాప్రసాద్, ఏడీఏ శ్రీనివాసరావు, ఎండీవో ఆనందరావు, తహసీల్దార్ రామానాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



తాడంకి హైస్కూల్లో ఎగ్జిబిషన్

తాడంకి (పమిడిముక్కల) జనవరి 5: తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా 6 నుంచి 10 తరగతుల విద్యార్థులు టిఎన్ఎం ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన ఆర్టికల్స్ పలువురు ఆసక్తిగా తిలకించారు.

మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తికాకుండా

ఓడీఎఫ్‌గా ఎలా ప్రకటిస్తారు?

పెదపారుపూడి: గ్రామంలో పూర్తి స్థాయిలో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి కాకుండా గ్రామాన్ని ఓడిఎఫ్‌గా ఎలా ప్రకటించారని నాగాపురం గ్రామానికి చెందిన నాగదేశి సాహసవీరుడు అధికారులను ప్రశ్నించారు. మండలంలోని నాగాపురం గ్రామంలో శుక్రవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాహసవీరుడు, గ్రామస్థులు మాట్లాడుతూ 40 - 50 మంది మరుగుదొడ్లు నిర్మించుకోవలసి ఉందన్నారు. అధికారులు వారిని అలాంటప్పుడు ఈ ఆత్మగౌరవ దీక్షలు ఎందుకని ప్రశ్నించారు. ముందు ఆ సమస్యలను పరిష్కరించాలన్నారు.

అలాగే గ్రామంలో ఇళ్ళ స్థలాల సమస్య ఉందని, ఎన్ని సభలలో అధికారుల దృష్టికి తీసుకువచ్చినా పరిష్కారం కావడం లేదన్నారు. అంతర్గత రోడ్లు, డ్రైనేజి సమస్యలు అలాగే ఉన్నాయని, వాటిని పరిష్కరించాలన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ కాజ విజయలక్ష్మి, జడ్పీటిసి సభ్యురాలు మూల్పూరి హరీష, ఎంపిడివో బొజ్జగాని శ్రీనివాసరావు, తహసీల్దార్



నాగాపురంలో సమస్యలపై అడుగుతున్న గ్రామస్థులు

చైతన్యపరచడంలో విఫలమయ్యారని విమర్శించారు. మండలంలో చాలా గ్రామాలలో మరుగుదొడ్లు నిర్మించలేదని, ఇంకా చాలా మంది ఆరుబయటే మల విసర్జన చేస్తున్నారని బుల్లిబాబు, ఎంఈవో నిమ్మగడ్డ సింహాద్రి, సర్పంచ్ కర్రె చిట్టిబాబు, జన్మభూమి కమిటీ సభ్యులు వివిధ శాఖల అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

లక్ష్మణరావు సేవలు ప్రశంసనీయం

పమిడిముక్కల, జనవరి 5: రైతులకు వ్యవసాయ సంబంధిత సమాచారంతో పాటు, సబ్సిడీపై యంత్రాలను రైతులకు అందించే క్రమంలో కృషి చేస్తున్న మండల వ్యవసాయ విస్తరణాధికారి కనుమూరి లక్ష్మణరావు సేవలు ప్రశంసనీయమని పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు.

శుక్రవారం మామిళ్ళపల్లిలో జరిగిన జన్మభూమి మాఊరు గ్రామసభలో మండల వ్యవసాయ విస్తరణాధికారి, ఇన్‌చార్జి ఏవో కనుమూరి లక్ష్మణరావును ఎమ్మెల్యే కల్పన చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ద్రోణవల్లి శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు మైనేని వెంకట నరేంద్ర, కొల్లూరి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంపై అవగాహన ప్రతిజ్ఞ

మొవ్వ (కూచిపూడి), జనవరి 5 : జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మొవ్వ జడ్పీ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు హెచ్ఎం ఎన్.వి.శ్రీధర్, పలువురు అధ్యాపకులు మొక్కల పెంపకంపై అవగాహన ప్రతిజ్ఞ చేయించి మానవహారం నిర్వహించారు. విద్యార్థి దశ నుంచే మొక్కల పెంపకంపై ఆసక్తి, అవగాహన కలిగి ఉంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.


మొవ్వలో విద్యార్థుల మానవహారం

సంక్షిప్తం

అన్ని రంగాల్లో ఆడపిల్లలు ముందంజ


విద్యార్థులకు బహుమతులు ఇస్తున్న ఎమ్మీవో, ఐద్వా సభ్యులు

పమిడిముక్కల, జనవరి 5: ఆడపిల్లలు నేడు అన్ని రంగాల్లో ఎంతో ప్రతిభాపాటవాలు చూపుతున్నారని మండల విద్యాశాఖాధికారి కె. వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఐద్వా ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వాతంత్ర పోరాటంలో మహిళలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పమిడిముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వీరంకిలాకు జీసస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన జి. సుజనీ, కె. హారిక, బి. అక్షితలకు ఎమ్మీవో వెంకటేశ్వరరావు, ఐద్వా తరపున బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పమిడి ముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి.పద్మావతి బాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేడూరులో విద్యార్థుల ర్యాలీ



జన్మభూమి ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్ స్వాతి.

మేడూరు (పమిడిముక్కల) జనవరి 5: జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా మేడూరులో విద్యార్థులు, సర్పంచ్, గ్రామపెద్దలు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం సర్పంచ్ గుళ్లపల్లి స్వాతి, ప్రధానోపాధ్యాయిని గురజాల రోజ్‌మేరి, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కూనపురెడ్డి శ్రీనివాసరావు, పాఠశాల హెల్త్ కోఆర్డినేటర్ సిహెచ్. కృష్ణవేణి, గుళ్లపల్లి సురేష్‌బాబు, పీఈటీ అప్పికట్ల రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వాతి మాట్లాడుతూ జన్మభూమి మాఊరు కార్యక్రమంతో గ్రామాల్లో సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. పాఠశాలలో నిర్వహించిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, వ్యాయామవిద్య, గేమ్స్, స్పోర్ట్సుకు చెందిన ఆర్టికల్స్ ఎగ్జిబిషన్‌ను సర్పంచ్ స్వాతి తిలకించారు.

సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?

ప్రాచీన భారతదేశ చరిత్ర

1. ఆర్యులు భారతదేశంలో స్థిరపడిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.2000 బి) క్రీ.పూ.1750
సి) క్రీ.పూ.1500 డి) క్రీ.పూ.1000
2. ఆర్యులు భారతదేశంలో నివసించిన తొలి ప్రాంతానికి గల పేరు?
ఎ) గంగా యమున అంతర్వేది బి) ఎగువ సింధు
సి) హిమాలయాలు డి) సప్తసింధు
3. ఆర్యులు స్థానికంగా నివాసం ఏర్పర్చుకొన్న సింధు ప్రజలను ఏ పేరుతో వ్యవహరించేవారు?
ఎ) ద్రవిడులు బి) దస్యులు
సి) పాణీలు డి) దేశీయులు
4. ఆర్యులు ఆగమనం, వారి స్వస్థలాలకు సంబంధించి, రచయితల అభిప్రాయంలో సరైనది?
ఎ) ఆర్యులు జన్మస్థలం యురేషియా - మాక్స్‌ముల్లర్
బి) ఆర్యుల తొలి నివాసం పర్షియా - రోడ్స్
సి) ఆర్యులు టిబెట్ ప్రాంతవాసులు - దయానంద సరస్వతి డి) పైవన్నీ
5. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వలసవచ్చారని పేర్కొంటూ 'ద ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ ఆర్యన్స్' గ్రంథాన్ని రచించింది?
ఎ) లాసెన్ బి) బాలగంగాధర్ తిలక్
సి) రాజారామ్మోహన్‌రాయ్ డి) ఎవరూ కాదు
6. ఆర్యుల గురించి, వారి ఇష్ట దైవాల గురించి తెలిపే భోగజ్‌కోయి శాసనాన్ని ఎక్కడ కనుగొన్నారు?
ఎ) టర్కీ బి) ఇరాన్ సి) ఇండోనేషియా డి) చైనా
7. ఆర్య సంస్కృతికి ప్రతీకమైన వేదాలను 'అపౌరుషేయాలు' అనడానికి కారణం?
ఎ) ప్రపంచంలో తొలి మత గ్రంథాలు కావడం
బి) వీటిని మానవులు సృష్టించలేదు
సి) ప్రాచీన కాలానికి చెంది ఉండటం డి) పైవన్నీ
8. కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలను గురించిన చర్చలు ఉన్న వేద భాగం?
ఎ) అరణ్యకాలు బి) బ్రాహ్మణాలు
సి) ఉపనిషత్తులు డి) ఏవీకావు
9. భారత ఆధ్యాత్మిక చింతనకు మూలాధారాలు?
ఎ) ఉపనిషత్తులు బి) అరణ్యకాలు
సి) ఉపవేదాలు డి) బ్రాహ్మణాలు
10. ప్రపంచంలో అతి ప్రాచీన గ్రంథం?
ఎ) రుగ్వేదం బి) జెండ్ అవెస్తా
సి) ఓల్డ్ టెస్ట్‌మెంట్ డి) పంచ్‌జంగ్
11. రుగ్వేదానికి సంబంధించి కింది వాటిలో వాస్తవాన్ని గుర్తించండి?
ఎ) రుగ్వేదంలో మండలాలు 10
బి) రుగ్వేదంలో శ్లోకాలు 1028
సి) రుగ్వేదంలో 1028 సార్లు ప్రయోగించిన పదం 'ఓం'
డి) పైవన్నీ
12. పురుష సూక్తంలో చాతుర్వర్ణ వ్యవస్థను ప్రస్తావించిన వేదం?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం
13. రుగ్వేదంలో ప్రస్తావించిన జంతువు, ముఖ్యనదిని పేర్కొనండి?
ఎ) ఆవు - గంగానది బి) ఏనుగు - సింధునది
సి) పులి - గంగానది డి) సింహం - సరస్వతి
14. ఆంధ్రుల ప్రస్తావన ఉన్న ఐతరేయ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం
15. సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?
ఎ) సంగీతం బి) మధురం సి) గీతం డి) శ్రావ్యం
16. బ్రాహ్మణాల్లో పెద్దదైన శతపథ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం
సి) సామవేదం డి) అధర్వణవేదం
17. 'సత్యమేవ జయతే' అనే వాక్యం ఉన్న మండూక ఉపనిషత్తు ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం
18. కింది వాటిలో అథర్వణవేదానికి సంబంధించి వాస్తవం ఏది?
ఎ) ఆయుర్వేద వైద్యానికి నిలయం
బి) మంత్రాలు, వశీకరణ శక్తులకు నిలయం
సి) గణిత శాస్త్రానికి నిలయం డి) పైవన్నీ
19. కింది వాటిలో వేదాంగాలు, వాటి అంశాల సరిజత క్రమం.
1. కల్ప ఎ. సక్రమ ఉచ్చారణ
2. శిక్ష బి. సూత్రాలు
3. నిరుక్త సి. స్వర ఉచ్చారణ
4. చందస్సు డి. భాషోత్పత్తి
5. జ్యోతిష్యం ఇ. భవిష్యత్ తరం
ఎ) ఎ, బి, సి, డి, ఇ బి) ఇ, డి, సి, బి, ఎ
సి) బి, ఎ, డి, సి, ఇ డి) ఎ, డి, సి, ఇ, బి
20. కింది వాటిలో ప్రాచీన కాలం నాటి నదులను నూతన పేర్లతో జతపరచండి.
ఎ) అస్కిణి - చీనాబ్ బి) సురౌపి - సరస్వతి
సి) సుతుద్రి - సట్లెజ్ డి) పైవన్నీ
21. ఆర్యుల రాజ్యాలకు గల పేరు?
ఎ) నగర రాజ్యాలు బి) తెగల రాజ్యాలు
సి) ఉన్నత రాజ్యాలు డి) వలస రాజ్యాలు

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ హిస్టరీ

22. ఆర్య తెగల మధ్య జరిగిన చారిత్రక యుద్ధం?
ఎ) దశరాజగణ యుద్ధం బి) తెగ రాజుల యుద్ధం
సి) కురుక్షేత్ర యుద్ధం డి) ఏదీకాదు
23. దశరాజగణ యుద్ధంలో విజయం సాధించిన భరత తెగ పాలకుడు?
ఎ) సుదాముడు బి) శత్రుఘ్నుడు సి) తక్షుడు
డి) భరతుడు
24. ఆర్యుల పరిపాలనలో వివిధ స్థాయులను తెలిపే పాలన క్రమం.
ఎ) గ్రామ - విష్ - కుల - జన
బి) కుల - గ్రామ - విస్ - జన
సి) జన - కుల - విష్ - గ్రామ
డి) విస్ - గ్రామ - కుల - జన
25. ఆర్యుల కాలంలో సభ, సమితుల కర్తవ్యం?
ఎ) పన్నుల వసూళ్లు బి) సలహా సంస్థలు
సి) శాసన సంస్థలు
డి) గ్రామ పాలన సంస్థలు
26. రుగ్వేదం కాలంలో అత్యంత ప్రాముఖ్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగి?
ఎ) సేనాని బి) యువరాజు
సి) పురోహితుడు డి) గ్రామణి
27. ఆర్యుల కాలంలో ప్రజాస్వామ్య విధానానికి నిదర్శనంగా నిలిచే లక్షణం?
ఎ) గ్రామ పాలన బి) రాజును ఎన్నుకోవడం
సి) స్త్రీలకు ఉన్నత అవకాశాలు ఇవ్వడం
డి) కుల వ్యవస్థ లేకపోవడం
28. తెగలోని ప్రజలందరికీ సభ్యత్వం కలిగి, రాజన్‌ను ఎన్నుకొనే సంస్థ?
ఎ) సభ బి) సమితి
సి) విదాత డి) గణ
29. రుగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి?
ఎ) వడ్రంగం బి) వ్యవసాయం
సి) పశుపోషణ డి) వాణిజ్యం
30. పశువుల మందల కోసం ఆర్య తెగల మధ్య జరిగే యుద్ధాలు?
ఎ) పాణీలు బి) గోవిష్టులు సి) గవిష్టి డి) గణాలు
31. ఆర్యులకాలంలో పరిపాలన అధికారులు, విధులకు సంబంధించి సరైనది?
ఎ) గూఢచారి - స్పాస బి) రక్షక భటుడు - జీవగృభ
సి) పచ్చిక మైదానాల పర్యవేక్షకుడు - వ్రజపతి
డి) పైవన్నీ
32. ఆర్యుల కాలంలో సోమ, సుర అనేవి?
ఎ) గ్రామసభలు బి) రెవెన్యూ డివిజన్లు
సి) మత్తు పానీయాలు డి) న్యాయస్థానాలు
33. రుగ్వేద ప్రజలు తమ రక్షణ కోసం రాజుకు చెల్లించే పన్ను?
ఎ) బలి బి) భాగ సి) శుల్క డి) పైవన్నీ
34. రుగ్వేద కాల యుద్ధాల్లో తరచూ వాడే పదం 'పురచరిష్ను' అంటే?
ఎ) పదాతి దళాలు బి) రథాల వరుసలు
సి) అశ్విక దళాలు డి) కదిలే కోటలు
35. ఆర్యుల కాలంలో విశ్వవర, లోపాముద్ర, గార్గి, ఘోష్ అనేవారు?
ఎ) వేద పండితులు బి) మహిళా విద్యాంసులు
సి) మహిళా పాలకులు డి) రాజు బంధువులు
36. ఆర్యులు ఎక్కువగా ధరించే వస్త్రాలు?
ఎ) పట్టు వస్త్రాలు బి) నూలు వస్త్రాలు
సి) ఉన్ని వస్త్రాలు డి) పైవన్నీ
37. ఆర్యుల ఆభరణంగా, ప్రామాణిక ద్రవ్యంగా చెలామణి అయినది?
ఎ) నిష్కం బి) శతమానం సి) కర్షాపణం డి) సువర్ణం
38. ఆర్యులు గుర్రాలను ఎక్కువగా ఏ కార్యక్రమాలకు ఉపయోగించారు?
ఎ) వ్యవసాయం బి) యుద్ధాలు
సి) రథ పందేలు డి) రవాణా
39. ఆర్యులకు సంబంధించి వస, అధివస, నివి అనేవి దేనికి సంబంధించినవి?
ఎ) వస్త్రాలు బి) ఆహార పదార్థాలు
సి) పన్నులు డి) నాణేలు
40. ఆర్యుల ప్రధాన ఆరాధ్య దైవం?
ఎ) ఇంద్రుడు బి) బ్రహ్మ
సి) మహేశ్వరుడు డి) శ్రీరాముడు
41. రుగ్వేద ఆర్యులు ఇంద్రుడిని ఏ పేరుతో పూజించేవారు?
ఎ) విజయుడు బి) పురంధరుడు
సి) వజ్రాయుధుడు డి) సురరాజు
42. సర్వాంతర్యామిగా, నీతి పాలకుడిగా ఆర్యులు ఏ దేవుణ్ని ఆరాధించారు?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు
సి) అశ్విని దేవతలు డి) అగ్ని
43. ఆర్యులు మధ్యవర్తి, పథకృత అనే పేర్లతో ఆరాధించే దైవం?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు సి) అగ్ని డి) సోముడు
44. నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు అనుసరించిన మతాన్ని 'హెనోథియిజం' అంటారు. దాని అర్థం?
ఎ) ప్రకృతి ఆరాధన బి) దేవుడు సర్వాంతర్యామి
సి) అన్ని మతాలు ఒక్కటే
సి) దేవుడు ఒక్కడే, రూపాలు వేరు
45. రాజకీయ అంశాల్లో రుగ్వేద, మలివేద కాలాల మధ్య తేడాల్లో సరైనది.
ఎ) రాజన్ విరాట్, సామ్రాట్ బిరుదులు ధరించారు
బి) సభ, సమితులు ప్రాధాన్యం కోల్పోయాయి
సి) మహిళల స్వేచ్ఛ అడుగంటింది డి) పైవన్నీ
46. పురోహితుడికి వధువును కానుకగా ఇవ్వడాన్ని ఏ వివాహంగా పరిగణిస్తారు?
ఎ) ఆర్ష వివాహం
బి) దైవ వివాహం
సి) బ్రహ్మ వివాహం
డి) ప్రజాపత్య వివాహం
47. వరకట్నం, కన్యాశుల్కం లేకుండా జరిగే వివాహాలను ఆర్యుల కాలంలో ఏమని పిలిచేవారు?
ఎ) ఆర్ష వివాహం
బి) అసుర వివాహం
సి) ప్రజాపత్య వివాహం
డి) బ్రహ్మ వివాహం


ఎస్.రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

48. భారతదేశంలో క్రీ.పూ. 1000లో ఇనుమును కనుగొన్న ప్రాంతం?
ఎ) గాంధార బి) తక్షశిల సి) వారణాసి డి) గిరివ్రజం
49. మలివేద కాలంలో విధులు నిర్వహించే ఉద్యోగుల్లో సరైనది.
ఎ) సంగ్రాహిత - కోశాధికారి
బి) బాగదుమ - పన్నుల వసూళ్లు
సి) అక్షవహ - జూదగృహ పర్యవేక్షణ డి) పైవన్నీ
50. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే గ్రంథాలు వాటి సంఖ్యను తెలిపే సరైన క్రమం?
ఎ) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
బి) వేదాలు 4, ఉపవేదాలు 5, ఉపనిషత్తులు 100, పురాణాలు 3
సి) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 100, పురాణాలు 21
డి) వేదాలు 4, ఉపవేదాలు 6, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
51. పంచమవేదం, జయసంహితగా పేరుపొందిన భారత ఇతిహాస గ్రంథం?
ఎ) రామాయణం బి) మహాభారతం
సి) భాగవతం డి) ఏదీకాదు
52. కురుక్షేత్రంలో కౌరవ పాండవుల మధ్య చారిత్రక యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.800 బి) క్రీ.పూ.750
సి) క్రీ.పూ.700 డి) క్రీ.పూ.620

సమాధానాలు

1) సి	12) ఎ	23) ఎ	34) డి	45) డి
2) డి	13) డి	24) బి	35) బి	46) బి
3) బి	14) ఎ	25) బి	36) సి	47) సి
4) డి	15) డి	26) సి	37) ఎ	48) ఎ
5) బి	16) బి	27) బి	38) ఎ	49) డి
6) బి	17) డి	28) బి	39) ఎ	50) ఎ
7) బి	18) డి	29) సి	40) ఎ	51) బి
8) సి	19) సి	30) సి	41) బి	52) బి
9) ఎ	20) డి	31) డి	42) బి	
10) ఎ	21) బి	32) సి	43) సి	
11) డి	22) ఎ	33) ఎ	44) డి	

అడ్మిషన్స్

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16
వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

మ్యాట్ - ఫిబ్రవరి 2018

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మేనేజ్‌మెంట్ సంస్థల్లోని ఎంబీఏ, పీజీడీఎం కోర్సుల్లో ప్రవేశానికి ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఎఐఎంఎ) దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా అర్హులే.

ఎంపిక: మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) ద్వారా
ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4 (పేపర్ బేస్డ్ టెస్ట్), 2018 ఫిబ్రవరి 10 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 26
వెబ్‌సైట్: http://apps.aima.in/matfeb18/

గుడివాడ నియోజకవర్గం

సీఎం సాయం అందజేత

గుడివాడ టౌన్, జనవరి 5 : ఆపన్న హస్తం అందిస్తున్న చంద్రబాబుని ప్రజలు బలపర చాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశరరావు అన్నారు. 19వ వార్డులో రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఉప్పలపాటి అరుణ కుమారికి సహాయ నిధి చెక్కును శుక్రవారం అందచేశారు. టీడీపీ నేతలు పరసా సురేష్, ఎం.రమేష్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్తం



మినరల్ మిక్చర్ ప్యాకెట్లను అందజేస్తున్న ఉపద్రష్ట రాంబాబు

పశువైద్య శిబిరం

గుడివాడ రూరల్, జనవరి 5 : లయన్స్ ప్రగతి అధ్యక్షులు ఉపద్రష్ట రాంబాబు ఆధ్వర్యంలో శెరీవేల్పూరు గ్రామంలో శుక్రవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. రైతులకు పాడిపశువుల దాణాగా మినరల్ మిక్చర్ ప్యాకెట్‌లు పంపిణీ చేశారు. పశువైద్యాధికారి జి. రామకృష్ణ, లయన్స్ క్లబ్ సభ్యులు, రైతులు పాల్గొన్నారు. వైద్య శిబిరం 100 పశువు లకు పరీక్షలు నిర్వహించారు.



ప్రోత్సాహక బహుమతులు

గుడ్లవల్లేరు, జనవరి 5 : సంక్షేమ పథకాలు అందరికీ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, రేషన్‌కార్డులు అందించడానికి ముఖ్యమంత్రి జన్మభూమిని నిర్వహిస్తున్నారని ఎంపీపీ కొసరాజు విజయ భారతి అన్నారు. మండలంలోని పురిటిపాడు, చినగొన్నూరు, కౌతవరం గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, స్కాలర్‌షిప్‌లు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్యచౌదరి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు జంగం మోహనరావు, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ శాయన పుష్పావతి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అవగాహన సదస్సు

గుడ్లవల్లేరు, జనవరి 5 : యువజన సర్వీసుల శాఖ, స్టెప్, కృషి విజయవాడ ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులకు శుక్రవారం నేషనల్ ఎనర్జీ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎలక్ట్రికల్ విభాగాధిపతి ఎం.వినయ్ రీసోర్స్‌పర్సన్‌గా విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువజన సర్వీసుల శాఖ సీనియర్ అసిస్టెంట్ ఎం.వి.ఎస్ సాయిబాబు, ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్‌వి రామాంజనేయులు, ఎలక్ట్రికల్ విభాగాధిపతి పి.గణేష్, ఎన్.ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దపెద్ద గోతులతో అభివృద్ధికి నోచుకోని విన్నకోట - చింతలగుంట రహదారి

నాలుగు గ్రామాలకు నరకం

- విన్నకోట - చింతలగుంట రహదారి అధ్వానం
- అభివృద్ధి పట్టని పాలకులు
- ప్రజలు, విద్యార్థులు ఇక్కట్లపాలు

గుడ్లవల్లేరు, జనవరి 5 : విన్నకోట - చింతలగుంట రహదారి అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు. ఆ రహదారిలో నిత్యం నాలుగు గ్రామాల ప్రజలు, విద్యార్థులు ప్రయాణిస్తుంటారు. వందలాది ద్విచక్ర వాహన చోదకులు ప్రయాణిస్తూ అగచాట్లు పడుతున్నా పాలకులకు వారి అవస్థలు పట్టవు.

విన్నకోట - చింతలగుంట రహదారిలో చినగొన్నూరు, పురిటిపాడు, కట్వాని చెరువు, తడిచర్ల, చింతలగుంట గ్రామాల నుంచి వందలాది మంది విద్యార్థులు విన్నకోట హైస్కూల్‌కు చదువుకునేందుకు వెళుతుంటారు.

ఆ గ్రామ ప్రజలు విన్నకోట, గురజ, ముదినేపల్లి వెళ్ళేందుకు దగ్గర దారిగా ఉపయోగిస్తుంటారు. అయితే ఈ రహదారి ఒక కిలోమీటరు మేర అడుగడుగునా గోతులే. వర్షాకాలం నడవడానికి కూడా వీలు లేని విధంగా ఉంటుంది. రాత్రిపూట కనీసం వీధి దీపాలు కూడా ఉండని ఈ రోడ్డులో విద్యార్థులు సైకిళ్లపై వెళ్లా అనేక మార్లు గోతుల్లో పడి గాయపడిన దాఖలాలు ఎన్నో. ఈ రహదారి పక్కన ఒక పంట కాలువ ఉంది జారి ఎక్కడ కాల్వలో పడతామోననే భయం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు సరిగా లేనందున జేమ్స్‌పేట మీదుగా చుట్టు తిరిగి గొన్నూరు రహదారిలోకి రావాల్సి ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఏలిన వారు ఈ రహదారిని పక్కా రహదారిగా నిర్మించి నాలుగు గ్రామాల ప్రజలను అవస్థల నుంచి బయట పడేయాలని కోరుతున్నారు.

ఆటో ఆ దారిలో వెళ్లాలంటే గగనమే



విన్నకోట నుంచి చింతలగుంత రహదారిలో కిరాయిలు వచ్చి ప్రయాణించాలంటే చాలా కష్టతరంగా ఉంది. గుంతల్లో ప్రయాణం వల్ల ఆటో ఎక్కడ తిరగబడుతుందోనని భయంగా ఉంది.

- నాగేంద్రం

ప్రయాణం కష్టతరం



ఈ రహదారిలో రోజూ ఉద్యోగాల నిమిత్తం ఎందరో ముది నేపల్లి వైపు వెళతారు. విద్యార్థులు ప్రమాదాలకు గురువుతున్నారు. పక్కనే బోదె ఉండడంతో ఎప్పుడు దానిలో పడతామేమోనని భయ పడుతున్నారు. **- బాబి**

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలి

గుడివాడ రూరల్, జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అందే విధంగా అధికారులు కృషి చేయాలని తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ అన్నారు. శుక్రవారం శెరీవేల్పూరు, సిద్ధాంతం గ్రామాల్లో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. శెరీవేల్పూరు జన్మభూమిలో గుత్తా మాట్లాడుతూ అభివృద్ధి పనులు రాష్ట్రంలో వేగంగా జరుగుతున్నాయన్నారు. సిద్ధాంతం జన్మభూమిలో ప్రముఖ పారిశ్రామికవేత్త అడుసుమిల్లి అప్పాజిమ్మ మాట్లాడుతూ, ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ఉండా లన్నారు. మండల ప్రత్యేకాధికారి కృపావరం, ఎంపీడీవో కె జ్యోతి, తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన, శెరీదింటకుర్రు సహకార సంఘం అధ్యక్షుడు అడుసుమిల్లి లక్ష్మణరావు, శెరీవేల్పూరు సర్పంచ్ నాగమల్లేశ్వరి, సిద్ధాంతం సర్పంచ్ వీరపనేని ఏసుబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.



సిద్ధాంతం జన్మభూమిలో ప్రసంగిస్తున్న ప్రముఖ పారిశ్రామికవేత్త అడుసుమిల్లి అప్పాజిమ్మ



రుద్రపాక జన్మభూమిలో ఉషాకుమారి, ఆప్కాబ్ చైర్మన్, గుడివాడ అర్బన్ బ్యాంక్ చైర్మన్

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

నందివాడ, జనవరి 5 : సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ఎండీ ఉషాకుమారి అన్నారు. రుద్రపాకలో శుక్రవారం జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. ముగ్గల పోటీలు కనువిందుచేశాయి. విజేత లకు ఉషాకుమారి, వెంకటేశ్వరావు, బాబ్జి, గ్రామ సర్పంచ్ బేతపూడి విజయలక్ష్మి బహు మతులు అందచేశారు. రేషన్‌కార్డులు లబ్ధిదా రులకు పంపిణీ చేశారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీమన్నా రాయణ, తహసీల్దార్ శ్రీనివాస్ నాయక్, నానారావు, ధర్మపాల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎల్ఎన్‌పురంలో ....

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యహరిస్తే సహించేది లేదని గుడివాడ టీడీపీ ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు అన్నారు. ఎల్ఎన్‌పురం గ్రామంలో శుక్రవాంర జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో రావి పాల్గొన్నారు. తాగునీరు కలుషితమైందని, రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని ప్రజలు సమస్యలను రావి దృష్టికి తీసుకువచ్చారు. మార్కెట్‌యార్డు చైర్మన్ ఆరేకపూడి రామశాస్త్రి, జిల్లా టీడీపీ కార్యదర్శి తమ్మినేని రోమేశ్వరరావు, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, మండల వైస్ ఎంపీపీ బడాని దామోదరరావు, (దాంబాబు), గ్రామ టీడీపీ అధ్యక్షుడు రంగారావు, గ్రామ సర్పంచ్ నానుపాత్రుని సత్వతి, నానుపాత్రుని సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కుటుంబరావు పాల్గొన్నారు. దండిగానపూడి లో జరిగిన సభలో గుడివాడ మార్కెట్‌యార్డు చైర్మన్ రామశాస్త్రి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.

సినిమాలు

శ్రీలక్ష్మి	జ్యామంజి
శ్రీబ్రహ్మ	2 కంట్రీస్
శ్రీరామ్	సారథి
భాస్కర్ 35 ఎం.ఎం	హలో
భాస్కర్ 70 ఎం.ఎం	ఒక్క క్షణం
సింధూర	ఎంసీఏ
బొమ్మరిలు	హలో
బొమ్మరిల్లు మినీ	అడ్వంచర్
బాలాజి	ఖాకీ

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

రైతుబజారులో కూరగాయల ధరలు

టమోటా-10, వంకాయ-14, బెండ-18, మిర్చి-18, కాకర-20, బీర-26, క్యాబేజీ-14, క్యారెట్-42, దొండ-20, బంగాళదుంప-12, ఉల్లి-41, గోరుచిక్కుడు-20, దోస-16, చిక్కుడు-24, చేమదుంప-30, కంద-20, బీట్‌రూట్-20, కీరదోస-12, బీన్స్-24, క్యాప్సికం-48, అలసంద-20.

జగ్గయ్యపేట నియోజకవర్గం

జగ్గయ్యపేట - పెనుగంచిప్రోలు - వత్సవాయి

సినిమాలు

కమల:	ఒక్కక్షణం
నటరాజ్ ఏ/సీ:	ఎంసీఏ
సాయికృప :	టు కంట్రీస్

బులియన్

బంగారం :
రూ. 30,500(24 క్యారెట్లు-10గ్రా)
రూ. 28,060(22 క్యారెట్లు-10గ్రా)
వెండి: రూ.40,000(కేజీ)

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ సరఫరా తేదీ-ఫోన్ నెం.-ఆన్‌లైన్ నెం.
జయసంతోషి 25.12.17వరకు 222359, 223492; 9848824365
అన్నపూర్ణ 27.12.17వరకు 225500, 225400; 9666023456
శ్రీరామసత్య 31.12.17వరకు 225666;9848824365

సంక్షిప్తం

గోదాదేవికి ప్రత్యేక అభిషేకాలు



విశేషాలంకరణలో గోదాదేవి

జగ్గయ్యపేట, జనవరి 5: పట్టణంలో శ్రీరంగనాయక స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గోదాదేవికి ప్రత్యేక తిరుమంజనం నిర్వహించారు. వివిధ రకాల పండ్లరసాలు, పాలు, పంచామృతాలతో అమ్మవారికి భక్తులు పెద్ద ఎత్తున అభిషేకాలు చేశారు. దేవస్థానం ఈవో సుబ్రహ్మణ్యం వంశ పారంపర్య ధర్మకర్తలు శ్రీరాం కుటుంబీకులు, భక్తబృందం పాల్గొన్నారు.

తిరుప్పావై గోష్టి



విశేషాలంకరణలో వేణుగోపాల కృష్ణస్వామి

జగ్గయ్యపేట, జనవరి 5: పట్టణంలో ఆకులవారి వీధిలోఉన్న వేణుగోపాల కృష్ణ మందిరంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా భగవద్రామానుజ గోష్టి వ్యవస్థాపకులు డాక్టర్ టీఎల్ఎన్ ఆచార్యులు స్వామి ఆధ్వర్యంలో తిరుప్పావై గోష్టి నిర్వహించారు. భక్తబృందం గోదాదేవి విరచిత పాశురాల పఠనం, లలితా, విష్ణుసహస్ర నామ పారాయనం చేశారు. అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగింది.

వాల్ పోస్టర్ విడుదల

జగ్గయ్యపేట, జనవరి 5: దవళేశ్వరం నుంచి పోలవరంకు పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి 7వ తేదీ నుంచి చేపట్టిన మహాపాదయాత్రను జయప్రదం చేయాలని జగ్గయ్యపేట నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు పిలుపు నిచ్చారు. శుక్రవారం మహాపాదయాత్ర వాల్ పోస్టర్లను విడుదల చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి వ్యయాన్ని కేంద్రమే భరించాలని, నిర్వాసితులకు న్యాయం చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్నాటి అప్పారావు, చల్లా వైకుంఠరావు, డి.వీరభద్రరావు తదితరులు చెప్పారు.



వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న కాంగ్రెస్ నేతలు

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం



రేషన్ కార్డు మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే తాతయ్య, చైర్మన్ ఇంటూరి, వైస్‌చైర్మన్ అక్బర్



కె అగ్రహారంలో ప్రసంగిస్తున్న మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ

▸▸ జన్మభూమిలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



పెనుగంచిప్రోలులో సామూహిక సీమంతాలలో ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట, జనవరి 5: సంక్షేమం, అభివృద్ధి రెండింటికి ప్రాధాన్యత ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ప్రశంసించారు. శుక్రవారం పురపాలకసంఘ పరిధిలో పదో వార్డులో చైర్మన్ ఇంటూరి రాజగోపాల్, వైస్‌చైర్మన్ మహ్మద్ అక్బర్‌లతో కలిసి వార్డుసభలో పాల్గొన్నారు. ఓ వైపు నదుల అనుసంధానంతో భారీ ప్రాజెక్టులు నిర్మిస్తునే మరో వైపు ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి, వ్యక్తిగత ప్రయోజనం కల్పించే అనేక పథకాలను సమర్ధవంతంగా పని చేస్తుందన్నారు. జన్మభూమి పథకం ద్వారా ప్రజల వద్దకు అధికారులను పంపి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా చంద్రన్న బీమా చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

● **జగ్గయ్యపేటరూరల్‌లో...:** గ్రామంలో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువస్తే సంబంధిత శాఖలద్వారా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ అన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కె.అగ్రహారం, ముక్త్యాల గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. ముక్త్యాల గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలలోని సమస్యలు తెలుసుకొని అభివృద్ది పరిచేందుకే జన్మభూమి గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ఈ సభలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. చిన్నారులచే కవితా సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గంటా వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు ఐదుమల్ల సుశీల, యండ్రాజు కుసుమకుమారి, కృష్ణారావు, ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ నరసింహారావు, సీడీపీవో గ్లోరి, తదితరులు పాల్గొన్నారు.

● జన్మభూమి కార్యక్రమాలు మండలంలోని గ్రామాలలో ఉత్సాహంగా జరుగుతున్నాయి. శుక్రవారం విద్యా వికాసం, అంశంపై ఆయా గ్రామాలలో చర్చలు నిర్వహించారు. ఆటల పోటీలు, విద్యార్థులు తయారుచేసిన పరికరాలు సందర్శనతో పాటు గ్రామాలలో ర్యాలీలు నిర్వహించారు. రావిరాల పాఠశాల విద్యార్థులు జయంతిపురం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన నృత్య ప్రదర్శన గ్రామస్థులను అలరించింది. కార్యక్రమంలో ఈవో మాధవి, వీఆర్‌వో శ్రీనివాసరావు, సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● **పెనుగంచిప్రోలులో...:** రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పేర్కొన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ చింతల వెంకట సీతారామయ్య అధ్యక్షతన శుక్రవారం జరిగిన జన్మభూమి గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తుందన్నారు. స్వశక్తి సంఘాలకు రుణాలను, కొత్తగా మంజూరు చేసిన రేషన్‌కార్డులను, స్కాలర్ షిప్‌లను, చంద్రన్నబీమా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వెల్ది జ్యోతి, జడ్పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవి, డీసీ చైర్మన్ వేగినేటి గోపాలకృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్‌బాబు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి చంద్రశేఖర రెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఈశ్వరరావు, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు కోడె క్రాంతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎంవై దాస్, వైద్యాధికారి అనిల్‌కుమార్, జన్మభూమి గ్రామ కమిటీ సభ్యులు, వైసీపీ నేతలు కాకాని హరి, డేరంగుల శ్రీనివాసరావు, శంకర్, కంచేటి రమేష్ పాల్గొన్నారు.



సాంస్కృతిక ప్రదర్శన చేస్తున్న చిన్నారులు



కె అగ్రహారంలో సభా పర్వంలో చిన్నారులు



జయంతిపురంలో చిన్నారుల నృత్యం

జన్మభూమి కమిటీలు రద్దు చేయాలి: చైర్మన్ ఇంటూరి

జగ్గయ్యపేట, జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న జన్మభూమి కమిటీలను రద్దు చేయాలని పురపాలకసంఘ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ సీఎంను కోరారు. శుక్రవారం 11, 12 వార్డుల్లో జరిగిన జన్మభూమి సభల్లో పాల్గొన్న ఆయన అర్జిదారుల అర్హత, అనర్హతలను తెలుసుకునేందుకు అధికార యంత్రాంగం ఉండగా, జన్మభూమి కమిటీల జోక్యం వల్ల అర్హులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కమిటీలు రద్దు చేయాలని కోరారు. సభలలో వార్డు కౌన్సిలర్ చారుగుండ్ల కొండా, వేముల వెంకటకుమారి, టీడీపీ ఫ్లోర్‌లీడర్ యలమంచిలి రాఘవ, కమిషనర్ పీ.రమేష్, స్పెషలాఫీసర్ కేఎస్ బాబు తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి సభలో మాట్లాడుతున్న చైర్మన్ ఇంటూరి

ఎడ్లబండ్ల రైతులతో ఎస్సై ప్రత్యేక సమావేశం



ఎడ్ల బండ్ల రైతులతో సమావేశం నిర్వహిస్తున్న ఎస్సై అవినాష్

పెనుగంచిప్రోలు: జనవరి 5: తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవంలో ఎడ్ల బండ్లు కట్టే రైతులతో ఎస్సై ఎ.అవినాష్ శుక్రవారం రాత్రి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ఈ నెల 8వ తేదీన జరగనున్న ఎడ్లబండ్లకు విద్యుత్ అధికారులు సూచించినట్టుగా విద్యుదీకరణ చేయాలన్నారు. ఎడ్ల బండ్లు జగ్గయ్యపేట రంగుల మండపం వద్దకు చేరుకొనే వరకూ తప్పని సరిగా లాటరీ ద్వారా ఎంపికైన రైతులు ఉండాలని, అధికారులకు సహకరించాలని సూచించారు.

రైతుబజార్ ధరలు
టమాటో (కిలో)రూ. 10 వంగ 14, వంగ (గుండ్రం) 12, బెండ 18, పచ్చి మిర్చి 18, పండుమిర్చి 34, బజ్జిమిర్చి 32, కాకర 20, బీర 28 కాలీఫ్లవర్ 10/8, క్యాబేజి 14, క్యారెట్ 42, దొండ 20, బంగాళాదుంప 12, ఉల్లిపాయలు 40, గోరుచిక్కుళ్ళు, 20, దోస 16, సొర 8/7, పొట్ల 10/8, అరటి (పెద్దది/చిన్నది)6/5, చిక్కుళ్లు 26/42 చామదుంప 32 మునగ 8/7, ఆకుకూరలు 5, కంద 24, బీట్‌రూట్ 20, కీరదోస 12, ఫ్రెంచ్ బీన్స్ 24, కాప్సికం 40, కాకరస్టార్ 22, అలచంద 22, బరాణి కాయలు 46, ఆకాకర 44, కూర గుమ్మడి 15, బూడిద గుమ్మడి 15, ఉసిరి 36, చిలకడదుంప 20, విడి గోంగూర 50, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి)12/10, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది)5/3, పొదీన (పెద్దది/చిన్నది) 6/3, స్వీట్‌కార్న్)10/8, ముల్లంగిదుంప 5, కోడిగుడ్డు -1 రూ.4.00

అంబేద్కర్ విధానాలు యువతకు ఆదర్శం కావాలి

ఆగిరిపల్లి, జనవరి 5: అంబేద్కర్ పోరాటం అనుసరణీయమైనదని ఆయన వ్యక్తిత్వం నేటి యువతకు ఆదర్శం కావా లని మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. చిన్నాగిరిపల్లి ఎస్సీకాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల కు సమాజంలో సముచిత స్థానాన్ని ప్రసాదించిన మహోన్నతవ్యక్తి అంబేద్కర్ అన్నారు. కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ డ్వామా కరుణాకర్‌రావు విగ్రహాన్ని అందజేశారు. సర్పంచ్ బడుగు సమాధానం, తోటపల్లి సర్పంచ్ ఆరేపల్లి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు చిట్నేని వెంకటశివ రామకృష్ణారావు, బడుగు సోమయ్య, కొండా మంగయ్య, తోటపల్లి మాజీ సర్పంచ్ మండవా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన మహిళల 30 ఏళ్ల నిరీక్షణ

- బైపాస్‌రోడ్డులో పబ్లిక్ కుళాయి ఏర్పాటు
- టీడీపీ నేతలచే ప్రారంభం


కుళాయిను ప్రారంభిస్తున్న టీడీపీ కౌన్సిలర్లు, నేతలు మేకా, సత్తార్ తదితరులు

జగ్గయ్యపేట, జనవరి 5: పట్టణంలో 8,9 వార్డులకు చెందిన మహిళల ముప్పై సంవత్సరాలుగా వేచి చూస్తున్న పబ్లిక్ కుళాయి ను శుక్రవారం పట్టణ తెలుగుదేశం నాయకులు శుక్రవారం ప్రారంభించారు. బైపాస్ రోడ్డులో నివాసం ఉంటున్న ప్రజలకు పైపులైన్లు లేకపోవటంతో పురపాలక సంఘ నీటి సరఫరా చేయలేకపోతుంది. ఆ ప్రాంత వాసులు బోర్లు, బావు నీటిపైన ఆధారపడుతున్నారు. దుర్గాపురానికి ఏర్పాటు చేస్తున్న పైపులైన్ నుంచి తెలుగుదేశం నేతలు గురువారం జన్మభూమిలో వచ్చిన విజ్ఞప్తి మేరకు శుక్రవారం హుటాహుటిన ఓ కుళాయి కనెక్షన్‌ను ఏర్పాటు చేశారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు మేకా వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సత్తార్, వార్డు కౌన్సిలర్ కొర్రకూటి సైదులు, కటికల అనిల్ కుమార్ తదితరులు కుళాయికు పూజ చేసి లాంఛనంగా ప్రారంభించారు.

సంక్షిప్తం

సీపీఎస్ విధానం రద్దు అయ్యే వరకు పోరాటం
ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నేతలు సంఘీభావం

జగ్గయ్యపేట, జనవరి 5: సీపీఎస్ విధానం రద్దు చేసేందుకు ఉద్యోగులు చేస్తున్న ఆందోళనలకు వివిధ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల సంఘీభావం తెలిపాయి. స్థానిక టీచర్స్ కో ఆపరేటివ్ సొసైటీ భవనంలో పెన్షన్ సాధన సమితి నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల నేతలు మాట్లాడారు. సీపీఎస్ రద్దుకు పాత పెన్షన్ ఉద్యోగులు కలిసి పోరాటం చేస్తారని వారు చెప్పారు. సమావేశాన్ని పెన్షన్ సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహారావు ఆధ్వర్యంలో జరిగింది.

జూదాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు


రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎస్పీ రాదేష్‌మురళి

జగ్గయ్యపేటరూరల్, జనవరి 5: జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలో సంప్రదాయం పేరుతో కోడిపందాలు జూదాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నందిగామ డీఎస్పీ రాదేష్ మురళి హెచ్చరించారు. వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం చిల్లకల్లు స్టేషన్‌లో రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కోడి పందాలకు అడ్డుకట్ట వేయాలని హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం చేసిన నేపథ్యంలో సబ్‌డివిజన్ పరిధిలో ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితులలో కోడి పందాలకు అనుమతించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

స్టేషన్ పని తీరు బాగుంది

జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలో చిల్లకల్లు స్టేషన్‌కు పని భారం ఎక్కువని, సిబ్బంది సమర్థవంతంగా పని చేస్తున్నారని కితాబు ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సై సోమేశ్వర రావు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అందజేత

ముసునూరు, జనవరి 5: చింతలవల్లి గ్రామానికి చెందిన పల్లెపాం సునీత గురువారం మృతి చెందారు. చంద్రన్న బీమాలో సభ్యురాలు కావడంతో తొలివిడతగా రూ.ఐదు వేలు బీమామిత్ర హెలీనా, బుక్‌కీపర్లు లక్ష్మణరావు అందజేశారు.

హోదా లేదు, ప్యాకేజీ లేదు

- ప్రజలను మభ్యపెడుతున్న బీజేపీ, టీడీపీ సర్కార్‌లు
- జిల్లా బీఎస్పీ అధ్యక్షుడు ప్రభుదాస్ ధ్వజం

జగ్గయ్యపేట, జనవరి 5: రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వకుండా మోసం చేసిన బీజేపీ ప్రభుత్వాన్ని, తెస్తామని ప్రగల్భాలు పలికిన తెలుగుదేశం ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కొదమల ప్రభుదాస్ పిలుపునిచ్చారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా కోరుతూ నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షుడు షరీఫ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం జరిగిన ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుదాస్ మాట్లాడుతూ ప్రజల సెంటిమెంట్‌ను ఎన్నికలలో వాడుకున్న బీజేపీ, టీడీపీలు రెండు ఇప్పుడు ప్రత్యేకహోదాకు మించి ప్యాకేజి ఇస్తామని, తెచ్చామని ప్రజలను మభ్యపెడుతున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇంతవరకు కేంద్రం నుంచి వచ్చిన ప్రత్యేక ప్యాకేజిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుదాస్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల బీఎస్పీ, పట్టణ బీఎస్పీ నేతలు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కొదమల ప్రభుదాస్, షరీఫ్ తదితరులు

నిరసన

విస్సన్నపేట, జనవరి 5: శ్రీరామ్మూర్తి ఆటోవర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో 'రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ 2014' పార్లమెంట్‌లో ఆమోదించడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఆందోళన నిర్వహించారు. రవాణా రంగాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ఈ చట్టాన్ని తీసుకువచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి పి.గోపి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ రంగుల మహోత్సవానికి
అధికారులు సమన్వయంతో పనిచేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ నాగేశ్వరరావు


పాల్గొన్న పలు శాఖల అధికారులు

పెనుగంచిప్రోలు, జనవరి 5: తిరుపతమ్మ రంగుల మహోత్సవం విజయవంతంగా ఈ నెల 8న జరిగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తహసీల్దార్ కె నాగేశ్వరరావు పేర్కొన్నారు. అమ్మవారి ఆలయంలో చైర్మన్ కర్ల వెంకట నారాయణ అధ్యక్షతన రంగులోత్సవంపై జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే రంగుల ఉత్సవాన్ని ప్రశాంతంగా జరిగేందుకు అందరూ కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. దేవస్థానం వద్దనుంచి జగ్గయ్యపేటకు అమ్మవారు సహదేవతలు చేరే వరకూ ప్రతి ఉద్యోగి అంకిత భావంతో పని చేయాలని కోరారు. పలు శాఖల అధికారులు వారు చేస్తున్న ఏర్పాట్లు గురించి సమావేశంలో చర్చించారు.

సమావేశంలో ఎంపీడీవో వై శ్రీనివాసరెడ్డి, ఏఈవో మేడా గోపాలరావు, డీఈ రమా, సీఐ జయకుమార్, ఆర్‌అండ్‌బీ డీఈ ఎం. సత్యనారాయణరావు, వైద్యాధికారి అనిల్‌కుమార్, పలు శాఖల అధికారుల తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో ముగ్గుల పోటీల

నూజివీడు రూరల్, జనవరి 5: వెంకటాద్రిపురంలోని నూజివీడు పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించి సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. పాలడుగు పార్వతిదేవి (నున్న) కళాశాల నిర్వహించిన కార్యక్రమంలో కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, క్విజ్, అంతాక్షరి తదితర వాటిని నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పాలిటెక్నిక్ కళాశాల డైరెక్టర్ కె.రమేష్, ప్రిన్సిపాల్ ఎం.లక్ష్మీనారాయణ వైస్ ప్రిన్సిపాల్ వి.ఎస్.రాజు, పాలడుగు పార్వతీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రాఘవేంద్రసాయి తదితరులు పాల్గొన్నారు.



సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?

ప్రాచీన భారతదేశ చరిత్ర

1. ఆర్యులు భారతదేశంలో స్థిరపడిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.2000 బి) క్రీ.పూ.1750
సి) క్రీ.పూ.1500 డి) క్రీ.పూ.1000

2. ఆర్యులు భారతదేశంలో నివసించిన తొలి ప్రాంతానికి గల పేరు?
ఎ) గంగా యమున అంతర్వేది బి) ఎగువ సింధు
సి) హిమాలయాలు డి) సప్తసింధు

3. ఆర్యులు స్థానికంగా నివాసం ఏర్పర్చుకొన్న సింధు ప్రజలను ఏ పేరుతో వ్యవహరించేవారు?
ఎ) ద్రవిడులు బి) దస్యులు
సి) పాణీలు డి) దేశీయులు

4. ఆర్యులు ఆగమనం, వారి స్వస్థలాలకు సంబంధించి, రచయితల అభిప్రాయంలో సరైనది?
ఎ) ఆర్యులు జన్మస్థలం యురేషియా - మాక్స్‌ముల్లర్
బి) ఆర్యుల తొలి నివాసం పర్షియా - రోడ్స్
సి) ఆర్యులు టిబెట్ ప్రాంతవాసులు - దయానంద సరస్వతి డి) పైవన్నీ

5. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వలసవచ్చారని పేర్కొంటూ 'ద ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ ఆర్యన్స్' గ్రంథాన్ని రచించింది?
ఎ) లాసెన్ బి) బాలగంగాధర్ తిలక్
సి) రాజారామ్మోహన్‌రాయ్ డి) ఎవరూ కాదు

6. ఆర్యుల గురించి, వారి ఇష్ట దైవాల గురించి తెలిపే భోగజ్‌కోయి శాసనాన్ని ఎక్కడ కనుగొన్నారు?
ఎ) టర్కీ బి) ఇరాన్ సి) ఇండోనేషియా డి) చైనా

7. ఆర్య సంస్కృతికి ప్రతీకమైన వేదాలను 'అపౌరుషేయాలు' అనడానికి కారణం?
ఎ) ప్రపంచంలో తొలి మత గ్రంథాలు కావడం
బి) వీటిని మానవులు సృష్టించలేదు
సి) ప్రాచీన కాలానికి చెంది ఉండటం డి) పైవన్నీ

8. కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలను గురించిన చర్చలు ఉన్న వేద భాగం?
ఎ) అరణ్యకాలు బి) బ్రాహ్మణాలు
సి) ఉపనిషత్తులు డి) ఏవీకావు

9. భారత ఆధ్యాత్మిక చింతనకు మూలాధారాలు?
ఎ) ఉపనిషత్తులు బి) అరణ్యకాలు
సి) ఉపవేదాలు డి) బ్రాహ్మణాలు

10. ప్రపంచంలో అతి ప్రాచీన గ్రంథం?
ఎ) రుగ్వేదం బి) జెండ్ అవెస్తా
సి) ఓల్డ్ టెస్ట్‌మెంట్ డి) పంచ్‌జంగ్

11. రుగ్వేదానికి సంబంధించి కింది వాటిలో వాస్తవాన్ని గుర్తించండి?
ఎ) రుగ్వేదంలో మండలాలు 10
బి) రుగ్వేదంలో శ్లోకాలు 1028
సి) రుగ్వేదంలో 1028 సార్లు ప్రయోగించిన పదం 'ఓం'
డి) పైవన్నీ

12. పురుష సూక్తంలో చాతుర్వర్ణ వ్యవస్థను ప్రస్తావించిన వేదం?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

13. రుగ్వేదంలో ప్రస్తావించిన జంతువు, ముఖ్యనదిని పేర్కొనండి?
ఎ) ఆవు - గంగానది బి) ఏనుగు - సింధునది
సి) పులి - గంగానది డి) సింహం - సరస్వతి

14. ఆంధ్రుల ప్రస్తావన ఉన్న ఐతరేయ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

15. సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?
ఎ) సంగీతం బి) మధురం సి) గీతం డి) శ్రావ్యం

16. బ్రాహ్మణాల్లో పెద్దదైన శతపథ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం
సి) సామవేదం డి) అధర్వణవేదం

17. 'సత్యమేవ జయతే' అనే వాక్యం ఉన్న మండోక ఉపనిషత్తు ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

18. కింది వాటిలో అధర్వణవేదానికి సంబంధించి వాస్తవం ఏది?
ఎ) ఆయుర్వేద వైద్యానికి నిలయం
బి) మంత్రాలు, వశీకరణ శక్తులకు నిలయం
సి) గణిత శాస్త్రానికి నిలయం డి) పైవన్నీ

19. కింది వాటిలో వేదాంగాలు, వాటి అంశాల సరిజత క్రమం.

1. కల్ప	ఎ. సక్రమ ఉచ్చారణ
2. శిక్ష	బి. సూత్రాలు
3. నిరుక్త	సి. స్వర ఉచ్చారణ
4. చందస్సు	డి. భాషోత్తత్తి
5. జ్యోతిష్యం	ఇ. భవిష్యత్ తరం

ఎ) ఎ, బి, సి, డి, ఇ బి) ఇ, డి, సి, బి, ఎ
సి) బి, ఎ, డి, సి, ఇ డి) ఎ, డి, సి, ఇ, బి

20. కింది వాటిలో ప్రాచీన కాలం నాటి నదులను నూతన పేర్లతో జతపరచండి.
ఎ) అస్కిణి - చీనాబ్ బి) సురౌపి - సరస్వతి
సి) సుతుద్రి - సట్లెజ్ డి) పైవన్నీ

21. ఆర్యుల రాజ్యాలకు గల పేరు?
ఎ) నగర రాజ్యాలు బి) తెగల రాజ్యాలు
సి) ఉన్నత రాజ్యాలు డి) వలస రాజ్యాలు

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ హిస్టరీ

22. ఆర్య తెగల మధ్య జరిగిన చారిత్రక యుద్ధం?
ఎ) దశరాజగణ యుద్ధం బి) తెగ రాజుల యుద్ధం
సి) కురుక్షేత్ర యుద్ధం డి) ఏదీకాదు

23. దశరాజగణ యుద్ధంలో విజయం సాధించిన భరత తెగ పాలకుడు?
ఎ) సుధాముడు బి) శత్రుఘ్నుడు సి) తక్షుడు
డి) భరతుడు

24. ఆర్యుల పరిపాలనలో వివిధ స్థాయిలను తెలిపే పాలన క్రమం.
ఎ) గ్రామ - విష్ - కుల - జన
బి) కుల - గ్రామ - విస్ - జన
సి) జన - కుల - విష్ - గ్రామ
డి) విస్ - గ్రామ - కుల - జన

25. ఆర్యుల కాలంలో సభ, సమితుల కర్తవ్యం?
ఎ) పన్నుల వసూళ్లు బి) సలహా సంస్థలు
సి) శాసన సంస్థలు
డి) గ్రామ పాలన సంస్థలు

26. రుగ్వేదం కాలంలో అత్యంత ప్రాముఖ్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగి?
ఎ) సేనాని బి) యువరాజు
సి) పురోహితుడు డి) గ్రామణి

27. ఆర్యుల కాలంలో ప్రజాస్వామ్య విధానానికి నిదర్శనంగా నిలిచే లక్షణం?
ఎ) గ్రామ పాలన బి) రాజును ఎన్నుకోవడం
సి) స్త్రీలకు ఉన్నత అవకాశాలు ఇవ్వడం
డి) కుల వ్యవస్థ లేకపోవడం

28. తెగలోని ప్రజలందరికీ సభ్యత్వం కలిగి, రాజన్‌ను ఎన్నుకొనే సంస్థ?
ఎ) సభ బి) సమితి
సి) విధాత డి) గణ

29. రుగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి?
ఎ) వడ్రంగం బి) వ్యవసాయం
సి) పశుపోషణ డి) వాణిజ్యం

30. పశువుల మందల కోసం ఆర్య తెగల మధ్య జరిగే యుద్ధాలు?
ఎ) పాణీలు బి) గోవిష్టులు సి) గవిష్టీ డి) గణాలు

31. ఆర్యులకాలంలో పరిపాలన అధికారులు, విధులకు సంబంధించి సరైనది?
ఎ) గూఢచారి - స్పాస బి) రక్షక భటుడు - జీవగృభ
సి) పచ్చిక మైదానాల పర్యవేక్షకుడు - వ్రజపతి
డి) పైవన్నీ

32. ఆర్యుల కాలంలో సోమ, సుర అనేవి?
ఎ) గ్రామసభలు బి) రెవెన్యూ డివిజన్లు
సి) మత్తు పానీయాలు డి) న్యాయస్థానాలు

33. రుగ్వేద ప్రజలు తమ రక్షణ కోసం రాజుకు చెల్లించే పన్ను?
ఎ) బలి బి) భాగ సి) సుల్క డి) పైవన్నీ

34. రుగ్వేద కాల యుద్ధాల్లో తరచూ వాడే పదం 'పురచరిస్ను' అంటే?
ఎ) పదాతి దళాలు బి) రథాల వరుసలు
సి) అశ్విక దళాలు డి) కదిలే కోటలు

35. ఆర్యుల కాలంలో విశ్వపర, లోపాముద్ర, గార్గి, ఘోష్ అనేవారు?
ఎ) వేద పండితులు బి) మహిళా విద్వాంసులు
సి) మహిళా పాలకులు డి) రాజు బంధువులు

36. ఆర్యులు ఎక్కువగా ధరించే వస్త్రాలు?
ఎ) పట్టు వస్త్రాలు బి) నూలు వస్త్రాలు
సి) ఉన్ని వస్త్రాలు డి) పైవన్నీ

37. ఆర్యుల ఆభరణంగా, ప్రామాణిక ద్రవ్యంగా చెలామణి అయినది?
ఎ) నిష్కం బి) శతమానం సి) కర్షాపణం డి) సువర్ణం

38. ఆర్యులు గుర్రాలను ఎక్కువగా ఏ కార్యక్రమాలకు ఉపయోగించారు?
ఎ) వ్యవసాయం బి) యుద్ధాలు
సి) రథ పందేలు డి) రవాణా

39. ఆర్యులకు సంబంధించి వస, అభివసు, నివి అనేవి దేనికి సంబంధించినవి?
ఎ) వస్త్రాలు బి) ఆహార పదార్థాలు
సి) పన్నులు డి) నాణేలు

40. ఆర్యుల ప్రధాన ఆరాధ్య దైవం?
ఎ) ఇంద్రుడు బి) బ్రహ్మ
సి) మహేశ్వరుడు డి) శ్రీరాముడు

41. రుగ్వేద ఆర్యులు ఇంద్రుడిని ఏ పేరుతో పూజించేవారు?
ఎ) విజయుడు బి) పురంధరుడు
సి) వజ్రాయుధుడు డి) సురరాజు

42. సర్వాంతర్యామిగా, నీతి పాలకుడిగా ఆర్యులు ఏ దేవుడ్ని ఆరాధించారు?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు
సి) అశ్వని దేవతలు డి) అగ్ని

43. ఆర్యులు మధ్యవర్తి, పథకృతి అనే పేర్లతో ఆరాధించే దైవం?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు సి) అగ్ని డి) సోముడు

44. నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు అనుసరించిన మతాన్ని 'హెనోథియిజం' అంటారు. దాని అర్థం?
ఎ) ప్రకృతి ఆరాధన బి) దేవుడు సర్వాంతర్యామి
సి) అన్ని మతాలు ఒక్కటే
సి) దేవుడు ఒక్కడే, రూపాలు వేరు

45. రాజకీయ అంశాల్లో రుగ్వేద, మలివేద కాలాల మధ్య తేడాల్లో సరైనది.
ఎ) రాజన్ విరాట్, సామ్రాట్ బిరుదులు ధరించారు
బి) సభ, సమితులు ప్రాధాన్యం కోల్పోయాయి
సి) మహిళల స్వేచ్ఛ అడుగంటింది డి) పైవన్నీ

46. పురోహితుడికి వధువును కానుకగా ఇవ్వడాన్ని ఏ వివాహంగా పరిగణిస్తారు?
ఎ) ఆర్ష వివాహం
బి) దైవ వివాహం
సి) బ్రహ్మ వివాహం
డి) ప్రజాపత్య వివాహం


ఎస్.రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

47. వరకట్నం, కన్యాశుల్కం లేకుండా జరిగే వివాహాలను ఆర్యుల కాలంలో ఏమని పిలిచారు?
ఎ) ఆర్ష వివాహం
బి) అసుర వివాహం
సి) ప్రజాపత్య వివాహం
డి) బ్రహ్మ వివాహం

48. భారతదేశంలో క్రీ.పూ. 1000లో ఇనుమును కనుగొన్న ప్రాంతం?
ఎ) గాంధార బి) తక్షశిల సి) వారణాసి డి) గిరివజ్రం

49. మలివేద కాలంలో విధులు నిర్వహించే ఉద్యోగుల్లో సరైనది.
ఎ) సంగ్రాహిత - కోశాధికారి
బి) బాగదఘ - పన్నుల వసూళ్ల
సి) అక్షవహ - జూదగృహ పర్యవేక్షణ డి) పైవన్నీ

50. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే గ్రంథాలు వాటి సంఖ్యను తెలిపే సరైన క్రమం?
ఎ) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
బి) వేదాలు 4, ఉపవేదాలు 5, ఉపనిషత్తులు 100, పురాణాలు 3
సి) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 100, పురాణాలు 21
డి) వేదాలు 4, ఉపవేదాలు 6, ఉపనిషత్తులు 108, పురాణాలు 18

51. పంచమవేదం, జయసంహితగా పేరుపొందిన భారత ఇతిహాస గ్రంథం?
ఎ) రామాయణం బి) మహాభారతం
సి) భాగవతం డి) ఏదీకాదు

52. కురుక్షేత్రంలో కౌరవ పాండవుల మధ్య చారిత్రక యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.800 బి) క్రీ.పూ.750
సి) క్రీ.పూ.700 డి) క్రీ.పూ.620

సమాధానాలు

1) సి	12) ఎ	23) ఎ	34) డి	45) డి
2) డి	13) డి	24) బి	35) బి	46) బి
3) బి	14) ఎ	25) సి	36) సి	47) సి
4) డి	15) డి	26) సి	37) ఎ	48) ఎ
5) బి	16) బి	27) బి	38) ఎ	49) డి
6) బి	17) డి	28) బి	39) ఎ	50) ఎ
7) బి	18) డి	29) సి	40) ఎ	51) బి
8) సి	19) సి	30) సి	41) బి	52) బి
9) ఎ	20) డి	31) డి	42) బి	
10) ఎ	21) బి	32) సి	43) సి	
11) డి	22) ఎ	33) ఎ	44) డి	

అడ్మిషన్స్

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16

వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

మ్యాట్ - ఫిబ్రవరి 2018

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మేనేజ్‌మెంట్ సంస్థలోని ఎంబిఏ, పిజిడిఎం కోర్సుల్లో ప్రవేశానికి ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఎఐఎంఎ) దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా అర్హులే.

ఎంపిక: మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4 (పేపర్ బేస్డ్ టెస్ట్), 2018 ఫిబ్రవరి 10 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 26

వెబ్‌సైట్: http://apps.aima.in/matfeb18/

జన్మభూమి ఆకృతిలో విద్యార్థులు

వీరులపాడు, జనవరి 5: విద్యా వికాస కార్యక్రమంలో భాగంగా వీరులపాడు జడ్పీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు విద్యా పథకాలు అమలు తీరుపై అవగహన కల్పించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు జైజన్మభూమి ఆకృతిలో కూర్చొని అభివృద్ధిపై నినాదాలు చేశారు.



జన్మభూమిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

కంచికచర్లరూరల్, జనవరి 5: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించ డమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. వేములపల్లి, ఎస్ అమరవరం గ్రామాలలో శుక్రవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్‌లు గాలం గోపమ్మ, తేలప్రోలు రమణమ్మ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అందేలా ప్రజా ప్రతినిధులు అధికారులు కృషి చేయాలని కోరారు. ఈసందర్భంగా గర్భిణిలకు సీమంతాలు జరిపించారు. చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుజాత, ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, జడ్పీటీసీ సభ్యుడు కోగం టి బాబు, ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, ఎంపీ డీఓ వైపీ రెడ్డి, తహసీల్దార్ బి పద్మజ, ఎంపీటీసీ సభ్యులు పసుపులేటి వెంకటేశ్వరరావు, కోయా గిరి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

6, 7 వార్డులలో



సభలో మాట్లాడుతున్న ఆర్డీఓ హరీష్

నందిగామ, జనవరి 5: ప్రజా సమస్యలు సత్వర పరిస్కారం కోసం నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని విజయవాడ ఆర్డీఓ హరీష్ కోరారు. శుక్రవారం పట్టణంలోని 6, 7 వార్డులలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా హరీష్ మాట్లాడుతూ, పట్టణ ప్రజలు పెద్దగా జన్మభూమికి హాజరు కావడం లేదని, ఇది ఎంతో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని అన్నారు. వివిధ శాఖల పని తీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు. జన్మభూమి సందర్భంగా మునిసిపాలిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు, గంగిరెద్దు ఆటలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి, వైస్ చైర్‌పర్సన్ వడ్డెల్లి అశోకకుమారి, ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ రాటకొండ కోటేశ్వరరావు, కాపు కార్పోరేషన్ డైరెక్టర్ వడ్డెల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ మండలంలో

కేతవీరునిపాడు, చందాపురం గ్రామాలలో శుక్రవారం జన్మభూమి సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, డీసీ చైర్మన్ నెలకుదిటి నాగేశ్వ రరావు, సర్పంచ్‌లు నెలకుదిటి శిరీష, గుమ్మా సుశీల, ఉన్నం అప్పారావు , గద్దే కాశీవిశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చందర్లపాడు మండలంలో



సమావేశంలో మాట్లాడుతున్న వాసిరెడ్డి ప్రసాద్

చందర్లపాడు మండలంలోని పొక్కునూరు, కాసరబాద గ్రామాలలో శుక్రవారం జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ, జన్మభూమి ద్వారా ప్రజలు తమ సమస్యలను తక్షణం పరిష్కరించుకోవాలన్నారు. ఆయా గ్రామాలలో పశువైద్య శిబిరాలు జరిగాయి. గర్భిణిలకు సీమంతాలు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు కోమటి ప్రభాకరరావు, కోడెల కృష్ణకుమారి, ఎంపీడీఓ విజయ్‌కుమార్, తహసీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



సీఎం సహాయ నిధి చెక్కులు అందచేస్తున్న ఎంఎల్ఏ సౌమ్య.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

వీరులపాడు, జనవరి 5: బాధితుల కుటుంబాలకు అండగా ఉండేందుకు ప్రభుత్వం సీఎం సహాయ నిధి నుంచి కోట్ల రూపాయలను మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శుక్రవారం వీరులపాడు మండలం జుజ్జూరుకు చెందిన కటకం మీనాక్షి, సాదా కున్నీసా, చింతల వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు రూ.1.42 లక్షల చెక్కులను అందించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పాటిబండ్ల జైపాల్, డీసీ వైస్ చైర్మన్ దగ్గుల కేశవ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస కుమార్, రాంబాబు, వీరబాబు పలువురు నేతలు పాల్గొన్నారు.



బహుమతులు ప్రదానం

వీరులపాడు, జనవరి 5: వీరులపాడు మండలం జయంతిలో ఆర్యవైశ్య ప్రముఖుడు దొడ్డా వాసు ఆధ్వర్యంలో సంక్రాంతిని పురష్కరించుకొని 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. మొత్తం బాలబాలిక విభాగంలో 20 టీములు పాల్గొన్నాయి. విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని ఎస్సై పరిమి కిషోర్ అన్నారు. ఎమ్మీవో నంద్రు ప్రేమ్ చంద్, హెచ్.ఎం రమారమణి, సర్పంచ్ గువ్వల సత్యనారాయణ, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు అయ్యే వరకు పోరాటం

జగ్గయ్యపేట, జనవరి 5: సీపీఎస్ విధానం రద్దు చేసేందుకు ఉద్యోగులు చేస్తున్న ఆందోళనలకు వివిధ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల సంఘీభావం తెలిపాయి. స్థానిక టీచర్స్ కో ఆపరేటివ్ సొసైటీ భవనంలో పెన్షన్ సాధన సమితి నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల నేతలు మాట్లాడారు. సీపీఎస్ రద్దుకు పాత పెన్షన్ ఉద్యోగులు కలిసి పోరాటం చేస్తారని వారు చెప్పారు. సమావేశాన్ని పెన్షన్ సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహారావు ఆధ్వర్యంలో జరిగింది.

మార్కెట్ ధరలు

● నందిగామ
మిర్చి : గరిష్టం : 7350
కనిష్టం :3600

కూరగాయల ధరలు

	నందిగామ	కంచికచర్ల
టమాటో	10	10
వంగ	14	17
బెండ	20	18
పచ్చిమిర్చి	18	20
బజ్జీ మిర్చి	34	32
కాకర	20	22
బీర	28	28
కాలిఫ్లవర్ హైబ్రీడ్	12	12
క్యాబేజి	14	16
క్యారెట్	42	44
దొండ	20	20
బంగాళ దుంప	13	14
ఉల్లిపాయలు	40	40
గోరు చిక్కుళ్లు	20	20
దోస	16	16
సొర (ఒకటి)	8	8
అరటి (ఒకటి)	6	6
చామదుంప	34	33
మునగ (ఒకటి)	8	8
కంద	24	24
బీట్‌రూట్	20	21
కీరదోస	13	14
బీన్స్	24	26
కాప్సికం	40	41
చిలకడ దుంప	20	20



పింఛన్ మంజూరు చేయాలంటూ ఎమ్మెల్యే ముందు వృద్ధురాలు ఆవేదన

వృద్ధురాలి పింఛన్ మంజూరుకు ఎమ్మెల్యే హామీ

వీరులపాడు, జనవరి 5: అల్లూరు, పెద్దాపురం గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ అభివృద్ధి ఎజెండాగా టీడీపీ పాలన కొనసాగుతుందని రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. విద్యా, ఉపాధితో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అల్లూరులో పలువురు వృద్ధులు తమకు పింఛన్ ఇవ్వాలని వేడుకోవడంతో ఆమె వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నియోజవర్గ ప్రత్యేక అధికారి రామారావు, ఎంపీపీ పాటిబండ్ల జైపాల్, దగ్గుల కేశవ రెడ్డి, సర్పంచ్ కోటేరు సూర్యనారాయణ రెడ్డి, ఆవుల మాధవి, ఎంపీడీవో కె.రామకృష్ణ, తహసీల్దార్ రాజకుమారి పలువురు పాల్గొన్నారు.





బహుమతులు అందిస్తున్న ఎస్సై కిషోర్, ఎమ్మీవో ప్రేమ్‌చంద్

క్విజ్ పోటీల నిర్వహణ అభినందనీయం

వీరులపాడు, జనవరి 5: విద్యార్థుల్లో ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు ఎంతగానో దోహద పడతాయని ఎమ్మీవో నంద్రు ప్రేమ్‌చంద్ అన్నారు. శుక్రవారం జయంతి జడ్పీ పాఠశాల ఆవరణలో ఉభయ తెలుగురాష్ట్రాల పరిధిలోని మధిర, ఎర్రుపాలెం, వీరులపాడు, కంచికచర్ల మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లోని 8,9 తరగతి విద్యార్థులకు ప్రొజెక్టర్ విధానంపై దొడ్డా వాసు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మీవో మాట్లాడుతూ మండలస్థాయి పోటీల్లో కష్టంగా ఉండే ఈరోజుల్లో రెండు రాష్ట్రాల పరిధిలో పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మధిరకు చెందిన నారాయణ బెస్ట్ ఫౌండేషన్ విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించగా, కంచికచర్ల ఉషోదయ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారు. ఎర్రుపాలెం మండలం మీనవోలు శ్రీభాస్కర హైస్కూల్ విద్యార్థులు తృతీయ బహుమతిని సాధించారు. గెలుపొందిన వారికి మెమోంటోలతో పాటు నగదు బహుమతులను అందించారు. ఈకార్యక్రమంలో క్విజ్ మాస్టర్ తోటకూర కోటేశ్వరరావు, గువ్వల సత్యనారాయణ, ఎస్సై కిషోర్, హెచ్.ఎం. రమారమణి పాల్గొన్నారు.

గుడిమెట్లలో విద్యార్థుల ర్యాలీ

చందర్లపాడు,జనవరి 5: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుడిమెట్లలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయుడు సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యా వికాసంపై శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నందిగామ
నియోజకవర్గం

నందిగామ - కంచికచర్ల - చందర్లపాడు - వీరులపాడు

● నందిగామలో సినిమాలు
విజయ : టూ కంట్రీస్
మయూరి : ఎంసీఏ
● కంచికచర్ల..
పీవీఆర్‌సినీప్లెక్స్ స్ర్కీన్ 1:దేవిశ్రీ ప్రసాద్
స్ర్కీన్ 2 : ఇన్సీడీఎస్
శ్రీనివాస ఏసీ : ఎంసీఏ

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	4 వరకు	273234	96660 23456
ఇండేన్ గ్యాస్ (నందిగామ)	4 వరకు	275238	98488 24365



రుణాలు అందజేస్తున్న
ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

రుణాలు అందజేత

నందిగామ, జనవరి 5: పేద, మధ్యతరగతి వర్గాలను ఆర్థికంగా ఎదిగేలా చేసేందుకు ప్రభుత్వం కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటి ద్వారా రుణాలు అందిస్తుందని శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. శుక్రవారం చెర్వుకొమ్ముపాలెంకు చెందిన పి నాగరాజుకు రెండు లక్షలు, జి శాంతయ్య, జి ధనయ్యలకు లక్ష చొప్పున రుణాలను ఆమె అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, రుణాలు పొందిన వారు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇంటూరి సీతారామయ్య, మార్త లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.

విద్యతోనే వికాసం

నందిగామ, జనవరి 5: విద్య ద్వారా వికాసం, వికాసం ద్వారా అభివృద్ధి సాధ్యమౌతుందని ప్రముఖ ఆంగ్ల అధ్యాపకుడు ఉప్పుటూరి వాసుదేవరావు అన్నారు. శుక్రవారం స్థానిక కేవీఆర్ కళాశాలలో విద్య, వికాసం అనే కార్యక్రమంపై సదస్సు జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ అభివృద్ధి సాధించాలన్నా విద్య ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు కేవలం మార్కుల కోసం కాకుండా సృజనాత్మక విద్యను సాధించాలని సూచించారు.



విద్యార్థులకు సత్కారం

వీరులపాడు, జనవరి 5: ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి టెన్త్‌లో 10కి 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభా పురస్కారాలు అందించడం విద్యార్థులను ప్రోత్సహించడమేనని డీఆర్‌డీఏ పీడీ చంద్రశేఖర రాజు అన్నారు. శుక్రవారం వీరులపాడు మండలం పెద్దాపురంలో ప్రతిభా పురస్కారాలు పొందిన వెల్లంకి పావని, వంశీకృష్ణను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పాటిబండ్ల జైపాల్, ఎంఈఓ ప్రేమ్‌చంద్, తహసీల్దార్ రాజకుమారి, ఎంపీడీవో రామకృష్ణ, మాధవి, హెచ్.ఎం వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కంచుకోటకు బీటలు

- నవ్వుల పాలవుతున్న మండల పరిషత్ ప్రతిష్ట, పార్టీ పరువు
- నాడు జిల్లాలో ప్రత్యేక గుర్తింపు
- నేడు గొడవలు, కోట్లాటలకు నిలయం
- ఐదు ఎన్నికల్లో టీడీపీ జెండానే రెపరెపలు
- పార్టీకి ఏమిటీ దుస్థితని కార్యకర్తల ఆవేదన

(కంచికచర్ల)

జిల్లాలో తెలుగుదేశం పార్టీకి కంచికచర్ల మండలం కంచుకోట. మండల వ్యవస్థ ఏర్పడిన నాటి నుంచి మండల పరిషత్‌పై టీడీపీ తిరుగులేని ఆదిక్యత చాటుతూ వస్తున్నది. ఇప్పటి వరకు మండల పరిషత్‌కు జరిగిన ఐదు ఎన్నికల్లో టీడీపీ జెండానే రెపరెపలాడింది. మల్లెల పుల్లయ్యబాబు, కోగంటి వెంకటేశ్వరరావులు ఎంపీపీలుగా ఈ మండలానికి జిల్లాలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. అలాంటి మండల పరిషత్ నేడు గొడవలు, కోట్లాటలకు నిలయంగా మారింది. పట్టుదల, పంతాలతో అధికార పార్టీ నేతలు బజారున పడటంతో మండల పరిషత్ ప్రతిష్ట, పార్టీ పరువు నవ్వుల పాలవుతున్నది.



కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయం

2014లో జరిగిన ఎన్నికల్లో 20 ఎంపీటీసీ స్థానాలకు టీడీపీకి 15, వైసీపీకి ఐదు స్థానాలు వచ్చాయి. కీసరకు చెందిన సీనియర్ నాయకుడు వేల్పుల రమేష్ సతీమణి వేల్పుల ప్రశాంతి ఎంపీపీగా, టీడీపీ మండల అధ్యక్షుడు, పరిటాలకు చెందిన కోగంటి బాబు జడ్‌పీటీసీ సభ్యుడిగా ఉన్నారు. రెండున్నరేళ్లు మండలంలో పార్టీ పరంగా, పాలనపారంగా ఏలాంటి గొడవలు లేకుండా సజావుగా సాగింది. ఎంతో అనుభవం కల్గిన సీనియర్ నాయకులను సైతం విస్మరించి మండలంలో వీరిద్దరే చక్రం తిప్పారు. వీరిద్దరూ చెప్పిందే వేదమన్నట్టుగా నడిచింది. ఆ తర్వాత విబేధాలు పొడచూపాయి. పార్టీ పెద్దలు కలుగచేసుకుని ఆదిలోనే తుంచేయకపోవటంతో తారాస్థాయికి చేరిన విబేధాల వల్ల మండల పరిషత్‌లో రెండు గ్రూపులు ఏర్పడ్డాయి. పార్టీకి చెందిన మిగతా 14 మంది ఎంపీటీసీ సభ్యులు, ఎంపీపీ ప్రశాంతికి వ్యతిరేకంగా ఉన్నారు. ఒక దశలో ఎంపీపీని మార్చాలని పట్టుబట్టారు. నిబంధనల ప్రకారం స్థానిక సంస్థల్లో నాలుగేళ్ల వరకు అవిశ్వాసం పెట్టటానికి వీలుపడక పోవటంతో మండల పరిషత్‌లో రాజకీయ ఎత్తుగడలు ప్రారంభమయ్యాయి. ఏడాది కాలంగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలు సజావుగా సాగటం లేదు. గత జూన్‌లో జరిగిన సమావేశంలో టీడీపీ సభ్యులు రెండు కోట్ల రూపాయల విలువైన పనులను ప్రతిపాదించారు. ఎంపీపీ తిరస్కరిస్తూ సమావేశం నుంచి బయటకు వెళ్లిపోగా, సభ్యులే మినిట్స్‌లో నమోదు చేయించారు. సెప్టెంబర్ నెలలో ఏర్పాటు చేసిన సమావేశానికి టీడీపీ ఎంపీటీసీ సభ్యులే గైర్హాజరయ్యారు. కోరం లేకపోవటంతో అప్పట్లో సమావేశాన్ని వాయిదా వేశారు. టీడీపీ సభ్యుల రిక్విజేషన్ మేరకు అక్టోబర్ 12న మరల సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 30న జరిగిన సమావేశం సిగపట్లకు దారితీసింది. అసభ్యపదజాలంతో దూషించుకున్నారు. ఆ రోజు ఎంపీపీ భర్త రమేష్ ప్రవర్తించిన తీరు మర్యాదకరంగా లేనందున సీనియర్ నాయకులు కూడా కినుక వహించారు. చేతులు కలిసే సమయంలో పోలీసులు వచ్చి సర్ధిచెప్పారు. ఈ విబేధాల పుణ్యమా అంటూ మండల పరిషత్ ప్రతిష్ట దెబ్బతినటమే కాకుండ, పార్టీ పరువు కూడా బజారున పడుతున్నది. అడకత్తెరలో పోకచెక్కలా అధికారులు నలిగిపోతున్నారు. విబేధాల వల్ల పార్టీ కూడా దెబ్బతింటున్నదని కార్యకర్తలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎవరికీ వారే పార్టీ పెద్దలకు ఫిర్యాదులు చేస్తున్నారు. ఎందువల్లనో పెద్దలు మాత్రం ఈ సమస్యకు పుల్‌స్టాఫ్ పెట్టటం లేదు.

పీఆర్‌సీ ఎరియర్స్, డీఏ వెంటనే ప్రకటించాలి

కంచికచర్లరూరల్, జనవరి 5: తొమ్మిదో పీఆర్‌సీ ఎరియర్స్‌ను, రెండు డీఏలను వెంటనే ప్రకటించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సానే రామ్మోహనరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లైవ్ సర్టిఫికెట్లు ఇవ్వాల్సిన పెన్షనర్లు వెంటనే బయోమెట్రిక్ విధానంలో అందచేయాలన్నారు. 2017-18 సంవత్సరానికి ఆదాయపన్ను పరిధిలోకి వచ్చిన పెన్షనర్ల పెన్షన్ నుంచి పన్నును డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి మాసాల్లో మూడు వాయిదాల్లో మినహాయించుకుంటారని చెప్పారు. ఈ సమావేశంలో సి.హెచ్ నాగేశ్వరరావు, పెద్దినీడి కోటేశ్వరరావు, కె. వసంతబాబు, కేవీ కృష్ణారావు, సి.హెచ్ శ్రీరామమూర్తి, జి. గోపాలకృష్ణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న
రామ్మోహనరావు

సుబాబుల్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

నందిగామ, జనవరి 5: సుబాబుల్ రైతులకు గిట్టుబాటు ధర అందించాల్సిన పాలకులు పట్టించుకోక పోవడం వల్ల రైతులు దళారుల పాలిట పడుతున్నారని సీపీఎం డివిజన్ కార్యదర్శి కటారపు గోపాల్ అన్నారు. శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ, ప్రాంతాల వారీగా ధర నిర్ణయించుకొనే అధికారం కంపెనీలకు ఇచ్చిన ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేసిందన్నారు. మూడు వేలు కూడా ధర లభించక రైతులు అల్లాడి పోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జీవో నెంబర్ 143, 493లను ప్రభుత్వం తక్షణమే రద్దు చేసి రైతులకు టన్నుకు 46 వందల రూపాయల ధర ఇప్పించాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడుతున్న దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు సయ్యద్ ఖాసిం, బచ్చలకూర లాజర్ వినాయకరావు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



ఏఎంసీ వద్ద ఆందోళన చేస్తున్న
సీపీఎం నాయకులు

పారిశుధ్యం మెరుగుకు చర్యలు

- కదిలిన మునిసిపల్ యంత్రాంగం
- పాత బస్టాండ్ వద్ద పనులకు శ్రీకారం
- అడ్డుకున్న వ్యాపారులు
- పోలీసుల సహాయంతో పనులు చేపట్టిన హైవే అథారిటీ సిబ్బంది

నందిగామ, జనవరి 5: నందిగామ బస్టాండ్ వద్ద పారిశుధ్యం మెరుగుకు మునిసిపల్ సిబ్బంది చర్యలు చేపట్టారు. శుక్రవారం ఆంధ్రజ్యోతిలో 'మురుగుమయం బస్టాండ్ ప్రాంతం' అనే శీర్షికతో ప్రచురితమైన కథనంపై స్పందించిన మునిసిపల్ సిబ్బంది ఎక్స్‌కవేటర్ సహాయంతో పారిశుధ్య పనులు చేపట్టే ప్రయత్నం చేయగా, ఆక్రమణలకు పాల్పడిన వ్యాపారులు అడ్డుకున్నారు. దీంతో విషయాన్ని హైవే అథారిటీ సిబ్బందికి తెలియజేయడంతో వారు ముందుకు వచ్చి పోలీసుల సహకారంతో పారిశుధ్య పనులు చేపట్టారు. నిబంధనల ప్రకారంమునిసిపల్ అధికారులు, హైవే అథారిటీ వారితో కలిసి నిరంతరం సదరు కాలువలలో పారిశుధ్య పనులు చేయించాల్సి ఉంది. అయితే హైవే అథారిటీ నిర్లక్ష్యం, మునిసిపల్ అధికారుల నిర్లిప్తత వల్ల పట్టణంలోని పాత బస్టాండ్ దుర్గంధంగా మారింది. పట్టణంలోని హైవే పక్కన గల మూడు కిలోమీటర్ల మేర డ్రెయిన్ పారిశుధ్య పనులు హైవే అథారిటీ వారు చేపట్టాల్సి ఉంది. హైవే పక్కన ఉన్న భారీ డ్రెయిన్లు సంవత్సరాల తరబడి ఆశాఖ పట్టించుకోక పోవడంతో పూడిక పెరిగి మురుగునీరు రోడ్డుపైకి చేరుతోంది. కాలువలపై బండలు వేసి వ్యాపారులు ఆక్రమించినా ఇంత వరకూ హైవే అథారిటీ సిబ్బంది పట్టించుకోలేదు. మరో వైపు మునిసిల్ అధికారులు కూడా సదరు కాలువలలో సమర్థవంతంగా పారిశుధ్య పనులు చేపట్టడం లేదు. దీనిపై హైవే అథారిటీ సిబ్బందిని గట్టిగా నిలదీయలేని స్థితిలో మునిసిపల్ అధికారులు ఉన్నారు. అసలు సదరు కాలువలలో పారిశుధ్య పనులు హైవే అథారిటీ వారు చేపట్టాలన్న విషయం కూడా కొందరు మునిసిపల్ అధికారులకు, పాలకవర్గ సభ్యులకు తెలియక పోవడం కొసమెరుపు. ఇప్పటికైనా హైవే అథారిటీ, మునిసిపల్ అధికారులు మొక్కుబడిగా గాకుండా చిత్తశుద్ధితో పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.



హైవే అథారిటీ ఆధ్వర్యంలో ఎక్స్‌కవేటర్ సహాయంతో పారిశుధ్య పనులు

జన్మభూమి ఆకృతిలో విద్యార్థులు



వీరులపాడు, జనవరి 5: విద్యా వికాస కార్యక్రమంలో భాగంగా వీరులపాడు జడ్పీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు విద్యా పథకాలు అమలు తీరుపై అవగహన కల్పించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు జైజన్మభూమి ఆకృతిలో కూర్చొని అభివృద్ధిపై నినాదాలు చేశారు.

జన్మభూమిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

కంచికచర్లరూరల్, జనవరి 5: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించ డమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. వేములపల్లి, ఎస్ అమరవరం గ్రామాలలో శుక్రవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్‌లు గాలం గోపమ్మ, తేలప్రోలు రమణమ్మ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అందేలా ప్రజా ప్రతినిధులు అధికారులు కృషి చేయాలని కోరారు. ఈసందర్భంగా గర్భిణిలకు సీమంతాలు జరిపించారు. చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుజాత, ఎంపీపీ వేల్పుల ప్రశాంతి, జడ్‌పీటీసీ సభ్యుడు కోగం టి బాబు, ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, ఎంపీ డీఓ వైపీ రెడ్డి, తహసీల్దార్ బి పద్మజ, ఎంపీటీసీ సభ్యులు పసుపులేటి వెంకటేశ్వరరావు, కోయా గిరి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

6, 7 వార్డులలో



సభలో మాట్లాడుతున్న ఆర్డీఓ హరీష్

నందిగామ, జనవరి 5: ప్రజా సమస్యలు సత్వర పరిస్కారం కోసం నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని విజయవాడ ఆర్డీఓ హరీష్ కోరారు. శుక్రవారం పట్టణంలోని 6, 7 వార్డులలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా హరీష్ మాట్లాడుతూ, పట్టణ ప్రజలు పెద్దగా జన్మభూమికి హాజరు కావడం లేదని, ఇది ఎంతో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని అన్నారు. వివిధ శాఖల పని తీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు. జన్మభూమి సందర్భంగా మునిసిపాలిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు, గంగిరెద్దు ఆటలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్శన్ యరగొర్ల పద్మావతి, వైస్ చైర్‌పర్శన్ వడ్డెల్లి అశోకకుమారి, ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ రాటకొండ కోటేశ్వరరావు, కాపు కార్పోరేషన్ డైరెక్టర్ వడ్డెల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ మండలంలో

కేతవీరునిపాడు, చందాపురం గ్రామాలలో శుక్రవారం జన్మభూమి సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, డీసీ చైర్మన్ నెలకుదిటి నాగేశ్వ రరావు, సర్పంచ్‌లు నెలకుదిటి శిరీష, గువ్వా సుశీల, ఉన్నం అప్పారావు , గద్దే కాశీవిశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చందర్లపాడు మండలంలో



సమావేశంలో మాట్లాడుతున్న వాసిరెడ్డి ప్రసాద్

చందర్లపాడు మండలంలోని పొక్కునూరు, కాసరబాద గ్రామాలలో శుక్రవారం జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ, జన్మభూమి ద్వారా ప్రజలు తమ సమస్యలను తక్షణం పరిష్కరించుకోవాలన్నారు. ఆయా గ్రామాలలో పశువైద్య శిబిరాలు జరిగాయి. గర్భిణిలకు సీమంతాలు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు కోమటి ప్రభాకరరావు, కోడెల కృష్ణకుమారి, ఎంపీడీఓ విజయ్‌కుమార్, తహసీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



సీఎం సహాయ నిధి చెక్కులు అందచేస్తున్న ఎంఎల్‌ఏ సౌమ్య.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

వీరులపాడు, జనవరి 5: బాధితుల కుటుంబాలకు అండగా ఉండేందుకు ప్రభుత్వం సీఎం సహాయ నిధి నుంచి కోట్ల రూపాయలను మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శుక్రవారం వీరులపాడు మండలం జుజ్జూరుకు చెందిన కటకం మీనాక్షి, సాదా కున్నీసా, చింతల వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు రూ.1.42 లక్షల చెక్కులను అందించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పాటిబండ్ల జైపాల్, డీసీ వైస్ చైర్మన్ దగ్గుల కేశవ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస కుమార్, రాంబాబు, వీరబాబు పలువురు నేతలు పాల్గొన్నారు.



బహుమతులు ప్రదానం

వీరులపాడు, జనవరి 5: వీరులపాడు మండలం జయంతిలో ఆర్యవైశ్య ప్రముఖుడు దొడ్డా వాసు ఆధ్వర్యంలో సంక్రాంతిని పురష్కరించుకొని 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. మొత్తం బాలబాలిక విభాగంలో 20 టీములు పాల్గొన్నాయి. విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని ఎస్సై పరిమి కిషోర్ అన్నారు. ఎమ్యీవో నంద్రు ప్రేమ్‌చంద్, హెచ్.ఎం రమారమణి, సర్పంచ్ గువ్వల సత్యనారాయణ, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు అయ్యే వరకు పోరాటం

జగ్గయ్యపేట, జనవరి 5: సీపీఎస్ విధానం రద్దు చేసేందుకు ఉద్యోగులు చేస్తున్న ఆందోళనలకు వివిధ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల సంఘీభావం తెలిపాయి. స్థానిక టీచర్స్ కో ఆపరేటివ్ సొసైటీ భవనంలో పెన్షన్ సాధన సమితి నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల నేతలు మాట్లాడారు. సీపీఎస్ రద్దుకు పాత పెన్షన్ ఉద్యోగులు కలిసి పోరాటం చేస్తారని వారు చెప్పారు. సమావేశాన్ని పెన్షన్ సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహారావు ఆధ్వర్యంలో జరిగింది.

మార్కెట్ ధరలు

● నందిగామ
మిర్చి : గరిష్టం : 7350
కనిష్టం :3600

కూరగాయల ధరలు

	నందిగామ	కంచికచర్ల
టమాటో	10	10
వంగ	14	17
బెండ	20	18
పచ్చిమిర్చి	18	20
బజ్జీ మిర్చి	34	32
కాకర	20	22
బీర	28	28
కాలిఫ్లవర్ హైబ్రీడ్	12	12
క్యాబేజి	14	16
క్యారెట్	42	44
దొండ	20	20
బంగాళ దుంప	13	14
ఉల్లిపాయలు	40	40
గోరు చిక్కుళ్ల	20	20
దోస	16	16
సొర (ఒకటి)	8	8
అరటి (ఒకటి)	6	6
చామదుంప	34	33
మునగ (ఒకటి)	8	8
కంద	24	24
బీట్‌రూట్	20	21
కీరదోస	13	14
బీన్స్	24	26
కాప్సికం	40	41
చిలకడ దుంప	20	20



పింఛన్ మంజూరు చేయాలంటూ ఎమ్మెల్యే ముందు వృద్ధురాలు ఆవేదన

వృద్ధురాలి పింఛన్ మంజూరుకు ఎమ్మెల్యే హామీ

వీరులపాడు, జనవరి 5: అల్లూరు, పెద్దాపురం గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ అభివృద్ధి ఎజెండాగా టీడీపీ పాలన కొనసాగుతుందని రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. విద్యా, ఉపాధితో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అల్లూరులో పలువురు వృద్ధులు తమకు పింఛన్ ఇవ్వాలని వేడుకోవడంతో ఆమె వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నియోజవర్గ ప్రత్యేక అధికారి రామారావు, ఎంపీపీ పాటిబండ్ల జైపాల్, దగ్గుల కేశవ రెడ్డి, సర్పంచ్ కోటేరు సూర్యనారాయణ రెడ్డి, ఆవుల మాధవి, ఎంపీడీవో కె.రామకృష్ణ, తహసీల్దార్ రాజకుమారి పలువురు పాల్గొన్నారు.





బహుమతులు అందిస్తున్న ఎస్సై కిషోర్, ఎమ్యీవో ప్రేమ్‌చంద్

క్విజ్ పోటీల నిర్వహణ అభినందనీయం

వీరులపాడు, జనవరి 5: విద్యార్థుల్లో ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు ఎంతగానో దోహద పడతాయని ఎమ్యీవో నంద్రు ప్రేమ్‌చంద్ అన్నారు. శుక్రవారం జయంతి జడ్పీ పాఠశాల ఆవరణలో ఉభయ తెలుగురాష్ట్రాల పరిధిలోని మధిర, ఎర్రుపాలెం, వీరులపాడు, కంచికచర్ల మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లోని 8,9 తరగతి విద్యార్థులకు ప్రొజెక్టర్ విధానంపై దొడ్డా వాసు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్యీవో మాట్లాడుతూ మండలస్థాయి పోటీల్లో కష్టంగా ఉండే ఈరోజుల్లో రెండు రాష్ట్రాల పరిధిలో పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మధిరకు చెందిన నారాయణ బెస్ట్ ఫౌండేషన్ విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించగా, కంచికచర్ల ఉషోదయ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారు. ఎర్రుపాలెం మండలం మీనవోలు శ్రీభాస్కర హైస్కూల్ విద్యార్థులు తృతీయ బహుమతిని సాధించారు. గెలుపొందిన వారికి మెమెంటోలతో పాటు నగదు బహుమతులను అందించారు. ఈకార్యక్రమంలో క్విజ్ మాస్టర్ తోటకూర కోటేశ్వరరావు, గువ్వల సత్యనారాయణ, ఎస్సై కిషోర్, హెచ్.ఎం. రమారమణి పాల్గొన్నారు.

గుడిమెట్లలో విద్యార్థుల ర్యాలీ

చందర్లపాడు,జనవరి 5: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుడిమెట్లలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయుడు సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యా వికాసంపై శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?

ప్రాచీన భారతదేశ చరిత్ర

1. ఆర్యులు భారతదేశంలో స్థిరపడిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.2000 బి) క్రీ.పూ.1750
సి) క్రీ.పూ.1500 డి) క్రీ.పూ.1000

2. ఆర్యులు భారతదేశంలో నివసించిన తొలి ప్రాంతానికి గల పేరు?
ఎ) గంగా యమున అంతర్వేది బి) ఎగువ సింధు
సి) హిమాలయాలు డి) సప్తసింధు

3. ఆర్యులు స్థానికంగా నివాసం ఏర్పర్చుకొన్న సింధు ప్రజలను ఏ పేరుతో వ్యవహరించేవారు?
ఎ) ద్రవిడులు బి) దస్యులు
సి) పాణీలు డి) దేశీయులు

4. ఆర్యులు ఆగమనం, వారి స్వస్థలాలకు సంబంధించి, రచయితల అభిప్రాయంలో సరైనది?
ఎ) ఆర్యులు జన్మస్థలం యురేషియా - మాక్స్‌ముల్లర్
బి) ఆర్యుల తొలి నివాసం పర్షియా - రోడ్స్
సి) ఆర్యులు టిబెట్ ప్రాంతవాసులు - దయానంద సరస్వతి డి) పైవన్నీ

5. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వలసవచ్చారని పేర్కొంటూ 'ద ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ ఆర్యన్స్' గ్రంథాన్ని రచించింది?
ఎ) లాసెన్ బి) బాలగంగాధర్ తిలక్
సి) రాజారామ్మోహన్‌రాయ్ డి) ఎవరూ కాదు

6. ఆర్యుల గురించి, వారి ఇష్ట దైవాల గురించి తెలిపే భోగజ్‌కోయి శాసనాన్ని ఎక్కడ కనుగొన్నారు?
ఎ) టర్కీ బి) ఇరాన్ సి) ఇండోనేషియా డి) చైనా

7. ఆర్య సంస్కృతికి ప్రతీకమైన వేదాలను 'అపౌరుషేయాలు' అనడానికి కారణం?
ఎ) ప్రపంచంలో తొలి మత గ్రంథాలు కావడం
బి) వీటిని మానవులు సృష్టించలేదు
సి) ప్రాచీన కాలానికి చెంది ఉండటం డి) పైవన్నీ

8. కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలను గురించిన చర్చలు ఉన్న వేద భాగం?
ఎ) అరణ్యకాలు బి) బ్రాహ్మణాలు
సి) ఉపనిషత్తులు డి) ఏవీకావు

9. భారత ఆధ్యాత్మిక చింతనకు మూలాధారాలు?
ఎ) ఉపనిషత్తులు బి) అరణ్యకాలు
సి) ఉపవేదాలు డి) బ్రాహ్మణాలు

10. ప్రపంచంలో అతి ప్రాచీన గ్రంథం?
ఎ) రుగ్వేదం బి) జెండ్ అవెస్తా
సి) ఓల్డ్ టెస్ట్‌మెంట్ డి) పంచ్‌జంగ్

11. రుగ్వేదానికి సంబంధించి కింది వాటిలో వాస్తవాన్ని గుర్తించండి?
ఎ) రుగ్వేదంలో మండలాలు 10
బి) రుగ్వేదంలో శ్లోకాలు 1028
సి) రుగ్వేదంలో 1028 సార్లు ప్రయోగించిన పదం 'ఓం'
డి) పైవన్నీ

12. పురుష సూక్తంలో చాతుర్వర్ణ వ్యవస్థను ప్రస్తావించిన వేదం?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

13. రుగ్వేదంలో ప్రస్తావించిన జంతువు, ముఖ్యనదిని పేర్కొనండి?
ఎ) ఆవు - గంగానది బి) ఏనుగు - సింధునది
సి) పులి - గంగానది డి) సింహం - సరస్వతి

14. ఆంధ్రుల ప్రస్తావన ఉన్న ఐతరేయ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

15. సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?
ఎ) సంగీతం బి) మధురం సి) గీతం డి) శ్రావ్యం

16. బ్రాహ్మణాల్లో పెద్దదైన శతపథ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం
సి) సామవేదం డి) అధర్వణవేదం

17. 'సత్యమేవ జయతే' అనే వాక్యం ఉన్న మండూక ఉపనిషత్తు ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

18. కింది వాటిలో అధర్వణవేదానికి సంబంధించి వాస్తవం ఏది?
ఎ) ఆయుర్వేద వైద్యానికి నిలయం
బి) మంత్రాలు, వశీకరణ శక్తులకు నిలయం
సి) గణిత శాస్త్రానికి నిలయం డి) పైవన్నీ

19. కింది వాటిలో వేదాంగాలు, వాటి అంశాల సరిజత క్రమం.

1. కల్ప	ఎ. సక్రమ ఉచ్ఛారణ
2. శిక్ష	బి. సూత్రాలు
3. నిరుక్త	సి. స్వర ఉచ్ఛారణ
4. ఛందస్సు	డి. భాషోత్పత్తి
5. జ్యోతిష్యం	ఇ. భవిష్యత్ తరం

ఎ) ఎ, బి, సి, డి, ఇ బి) ఇ, డి, సి, బి, ఎ
సి) బి, ఎ, డి, సి, ఇ డి) ఎ, డి, సి, ఇ, బి

20. కింది వాటిలో ప్రాచీన కాలం నాటి నదులను నూతన పేర్లతో జతపరచండి.
ఎ) అస్కిణి - చీనాబ్ బి) సురాపి - సరస్వతి
సి) సుతుద్రి - సట్లెజ్ డి) పైవన్నీ

21. ఆర్యుల రాజ్యాలకు గల పేరు?
ఎ) నగర రాజ్యాలు బి) తెగల రాజ్యాలు
సి) ఉన్నత రాజ్యాలు డి) వలస రాజ్యాలు

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ హిస్టరీ

22. ఆర్య తెగల మధ్య జరిగిన చారిత్రక యుద్ధం?
ఎ) దశరాజగణ యుద్ధం బి) తెగ రాజుల యుద్ధం
సి) కురుక్షేత్ర యుద్ధం డి) ఏదీకాదు

23. దశరాజగణ యుద్ధంలో విజయం సాధించిన భరత తెగ పాలకుడు?
ఎ) సుదాముడు బి) శత్రుఘ్నుడు సి) తక్షుడు
డి) భరతుడు

24. ఆర్యుల పరిపాలనలో వివిధ స్థాయులను తెలిపే పాలన క్రమం.
ఎ) గ్రామ - విష్ - కుల - జన
బి) కుల - గ్రామ - విస్ - జన
సి) జన - కుల - విష్ - గ్రామ
డి) విస్ - గ్రామ - కుల - జన

25. ఆర్యుల కాలంలో సభ, సమితుల కర్తవ్యం?
ఎ) పన్నుల వసూళ్ల బి) సలహా సంస్థలు
సి) శాసన సంస్థలు
డి) గ్రామ పాలన సంస్థలు

26. రుగ్వేదం కాలంలో అత్యంత ప్రాముఖ్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగి?
ఎ) సేనాని బి) యువరాజు
సి) పురోహితుడు డి) గ్రామణి

27. ఆర్యుల కాలంలో ప్రజాస్వామ్య విధానానికి నిదర్శనంగా నిలిచే లక్షణం?
ఎ) గ్రామ పాలన బి) రాజును ఎన్నుకోవడం
సి) స్త్రీలకు ఉన్నత అవకాశాలు ఇవ్వడం
డి) కుల వ్యవస్థ లేకపోవడం

28. తెగలోని ప్రజలందరికీ సభ్యత్వం కలిగి, రాజన్‌ను ఎన్నుకొనే సంస్థ?
ఎ) సభ బి) సమితి
సి) విదాథ డి) గణ

29. రుగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి?
ఎ) వ్యవసాయం బి) వ్యవసాయం
సి) పశుపోషణ డి) వాణిజ్యం

30. పశువుల మందల కోసం ఆర్య తెగల మధ్య జరిగే యుద్ధాలు?
ఎ) పాణీలు బి) గోవిష్టులు సి) గవిష్టి డి) గణాలు

31. ఆర్యులకాలంలో పరిపాలన అధికారులు, విధులకు సంబంధించి సరైనది?
ఎ) గూఢచారి - స్పాస బి) రక్షక భటుడు - జీవగృభ
సి) పచ్చిక మైదానాల పర్యవేక్షకుడు - వ్రజపతి
డి) పైవన్నీ

32. ఆర్యుల కాలంలో సోమ, సుర అనేవి?
ఎ) గ్రామసభలు బి) రెవెన్యూ డివిజన్లు
సి) మత్తు పానీయాలు డి) న్యాయస్థానాలు

33. రుగ్వేద ప్రజలు తమ రక్షణ కోసం రాజుకు చెల్లించే పన్ను?
ఎ) బలి బి) భాగ సి) సుల్క డి) పైవన్నీ

34. రుగ్వేద కాల యుద్ధాల్లో తరచూ వాడే పదం 'పురచరిష్ను' అంటే?
ఎ) పదాతి దళాలు బి) రథాల వరుసలు
సి) అశ్విక దళాలు డి) కదిలే కోటలు

35. ఆర్యుల కాలంలో విశ్వవర, లోపాముద్ర, గార్గి, ఘోష్ అనేవారు?
ఎ) వేద పండితులు బి) మహిళా విద్వాంసులు
సి) మహిళా పాలకులు డి) రాజు బంధువులు

36. ఆర్యులు ఎక్కువగా ధరించే వస్త్రాలు?
ఎ) పట్టు వస్త్రాలు బి) నూలు వస్త్రాలు
సి) ఉన్ని వస్త్రాలు డి) పైవన్నీ

37. ఆర్యుల ఆభరణంగా, ప్రమాణిక ద్రవ్యంగా చెలామణి అయినది?
ఎ) నిష్కం బి) శతమానం సి) కర్షాపణం డి) సువర్ణం

38. ఆర్యులు గుర్రాలను ఎక్కువగా ఏ కార్యక్రమాలకు ఉపయోగించారు?
ఎ) వ్యవసాయం బి) యుద్ధాలు
సి) రథ పందేలు డి) రవాణా

39. ఆర్యులకు సంబంధించి వస, అభివస, నివి అనేవి దేనికి సంబంధించినవి?
ఎ) వస్త్రాలు బి) ఆహార పదార్థాలు
సి) పన్నులు డి) నాణేలు

40. ఆర్యుల ప్రధాన ఆరాధ్య దైవం?
ఎ) ఇంద్రుడు బి) బ్రహ్మ
సి) మహేశ్వరుడు డి) శ్రీరాముడు

41. రుగ్వేద ఆర్యులు ఇంద్రుడిని ఏ పేరుతో పూజించేవారు?
ఎ) విజయుడు బి) పురంధరుడు
సి) వజ్రాయుధుడు డి) సురరాజు

42. సర్వాంతర్యామిగా, నీతి పాలకుడిగా ఆర్యులు ఏ దేవుణ్ని ఆరాధించారు?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు
సి) అశ్విని దేవతలు డి) అగ్ని

43. ఆర్యులు మధ్యవర్తి, పథకృత అనే పేర్లతో ఆరాధించే దైవం?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు సి) అగ్ని డి) సోముడు

44. నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు అనుసరించిన మతాన్ని 'హెనోథియిజం' అంటారు. దాని అర్థం?
ఎ) ప్రకృతి ఆరాధన బి) దేవుడు సర్వాంతర్యామి
సి) అన్ని మతాలు ఒక్కటే
సి) దేవుడు ఒక్కడే, రూపాలు వేరు

45. రాజకీయ అంశాల్లో రుగ్వేద, మలివేద కాలాల మధ్య తేడాల్లో సరైనది.
ఎ) రాజన్ విరాట్, సామ్రాట్ బిరుదులు ధరించారు
బి) సభ, సమితులు ప్రాధాన్యం కోల్పోయాయి
సి) మహిళల స్వేచ్ఛ అడుగంటింది డి) పైవన్నీ

46. పురోహితుడికి వధువును కానుకగా ఇవ్వడాన్ని ఏ వివాహంగా పరిగణిస్తారు?
ఎ) ఆర్ష వివాహం
బి) దైవ వివాహం
సి) బ్రహ్మ వివాహం
డి) ప్రజాపత్య వివాహం

47. వరకట్నం, కన్యాశుల్కం లేకుండా జరిగే వివాహాలను ఆర్యుల కాలంలో ఏమని పిలిచేవారు?
ఎ) ఆర్ష వివాహం
బి) అసుర వివాహం
సి) ప్రజాపత్య వివాహం
డి) బ్రహ్మ వివాహం


ఎస్.రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

48. భారతదేశంలో క్రీ.పూ. 1000లో ఇనుమును కనుగొన్న ప్రాంతం?
ఎ) గాంధార బి) తక్షశిల సి) వారణాసి డి) గిరివ్రజం

49. మలివేద కాలంలో విధులు నిర్వహించే ఉద్యోగుల్లో సరైనది.
ఎ) సంగ్రాహిత - కోశాధికారి
బి) బాగదుమ - పన్నుల వసూళ్ల
సి) అక్షవహ - జూదగృహ పర్యవేక్షణ డి) పైవన్నీ

50. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే గ్రంథాలు వాటి సంఖ్యను తెలిపే సరైన క్రమం?
ఎ) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
బి) వేదాలు 4, ఉపవేదాలు 5, ఉపనిషత్తులు 100, పురాణాలు 3
సి) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 100, పురాణాలు 21
డి) వేదాలు 4, ఉపవేదాలు 6, ఉపనిషత్తులు 108, పురాణాలు 18

51. పంచమవేదం, జయసంహితగా పేరుపొందిన భారత ఇతిహాస గ్రంథం?
ఎ) రామాయణం బి) మహాభారతం
సి) భాగవతం డి) ఏదీకాదు

52. కురుక్షేత్రంలో కౌరవ పాండవుల మధ్య చారిత్రక యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.800 బి) క్రీ.పూ.750
సి) క్రీ.పూ.700 డి) క్రీ.పూ.620

సమాధానాలు

1) సి	12) ఎ	23) ఎ	34) డి	45) డి
2) డి	13) డి	24) బి	35) బి	46) బి
3) బి	14) ఎ	25) బి	36) సి	47) సి
4) డి	15) డి	26) సి	37) ఎ	48) ఎ
5) బి	16) బి	27) బి	38) ఎ	49) డి
6) బి	17) డి	28) బి	39) ఎ	50) ఎ
7) బి	18) డి	29) సి	40) ఎ	51) బి
8) సి	19) సి	30) సి	41) బి	52) బి
9) ఎ	20) డి	31) డి	42) బి	
10) ఎ	21) బి	32) సి	43) సి	
11) డి	22) ఎ	33) ఎ	44) డి	

అడ్మిషన్స్

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16

వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

మ్యాట్ - ఫిబ్రవరి 2018

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మేనేజ్‌మెంట్ సంస్థల్లోని ఎంబీఏ, పీజీడీఎం కోర్సుల్లో ప్రవేశానికి ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఎఐఎంఎ) దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా అర్హులే.

ఎంపిక: మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4 (పేపర్ బేస్డ్ టెస్ట్), 2018 ఫిబ్రవరి 10 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 26

వెబ్‌సైట్: http://apps.aima.in/matfeb18/

సినిమాలు

కమల:	ఒక్కక్షణం
నటరాజ్ ఏ/సీ:	ఎంసీఏ
సాయికృప :	టు కంట్రీస్

బులియన్

బంగారం :
రూ. 30,500(24 క్యారెట్లు-10గ్రా)
రూ. 28,060(22 క్యారెట్లు-10గ్రా)
వెండి: రూ.40,000(కేజీ)

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ సరఫరా తేదీ-ఫోన్ నెం.-ఆన్‌లైన్ నెం.
జయసంతోషి 25.12.17వరకు 222359, 223492; 9848824365
అన్నపూర్ణ 27.12.17వరకు 225500, 225400; 9666023456
శ్రీరామసత్య 31.12.17వరకు 225666;9848824365

సంక్షిప్తం

గోదాదేవికి ప్రత్యేక అభిషేకాలు



విశేషాలంకరణలో గోదాదేవి

జగ్గయ్యపేట, జనవరి 5: పట్టణంలో శ్రీరంగనాయక స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గోదాదేవికి ప్రత్యేక తిరుమంజనం నిర్వహించారు. వివిధ రకాల పండ్లరసాలు, పాలు, పంచామృతాలతో అమ్మవారికి భక్తులు పెద్ద ఎత్తున అభిషేకాలు చేశారు. దేవస్థానం ఈవో సుబ్రహ్మణ్యం వంశ పారంపర్య ధర్మకర్తలు శ్రీరాం కుటుంబీకులు, భక్తబృందం పాల్గొన్నారు.

తిరుప్పావై గోష్టి



విశేషాలంకరణలో
వేణుగోపాల కృష్ణస్వామి

జగ్గయ్యపేట, జనవరి 5: పట్టణంలో ఆకులవారి వీధిలోఉన్న వేణుగోపాల కృష్ణ మందిరంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా భగవద్రామానుజ గోష్టి వ్యవస్థాపకులు డాక్టర్ టీఎల్ఎన్ ఆచార్యులు స్వామి ఆధ్వర్యంలో తిరుప్పావై గోష్టి నిర్వహించారు. భక్తబృందం గోదాదేవి విరచిత పాశురాల పఠనం, లలితా, విష్ణుసహస్ర నామ పారాయనం చేశారు. అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగింది.

వాల్ పోస్టర్ విడుదల

జగ్గయ్యపేట, జనవరి 5: దవళేశ్వరం నుంచి పోలవరంకు పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి 7వ తేదీ నుంచి చేపట్టిన మహాపాదయాత్రను జయప్రదం చేయాలని జగ్గయ్యపేట నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు పిలుపు నిచ్చారు. శుక్రవారం మహాపాదయాత్ర వాల్ పోస్టర్లను విడుదల చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి వ్యయాన్ని కేంద్రమే భరించాలని, నిర్వాసితులకు న్యాయం చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్నాటి అప్పారావు, చల్లా వైకుంఠరావు, డి.వీరభద్రరావు తదితరులు చెప్పారు.



వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న కాంగ్రెస్ నేతలు

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం



రేషన్ కార్డు మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే తాతయ్య, చైర్మన్ ఇంటూరి, వైస్‌చైర్మన్ అక్బర్

జగ్గయ్యపేట, జనవరి 5: సంక్షేమం, అభివృద్ధి రెండింటికి ప్రాధాన్యత ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ప్రశంసించారు. శుక్రవారం పురపాలకసంఘ పరిధిలో పదో వార్డులో చైర్మన్ ఇంటూరి రాజగోపాల్, వైస్‌చైర్మన్ మహ్మద్ అక్బర్‌లతో కలిసి వార్డుసభలో పాల్గొన్నారు. ఓ వైపు నదుల అనుసంధానంతో భారీ ప్రాజెక్టులు నిర్మిస్తునే మరో వైపు ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి, వ్యక్తిగత ప్రయోజనం కల్పించే అనేక పథకాలను సమర్ధవంతంగా పని చేస్తుందన్నారు. జన్మభూమి పథకం ద్వారా ప్రజల వద్దకు అధికారులను పంపి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా చంద్రన్న బీమా చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

● **జగ్గయ్యపేటరూరల్‌లో...:** గ్రామంలో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువస్తే సంబంధిత శాఖలద్వారా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ అన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కె.అగ్రహారం, ముక్త్యాల గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. ముక్త్యాల గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలలోని సమస్యలు తెలుసుకొని అభివృద్ధి పరిచేందుకే జన్మభూమి గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ఈ సభలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. చిన్నారులచే కవితా సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గంటా వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు ఐదుమల్ల సుశీల, యండ్రాజు కుసుమకుమారి, కృష్ణారావు, ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ నరసింహారావు, సీడీపీవో గ్లోరి, తదితరులు పాల్గొన్నారు.



కె అగ్రహారంలో ప్రసంగిస్తున్న మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ

● జన్మభూమి కార్యక్రమాలు మండలంలోని గ్రామాలలో ఉత్సాహంగా జరుగుతున్నాయి. శుక్రవారం విద్యా వికాసం, అంశంపై ఆయా గ్రామాలలో చర్చలు నిర్వహించారు. ఆటల పోటీలు, విద్యార్థులు తయారుచేసిన పరికరాలు సందర్శనతో పాటు గ్రామాలలో ర్యాలీలు నిర్వహించారు. రావిరాల పాఠశాల విద్యార్థులు జయంతిపురం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన నృత్య ప్రదర్శన గ్రామస్థులను అలరించింది. కార్యక్రమంలో ఈవో మాధవి, వీఆర్‌వో శ్రీనివాసరావు, సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● **పెనుగంచిప్రోలులో...:** రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పేర్కొన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ చింతల వెంకట సీతారామయ్య అధ్యక్షతన శుక్రవారం జరిగిన జన్మభూమి గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తుందన్నారు. స్వశక్తి సంఘాలకు రుణాలను, కొత్తగా మంజూరు చేసిన రేషన్‌కార్డులను, స్కాలర్ షిప్‌లను, చంద్రన్నబీమా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వెల్ది జ్యోతి, జడ్పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవి, డీసీ చైర్మన్ వేగినేటి గోపాలకృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్‌బాబు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి చంద్రశేఖర రెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఈశ్వరరావు, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు కోడె క్రాంతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎంవై దాస్, వైద్యాధికారి అనిల్‌కుమార్, జన్మభూమి గ్రామ కమిటీ సభ్యులు, వైసీపీ నేతలు కాకాని హరి, డేరంగుల శ్రీనివాసరావు, శంకర్, కంచేటి రమేష్ పాల్గొన్నారు.

▸▸ జన్మభూమిలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



పెనుగంచిప్రోలులో సామూహిక సీమంతాలలో ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



సాంస్కృతిక ప్రదర్శన చేస్తున్న చిన్నారులు



కె అగ్రహారంలో సభా పర్వంలో చిన్నారులు



జయంతిపురంలో చిన్నారుల నృత్యం

జన్మభూమి కమిటీలు రద్దు చేయాలి: చైర్మన్ ఇంటూరి

జగ్గయ్యపేట, జనవరి 5: రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న జన్మభూమి కమిటీలను రద్దు చేయాలని పురపాలకసంఘ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ సీఎంను కోరారు. శుక్రవారం 11, 12 వార్డుల్లో జరిగిన జన్మభూమి సభల్లో పాల్గొన్న ఆయన అర్జిదారుల అర్హత, అనర్హతలను తెలుసుకునేందుకు అధికార యంత్రాంగం ఉండగా, జన్మభూమి కమిటీల జోక్యం వల్ల అర్హులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కమిటీలు రద్దు చేయాలని కోరారు. సభలలో వార్డు కౌన్సిలర్ చారుగుండ్ల కొండా, వేముల వెంకటకుమారి, టీడీపీ ఫ్లోర్‌లీడర్ యలమంచిలి రాఘవ, కమిషనర్ పీ.రమేష్, స్పెషలాఫీసర్ కేఎస్ బాబు తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి సభలో మాట్లాడుతున్న చైర్మన్ ఇంటూరి

ఎడ్లబండ్ల రైతులతో ఎస్సై ప్రత్యేక సమావేశం



ఎడ్ల బండ్ల రైతులతో సమావేశం నిర్వహిస్తున్న ఎస్సై అవినాష్

పెనుగంచిప్రోలు: జనవరి 5: తిరుపతమ్మ అమ్మవారి రంగుల మహోత్సవంలో ఎడ్ల బండ్లు కట్టే రైతులతో ఎస్సై ఎ.అవినాష్ శుక్రవారం రాత్రి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ఈ నెల 8వ తేదీన జరగనున్న ఎడ్లబండ్లకు విద్యుత్ అధికారులు సూచించినట్టుగా విద్యుదీకరణ చేయాలన్నారు. ఎడ్ల బండ్లు జగ్గయ్యపేట రంగుల మండపం వద్దకు చేరుకొనే వరకూ తప్పని సరిగా లాటరీ ద్వారా ఎంపికైన రైతులు ఉండాలని, అధికారులకు సహకరించాలని సూచించారు.

9న ధర్నాను జయప్రదం చేయాలి : ఉపాధ్యాయ సంఘాలు

నూజివీడు రూరల్, జనవరి 5: సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 9వ తేదీన మండల కేంద్రాల్లో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలంటూ కరపత్రాలను శుక్రవారం ఎన్జీవో హోమ్‌లో ఆవిష్కరించారు. కార్యదర్శి టి. శ్రీనివాసబాబు, పశ్చిమకృష్ణా అధ్యక్షుడు అలగ్జాండర్, యూటీఎఫ్ అధ్యక్షుడు సాకా రవి, ఎస్టీయూ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ఎం.వి.విరూపాక్షరావు, వై.వి.రామారావు, ఎస్.వి.శ్రీనివాస్ పాల్గొన్నారు.


కరపత్రాల ఆవిష్కరణ

సంక్షిప్తం


విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పిస్తున్న ముద్దరబోయిన తదితరులు

అంబేద్కర్ విధానాలు యువతకు ఆదర్శం కావాలి

ఆగిరిపల్లి, జనవరి 5: అంబేద్కర్ పోరాటం అనుసరణీయమైనదని ఆయన వ్యక్తిత్వం నేటి యువతకు ఆదర్శం కావాలని మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. చిన్నాగిరిపల్లి ఎస్సీకాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాలకు సమాజంలో సముచిత స్థానాన్ని ప్రసాదించిన మహోన్నతవ్యక్తి అంబేద్కర్ అన్నారు. కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ డ్వామా కరుణాకర్‌రావు విగ్రహాన్ని అందజేశారు. సర్పంచ్ బడుగు సమాధానం, తోటపల్లి సర్పంచ్ ఆరేపల్లి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు చిట్నేని వెంకటశివ రామకృష్ణారావు, బడుగు సోమయ్య, కొండా మంగయ్య, తోటపల్లి మాజీ సర్పంచ్ మండవా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన

నిరసన

విస్సన్నపేట, జనవరి 5: శ్రీరామ్మూర్తి ఆటోవర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో 'రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ 2014' పార్లమెంట్‌లో ఆమోదించటాన్ని నిరసిస్తూ శుక్రవారం ఆందోళన నిర్వహించారు. రవాణా రంగాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ఈ చట్టాన్ని తీసుకువచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి పి.గోపి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అందజేత

ముసునూరు, జనవరి 5: చింతలవల్లి గ్రామానికి చెందిన పల్లెపాం సునీత గురువారం మృతి చెందారు. చంద్రన్న బీమాలో సభ్యురాలు కావడంతో తొలివిడతగా రూ.ఐదు వేలు బీమామిత్ర హెలీనా, బుక్‌కీపర్లు లక్ష్మణరావు అందజేశారు.

సాగులో విప్లవాత్మక మార్పులకు ప్రణాళికలు

▸▸ జన్మభూమిలో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్, ప్రత్యేకాధికారి ప్రసాద్

చాట్రాయి, జనవరి 5: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటానికి సాగులో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా కృషిచేస్తున్నదని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్, ప్రత్యేకాధికారి ప్రసాద్ అన్నారు. పోలవరంలో శుక్రవారం సర్పంచ్ సత్యనారాయణరాజు అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ప్రసాద్ మాట్లాడుతూ పెద్దఎత్తున వ్యవసాయ యాంత్రీకరణకు, ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు తెలిపారు.

ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి..

పోలవరంలో 2011లో ఇళ్ల స్థలాల కోసం భూసేకరణ జరిపి లేఅవుట్ చేయకపోవడంతో ఆ భూమి నిరుపయోగంగా ఉందని, వెంటనే లేవుట్‌చేసి పేదలకు పంపిణీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము ఆనంద్ ప్రత్యేకాధికారికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన జన్మభూమి ముగిసిన తరువాత లేవుట్‌చేసి అర్హులకు పంపిణీ చేయాలని తహసీల్దార్ బాలకృష్ణారెడ్డిని ఆదేశించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఎంపీడీవో వెంకటరమణ, టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మందపాటి బసవారెడ్డి, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు మరిడి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పరసా నాంచారమ్మ, కాలసాని మహాలక్ష్మి పాల్గొన్నారు.


పోలవరంలో ప్రత్యేకాధికారికి వినతిపత్రం అందజేస్తున్న పేదలు


అమ్మవారిగూడెంలో సంక్రాంతి కానుకల పంపిణీ

పోతనపల్లిలో విద్యావికాస ర్యాలీ

పోతనపల్లిలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం విద్యావికాస ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న ఉచిత విద్యపథకాల గురించి విద్యవల్ల ఉపయోగాల గురించి ఉపాధ్యాయులు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్యపాల్గొన్నారు.

సమస్యలకు పరిష్కారం చూపుతున్న గ్రామసభలు : ప్రసాద్

ఆగిరిపల్లి, జనవరి 5: సమస్యలకు పరిష్కారం చూపుతున్నందున గ్రామస్థులు జన్మభూమి గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేకాధికారి పి.ఎస్.ఎ.ప్రసాద్ అన్నారు. సగ్గూరు, నరసింగపాలెం, అమ్మవారిగూడెం గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు జరిగాయి. ప్రసాద్ మాట్లాడుతూ విద్యావికాసం కోసం ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందన్నారు. బాలికలకు సైకిళ్ల పంపిణీ, డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు, పేద విద్యార్థుల విదేశీవిద్యకు ఆర్థిక సహాయం తదితర వాటితోవిద్యాభివృద్ధికి కృషిచేస్తోందన్నారు. ఐదు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. తహసీల్దార్ సి.హెచ్.ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో గౌసియాబేగం, మండల టీడీపీ అధ్యక్షుడు కొండా మంగయ్య, కలటూరు సర్పంచ్ లాము విజయశ్రీ, అమ్మవారిగూడెం సర్పంచ్ జలసూత్రం కృష్ణనారాయణ, నరసింగపాలెం సర్పంచ్ జంగం మోహన్‌రావు, ఎంపీటీసీ సభ్యుడు అప్పికట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో ముగ్గుల పోటీలు

నూజివీడు రూరల్, జనవరి 5: వెంకటాద్రిపురంలోని నూజివీడు పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించి సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. పాలడుగు పార్వతిదేవి (నున్న) కళాశాల నిర్వహించిన కార్యక్రమంలో కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, క్విజ్, అంతాక్షరి తదితర వాటిని నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పాలిటెక్నిక్ కళాశాల డైరెక్టర్ కె.రమేష్, ప్రిన్సిపాల్ ఎం.లక్ష్మీనారాయణ వైస్ ప్రిన్సిపాల్ వి.ఎస్.రాజు, పాలడుగు పార్వతీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రాఘవేంద్రసాయి తదితరులు పాల్గొన్నారు.



సంపద తయారీ కేంద్రాల నిర్మాణం త్వరగా పూర్తిచేయండి

▸▸ ప్రత్యేకాధికారి వెంకటేష్

ముసునూరు, జనవరి 5: పంచాయతీలకు ఆదాయ వనరులు సమకూర్చడంతోపాటు పారిశుధ్య మెరుగుకు ప్రభుత్వం చేపట్టిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని డ్వామా పీడీ, మండల ప్రత్యేకాధికారి వెంకటేష్ అన్నారు. వలసపల్లిలో శుక్రవారం కేంద్రం నిర్మాణ పనులు, సీసీ రోడ్ల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ సర్పంచ్, కార్యదర్శి సమన్వయంతో నిర్మాణాలను వేగవంతం చేసి వినియోగంలోకి తీసుకువస్తే స్వచ్ఛగ్రామాల సాధనతోపాటు సంపూర్ణ పారిశుధ్యం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


నిర్మాణ పనులను పరిశీలిస్తున్న వెంకటేష్ తదితరులు

పాలకులు పట్టించుకోరేం

మంచినీటి ఎద్దడితో జనం ఇక్కట్లు

(ముసునూరు)

ముసునూరు నగరాలా చెరువులోని మంచినీటిబోరు నిరుపయోగంగా మారింది. దాంతో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరునెలల కితం మరమ్మతులకు గురవ్వడంతో పంచాయతీ పాలకులు, అధికారులు తమకేమిపట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గ్రామంలో తాగునీటికి ఎద్దడి ఎర్పడి నానా అవస్థలు పడుతున్నట్లు స్థానికులు అంటున్నారు. ప్రస్తుతం గ్రామంలో నీరు సరఫరా చేసే ఐదు మంచినీటి బోర్లులో విద్యుత్ మోటార్లు 500 నుంచి 600 అడుగుల్లో ఉండటంతో నీటి సరఫరా కష్టతరంగా మారింది. అధికారులు, పాలకులు స్పందించి నిరుపయోగంగావున్న బోరును వినియోగంలోకి తీసుకువస్తే తాగునీటికి ఇబ్బందులు తొలుగుతాయని గ్రామస్థులు మొరపెడుతున్నారు. రానున్న కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అయినా బోరును వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.


ముసునూరులో నిరుపయోగంగా మంచినీటి బోరు

సినిమాలు

ద్వారకా	- హలో
తిరుమల	- ఎంసీఏ
సత్యనారాయణ	- 2 కంట్రీస్
మినీసత్యనారాయణ	- ఒక్క క్షణం

కూరగాయల సమాచారం

వంగ రూ.17, టమాట రూ.10, బెండ రూ.22, బీర రూ.28, కాకర రూ.22, పచ్చిమిర్చి రూ.21, దోస రూ.20, దొండ రూ.20, చిక్కుడు రూ.42, బంగాళదుంప రూ.14, చేమదుంప రూ.36, కంద రూ.26, ఉల్లిపాయలు రూ.39, ఆకుకూరల కట్ట రూ.2.

కత్తి కట్టి కోడి పందేలు వేస్తే చర్యలు : ఎస్సై

విస్సన్నపేట, జనవరి 5: కత్తికట్టి కోడిపందాలు నిర్వహిస్తే కఠినచర్యలు ఉంటాయని ఎస్సై బి.తులసీధర్ హెచ్చరించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం కోడిపందాల నిర్వాహకులు, గ్రామస్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పందేలు సంప్రదాయం పద్ధతిలో నిర్వహించుకుంటే ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, కారు నడిపేవారు, అందులో ప్రయాణికులు బెల్టు ధరించాలన్నారు.

రాజకీయాలకు అతీతంగా పథకాల అమలు

జన్మభూమిలో ముద్దరబోయిన

ముసునూరు, జనవరి 5: రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించటమే ప్రభుత్వ లక్ష్యమని నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. వలసపల్లి, గుళ్ళపూడిల్లో శుక్రవారం సర్పంచ్‌లు కొండపల్లి యాకోబు, ఊరకర్ణం వల్లీశాంతకుమారి అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలు జరిగాయి. జన్మభూమి ప్రత్యేకాధికారి ఎ.వెంకటేష్ ప్రతిజ్ఞ చేయించారు. వలసపల్లిలో ముద్దరబోయిన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి నెలకు రూ.10వేలు సమకూర్చే విధంగా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా కృషిచేస్తోందన్నారు. ప్రతిపక్ష నాయకులు గ్రామసభల్లో గందరగోళాన్ని సృష్టించకుండా ప్రజాసమస్యలను అధికారుల దృష్టికి తీసుకునివచ్చి పరిష్కారానికి తమవంతు కృషిచేయాలన్నారు. గుళ్ళపూడిలో డ్వామా పీడీ, మండల ప్రత్యేకాఅధికారి ఎ.వెంకటేష్ మాట్లాడుతూ 15భద్రతా అంశాలపై ప్రజలు మరింత అవగాహన పెంచుకుని తమ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవాలన్నారు. ఆరోగ్యశాఖ నిర్వహించిన శిబిరంలో 150మందికి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. నూతన రేషన్‌కార్డులతో పాటు చంద్రన్న కానుక, విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులు ఎంపీపీ మల్లిపెద్ది విజయమధుసూదన్‌రావు, జడ్పీటీసీ సభ్యుడు చిలుకూరి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కె.పార్థసారథి, తహసీల్దార్ కె.బి.సీతారామ్ పంపిణీ చేశారు. సామూహిక సీమంతాలు, చిన్నారులకు బోగిపండ్లను పోశారు. వలసపల్లిలో 39అర్జీలు, గుళ్లపూడిలో 210 అర్జీలు వచ్చినట్లు ఏఎస్‌వో దుర్గాప్రసాద్ తెలిపారు. తెలుగురైతు జిల్లా అధ్యక్షుడు చిట్నేని శివరామకృష్ణ, మాజీ ఎంపీపీ కొల్లి వెంకటనర్సమ్మ, గంగారామ్, టీడీపీ నాయకులు దేవినేని ఢలరామ్, మెదరమెట్ల సురేంద్ర, గద్దె రఘుబాబు, సీఐ రామ్‌కుమార్, ఈవోపీఆర్డీ శంకర్‌రావు పాల్గొన్నారు.



వలసపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న ముద్దరబోయిన



సీతారాంపురంలో సీఎం ప్రసంగాన్ని తిలకిస్తున్న అధికారులు

సీఎం ప్రసంగం వీక్షణ

నూజివీడు రూరల్, జనవరి 5: ఎంఎన్‌పాలెం, పల్లెర్లమూడి, సీతారాంపురం గ్రామాల్లో శుక్రవారం సర్పంచ్‌లు దాసరి శ్రీలేఖ, యనమదల ఉషారాణి, లింగమనేని సత్యవాణిల అధ్యక్షతన గ్రామసభల జరిగాయి. అధికారులు తమశాఖల పనితీరును, అభివృద్ధి పనులను వివరించడంతోపాటు సమస్యలపై అర్జీలను స్వీకరించారు. పల్లెర్లమూడి జడ్పీ హైస్కూల్‌లో సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని తిలకించేందుకు ఏర్పాటుచేసిన భారీ స్ర్కీన్‌ను జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమా ప్రారంభించారు. నియోజకవర్గ జన్మభూమి కార్యక్రమ ఇన్‌చార్జి కె. శారదాదేవి, అధికారులు పాల్గొన్నారు. సీతారాంపురంలో ఎంపీడీవో పి.అనురాధ, డీఎఫ్‌వో బెనర్జీ గ్రామస్థులకు ముఖ్యమంత్రి ప్రసంగాన్ని టీవీ ద్వారా చూపించారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో సీఎం సహాయనిధి నుంచి వైద్య ఖర్చుల నిమిత్తం లక్షలాది రూపాయలు నిరుపేదలకు ప్రభుత్వం అందజేస్తుందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. 20 మందికి మంజూరైన రూ.7,92,150లకు సంబంధించిన చెక్కులను శుక్రవారం అందజేశారు.



సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీ ప్రతినిధి బృందం

పుల్రేల సమస్యలపై ఎంపీ ఆరా

విస్సన్నపేట, జనవరి 5: పుల్రేలలో సమస్యలు, అభివృద్ధి పనుల గురించి విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) ప్రత్యేక బృందాన్ని శుక్రవారం పంపారు. పంచాయతీకి వచ్చిన ఎంపీ పీఏ బి.శ్రీనివాసరావు, రాజీవ్ బృందం విస్సన్నపేటలో పర్యటించారు. తిరువూరు ఎఎంసీ డైరెక్టర్ తేర్ల శ్రీనివాసరావు, మారెమ్మ దేవస్థానం చైర్మన్ అరిగే శ్రీనివాసరావు, తెలుగుయువత జిల్లా నాయకులు బెజవాడ నాని, బొడ్డు మారేశ్వరరావు సమస్యలను వివరించారు. సంపద కేంద్ర నిర్మాణ పనులు నాసిరకంగా జరుగుతున్నాయన్నారు. అనంతరం కోటిపల్లి, వీరరాఘవాపురం పంచాయతీ గ్రామాల్లో పర్యటించారు. వివరాలను నమోదు చేసుకుని ఎంపీకి అందజేస్తామన్నారు.

ప్రతి ఒక్కరూ చదువుకోవాలి: ఆర్డీవో

నూజివీడు, జనవరి 5: విద్య, సామాజిక వికాసం ఎంతో ప్రాధాన్యం ఉన్నవని ఆర్డీవో చెరుకూరి రంగయ్య అన్నారు. జన్మభూమి - మాఊరులో భాగంగా మున్సిపాల్టీలోని 9, 10, 11 వార్డుల్లో గ్రామసభలను నిర్వహించారు. పాల్గొన్న రంగయ్య మాట్లాడుతూ విద్యనేది మూడో నేత్రమన్నారు. ప్రతిఒక్కరూ చదువుకుని దేశపురోగభివృద్ధికి తోడ్పడాలన్నారు. అర్హులం దరికీ రేషన్‌కార్డులు మంజూరు చేస్తామన్నారు. ఒకే గృహంలో రెండు, మూడు కుటుంబాలు ఉంటే తెల్లరేషన్ కార్డు కోసం మీసేవ కేంద్రాల్లో ఈనెల 21వ తేదీన దరఖాస్తు చేసుకుంటే వెంటనే మంజూరు అవుతాయన్నారు. ఆన్‌లైన్ పోర్టబులిటీ సిస్టమ్ వచ్చినందున రేషన్‌కార్డు దారులు ఏ రేషన్‌షాపులో అయినా సరుకులు తీసుకోవచ్చన్నారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్నకానుకలు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఐసీడీస్ ఏర్పాటుచేసిన పౌష్టికాహారం స్టాల్‌ను పరిశీలించారు. చిన్నారులకు అన్న ప్రాసన చేసి ఆశీర్వదించారు. మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అన్నే మమత పాల్గొన్నారు.



రేషన్‌కార్డులు అందజేస్తున్న ఆర్డీవో రంగయ్య



ఉమాకు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు



వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ పరిశీలన



మంత్రి ఉమా, ముద్దరబోయినలకు గజమాలతో సత్కారం

జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమా పల్లెర్లమూడి, సీతారాంపురం గ్రామాల్లో జరిగిన జన్మభూమి గ్రామసభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న బీమా చెక్కులు, డ్వాక్రా మహిళలకు లింకేజీ రుణాలు పంపిణీ చేశారు. వ్యవసాయ, ఉద్యానశాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన ప్రారంభించారు. : నూజివీడు రూరల్

సంక్షిప్తం



దర్గాకు ప్రత్యేకాలంకరణ

ఘనంగా ఉరుసు మహోత్సవం

ఆగిరిపల్లి, జనవరి 5: హైస్కూల్ రోడ్డులోని హజరత్ మహబూబ్ సుభానీ 46వ ఉరుసు, గంధమహోత్సవం గురువారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలు చేసి దర్గా నుంచి గంధాన్ని ప్రధానవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. తీన్‌మార్, డప్పు వాయిద్యాలతో ముస్లింలు ఉత్సవంలో పాల్గొన్నారు. దర్గావద్ద అన్నసంతర్పణ చేశారు. కమిటీ సభ్యులు, ముస్లింలు భారీగా పాల్గొన్నారు.

ప్రొటోకాల్ తప్పనిసరిగా పాటించాలి

విస్సన్నపేట, జనవరి 5: జన్మభూమి సమావేశాల్లో అధికారులు తప్పనిసరిగా ప్రొటోకాల్ పాటించాలని వైసీపీ నాయకులు కోరారు. మండల పరిషత్ హాలులో ప్రత్యేకాధికారి ప్రసాద్‌బాబు, ఎంపీడీవో జి.రాణిలను శుక్రవారం కలిశారు. ఎంపీపీ బూక్యా రాణి, వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, వార్డు సభ్యులు నెక్కళపు కుటుంబరావు, జిల్లా నాయకులు చిరసాని ప్రకాష్, ఎస్సీసెల్ నాయకులు కోపూరి తిరుపతిరావు, మేకల రవి తదితరులు ప్రత్యేక సమావేశం అయ్యారు. జన్మభూమి గ్రామసభల్లో ప్రొటోకాల్ పాటించకపోవడంతో వివిధ కమిటీల పేర్లతో కొందరు వేదికలపై కూర్చుంటున్నారన్నారు.

వ్యాసరచన పోటీలు

ముసునూరు, జనవరి 5: గ్రామాల్లో ప్రత్యేకాధికారులు ఆధ్వర్యంలో శుక్రవారం విద్యావికాసం, ఓడీఎఫ్‌పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ముసునూరు జడ్పీ హైస్కూల్‌లో ఎంపీడీవో కె.పార్థసారధి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఓడీఎఫ్లస్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

చాట్రాయి, జనవరి 5: పోలవరం, పోతనపల్లి గ్రామాల్లో శుక్రవారం జరిగిన జన్మభూమి గ్రామసభల్లో రాష్ట్ర, జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు ఆర్.నాగేశ్వరరావు, రామకృష్ణ, తిరుపతయ్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ప్రత్యేకాధికారి ప్రసాద్, ఎంపీడీవో వెంకటరమణ, ఎంఈవో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?

ప్రాచీన భారతదేశ చరిత్ర

1. ఆర్యులు భారతదేశంలో స్థిరపడిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.2000 బి) క్రీ.పూ.1750
సి) క్రీ.పూ.1500 డి) క్రీ.పూ.1000

2. ఆర్యులు భారతదేశంలో నివసించిన తొలి ప్రాంతానికి గల పేరు?
ఎ) గంగా యమున అంతర్వేది బి) ఎగువ సింధు
సి) హిమాలయాలు డి) సప్తసింధు

3. ఆర్యులు స్థానికంగా నివాసం ఏర్పర్చుకొన్న సింధు ప్రజలను ఏ పేరుతో వ్యవహరించేవారు?
ఎ) ద్రవిడులు బి) దస్యులు
సి) పాణీలు డి) దేశీయులు

4. ఆర్యులు ఆగమనం, వారి స్వస్థలాలకు సంబంధించి, రచయితల అభిప్రాయంలో సరైనది?
ఎ) ఆర్యులు జన్మస్థలం యురేషియా - మాక్స్‌ముల్లర్
బి) ఆర్యుల తొలి నివాసం పర్షియా - రోడ్స్
సి) ఆర్యులు టిబెట్ ప్రాంతవాసులు - దయానంద సరస్వతి డి) పైవన్నీ

5. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వలసవచ్చారని పేర్కొంటూ 'ద ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ ఆర్యన్స్' గ్రంథాన్ని రచించింది?
ఎ) లాసెన్ బి) బాలగంగాధర్ తిలక్
సి) రాజారామ్మోహన్‌రాయ్ డి) ఎవరూ కాదు

6. ఆర్యుల గురించి, వారి ఇష్ట దైవాల గురించి తెలిపే భోగజ్‌కోయి శాసనాన్ని ఎక్కడ కనుగొన్నారు?
ఎ) టర్కీ బి) ఇరాన్ సి) ఇండోనేషియా డి) చైనా

7. ఆర్య సంస్కృతికి ప్రతీకమైన వేదాలను 'అపౌరుషేయాలు' అనడానికి కారణం?
ఎ) ప్రపంచంలో తొలి మత గ్రంథాలు కావడం
బి) వీటిని మానవులు సృష్టించలేదు
సి) ప్రాచీన కాలానికి చెంది ఉండటం డి) పైవన్నీ

8. కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలను గురించిన చర్చలు ఉన్న వేద భాగం?
ఎ) అరణ్యకాలు బి) బ్రాహ్మణాలు
సి) ఉపనిషత్తులు డి) ఏవీకావు

9. భారత ఆధ్యాత్మిక చింతనకు మూలాధారాలు?
ఎ) ఉపనిషత్తులు బి) అరణ్యకాలు
సి) ఉపవేదాలు డి) బ్రాహ్మణాలు

10. ప్రపంచంలో అతి ప్రాచీన గ్రంథం?
ఎ) రుగ్వేదం బి) జెండ్ అవెస్తా
సి) ఓల్డ్ టెస్టమెంట్ డి) పంచ్‌జంగ్

11. రుగ్వేదానికి సంబంధించి కింది వాటిలో వాస్తవాన్ని గుర్తించండి?
ఎ) రుగ్వేదంలో మండలాలు 10
బి) రుగ్వేదంలో శ్లోకాలు 1028
సి) రుగ్వేదంలో 1028 సార్లు ప్రయోగించిన పదం 'ఓం'
డి) పైవన్నీ

12. పురుష సూక్తంలో చాతుర్వర్ణ వ్యవస్థను ప్రస్తావించిన వేదం?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

13. రుగ్వేదంలో ప్రస్తావించిన జంతువు, ముఖ్యనదిని పేర్కొనండి?
ఎ) ఆవు - గంగానది బి) ఏనుగు - సింధునది
సి) పులి - గంగానది డి) సింహం - సరస్వతి

14. ఆంధ్రుల ప్రస్తావన ఉన్న ఐతరేయ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

15. సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?
ఎ) సంగీతం బి) మధురం సి) గీతం డి) శ్రావ్యం

16. బ్రాహ్మణాల్లో పెద్దదైన శతపథ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం
సి) సామవేదం డి) అధర్వణవేదం

17. 'సత్యమేవ జయతే' అనే వాక్యం ఉన్న మండోక ఉపనిషత్తు ఏ వేదంలో ఉంది?
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

18. కింది వాటిలో అధర్వణవేదానికి సంబంధించి వాస్తవం ఏది?
ఎ) ఆయుర్వేద వైద్యానికి నిలయం
బి) మంత్రాలు, వశీకరణ శక్తులకు నిలయం
సి) గణిత శాస్త్రానికి నిలయం డి) పైవన్నీ

19. కింది వాటిలో వేదాంగాలు, వాటి అంశాల సరిజత క్రమం.

1. కల్ప	ఎ. సక్రమ ఉచ్ఛారణ
2. శిక్ష	బి. సూత్రాలు
3. నిరుక్త	సి. స్వర ఉచ్ఛారణ
4. చందస్సు	డి. భాషోత్పత్తి
5. జ్యోతిష్యం	ఇ. భవిష్యత్ తరం

ఎ) ఎ, బి, సి, డి, ఇ బి) ఇ, డి, సి, బి, ఎ
సి) బి, ఎ, డి, సి, ఇ డి) ఎ, డి, సి, ఇ, బి

20. కింది వాటిలో ప్రాచీన కాలం నాటి నదులను నూతన పేర్లతో జతపరచండి.
ఎ) అస్కిణి - చీనాబ్ బి) సురొపి - సరస్వతి
సి) సుతుద్రి - సట్లెజ్ డి) పైవన్నీ

21. ఆర్యుల రాజ్యాలకు గల పేరు?
ఎ) నగర రాజ్యాలు బి) తెగల రాజ్యాలు
సి) ఉన్నత రాజ్యాలు డి) వలస రాజ్యాలు

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ హిస్టరీ

22. ఆర్య తెగల మధ్య జరిగిన చారిత్రక యుద్ధం?
ఎ) దశరాజగణ యుద్ధం బి) తెగ రాజుల యుద్ధం
సి) కురుక్షేత్ర యుద్ధం డి) ఏదీకాదు

23. దశరాజగణ యుద్ధంలో విజయం సాధించిన భరత తెగ పాలకుడు?
ఎ) సుధాముడు బి) శత్రుఘ్నుడు సి) తక్షుడు
డి) భరతుడు

24. ఆర్యుల పరిపాలనలో వివిధ స్థాయిలను తెలిపే పాలన క్రమం.
ఎ) గ్రామ - విష్ - కుల - జన
బి) కుల - గ్రామ - విస్ - జన
సి) జన - కుల - విష్ - గ్రామ
డి) విస్ - గ్రామ - కుల - జన

25. ఆర్యుల కాలంలో సభ, సమితుల కర్తవ్యం?
ఎ) పన్నుల వసూళ్లు బి) సలహా సంస్థలు
సి) శాసన సంస్థలు
డి) గ్రామ పాలన సంస్థలు

26. రుగ్వేదం కాలంలో అత్యంత ప్రాముఖ్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగి?
ఎ) సేనాని బి) యువరాజు
సి) పురోహితుడు డి) గ్రామణి

27. ఆర్యుల కాలంలో ప్రజాస్వామ్య విధానానికి నిదర్శనంగా నిలిచే లక్షణం?
ఎ) గ్రామ పాలన బి) రాజును ఎన్నుకోవడం
సి) స్త్రీలకు ఉన్నత అవకాశాలు ఇవ్వడం
డి) కుల వ్యవస్థ లేకపోవడం

28. తెగలోని ప్రజలందరికీ సభ్యత్వం కలిగి, రాజన్‌ను ఎన్నుకొనే సంస్థ?
ఎ) సభ బి) సమితి
సి) విధాత డి) గణ

29. రుగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి?
ఎ) వడ్రంగం బి) వ్యవసాయం
సి) పశుపోషణ డి) వాణిజ్యం

30. పశువుల మందల కోసం ఆర్య తెగల మధ్య జరిగే యుద్ధాలు?
ఎ) పాణీలు బి) గోవిష్టులు సి) గవిష్టీ డి) గణాలు

31. ఆర్యులకాలంలో పరిపాలన అధికారులు, విధులకు సంబంధించి సరైనది?
ఎ) గూఢచారి - స్పాస బి) రక్షక భటుడు - జీవగృభ
సి) పచ్చిక మైదానాల పర్యవేక్షకుడు - వ్రజపతి
డి) పైవన్నీ

32. ఆర్యుల కాలంలో సోమ, సుర అనేవి?
ఎ) గ్రామసభలు బి) రెవెన్యూ డివిజన్లు
సి) మత్తు పానీయాలు డి) న్యాయస్థానాలు

33. రుగ్వేద ప్రజలు తమ రక్షణ కోసం రాజుకు చెల్లించే పన్ను?
ఎ) బలి బి) భాగ సి) సుల్క డి) పైవన్నీ

34. రుగ్వేద కాల యుద్ధాల్లో తరచూ వాడే పదం 'పురచరిష్ను' అంటే?
ఎ) పదాతి దళాలు బి) రథాల వరుసలు
సి) అశ్విక దళాలు డి) కదిలే కోటలు

35. ఆర్యుల కాలంలో విశ్వపర, లోపాముద్ర, గార్గి, ఘోష్ అనేవారు?
ఎ) వేద పండితులు బి) మహిళా విద్వాంసులు
సి) మహిళా పాలకులు డి) రాజు బంధువులు

36. ఆర్యులు ఎక్కువగా ధరించే వస్త్రాలు?
ఎ) పట్టు వస్త్రాలు బి) నూలు వస్త్రాలు
సి) ఉన్ని వస్త్రాలు డి) పైవన్నీ

37. ఆర్యుల ఆభరణంగా, ప్రామాణిక ద్రవ్యంగా చెలామణి అయినది?
ఎ) నిష్కం బి) శతమానం సి) కర్షాపణం డి) సువర్ణం

38. ఆర్యులు గుర్రాలను ఎక్కువగా ఏ కార్యక్రమాలకు ఉపయోగించారు?
ఎ) వ్యవసాయం బి) యుద్ధాలు
సి) రథ పందేలు డి) రవాణా

39. ఆర్యులకు సంబంధించి వస, అభివసు, నివి అనేవి దేనికి సంబంధించినవి?
ఎ) వస్త్రాలు బి) ఆహార పదార్థాలు
సి) పన్నులు డి) నాణేలు

40. ఆర్యుల ప్రధాన ఆరాధ్య దైవం?
ఎ) ఇంద్రుడు బి) బ్రహ్మ
సి) మహేశ్వరుడు డి) శ్రీరాముడు

41. రుగ్వేద ఆర్యులు ఇంద్రుడిని ఏ పేరుతో పూజించేవారు?
ఎ) విజయుడు బి) పురంధరుడు
సి) వజ్రాయుధుడు డి) సురరాజు

42. సర్వాంతర్యామిగా, నీతి పాలకుడిగా ఆర్యులు ఏ దేవుడ్ని ఆరాధించారు?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు
సి) ఆశ్విని దేవతలు డి) అగ్ని

43. ఆర్యులు మధ్యవర్తి, పథకృతి అనే పేర్లతో ఆరాధించే దైవం?
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు సి) అగ్ని డి) సోముడు

44. నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు అనుసరించిన మతాన్ని 'హెనోథియిజం' అంటారు. దాని అర్థం?
ఎ) ప్రకృతి ఆరాధన బి) దేవుడు సర్వాంతర్యామి
సి) అన్ని మతాలు ఒక్కటే
సి) దేవుడు ఒక్కడే, రూపాలు వేరు

45. రాజకీయ అంశాల్లో రుగ్వేద, మలివేద కాలాల మధ్య తేడాల్లో సరైనది.
ఎ) రాజన్ విరాట్, సామ్రాట్ బిరుదులు ధరించారు
బి) సభ, సమితులు ప్రాధాన్యం కోల్పోయాయి
సి) మహిళల స్వేచ్ఛ అడుగంటింది డి) పైవన్నీ

46. పురోహితుడికి వధువును కానుకగా ఇవ్వడాన్ని ఏ వివాహంగా పరిగణిస్తారు?
ఎ) ఆర్ష వివాహం
బి) దైవ వివాహం
సి) బ్రహ్మ వివాహం
డి) ప్రజాపత్య వివాహం


ఎస్.రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

47. వరకట్నం, కన్యాశుల్కం లేకుండా జరిగే వివాహాలను ఆర్యుల కాలంలో ఏమని పిలిచారు?
ఎ) ఆర్ష వివాహం
బి) అసుర వివాహం
సి) ప్రజాపత్య వివాహం
డి) బ్రహ్మ వివాహం

48. భారతదేశంలో క్రీ.పూ. 1000లో ఇనుమును కనుగొన్న ప్రాంతం?
ఎ) గాంధార బి) తక్షశిల సి) వారణాసి డి) గిరివజ్రం

49. మలివేద కాలంలో విధులు నిర్వహించే ఉద్యోగుల్లో సరైనది.
ఎ) సంగ్రాహిత - కోశాధికారి
బి) బాగదఘ - పన్నుల వసూళ్లు
సి) అక్షవహ - జూదగృహ పర్యవేక్షణ డి) పైవన్నీ

50. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే గ్రంథాలు వాటి సంఖ్యను తెలిపే సరైన క్రమం?
ఎ) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
బి) వేదాలు 4, ఉపవేదాలు 5, ఉపనిషత్తులు 100, పురాణాలు 3
సి) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 100, పురాణాలు 21
డి) వేదాలు 4, ఉపవేదాలు 6, ఉపనిషత్తులు 108, పురాణాలు 18

51. పంచమవేదం, జయసంహితగా పేరుపొందిన భారత ఇతిహాస గ్రంథం?
ఎ) రామాయణం బి) మహాభారతం
సి) భాగవతం డి) ఏదీకాదు

52. కురుక్షేత్రంలో కౌరవ పాండవుల మధ్య చారిత్రక యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) క్రీ.పూ.800 బి) క్రీ.పూ.750
సి) క్రీ.పూ.700 డి) క్రీ.పూ.620

సమాధానాలు

1) సి	12) ఎ	23) ఎ	34) డి	45) డి
2) డి	13) డి	24) బి	35) బి	46) బి
3) బి	14) ఎ	25) సి	36) సి	47) సి
4) డి	15) డి	26) సి	37) ఎ	48) ఎ
5) బి	16) బి	27) బి	38) ఎ	49) డి
6) బి	17) డి	28) బి	39) ఎ	50) ఎ
7) బి	18) డి	29) సి	40) ఎ	51) బి
8) సి	19) సి	30) సి	41) బి	52) బి
9) ఎ	20) డి	31) డి	42) బి	
10) ఎ	21) బి	32) సి	43) సి	
11) డి	22) ఎ	33) ఎ	44) డి	

అడ్మిషన్స్



ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16

వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

మ్యాట్ - ఫిబ్రవరి 2018

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మేనేజ్‌మెంట్ సంస్థలోని ఎంబీఏ, పిజిడిఎం కోర్సుల్లో ప్రవేశానికి ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఎఐఎంఏ) దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా అర్హులే.

ఎంపిక: మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) ద్వారా

ప్రవేశ పరీక్ష తేదీ:
2018 ఫిబ్రవరి 4 (పేపర్ బేస్డ్ టెస్ట్), 2018 ఫిబ్రవరి 10 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 26

వెబ్‌సైట్: http://apps.aima.in/matfeb18/

తిరువూరు
నియోజకవర్గం

తిరువూరు - విస్సన్నపేట - ఎ.కొండూరు - గంపలగూడెం



విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా కంమ్మృద్దీన్

తిరువూరు. జనవరి 5: ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం జరిగింది. అధ్యక్షుడిగా ఎం.డి.కంమ్మృద్దీన్ మూడోసారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. జిల్లా అధ్యక్షుడు బి.సత్యనారాయణసింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా కె.పార్థసారథి, కె.ఇజ్రాయల్, వై.రామారావు, కె.బాబురావు, కార్యదర్శిగా పి.మార్కు, కోశాధికారిగా టి.పూర్ణచంద్రరావు, సహాయ కార్యదర్శులుగా జి.నరసింహారావు, డి.లక్ష్మీ నారాయణ, ఆర్.వెంకటేశ్వరరావు ఎంపికైయ్యారు.

ప్రతి ఒక్కరికీ పక్కాగృహం

జన్మభూమి గ్రామసభలో జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ

ఎ.కొండూరు, జనవరి 5: ఏడాదిలో అర్హులందరికీ పక్కాగృహాన్ని మంజూరు చేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. కంభంపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది పక్కాగృహాల నిర్మాణం కోసం పెద్దఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వైద్యశాలలో ఆధునిక వైద్య సదుపాయాలు, మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు తరచుగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. శిశుమరణాలు తగ్గించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. జిల్లాపరిషత్ ద్వారా ఇప్పటికీ 1800 మంది మహిళలకు కుట్టుపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి కంభంపాడు జన్మభూమి సభలో మాట్లాడుతూ గతంలో వచ్చిన అర్జీలు నేటికీ కొన్ని పరిష్కారం కాలేదన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ ఫలాలు ఎటువంటి అర్హత లేని జన్మభూమి కమిటీలకు ఇవ్వడం ద్వారా అవి దుర్వినియోగం అవుతున్నాయన్నారు. పథకాలను అధికారులకు అప్పచెప్పి నేరుగా ప్రజలకు అందించే ఏర్పాటు చేస్తే అర్హులకు మేలు జరుగుతుందన్నారు. కంభంపాడులో ఉన్న సమస్యలను జడ్పీ చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువెళ్లారు.

సీపీఎం వినతి

మండలంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు వైద్యసదుపాయాలు, పెన్షన్‌లు అందించాలని, జాతీయ రహదారి 30పై ప్రమాదాలు జరిగి సకాలంలో వైద్యసేవలు అందక అనేకమంది మృత్యువాతపడుతున్నారని, 108వాహనాన్ని మంజూరు చేయాలని సీపీఎం నాయకులు ఆనందరావు, వెంకటేశ్వరరావు, రాముడు గద్దె అనురాధను కోరారు. ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యురాలు సుధారాణి, నల్లగట్ల స్వామిదాసు, ఎంపీపీ వాసం మునియ్య, ఎంపీడీవో నాంచారరావు, అలవాల రమేష్‌రెడ్డి, సర్పంచ్ కోట పుల్లారావు, ఎంపీటీసీ సభ్యులు సిపాయి, మహేశ్వరీ పాల్గొన్నారు. గొల్లమందల జన్మభూమిలో తహసీల్దార్ సురేష్‌కుమార్, సర్పంచ్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

తిరువూరు. జనవరి 5: ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికలు జన్మభూమి గ్రామసభలని, వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఆమె మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజాసేవకులని, రేషన్ కార్డులు, పింఛన్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు, నివేశన స్థలాలు తదితర సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అన్ని శాఖల అధికారులను ప్రజల వద్దకు తెచ్చేందుకు ఈ గ్రామసభలు ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ఎటువంటి సమస్యలున్నా 1100 కు డయిల్ చెయ్యాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మరకాల కృష్ణకుమారి అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ కంచి రామారావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ సోమవరపు నరసింహారావు, కమిషనర్ జి.రఘుకుమమార్, ఏడీఏ వెంకటేశ్వరరావు, రామవరపు లక్ష్మణరావు, ఏరువ ప్రకాష్‌రెడ్డి, షేక్ హుస్సేన్ కరీమ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్‌కుమార్, ఏఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వేమిరెడ్డిపల్లిలో..

● **విస్సన్నపేట, జనవరి 5:** జన్మభూమి ప్రజాసమస్యల పరిష్కారానికి వేదికని డివిజన్ జన్మభూమి పరిశీలకులు కె.శారదాదేవి అన్నారు. వేమిరెడ్డిపల్లిలో శుక్రవారం ఎంపీడీవో జి.రాణి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. శారదాదేవి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల అమలుకు జన్మభూమి వేదికన్నారు. అధికారులు వారిశాఖల ద్వారా అందిస్తున్న పథకాల గురించి వివరించారు. ప్రత్యేకాధికారి ప్రసాద్‌బాబు, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, సర్పంచ్ బూక్యాలక్ష్మి, సీడీపీవో ఇందిరాకుమారి, ఏపీఎం జమలయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు నెక్కళపు శ్రీనివాసరావు, రాయలవెంకట సత్యనారాయణ (పెదబాబు) పాల్గొన్నారు. వేమిరెడ్డిపల్లిలో డ్వాక్రా మహిళలకు ఇచ్చిన రూ.40,59,000 చెక్కును అందజేశారు. 13రేషన్‌కార్డులు, ఆరుపట్టాదార్ పాస్‌పుస్తకాలు అందజేశారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు నాదెండ్ల నాగమణి, నెక్కళపు వెంకటేశ్వరరావు, కొట్టే చిరంజీవి, పోట్రు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


కంభంపాడు గ్రామసభలో ప్రసంగిస్తున్న గద్దె అనురాధ


వేమిరెడ్డిపల్లిలో చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్న శారదాదేవి

చంద్రన్న కానుకలు అందజేత

తిరువూరు. జనవరి 5: చిట్టేలలో చంద్రన్న సంకాంత్రి సంబరాలను శుక్రవారం అందజేశారు. రేషన్‌షాపులో కార్డుదారులకు కట్టలేరు నీటిసంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు చంద్రన్న సరుకులు అందజేశారు.

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.
• శ్రీరఘు	ఏరోజుకారోజు	252208
• శ్రీసాయివెంకరాఘవ	!!	251644

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర - హలో
న్యూప్యాలెస్ - ఇది మా ప్రేమకథ
శ్రీకృష్ణా - అడ్వెంచర్
వెంకట్రామా- ఎంసీఏ (మిడిల్‌క్లాస్ అబ్బాయి)

ఉటుకూరు అభివృద్ధిపై తేల్చుకుందామా..

▸▸ వైసీపీ, కమ్యూనిస్టు నాయకులకు డీసీఎంఎస్ డైరెక్టర్ రాజేశ్వరరావు సవాల్

గంపలగూడెం, జనవరి 5: ఉటుకూరు గ్రామాభివృద్ధి ఎవరి హయాంలో జరిగిందో తేల్చుకునేందుకు గ్రామసభ వద్దకు రావాలని డీసీఎంఎస్ డైరెక్టర్ చెరుకూరి రాజేశ్వరరావు వైసీపీ, కమ్యూనిస్టు నాయకులకు సవాల్ విసిరారు. కొణిజర్ల, ఉటుకూరు పంచాయతీల వద్ద శుక్రవారం జన్మభూమి గ్రామసభలు జరిగాయి. రాజేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో జరిగిన గ్రామసభల్లో తాము మాట్లాడలేదని, సమస్యలు అనేవి ఇప్పుడే ఉన్నాయా? అప్పుడు లేవా? అని ప్రశ్నించారు. ఉటుకూరు గ్రామసభలో జరిగిన గందరగోళంపై ఆయన పై విధంగా స్పందించారు. అంతకు ముందు ఉటుకూరు గ్రామసభలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రామలక్ష్మి మాట్లాడుతూ చంద్రన్నబీమా పార్టీలకు అతీతంగా టీడీపీ, కాంగ్రెస్, వైసీపీలకు చెందినవారు లబ్ధిపొందారని తెలిసి సభలో గందరగోళం సృష్టించారన్నారు. వేదిక వద్దకు వచ్చి తేల్చుకోవాలని వైసీపీ నాయకుడు ఉమామహేశ్వరరావును పేరుతో పిలవగా ఒక్కసారిగా సభలో ఉద్రిక్తత నెలకొంది. ఉమామహేశ్వరరావు వేదికవద్దకు వచ్చి రామలక్ష్మితో వాగ్వాదానికి దిగారు. పింఛన్లు అధికార పార్టీకి చెందిన వారికే మంజూరవుతున్నాయని, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ జరగడంలేదు. మేలో ఉటుకూరు ఊర చెరువులో చేసిన ఉపాధి పనులకు ఇంతవరకు కూలి చెల్లించలేదని వేదికపై ఉన్న అధికారులను నిలదీశారు. అరుపులు, కేకలతో గ్రామసభ దద్దరిల్లింది. పోలీసులు రంగప్రవేశం చేసి వేదికవద్దకు వచ్చిన వారిని వెనక్కి పంపించివేశారు. సమావేశంలో నల్లగట్ల సుధారాణి, ఎన్ఎస్‌పీ ఎడమ కాల్వ కమిటీ చైర్మన్ వై.పుల్లయ్యచౌదరి, జడ్పీటీసీ సభ్యుడు వెంకటకృష్ణారావు, టీడీపీ అధ్యక్షుడు వీరారెడ్డి, సర్పంచ్ చావా నిర్మల, ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ షకీర్ ఉన్నీసాబేగం, ఎంపీడీవో కుర్రా ప్రభాకరరావు, వెలుగు ఏపీఎం రాజారావు పాల్గొన్నారు.


వైసీపీ, టీడీపీ నాయకుల మధ్య వాగ్వాదం

సంక్షిప్తం

క్రీడలతో మానసికోల్లాసం
జడ్పీ చైర్‌పర్సన్ అనురాధ

తిరువూరు, జనవరి 5: విద్యార్థులు విద్యతోపాటు క్రీడలపై ఆసక్తిపెంచుకోవాలని జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం రెండో రోజు ఆటల పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆటలు అడటం వల్ల మానసిక ఉత్తేజం, శారీరక ఎదుగుదల, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. ప్రతి కళాశాలలో క్రీడల పోటీలను క్రమం తప్పకుండ నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు నల్లగట్ల సుధారాణి, కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఊటుకూరి సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ రంగానాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.


స్థానికులతో మాట్లాడుతున్న కార్యదర్శి

అవగాహన

ఎ.కొండూరు, జనవరి 5: ఆత్మగౌరవ దీక్షల్లో భాగంగా శుక్రవారం ఎ.కొండూరులో తెల్లవారు ఝామున అధికారులు బహిరంగ మలవిసర్జనకు వెళ్లేవారిని అడ్డుకుని అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి సుభాష్‌కుమార్ ఆధ్వర్యంలో చెంబులను తీసుకుని బయటకు వెళ్లే వారిని అడ్డగించి వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకోవాలని, బహిరంగ మలవిసర్జన చేయరాదని సూచించారు. అవగాహన కల్పించారు. దీంతో వారి నుండి భిన్నమైన కథనాలు వినిపించాయి.

విస్సన్నపేటలో..

పంచాయతీ ఆధ్వర్యంలో నూజివీడు రోడ్డులో ప్రధాన రహదారి పక్కన మొక్కలునాటి బహిరంగ మూత్ర విసర్జన చేయవద్దంటూ అవగాహన కల్పించారు. సర్పంచ్ పల్లెపాం లక్ష్మయ్య, ఈవో సరోజిని, పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఎవరు చెంబుపట్టుకుని వెళ్లరాదని, మరుగుదొడ్లను మాత్రమే వాడాలన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

తిరువూరు. జనవరి 5: పట్టణంలోని ఎరువుల షాపుల్లో విజిలెన్ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డీఎస్పీ విజయపాల్ రెండు బృందాలుగా పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేశారు. రికార్డులు, స్టాకు పరిశీలించారు.

సినిమాలు

నటరాజ్	: 10	సిరికృష్ణ	: ఒక్కక్షణం
రేవతి	: మళ్ళీరావా	సిరి వెంకట్	: ఎంసీఏ
మినీ రేవతి	: జూలియట్ లవర్ఆఫ్ ఇడియట్	వెంకటేశ్వర	: టైగర్ జిందాహై
వినాయక్	: టు కంట్రీస్	రామ్‌శాంతి	: సీతరామునికోసం
		బృందావన్	: తొలిపరిచయం
		రామరాజు	: హలో

సంక్షిప్తం


బాధితులకు సాయం చేస్తున్న సర్పంచ్ రవిశంకర్ తదితరులు

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

మచిలీపట్నం - రూరల్, జనవరి 5: మండల పరిధిలోని తాళ్లపాలెం పంచాయతీ పల్లెతాళ్లపాలెంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితుడు చెక్కా రామారావుకు శుక్రవారం పలువురు సాయం అందించారు. పల్లె తాళ్లపాలెం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు, బియ్యం అందించగా, సర్పంచ్ వాలిశెట్టి రవిశంకర్, వార్డు సభ్యుడు చెక్కా కృష్ణారావు ఆర్థిక సాయం చేశారు. తిరుమలశెట్టి పరశురామయ్య, మోపిదేవి శివనాగరాజు, బొమ్మిడి నారాయణ స్వామి, టి.శివ, సిహెచ్.రాజా, పి.విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


డ్రెయిన్‌లో పేరుకుపోయిన చెత్త

డ్రెయిన్‌లో పారని మురుగు

మచిలీపట్నం-టౌన్, జనవరి 5: ఒక పక్క జన్మభూమి కార్యక్రమాల వేదికలపై పారిశుధ్యంపై ప్రజాప్రతినిధులు, అధికారులు ఉపన్యాసాలు ఇస్తున్నప్పటికీ ప్రధాన డ్రెయిన్లలో మురుగు నీరు పారక ప్రజలు దోమలతో ఇబ్బందులు పడుతున్నారు. శక్తిగుడి సెంటర్ వద్ద ఈడేపల్లి ప్రధాన డ్రెయిన్‌లో చెత్త పేరుకుపోయి మురుగునీరు పారడం లేదు. దీంతో ఆరు రోడ్ల కూడలి అయిన ఈ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతోంది. సంబంధిత అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యార్థుల ర్యాలీ



జన్మభూమి సందర్భంగా ఈడేపల్లి ఏపీ గురుకుల మైనారిటీ పాఠశాల విద్యార్థులు శుక్రవారం ప్రిన్సిపాల్ బేతపూడి రవి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, బాలకార్మిక వ్యవస్థ రూపుమాపాలని నినదించారు **- మచిలీపట్నం-టౌన్**

నత్తనడకన మునిసిపల్ భవన నిర్మాణం

» ఏడాది క్రితం శంకుస్థాపన » ఇసుక నేల కావడంతో సమస్యలు

మచిలీపట్నం-టౌన్, జనవరి 5: బందరు పురపాలక సంఘ కార్యాలయ నూతన భవన నిర్మాణం నత్తనడకన సాగుతోంది. ఏడు కోట్ల రూపాయల వ్యయంతో స్థానిక రైల్వేస్టేషన్‌కు దగ్గరలోని ట్రావెలెర్స్ బంగళా వద్ద ఏడాది క్రితం మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయణరావు నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంపీ నిధుల నుంచి తన వంతు కోటి రూపాయలు ఇస్తానని కొనకళ్ల నారాయణ వాగ్దానం చేశారు. మొదటిసారి భవన నిర్మాణానికి టెండర్లు పిలిచినా ఎవరూ రాలేదు. డిజైనింగ్ వచ్చిన తరువాత మళ్లీ టెండర్లు పిలిచారు. ఆన్‌లైన్‌లో టెండర్‌ను దక్కించుకున్న కాంట్రాక్టరు పనులు ప్రారంభించారు. అయితే ఇసుక నేల కావడంతో కాంట్రాక్టరు బెడ్ కాంక్రీటు వేయడంపై సమస్యలను ఎదుర్కొంటున్నట్టు ఇంజనీర్లు చెబుతున్నారు. మొదటి దశగా రూ.5 కోట్ల పనులు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరో రూ.2 కోట్లతో పనులు జరుపుతారు. ఈ పాలకవర్గం పదవీ కాలం ముగిసేలోగా కనీసం ఒక సమావేశమైనా నూతన కార్యాలయంలో నిర్వహించాలని ఆశిస్తున్నారు.

పనులు సకాలంలో జరిపిస్తాం

కాంట్రాక్టరుకు వేగవంతంగా పనులు చేయగల అనుభవం ఉంది. అయితే ఇసుక నేల కావడం వల్ల ఫౌండేషన్ బెడ్ కాంక్రీటు వేయడంలో జాప్యం జరుగుతోంది. ఏడాదిలో భవన నిర్మాణం పూర్తవుతుందని ఆశిస్తున్నాం
- ఎం.జస్వంతరావు, కమిషనరు


పునాదుల స్థాయిలో ఉన్న మునిసిపల్ కార్యాలయ నూతన భవన నిర్మాణం


పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు అమ్మాల నాగరాజు దంపతులను సన్మానిస్తున్న న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన 'అమ్మాల'

మచిలీపట్నం - రూరల్, జనవరి 5: తన బోధన సరళితో ఉపాధ్యాయ వృతికే అమ్మాల నాగరాజు వన్నెతెచ్చారని ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. మండల పరిధిలోని వి.కానూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడు నాగరాజు పదవి విరమణ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బాలాజీ మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.వి.హరనాధ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు నాగరాజు సేవలను కొనియాడారు. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించడంతోపాటు నైతిక విలువలను విద్యార్థులకు బోధించారన్నారు. అనేకమంది విద్యార్థులకు ఉత్తమ విద్యనందించి మంచి సమాజాన్ని ఏర్పాటు చేయడంలో తనవంతు కర్తవ్యాన్ని నెరవేర్చారని కొనియాడారు. పాఠశాల విద్యార్థులు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు, లయన్స్ సొసైటీ సభ్యులు నాగరాజు దంపతులకు సన్మానం చేశారు. మాజీ మునిసిపల్ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ, అరిశేపల్లి పీఏసీఎస్ కార్యదర్శి ఎం.వి.వి.రామాంజనేయులు బాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక వికాసం

సర్పంచ్ నరిశెట్టి నాగసునీత

మచిలీపట్నం - రూరల్, జనవరి 5: క్రీడలతో విద్యార్థులకు మానసిక వికాసం కలుగుతుందని అరిశేపల్లి సర్పంచ్ నరిశెట్టి నాగసునీత అన్నారు. మండల పరిధిలోని అరిశేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు బాలికలకు సైకిళ్ల పంపిణీ, ఇతర సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. దీంతో పాటు క్రీడల్లో రాణించిన అనేక మందికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించి బంగారు భవిత కల్పిస్తోందన్నారు. స్కిప్పింగ్, ఖోఖో తదితర ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖుడు నరిశెట్టి రత్తయ్య, ఏఎన్ఎంలు, డ్వాక్రా, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


అరిశేపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద ఆటల పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ నాగసునీత

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన

మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం-టౌన్, జనవరి 5: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు అభివృద్ధి చేసి నాణ్యమైన విద్య అందిస్తున్నట్టు మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం స్థానిక మునిసిపల్ ప్రధాన పార్కులో మంత్రి పట్టణ పరిధిలోని మునిసిపల్ పాఠశాలలకు 980 బెంచీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో పాఠశాలల్లో సరైన వసతులు లేక విద్యలో వెనుకబడేవారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యపై ఎక్కువ శ్రద్ధ పెట్టి మౌలిక వసతులు కల్పిస్తున్నందువల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. టీడీపీ నాయకుడు కొనకళ్ల జగన్నాధరావు మాట్లాడుతూ, విద్యార్థులు బాల్యం నుంచి చదువుపై శ్రద్ధ పెట్టాలంటే పాఠశాలల్లో వసతులు బాగుండాలని, ప్రభుత్వం ఈ దిశగా కృషి చేస్తోందన్నారు. మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ మాట్లాడుతూ, ఎన్నడూ లేని విధంగా మునిసిపల్ పాఠశాలలన్నింటికి ప్రభుత్వం 980 బెంచీలు అందిస్తున్నందుకు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు గోపీచంద్, మార్కెట్‌యార్డు చైర్మన్ చిలంకుర్తి సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్లు శేషుబాబు, బత్తినదాసు, కొట్టే వెంకట్రావు, హేమకుసుమ, బచ్చుల అనీల్, నాయకులు ఇలియాస్‌పాషా, నాంచారయ్య, కాసాని భాగ్యారావు, పిప్పళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


పాఠశాలలకు బల్లలు అందజేస్తున్న మంత్రి రవీంద్ర, చిత్రంలో చైర్మన్ బాబాప్రసాద్ తదితరులు

నేడు మంత్రులు ఆనందబాబు యనమల రాక

మచిలీపట్నం - రూరల్, జనవరి 5: మచిలీపట్నం హిందూ కాలేజ్ గ్రౌండ్‌లో జరిగే యువ కెరటాలకు శనివారం విచ్చేయుచున్న మంత్రులు నక్కా ఆనందబాబు, యనమల రామకృష్ణుడుకు మచిలీపట్నం నియోజకవర్గ ఎస్సీ సెల్ స్వాగతం పలుకుతున్నట్లు టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు పేర్కొన్నారు.

శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎస్సీ సెల్ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, టీడీపీలో ఎస్సీలకు తగిన ప్రాధాన్యంతో పాటు, కార్పొరేషన్ రుణాలు అందించాలని మంత్రుల దృష్టికి తీసుకెళ్లాలని కోరుతామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిట్టూరి యువరాజు, సాతులూరి నాంచారయ్య, బేతపూడి మనోహర్, జూనపూడి రాంబాబు, యర్రంశెట్టి పోతరాజు, నాగేంద్రరావు, బలాజీ, జోజిబాబు, కర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.